Cat-1694

శ్రీరస్తు

శ్రీ లలితాసహస్రనామస్తోత్రము

నామావళీ సహితము

బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తి శాస్త్రులు వారి

పరిమళమను ఆంధ్ర తాత్పర్యసహితము

ప్రకాశకులు

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

26, రామానుజ అయ్యర్ వీధి, చెన్నై - 600 021.

బ్రాంచి: 8, హస్తినాపురం (దక్షిణం) నాగార్జున సాగర్ రోడ్డు
వైశాలీ నగర్ పోస్టు, హైదరాబాదు - 500 079.

94148

All Rights Reserved

Rs. 100.00

శ్రీరస్తు

శ్రీ దక్షిణామూర్తిగురవే నమః

శ్రీ లలితాసహస్రనామస్తోత్రము

నామావళీ సహితము

విజయనగరవాస్తవ్యులును ప్రయాగక్షేత్రనివాసులును

జ్ఞానానందనాథులు అను దీక్షానామవిరాజితులు నగు

బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచే

రచియింపఁబడిన

పరిమళమను ఆంధ్రతాత్పర్యసహితము

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

26, రామానుజ అయ్యర్ వీధి, చెన్నై - 600 021

ఫోన్: 25951378

బ్రాంచి: 8, హస్తినాపురం (దక్షిణం)

నాగార్జున సాగర్ రోడ్డు, వైశాలీ నగర్ పోస్టు, హైదరాబాదు - 500 074. ఫోన్: 24093427

వారిచేఁ బ్రకటితము

2003

All Rights Reserved.

Cat. 1612

పూర్వ ముద్రణలు:
1915, 1925, 1935, 1950, 1965, 1980, 1996

894-827134

294-131
రామ-స్తోత్రములు

Printed and Published by

ALLADI SWAMINATHAN
Advocate & Managing Trustee
V.V.S. Public Trust
For **V. Ramaswamy Sastrulu & Sons,**
26, Ramanuja Iyer Street,
Chennai - 600 021.
(Phone: 044 2595 1378)

* * *

Regional Office:
V. Ramaswamy Sastrulu & Sons
No. 8, Hasthinapuram South Colony
Nagarjuna Sagar Road,
Vanasthalinagar P.O., Hyderabad - 500 079
(Phone: 040-24093427)



శ్రీ రాజరాజేశ్వరీ మహాలక్ష్మీదేవి

చతుర్భుజే చంద్రకళావతంసే కుచోన్నతే కుంకుమరాగశోణే,
పుండ్రేక్షు పాశాంకుశపుష్పబాణహస్తే నమస్తే జగదేకమాతః.

శ్లో. చతుర్భుజే చన్ద్రకళావతంసే కుచోన్నతే కుఙ్కుమరాగశోణే ।
పుండ్రేక్షుపాశాఙ్కుశపుష్పవాణహస్తే నమస్తే జగదేకమాతః ॥



శ్రీ చ క్ర ము

ఉ ద్ధా ర ము

శ్లో. బిన్దు త్రికోణ వసుకోణ దశారయుగ్మ
మన్వస్ర నాగదళ షోడశపత్రయుక్తమ్,
వృత్తత్రయం చ ధరణీసదనత్రయం చ
శ్రీచక్ర రాజ ఉదితః పరదేవతాయాః.

శ్రీచక్రమందు గల రహస్యార్థములు

లోకమందు సకలదేవతలకు మంత్రములు, వారి పూజకు యంత్రములు గలవు గాని శ్రీవిద్యా శ్రీచక్రములుమాత్రము అట్టి సామాన్యమంత్రయంత్రములు కావు. శ్రీవిద్య అన్ని మంత్రాధిదేవతలకు ప్రభువగు బ్రహ్మవిద్యగా నున్నది. దీనిపైని విద్యలు లేవు.

శ్రీచక్రము పరాశక్తి భక్తరక్షణార్థము సగుణస్వరూపమును పొందిన స్థూలశరీరమందు గల రహస్యార్థములను తెలుపుచున్నది. పరాశక్తి సృష్ట్యాదిని బిందుస్వరూపము. ఆ బిందువు శివశక్తిసామరస్యము. అదియే పరబ్రహ్మస్వరూపము. ఏకాకారముగా నున్నది. సృష్ట్యావిర్భావకాలమందు అందున్న మాయాస్వరూపేచ్ఛాశక్తియొక్క ఉద్రేకముచే బిందువు స్ఫుటితమై పశ్యంతీ - మధ్యమా - వైఖరులను పొందినది. సృష్టిక్రమమందు పరాబిందువు ప్రథమావస్థ - వైఖరి నాలుగవది. ప్రపంచము వైఖరిలో నున్నందున పరావస్థను పొందుటకు ఆరోహణక్రమము కలిగినది.

నాలుగవదైన వైఖరి అకారాది హకారాంతమైన పంచాశద్వర్ణస్వరూప మాతృకాశక్తిగా నున్నది. అట్టి మాతృకయే శ్రీచక్రాకారముగా భక్తరక్షణార్థము పరిణమించినది.

శ్రీచక్ర మధ్యబిందువు పరాస్వరూపము. బిందువికసనము, త్రిభుజచక్రము పశ్యంతీస్వరూపము. అష్టకోణచక్రము మధ్యమాస్వరూపము.మిగిలినచక్రములు వైఖరీస్వరూపములు.

శ్రీచక్రమధ్యబిందువు బీజము. అందు రెండు దళముల జత, అంకురము - ఇమిడి యున్నవి. మధ్య త్రిభుజమందు కోణ బిందువులు మూడును, మధ్యబిందువు కలసి నాలుగు బిందు

వులు కలది. ఈ చక్రమందు ౧ బీజము, ౨ దళములు, 3 గుణములు, 3 మండలములు, ౪ బిందువులు, ౫ భూతములు, ష డధ్వలు, స ప్తధాతువులు, అష్టప్రకృతులు, నవయోగులు, అష్ట చక్రములు, ౨౮ మర్మములు, ౮౮ సంధులు, ౮ డమరుకములు, ౪౫ యోనులు, ౨౫ దళములు గలవు. దళములు కలవి కమలములు. ప్రకాశాంతము శివభాగము. కోణములు గలవి చక్రములు శక్తిభాగము. బిందువు అష్టదళము షోడశదళము భూపురము, నాలుగు శివస్వరూపములు. కనకలములు, త్రికోణము, అష్టకోణము, దశారయుగ్మము, చతుర్దశారము, నాలుగు శక్తిచక్రము. కమలచక్రమేళనమువలన నాలుగు ద్వంద్వములు కలది. బిందుత్రికోణములు అది ద్వంద్వము; తక్కిన మూఁడును త్రిమూర్తిద్వంద్వములుగా నున్నవి.

మాతృకయం దనేకసంకేతార్థము లున్నవి. అన్నియు శ్రీచక్రమందు గలవుగాన శ్రీచక్రము ఒరదేవత శారీరసంకేతములను, బ్రహ్మాండసంకేతములను తెలుపుచున్నది గనుక బ్రహ్మజ్ఞానమునకును తన నిజరూపమును తెలిసికొనుటకును ముఖ్యసాధనముగా నున్నది. ముందు స్థూలాకారముగా నున్న చక్రసంకేతములను తెలిసికొని శ్రీచక్రమును సాధకజనులు తమ శరీరమందున్న మూలాధారాదిసహస్రారాంతము గల స్థూలచక్రములందును భ్రూమధ్యనుండి ఉన్మన్యంతము గల సూక్ష్మచక్రములకును, కేవలబిందువునందే శ్రీచక్రమంతయు మూఁడు విధములుగా సామరస్యమునుభావించి భావనోపనిషత్ప్రకారము ధ్యానించుటయే. సమయాచారము, అంతర్యాగము అనియు, నట్టివారు బ్రహ్మవేత్తలగుదు రనియు; అందునిమిత్తము శ్రీవిద్యా శ్రీచక్రములు ఈశ్వరునిచే నిర్మించబడినవనియు గ్రాహ్యము.

ఉపోద్ఘాతము

ఆర్యులగు పంచద్రావిడ విద్వన్మహాజనులకు విజ్ఞాపనము:—

౧. సర్వేశ్వరుని సంకల్పప్రభావమువలన ఉత్పన్నమైన ఈ సృష్టియొక్క విచిత్రమును మనము విచారించి చూచుట వలన ఇది పుణ్యపురుషులకు బ్రహ్మానందప్రాప్తికి సాధనముగను, పామరజనులకు బంధహేతువుగను ఉన్నది.

బాలురయొక్క క్రీడలు పెద్దలకు వినోదకరములైనట్లు ఈశ్వరుని యిచ్ఛాశక్తివలన కలిగిన సృష్టి స్వేదజములు (చెమటవల్ల కలిగే నల్లి మొదలగునవి) అండజములు (గ్రుడ్ల వల్ల పుట్టిన పక్షులు మొదలగునవి) ఉద్భిజ్జములు (తృణగుల్మ లతావృక్షాదులు) జరాయుజములు (మనుష్య పశు మృగా దులు) అను ఈ నాలుగు విధముల సృష్టియు సత్వము రజస్సు తమస్సు అనే మూడు గుణములు, పృథివ్యప్తేజోవాయ్వా కాశము లను అయిదు భూతముల మేళనమువలన శీతోష్ణ ములు, సుఖదుఃఖములు, వృద్ధిక్షయములు, బంధమోక్షములు కలిగి ఆర (ఎనుబదినాలుగు) లక్షల జాతులుగా జీవసముదా యము ఒకదాని నామరూపములు రెండవదానికి లేక చిత్ర విచిత్రముగా సృష్ట్యాదిని ఏకకాలమందు సృజింపబడినవి.

శిశువు పుట్టకమునుపే స్తన్యము నుత్పత్తిచేసినట్లు ఈ ప్రాణికోటికి, కర్మల నేర్పరచి వానికి అనుగుణమైన ఫలము నేర్ప రిచి దానివల్ల జీవనము ఆహారము వృద్ధిక్షయములు సీచోచ్చ జన్మలు - పైని చెప్పిన ద్వంద్వములును ఏర్పరిచి సృజింపబడినవి.

పైనిచెప్పిన స్వేదజాదులగు నాలుగుజాతులలో ఒకదాని కన్న రెండవది ఉత్తమముగా నున్నది. ఆయువు మొదలగు అన్నిధర్మములందు మనుష్యులు ఉత్తములు. వారిలో అగ్ర వర్ణులు భూసురులు అను బిరుదులు కల బ్రాహ్మణులు ఉత్త ములు. ఈ ప్రాణులకు సృష్ట్యాదినుండి ప్రకృతకాలమువఱకు ఎన్నిజన్మములైనవో లెక్కలేదు.

సుఖదుఃఖములు, ఆహార నిద్రాభయాదుబు పైనిచెప్పిన జీవసముదాయమున కంతకు సమానము. వీనిలో మనుష్యుల యందు బుద్ధి అనే సత్వభాగము అధికముగా నున్నది. దానిని వృద్ధిచేసినపుడు మోక్షసాధనముగను, ఉపేక్షించినపుడు నీచ జన్మలకు కారణముగను ఉన్నది. దాని వృద్ధిక్షయములు ఆహార విశేషములవలనను, కర్మవలనను, నడతవల్లను కలుగుచున్నవి.

ఈ. పైని చెప్పినకర్మలు, కర్మఫలములు, సుఖదుఃఖములు కల వనుటకు లోకము అనేకరీతులుగా ఉండుటమే మనకు నిద ర్శనముగా నున్నది.

సకలజనులు సుఖమును గోరి అన్నివిధముల ప్రయ త్నించుచున్నారు. ఈ సుఖము నిత్యము, అనిత్యము అని రెండు విధములుగా నున్నది. సాధారణముగా శరీరోపయోగమైన ధనాదులు అనిత్యసుఖములు. ఉత్తరక్షణమందు దుఃఖప్రద ములు. కాయక్లేశము, ధనవ్యయములవలన సాధ్యములు. వీనిని గోరుట సర్వసామాన్యముగా నున్నది.

ఈఁక రెండవది నిత్యసుఖము. అది బ్రహ్మానందస్వరూ పము. అది లభించిన పైని నాశము లేనిది. ఇపుడును శరీరాంత మందును సుఖము కలది. అది జీవన్ముక్తి అని, మోక్ష మని,

బ్రహ్మజ్ఞాన మని, స్వస్వరూపజ్ఞాన మని సంజ్ఞలు కలది. అట్టి గొప్ప ఫలము మనకు లభించునా ? అని సంశయించరాదు. ఏచెట్టును వేసి పెంచినవాఁడు ఆ ఫలము ననుభవించునట్లు ఏకర్మ చేసిన వాఁడు ఆ ఫలము ననుభవించును.

జనులు పామరులు, పండితులు, బ్రహ్మవేత్తలు అని మూఁడు విధములుగా నున్నారు. ప్రపంచజ్ఞానమాత్రము అనగా శరీరమే నేననే జ్ఞానముకలవారు పామరులు జీవత్వము నంగీకరించినవారు విధినిషేధములు, పూర్వోత్తరజన్మలు, స్వర్గ నరకములు కల వని నమ్మినవారు పండితులు.

ఇఁక బ్రహ్మవేత్తలు సకలమును తెలిసికొని ప్రాపంచిక శరీరాదులు మాయాకల్పితము లని నామరూపముల నుపేక్షించి వానియందున్న సత్తను చిన్మయముగా భావించి సర్వమును చిన్మయముగా భావించి బ్రహ్మాకారవృత్తితో చిదానంద స్వరూపులై స్వేచ్ఛాచారులై సర్వమును, బ్రహ్మముగా బోధించుచు జీవన్ముక్తులుగా నున్నారు.

౩. అట్టి బ్రహ్మజ్ఞానము లభించుటకు అందఱును అధికారులుగానే ఉన్నారు. ఎట్లనిన; పామరులు కర్మనిష్ఠులు కావలెను; కర్మనిష్ఠులు బ్రహ్మనిష్ఠకు అధికారులుగా నున్నారు.

బ్రహ్మజ్ఞానమునకు కర్మ, ఉపాసన అని రెండుమార్గములు గలవు. అందు కర్మకన్న ఉపాసనకాండము సన్నిహితము, సుఖకరమును అయి యున్నది. ఈ రెండింటివల్లను దైవము కలఁ డనే పరోక్షజ్ఞానము కలుగును. అట్టి యీశ్వరోపాసనము కలవారికి ఈశ్వరానుగ్రహమువలన ఆత్మవిచారణయం

దాస్తియు, ఐహికభోగములందు విరక్తియు కలుగును. అందువల్ల బ్రహ్మజ్ఞానము లభించును.

ఉపాసనమునకు శైవ వైష్ణవ శాక్తాదిదేవతలు సప్తకోటిరుహామంత్రములు, కలవు. అవి అన్నియు శ్రీవిద్యకు, శ్రీదేవి రాజరాజేశ్వరీదేవికి అంగదేవతలుగా నున్నవి.

సప్తకోటిమహామంత్రములు శ్రీచక్రమునకు నాలుగు ద్వారములందును ఉన్నట్లు షడామ్నాయములు చెప్పుచున్నందున శ్రీవిద్యోపాసన ఇహపరసుఖములకు ముఖ్యసాధనముగా నున్నది.

ఉపాసన మనఁగా త్రికరణములందు ఆచరణగా నున్నది. భాష్యాదుల శ్రవణముపైని వాని యర్థానుసంధానమే ఉపాసనముగా నున్నది. ఉపాసనము లేని శ్రవణాదులవలన లాభము లేదు.

బ్రహ్మవిద్యకు మహావాక్యోపదేశము పూర్ణముగా నున్నది. అట్టి మహావాక్యప్రాప్తి తురీయాశ్రమందో లేక శ్రీవిద్యాపూర్ణదీక్షయందో కలుగునుగాని తదితరమైన మూఁడవ మార్గమందు కలుగదు.

గృహస్థునకు మహావాక్యప్రాప్తికి శ్రీవిద్యాపూర్ణదీక్షవల్ల మహాపాదుకయందు బ్రహ్మజ్ఞానసాధనపరికర మంతయు లభించుచున్నది.

న్యాయముగా ఆలోచించఁగా క్రమమైన మహావాక్యోపదేశము లేనిది భాష్యపఠనపాఠనాధికారముకూడ అగపడదు. అది అనుపనీతుని వేదాభ్యాసమువంటిది

పై యంశముల ననుసరించి శ్రీవిద్య బ్రహ్మవిద్యగాను,

ఇహపరసుఖములకు పూర్ణవిద్యగాను జగత్ప్రసిద్ధముగా నున్నది.

ఈ బ్రహ్మవిద్యను ఆదిని పరమేశ్వరుఁడు స్వాంశభూతమైన పరాశక్తికి ఉపదేశించెను, పరాశక్తివలన రుద్ర విష్ణు బ్రహ్మలకు పరంపరగాను—, బ్రహ్మవలన వసిష్ఠ సనకాదులకు వ్యాసాదులకు లభించి ఇది క్రమక్రముగా శంకరాచార్యాది స్వస్వగురుపరంపరగా విస్తరించినది. వారందఱును జీవన్ముక్తులై బ్రహ్మత్వమును పొందిరి. ఇట్లు కామకలాసూత్రముబందు శ్రీవిద్యాగురుపరంపర తెలియుచున్నది.

౪. ఒకకాలమందు శ్రీవిద్యోపాసనాధురంధరులగు అగస్త్యులవారు వారి గురువులును శ్రీనిష్ణుస్వరూపులుపగు హయగ్రీవులను ప్రార్థించగా వారు ఈ లలితారహస్యనామ సహస్రస్తోత్రమును అగస్త్యులవారికి ఉపదేశించినట్లును వారినుండి పరంపరగా జగత్ప్రసిద్ధిగా నున్నట్లును పూర్వపీఠికవల్లను, నామస్తోత్రఫలము ఉత్తరపీఠికవల్లను స్పష్టమగుచున్నది.

మంత్రమహోదధి మొదలగు మంత్రశాస్త్రములందు అనేకమహామంత్రములకు హృదయము, కవచము, మాల, పంజరము, అష్టోత్తరశతనామస్తోత్రము, సహస్రనామస్తోత్రము అను షడంగములు కలవు.

అందువలన శ్రీవిద్యకు ఈ రహస్యనామసహస్రస్తోత్రము అంగభూతముగా నున్నను విద్యలలో శ్రీవిద్య బ్రహ్మవిద్యగా ఎట్లున్నదో సహస్రనామములలో ఇది అనేక రహస్యార్థములు కలిగి నామపారాయణఫలమాత్రమే గాక సాధకజనులకు బ్రహ్మజ్ఞానసాధనభూతమైన ఒక వేదాంతగ్రంథముగాను ఉన్నది.

శ్రీవిద్యయందు గల మంత్రసంకేత చక్రసంకేత పూజాసంకేత ములనే సంకేతత్రయమును పిండాండబ్రహ్మాండ సామరస్యము, అంతరంగవస్తువివరము, జీవబ్రహ్మైక్యము, మహావాక్యార్థ విభాగము మొదలగు అనేకరహస్యము లిందు వివరింపబడినవి గనుక ఇది మహాగ్రంథముగా నున్నది.

ముక్యేపేక్ష గల సాధకజనులు శ్రద్ధాభక్తులు కలిగి శ్రీవిద్యోపాసనపరులై ఈ నామముల అర్థవిచారణవలన బ్రహ్మ జ్ఞానము స్వస్వరూపజ్ఞానము కలిగి ఇహపరసుఖములను పొందఁ గలరు.

ఈ రహస్యనామసహస్రస్తోత్రమునకు ఇదివరలో భట్ట భాస్కర మనే ఒక సంస్కృతవ్యాఖ్యమాత్రము పుట్టినది. అది పండితజనసాధ్యముకాని పామరజనులకు అసాధ్యముగా నున్నం దునను, అర్థాపేక్ష సర్వజనసామాన్యమైనందునను ఆంధ్ర భాషలో ఈ గ్రంథమునకు తాత్పర్యమును వ్రాయు మని అనే కులు ప్రోత్సాహపరిచినందునను పరదేవత నాయం దనుగ్రహ బుద్ధితో నా నిమిత్తము ఇంతవరకు ఇతరులను ప్రేరేపించకుండ నాకు ఆజ్ఞ నొసంగి నాచే వ్రాయించినది. ఈ నామములందు గల రహస్యార్థములలో ఒక సహస్రాంశమును అల్పజ్ఞుఁడనగు నేను తెలిసినొని వ్రాసినట్లు తలంచెదను. సర్వజ్ఞులగు విద్వాంసులు పూర్ణముగా గ్రహించగలరు. భట్టభాస్కరవ్యాఖ్యానాంశ ములకన్న అచ్చటచ్చట కొన్ని విశేషాంశములు విశేషించి ఇందు వ్రాయఁబడినవి.

ఇందు గల 'బ్రహ్మణీ, బ్రహ్మజననీ, బ్రహ్మైకస్వరూపిణీ, శివశక్త్యాత్మికా' ఇత్యాదినామములచేత శుద్ధాద్వైతబ్రహ్మము

ప్రతిపాదించబడుచున్నది. 'గాయత్రీ, వ్యాహృతిః, సంధ్యా, ఛందస్సారా, శాస్త్రసారా, మంత్రసారా, సర్వోపనిషదుద్ధృష్టా' ఇత్యాదినామములచేత కేవల సమయ దక్షిణాచారపరులు శ్రీవిద్యోపాసకులుమాత్రము ఈ నామోపాసనాధికారు లనియు, ఇది చతురాశ్రమవాసులకు ఆవశ్యకమనియు తెలియుచున్నది.

'కులామృతైకరసికా'మొ. ఆరునామములును, 'కౌలమార్గతత్పరసేవితా' అను ఈయేడునామములును కౌలాచారము శ్రీవిద్యయందు కల దని సూచించుచున్నవి; గాని అంతమాత్రము చేత కౌల వామాచారపరులగు శూద్రాదుల కధికారము లేదు. వేదమందు "బ్రాహ్మణోఽస్య ముఖ మాసీత్ ...పద్భ్యాగ్ం శూద్రో అజాయత,సశుస్మ్లేచ్ఛాదయోఽపి చ" ఇత్యాదిప్రయోగము లున్నందున నాలుగువర్ణములప్రసంగము వేదమందున్నను ఎట్లు వేదాధికారము శూద్రాదులకు లేదో ఆ రీతినే ఇచటను గ్రహించవగినది. 'బ్రహ్మగ్రంథివిభేదినీ, తుర్యా, సర్వావస్థావివర్జితా' ఇత్యాదినామములచేత గ్రంథిత్రయరూపమైన శరీరత్రయాభిమానత్యాగము, షట్కమలవిభాగము మొదలగు అంతరంగవస్తునిచారణయు, శుద్ధబ్రహ్మావస్థయు తెలియుచున్నందున ఇది బ్రహ్మజ్ఞాన సాధనగ్రంథములలో ముఖ్యముగానున్నది. శ్రీవిద్యోపాసనయు, రహస్యనామపారాయణయు, అనేకజన్మల పుణ్యముచేత చరమజన్మయందు లభించును. స్వరూపజ్ఞానము, బ్రహ్మత్వము వారికి సిద్ధించునని తెలియుచున్నది.

వామదక్షిణాచార భేదమునుగురించిః—

౫. ఇట్టి సులభమైన బ్రహ్మవిద్యను మన పూర్వాచార్యులగు శంకరాచార్య విద్యారణ్యాద్యాచార్యులు మొదలగు

శిష్టజనుల ఆచరణలోనున్న దీ బ్రహ్మవిద్య. ప్రకృతమందున్న శిష్టజనులు విచారణరహితులగు ఛాందసులు దీనికి దూరముగా నుండవలె నని భ్రమను పొందుచున్నారు ఇందుకు కారణము. మన బ్రాహ్మణులలో కొందఱు అవివేకులు శూద్రాదులకొఱకు తంత్రచోదితములైన వామాచారధర్మముల నవలంబించి సురా పానాది నీచకృత్యముల నాచరించుచు శ్రీవిద్యకు ఇదియే ధర్మ మని వేదోక్తమని తము తమ గురుపరంపర వంశపరంపరగా నున్న దని లోకమునకు కూడ భ్రమను కలుగజేయుచున్నందున ఇది బ్రహ్మవిద్య అనియు, ఇందు సమయ దక్షిణాచారములు వామ కౌళములు అని నాలు గాచారము లున్నవనే విభాగము తెలియని శిష్టజనులు భ్రమను పొందుచున్నారు.

ఈ దురాచారము బ్రాహ్మణులలోనికి వచ్చినకారణము:

శ్లో. ఆంధ్రద్రావిడకర్ణాటా మహారాష్ట్రాశ్చ ఘూర్జరాః,
పంచైతే ద్రావిడాః ప్రోక్తాః వింధ్యా ద్దక్షిణవాసినః.
సారస్వతాః కాన్యకుబ్జా గౌడా ఉత్కల మైథిలాః,
పంచ గౌడా ఇతి ప్రోక్తా వింధ్యస్యోత్తరవాసినః.

ఈ ప్రమాణము ననుసరించి బ్రాహ్మణులు ఆ యా దేశస్థులు పది విధములుగా నున్నారు. వీ రందఱును ఆదిని ఉత్తర దేశమందు సరస్వతీనదీతీరమైన నైమిశారణ్యవాసులే యైనను క్రమక్రమముగా వృద్ధిని పొందినకొలఁది ఆ యా దేశములం దున్నవారికి ఆ యా నామములు కలిగినవి.

కొంతకాలమునుండి పంచగౌడుల ఆచారము విభిన్నము గాను, వేదవిరుద్ధముగాను నున్నందున ద్రావిడ గౌడభేదము కలిగినది. మరికొంతకాలమునకు ఉత్తరదేశమందు మ్లేచ్ఛప్రభు

త్వము కలిగి హిందూ ధర్మములకును, దేవాలయములకును, వర్ణములకును హాని కలిగినది వింధ్యపశ్చిణవాసు లగు బ్రాహ్మణులు వారికి దూరముగా నున్నందున వారి ధర్మములకు హాని రాలేదు. ఇట్లుండగా—

ప్రపంచమునందుగల ఆర లక్షల జీవసముదాయమున్ను సత్వరజస్తమస్సులనే మూడు గుణములయొక్క పాళ్ల భేదము చేత అనేకరీతులు కలిగియున్నది. అటులనే దేవతలు, మంత్రములు కూడ ఆ యా గుణప్రాధాన్యము ననుసరించి మూడువిధములుగా నున్నారు. శుద్ధాద్వైతపరములు, వేదోక్తములు, బ్రహ్మపరములు నగు మంత్రములు, ఆ యా దేవతలు సాత్వికములుగాను, ద్వైతపరమైనవి రాజసములుగాను, కాళీ శ్యామలా వారాహీ ఛిన్నమస్తా ధూమావతీ ప్రేతవారాహీ చండీ తారా - మొదలగునవి తామసములుగాను ఉన్నవి. గాయత్రీ శ్రీవిద్యా శివపంచాక్షరీ నారాయణాష్టాక్షరీ - ఇవి బ్రహ్మపరములు శ్రీదేవి గుణాతీత అయినందున వీ రందఱును పరాశక్తి పరిచారకులుగాను, అంగదేవతలుగాను ఉన్నారు.

౬. పరమేశ్వరుడు లోకములను సృజించి ధూలోక మందు జనులు తమ ఛాయగా నున్న మాయాశక్తికి స్వాధీనములో నుండగలందులకు (౬౪) చతుష్షష్టితంత్రములను, వారి కనుగుణమైన మంత్రములను, దేవతలను వీర్పరిచినాడు. ఈ తంత్రములు, మంత్రములు ప్రపంచమందు గల కామ్యములను బట్టి ఆయాకామ్యములకు ఒక్కొకటిగ వీర్పడినవి. ఇవి రాజస, తామసప్రధానములు. వేదబాహ్యమైన వామకౌలాచారములు కలిగియున్నందున శ్రీదేవి పరమశివుని తిరిగి 'స్వామీ! వేదసమ్మత

మును, ఒకదానివల్లనే ఇహపరసుఖము లన్నియు సిద్ధించు నదియు ఉపదేశించు మని ప్రార్థించగా స్వతంత్రతంత్ర మని శ్రీవిద్యలో కాదివిద్యను, సిద్ధవజ్ర మనే శ్రీచక్రమును ఉపనిష దర్థానుసారమైనవి వేదమార్గసమ్మతము లని వీనిని సృజించినారు. వీని ఆచారము సమయాచార మని దక్షిణాచార మని తక్కిన ౬౪ తంత్రములు వేదబాహ్యములు కౌల మని వామాచార మని సంజ్ఞలు కలవి. శ్రీవిద్య పూర్ణగాయత్రివల్లనే కాదివిద్య యొక్క ఉత్పత్తి గనుక సాత్వికవిద్యగా నుండి సనకాదిమహా ఋషులనుండి పరంపరగా బ్రాహ్మణాచరణలో నుండి సమయ దక్షిణాచారములు కలిగి యున్నది.

౬౪ (అరువదినాలుగు) తంత్రములలో చేరిన రాజస తామస మంత్రములు ఆయా దేవతలలో కొన్ని మిశ్రమములు కలవు. మిశ్రమములందు శ్రీవిద్యాపంచదశమంత్రమున్ను నిత్యాదేవతలు ప్రచారము కలిగినను వామాచారముగా నున్నందునను క్షత్రియాది త్రైవర్ణికుల ఆచరణలో నున్నవి.

పరశురామ దత్తాత్రేయ కపిల దుర్వాసాదులు కౌల వామాచారపరులై ఈ రెండు ఆచారములనుగురించి కులా ర్ణము మొదలగు అనేక గ్రంథములను వ్రాసినారు.

సనకసనందనాదులు వసిష్ఠాదులు సమయదక్షిణాచార పరులు. వీరు బ్రాహ్మణులకొఱకు సనకాది పంచ సంహితలను వేదమార్గసమ్మతముగా వ్రాసినారు. ఇందువలన బ్రాహ్మణులు తంత్రమార్గమందు ఆ యా మంత్రోపాసన కూడ దనియు క్షత్రియాదిత్రైవర్ణికులకు తురీయాశ్రమాధికారమందు మహా

వాక్యోపదేశము లేనట్లు శ్రీవిద్యాపూడశాక్షరీవిద్యయు, మహా పాదుకయు వారికి ఉపాసించుటకు అధికారము లేదు.

వీరు ఎవరికి విహితమైన ఆచారమును వారు ఆచరించు టకే అధికారులు. శూద్రాదులు దక్షిణాచారమును, బ్రాహ్మ ణులు వామకౌలముల నాచరించినపుడు శాస్త్రమయీ వర్ణా శ్రమవిధాయినీ అనే నామాధిదేవత యగు శ్రీదేవియొక్క ఆజ్ఞోల్లంఘనదోషు లగుదురు.

౭. బ్రాహ్మణులు విహితఫలాపేక్ష కలిగి తంత్రవచనము లను ప్రమాణముగా గ్రహించి వామకౌలాచారములందు ప్రవేశింతు రనియు, శుభాగమ పంచకానుసారమే బ్రాహ్మణులకు శ్రేయస్కర మనియు, వేదవిరుద్ధాచరణమును బ్రాహ్మణులు ఆచ రించినపుడు వారు భ్రష్టు లగుదు రనియు, సురాపాన ప్రాయ శ్చిత్తార్హు లగుదు రనియు, ఆపాం క్తేయు లగుదు రనియు వారిని బహిష్కరించవలెనని శ్రీగౌడపాద శంకరాచార్య విద్యా రణ్యాదులు తమ తమ గ్రంథములందు వక్కాణించిరి.

ఇటుల అనేక ప్రమాణము లున్నను మన బ్రాహ్మణులలో కొందఱు సాహసులు శ్రీవిద్యోపాసనలో వామాచారము నవ లంబించి సురామాంసాదులతో దేవతార్చనాదుల నాచరించుచు, సురాపానము చేయుచు,నిర్లజ్జతో తామును శిష్టజనులమే యని తిరుగుచు లోకులనుగూడ భ్రష్టులనుగాఁ జేయుచున్నారు. వీరిని చూచి శ్రీవిద్యయే దురాచార మనియు, దానిని తలఁచకూడ దనియు శిష్టజనులకు సంశయమును, భ్రమమును కలుగఁజేయు చున్నారు.

వీరిమూలముగా బ్రహ్మవిద్య యగు శ్రీవిద్యకు గొప్ప

అప్రతిష్ఠ కలిగినది. పూజ్యమై సర్వోత్తమమైన బ్రహ్మవిద్యగా నున్న ఇట్టి శ్రీవిద్యాయం దధికారులగు మన దేశములయం దున్న పంచద్రావిడబ్రాహ్మణులకు శూద్రార్హమైన వామా చార మెట్లు తటస్థించిన దని పద్దలతో యోచింపగా తెలిసిన దేమనఁగా:—

కాశ్మీరాది—ఉత్తరదేశమందును, వంగ మైథిలాదిదేశము లందును ఆదినుండియు శూద్రభైరాగులు, కాపాలికులు మొద లగువారును, గౌడబ్రాహ్మణులును తురుష్కరాజ్యపాలనచేత వేదబాహ్యులై తంత్రమార్గముల నవలంబించి వామకౌలమ తావలంబన కలవారై ఉన్నారు. పంచద్రావిడబ్రాహ్మణులలో మహారాష్ట్రులు, కరాడీలు, కొంకణదేశస్థులు అని మూఁడు తెగలుగా నున్నారు. వారిలో కొందఱు పరశురామసృష్టిలోని వారు పరశురామ సూత్రప్రకారము, మరికొంతఱు దత్తాత్రేయ మతానుసారముగను ఈ రెండుతెగలవారు వామాచార ముగా శ్రీవిద్యా శ్రీచక్రార్చనలను-ఆచరించుచున్నారు. తక్కిన దేశస్థులు కొందఱు భైరవతమతావలంబులు, కొందఱు అద్వైత మతావలంబులు కలరు. వారిలో అద్వైతమతస్థులు సమయదక్షి ణాచారప్రకారము శ్రీవిద్యోపాసన కలవారనేకులు గలరు.

ఇఁక ఘూర్జరులు గౌడదేశమధ్యస్థులు నవీనమైన వల్లభ మతస్థులుగా నున్నందున వారు శ్రీవిద్యాచరణలోను వామా చారపరులుగా నున్నారు. దక్షిణదేశస్థులగు ద్రావిడ బ్రాహ్మ ణులు సమయదక్షిణాచారపరులుగా నున్నారు. ఒకానొకరు వామాచారు లున్నచో వారు బ్రాహ్మణబృందముచే బహిష్క రింపఁబడి యున్నారు.

కర్నాటక—ఆంధ్రదేశములందు నివసించునట్టివారిలో కొందఱు కాశీ నవద్వీపములకు విద్యాభ్యాసముకొఱకు వెళ్లి విద్వాంసులై గౌడ (ణ) బ్రాహ్మణులవద్ద శ్రీవిద్యాపూర్ణదీక్షను పొంది వామాచారపరులై శ్రీవిద్యయందు సమయదక్షిణాచారభేద మున్నదనే జ్ఞానమే లేక ఈ వామాచారమే ఈ విద్యకు ప్రధాన మనే నమ్మకము కలవారై ఆచరించుచు, వారు స్వదేశమునకు వచ్చి తమ శిష్యులకు కోరినవారికి, కోరని వారికికూడ వామాచారముగా శ్రీవిద్యామంత్రదీక్షల నిచ్చుట వల్ల ఈ దురాచారము అంతకంతకు ప్రబలమైనది

ఇందు మద్యపానమత్తత, స్వస్త్రీ పరస్త్రీ భేదరాహిత్యము మొదలగు దురాచారము లున్నందున ఇహామందును పరమందునుకూడ సుఖము నిచ్చు నని వారు సంకల్పించుచు శ్రీవిద్యోపాసన అనే మిషపైని త్రాగుబోతులై లజ్జావిహీనులై తిరుగుచున్నారు.

ఇటులనే రామానుజ మత మనే పేరతో కొందఱు వైష్ణవులు జాతిభేదము లేకుండ మద్యపానము చేసి స్థూలశరీరాభిమానము స్వపరభేదము లేనివారై, స్వేచ్ఛాచారులై ఆనందించుచున్నారు

కనుక నిట్టి వామాచారము గలవారికి ప్రజ్ఞులు దూరముగా నుండి, బాగుగ గురుసంప్రదాయమును తెలిసికొని సర్వసామాన్యముగా నున్న వేదమార్గమైన శ్రీవిద్యాదీక్షను పొంది ఆత్మానాత్మవిచారము గలవారును, దైవానుగ్రహము కలవారునై ఇహపరసుఖములను పొందఁగలరు.

ఆ. శుభాగమపంచక మను సనకాది సంహితలు అంతట

లభించుట లేదుగదా! ఈ వామదక్షిణాచారభేద మెట్లు తెలిసికొనుట? అనిన మనలో అందఱును వేదాభ్యాసము ధర్మ శాస్త్రజ్ఞానము కలవారు కారు. పండితులు పామరులుకూడ గలరు. ప్రతిగ్రామమందు నాలుగు వర్ణములవారును నివసించు చున్నను ఎవరి యాచారప్రకారము వారు ఉండలేదా? అటులనే శిష్టాచారము వేదసమ్మతము గలది సమయాచార మనియు, లోకనింద్యము వేదబాహ్యము వామ మనియు గ్రహించవలెను.

శ్రీవిద్యోపాసకులలో వామదక్షిణాచారములను తెలిసి కొనే లక్షణములు:—

సమయాచారస్వరూపము

ఈ సహస్రనామార్థవిభాగమం దచ్చటచ్చట సూక్ష్ము ముగా ఈ విభాగము మాచే చూపింపఁబడినది. అదియే కొంచెము విస్తరించి నిరూపింపఁబడుచున్నది.

సమయశబ్దమును పూర్వాచార్యులు వేదపరముగా అన్వయించిరి. బ్రహ్మైక్యభావనయే సమయశబ్దనిర్వచనము. వేదసమ్మతముగా శ్రీచక్రార్చనాదులు జరుపుట, బాహ్యపూజా కలాపము దక్షిణాచార మని, అంతర్ముఖులై అంతరంగవస్తు విచారణ చేసి సహస్రారకమలమందు శ్రీచక్రము నైక్యము సంపాదించి బిందుమండల మగు ద్వాదశాంతమందు చిచ్చంద్ర నితో పరాస్వరూపవహ్నిని ఐక్యమును భావించి అందు బ్రహ్మైక్యమును భావించుట సమయాచార మని రూఢి. ఇది అంతర్యాగము. ఈ అంతర్యాగబహిర్యాగములు రెండును కౌల సమయాచారులకు భిన్నముగా నున్నవి.

దక్షిణాచారసంప్రదాయమందు దక్షిణామూర్తి ఋషి, కామేశ్వరీ కామేశ్వరు లధిదేవతలు. కల్పసూత్రప్రకారము వేదసమ్మతముగా రాజోపచార దేవోపచారములను జరుపుట, దక్షిణ (కుడి) హస్తముతో పూజాకలాపము కలశ సామాన్యార్ఘ్యము, విశేషార్ఘ్యము లనే పాత్రత్రయము.

శ్లో. విప్రాక్షోణిభుజో విభ స్తురికరే క్షీరాజ్యమధ్వాశనై:,
త్రిచక్రే యజనం క్రమేణ విహితం కత్తుర్ఘటీనై ర్నరై:.

ఇత్యాది వసిష్ఠ సంహితోక్త ప్రకారము బ్రాహ్మణులు క్షీరద్రవ్యముతో విశేషార్ఘ్యపాత్రసాదనము, పూజాంతమునందు సువాసినీ బ్రాహ్మణభోజనాదికము—ఈ ధర్మములు కలవి సకల దక్షిణాచారము లని తెలిసికొనవలెను.

కౌల వామాచారలక్షణము

భైరవుడు ఋషి భైరవీ భైరవు లధిదేవతలు పరశురామ సూత్రప్రకారము పూజాకలాపము ౯-౧౦-౧౫ వరకు పాత్ర సాదనము, వామ (ఎడమ) హస్తముతో తర్పణాదికము, సురామాంసాదికముతో పూజ, ప్రత్యక్షయోనిపూజ, దేవీ వామహస్తమందు పూజాసమర్పణము, యవనికాభ్యంతరమున (తెరచాటున) పూజ, నానాజాతి స్త్రీలయందు సువాసినీపూజ, కులస్త్రీనియామకము—ఈ లక్షణములు కలవి వామాచార కౌలాచారము లనియు; అంతర్యాగమందు స్వాధిష్ఠానకమల మందు బిందుస్థానభావనయు, అచటనే లయభావనయు వీరి మతము. కౌళులలో పూర్వకౌళు లని ఉత్తరకౌళు లని భేదము కలదు. వారివారి ఆచారభేదములు స్మర్తవ్యార్హములు కానందున వ్రాయలేదు.

17637

పైని ఉదాహరించిన అంశములను పూర్వాచార్యులు ఆయా గ్రంథములందు వాకొనిరి

౨. సమయాచారమందు బ్రహ్మవిద్యగురుపరంపరః—

ప్రకాశరూపం శివ మాదినాథం పరాంబికాం శంకర మాదిదేవమ్,
నారాయణం పద్మభువం వసిష్ఠం శక్తిం చ తత్పుత్ర పరాశరం చ.
వ్యాసం శుకం గౌడపదం మహాంతం గోవిందయోగీంద్రమథాస్యశిష్యం,
శ్రీశంకరాచార్య మథాస్య పద్మపాదం చ హస్తామలకం చ శిష్యమ్,
తం తోటకం వార్తికకార మన్యా నస్మద్గురూ సంతత మానతోఽస్మి.

(వసిష్ఠసంహితాయాం)

ఇందు పూర్ణదీక్షాక్రమము:—

శుద్ధా బాలా చ మాతంగీ గరవో గణప స్తథా,
సౌభాగ్యవిద్యా వారాహీ తిరస్కారిణికా తథా,
లోపాముద్రా తృతీయాంబా ప్రాసాదా సమషోడశీ,
శ్రీపరాషోడశీ చైవ శ్రీమహాపాదుకా తథా,
ఏవం పూర్ణాభిషిక్తానాం జపక్రమ ఉదాహృతః.

ఇట్లు (౧౬) పదునారుమంత్రములు పూర్ణదీక్షకలవి.

శ్యామలా వారాహీలను ప్రత్యేకము పీఠవిద్యలుగా గ్రహించినపుడు వామమార్గముగా పూజనీయలైనను ఇచట శ్రీవిద్యాంగదేవతలుగా గ్రహించుటవలన దక్షిణమార్గముగనే పూజింపబడుచున్నారు. ఇది శ్రుతిస్మృతివిహితమై, శిష్టజనాదరణీయమై యున్నది.

బ్రాహ్మణస్త్రీలకును, క్షత్రియాదిత్రైవర్ణికులకును బాలా పంచదశీలవరకే అధికారము. బ్రాహ్మణులకు తప్ప ఇతరులకు షోడశినుంచి పైమంత్రాధికారము లేదు.

ఇఁక వామాచారమందు గురుపరంపరాక్రమము:—

శ్రీనాథాదిగురుత్రయం గణపతిం పీఠత్రయం భైరవం
వీరాద్యష్ట చతుష్టయష్టినవకం వీరావళీపంచకమ్,
శ్రీమన్మాలిని మంత్రరాజసహితం వందే గురోర్మండలమ్.

వీరికి (3౨) ముప్పదిరెండు మంత్రములు పూర్ణదీక్ష అని వాడుక గలదు.

"శుద్ధా బాలా చ మతంగీ ద్వాదశార్ధా మతంగి వీక్ష్యాది క్రమేణా నుత్తరాచర్యన్తా ద్వాత్రింశద్దీక్షా స్తంత్రేషు ప్రసిద్ధాః. సంప్రదాయ క్రమయుతా ద్వాత్రింశద్దీక్షా దీక్షితాంతఃకరణైః పురుషధారేయై రేవ లభ్యా నాన్యై రితి."

ఈప్రకారము భట్టభాస్కరవ్యాఖ్యానమందు (౨౫) ఇరవై అయిదవ నామము 'శుద్ధవిద్యాంపరాకారద్విజపజ్యోద్వయోజ్జ్వలా" అను నామవ్యాఖ్యానమందు వ్రాయఁబడినది. వీనిలో శ్రుతి స్మృతి విరుద్ధాచారములు గలవి చాలా ఉన్నందునను, శుద్ధమైన కౌల వామాచారములందు శ్రీవిద్యాషోడశాక్షరీమహాపాదుకా మహావాక్యాదులు లేనందునను, ఈ (3౨) ద్వాత్రింశద్దీక్షోపద్ధతివారు సంహితలలో చెప్పిన దక్షిణాచారపరులు కారు. శుద్ధకౌలవామాచారులును కారు.

వేదోక్తమైన శ్రీవిద్యోపాసకులగు కొందఱు బ్రాహ్మణులు సమయాచారదీక్షలో చెప్పిన షోడశీమహాపాదుకాదులును వామాచార కౌలాచారములలో చెప్పిన మాలిని మొదలగు మంత్రములు కలవి ముప్పదిరెండు మంత్రములు, 3౨ దీక్షలు కల వని ప్రత్యక్ష వామాచారపరులై వాడుచున్నారు.

కాన వీరిది సంకరమతముగాఁ గనపడుచున్నందున శ్రుతిస్మృతి బాహ్యమై వామములోనే చేరియున్నది.

వసిష్ఠసంహితాయాం:—

శ్లో. భగవ న్సర్వతంత్రాణి భవతోక్తాని వై పురా,
లేపి మన్యోన్యసాపేక్షా క్షాయతే మతివిభ్రమః.
కస్తాత్తు నిరపేక్షం వై తంత్రం కాపాం పద ప్రభో.

ఇతి దేవ్యా ప్రార్థిత ఉవాచ శంకరః:—

శ్లో. శృణు కాదిమతంత్రం త్వం పూర్ణ మన్యానపేక్షయా,
గోప్యం సర్వప్రయత్నేన గోపన స్తంత్రచోదితః.
లలితావిద్యయా విద్యా మన్యాం యంత్రేణ వాఽమునా.
యంత్ర మన్య త్సమం వేత్తి యోఽపి స్యా న్మూఢచేతసః.

శ్లో. గదుక్తమ్యదే స్థిత్వా స్వయమేవ సదాశివః,
ప్రశ్నోత్తరపరై ర్వాక్యై స్తంత్రం సమవతారయత్.

శ్రీవిద్యాతంత్రం స్వతంత్ర తంత్ర మితి శ్రీచక్రం సికవజ్ర మితి శ్రుతిస్మృతిపురాణసిద్ధాని లహూని వచనాని సంతి.

ప్రకృతమందు యుగధర్మము ననుసరించి జనులకు విపరీతాచారములం దాసక్తియు, సదాచారములందు ఉపేక్షయు కలుగుచున్నవి. "ఆచారః ప్రథమో ధర్మః. ఆచారహీనం న పునంతి వేదాః. ఆహారశుద్ధౌ సత్వశుద్ధిః" వీని ననుసరించి ప్రాజ్ఞులు వివేచన కలవారై సదాచారప్రవృత్తి గలవారగుదురు గాక! అని పరదేవతను ప్రార్థించుచున్నాను.

పరిహారము

సురాపాన ప్రాయశ్చిత్తము

సర్వాధికారముగల పంచద్రావిడబ్రాహ్మణులందు వామాచారప్రవృత్తి ఆదియందు అజ్ఞానకృతమే గాని బుద్ధిపూర్వకము గాదని పైని చెప్పిన ఆగమనకారణములవల్ల తెలియుచున్నది. ఇది పరంపరగా వ్యాపించినందున స్వధర్మము సమయాచారము కలదనే జ్ఞానము లేనందున శ్రీవిద్యకు ఇదియే ధర్మమనే నమ్మికతో తరువాతివారుకూడ పరమార్థమందు కోరికతోనే ఆచరించుచున్నారు. ఇందువల్ల శ్రీవిద్యకు గొప్ప అప్రతిష్ఠ కలిగినది. వీరిలో పశ్చాత్తాపము గలవారు యుక్తాయుక్తవివేచనత కలవారు ఒక తెగగాను, జిహ్వాచాపల్యమున మద్యపానాసక్తితో నాచరించువారు రెండవ తెగగాను ఇట్లు రెండు విధములుగా నున్నారు.

'వృద్ధిమిచ్ఛన్తూలచ్ఛేదనం' వృద్ధిని కోరుచునే మూలమును ఛేదించినట్లు, అణుమాత్రముగ సత్వగుణము కలవారు దానిని ఆహారాదులచేత వృద్ధిని జేయమునుకూడ పొందించవచ్చును. జలహోమముచేత అగ్ని శాంతించినట్లు తమోగుణమును, బుద్ధిమాంద్యమును, చిత్తభ్రమ మొదలగు దుర్గుణములను గలిగించు మద్యపానమువలన మునుపున్న అణుమాత్రమైన సత్వగుణమునుగూడ నశింపజేసికొన్నవారై చండాలప్రాయులగుదురు.

దురహంకారులగు పానాసక్తులకు పరిహారము లేదు. వీరిలో ఒకటవ తరగతివారు వివేకము కలిగి, తమ దురాచారము అజ్ఞానవశముచే సంభవించినదనే పశ్చాత్తాపము గల వారైనపుడు దిగువ నుదాహరించినప్రకారము శ్రుతిస్మృతి విహితమైన సమయాచారములోనికి రాగలరు.

వీరికి గురుపరంపరయు మంత్రములు మార నక్కరలేదు. మనము చేసిన సత్కర్మలవల్ల మన పితృదేవతలు ఎట్లు తరించుచున్నారో, ఆ రీతినే వీరు వివేకులై సదాచారసంపన్నులైనందున వీరి గురుపరంపరయు, పితృదేవతలుకూడ నరకకుండముల నుండి తప్పినవారై ఉత్తమలోకములను పొందగలరు.

"పశ్చాత్తాపేన శుద్ధ్యతి" అని ధర్మశాస్త్రము. అట్టి పశ్చాత్తాపము లేనివారికి అధోగతియు, నరకకుండములు సిద్ధముగనే యున్నవి. వీరు మోహినీమాయలో మునిగి మనకు కొన్ని సమాధానములు చెప్పుచున్నారు. వాని నిజస్థితిని విచారించిన, వారిది భ్రమ అని తెలియుచున్నది.

వామాచారమువల్ల ఇహమందు సకలైశ్వర్యములు కలుగు నని, ఆ రీతినే పరమున్ను కలుగు నని వారు భావించుచున్నారు. కాని విచారింపగా ఉత్తమాధికారులు, సత్కుటుంబములలోనివారుగా నుండువా రెవరైతే అంధపరంపరగా వామాచారప్రవృత్తిలో దిగిరో వారికి వంశనాశనమో, దారిద్ర్యనాశనమో భగవత్స్థితి మారి త్వరలోనే సంభవించుట, వారివంశస్థులు దారిద్ర్యబాధల ననుభవించుట ప్రత్యక్షముగా చూచుచున్నారము

స్వకులాచారమం దన్నవారి పుణ్యాగారతమాన్యానుసారముగా ఇహపరసుఖములు కలుగుచున్నవి. శ్రీవిద్యోపాసకులకు బ్రహ్మజ్ఞానసంపత్తి, జీవన్ముక్తి ప్రత్యక్షముగా నున్నవి. 'వర్ణాశ్రమవిధాయినీ, అన్నదా, వసుధా, జ్ఞానరూపిణీ' అనే బిరుదులుగల శ్రీదేవీభక్తులకు ఇహపరసుఖము ప్రత్యక్షముగా కలదు. ప్రతికూలముగా నడచినవారు శ్రీదేవికి అగ్రహాపాత్రులు. మరికొందలు వామాచారప్రకారము తీర్థప్రసాదములు స్వీకరించిన

వారికి అంతరికిని వానికుపిమవల్ల పరాహంతా చిదానంద లాభము కలుగు నని చెప్పుచున్నారు. అది సురాపానగుణమగు మతిభ్రమగా నున్నది. త్రాగుబోతులు గానము, నృత్యము, మోహము, రోదనము, హాసము, ప్రలాపము, ఆశుకవనము ఇత్యాదిచేష్టలు కలిగి యుండుదురు. పరస్త్రీలు దాసుకులస్త్రీలు వీరికి కులపూజాంగనలు. ఇట్టి ఆనందము శునకసూకరాదులు కూడ సదా పొందుచున్నవి. ఆ యానందము తుచ్ఛకము గాన వీరి స్వేచ్ఛాచారము మృగముల పశువుల ఆనందమువంటిది.

కౌలవామాచారములుకూడ వేదోక్తములని, యాగాదులందు సోమపానము,మాంసభక్షణము ఎట్లు విహితమో ఆరీతనే తమది దేవీయాగమని అందురు. వేదమునకు, సురాపానమునకు లేజస్తిమిరన్యాయము "శ్రౌ. న సురాం పిబేత్, న కలంజం భక్షయేత్, న పరదారాన్ గచ్ఛేత్." అని వేదము సురాపానాదులను నిషేధించుచున్నది. యాగములు వీరివలె తెరచాటున చేయుటలేదు. స్త్రీలుకూడ నిందింతు రని వీరికి తెరచాటు తంత్ర చోదితము వీరివలెను సురామాంసాదులతో యాగములు నిత్యము చేసేవారు లోకములో మాలమాదిగలు, మ్లేచ్ఛులు, యూడిగ మొదలగు హీనజాతులవా రనేకులు గలరు. వీరి కిని స్వకులాచారముగాన వారి కన్న ఎక్కువఫలము సిద్ధించుట నిజము. "శ్రౌ. త్రిపురోపనిషత్తులలో—పరిసృతం రుషమాజం పలం చ.....సుకృతి సిద్ధి మేతి" ఇందుగల పరిసృతం, రుషం, ఆజం పలం చ-ఈ శబ్దములను వీరు సురా మత్స్య ఛాగమాంస ములను అన్వయించి శ్రేయను పొందుచున్నారు. పరిసృతం = సంవిదాసవము, రుత్స్యం - జీవభావము, ఆజం పలం మూలప్రకృతి, ఇంద్రియసముదాయమున్ను. ఇది రహస్యార్థము.

ఈశ్రుతికి అర్థమును విద్యారణ్యులవారు సదాచారదీపికలో విరివిగా వ్రాసినారు. ముందు చూడఁగలరు. మాచే వ్రాయఁబడిన కామకలాసూత్రముల ఆంధ్రవ్యాఖ్యానమందు విరివిగా నున్నది. కాన వీరిభావము భ్రమ యనక తప్పదు.

పశ్చాత్తాపము గలవారికి పరిహారము

వసిష్ఠసంహితాయాం—'శ్లో. కృత స్యాఖిలపాపస్య క్షానతోఽక్షాన తోఽపివా, ప్రాయశ్చిత్తం పరం ప్రోక్తం పరాశక్తేః పదస్మృతిః.తత్రైవ— ఇదం చ శృణు దేవేన్ద్రి రహస్యం పరమం మహత్, సర్వేషామేవ పాపానాం యాగపద్యేన నాశనమ్, భక్తిశ్రద్ధాసమాయుక్తః స్నాత్వాఽన్తర్జలసంస్థితః. అష్టోత్తరసహస్రం తు జపేత్పంచదశాక్షరీమ్, ఆరాధ్య పరమాం శక్తిం ముచ్యతే సర్వకిల్బిషైః.' ఇత్యాద్యనేకవచనాని శ్రుతిధర్మశాస్త్రసిద్ధాని సంతి.

తా. అజ్ఞానవశమున బ్రాహ్మణుఁడు వామాచారపరంపరలో శ్రీవిద్యాదీక్షను పొందినపుడు సమయదక్షిణాచారములు అగ్రవర్ణోచితములు గల వని తెలిసికొని దక్షిణాచారమందు చేరుటకు కోరికకలిగినపుడు స్నానముచేసి నిత్యకర్మానుష్ఠానానంతరము సకలదురితక్షయార్థము సంకల్పముచేసి శ్రీలలితాంబను పూజచేసి, అష్టోత్తరసహస్రము (౧౦౮౮ వేయిన్ని ఎనిమిదిమారులు) శ్రీవిద్యాపంచదశీమంత్రమును జపించి శ్రీదేవికి సమర్పించి, అంతేటినుండియు వామాచారమును పరశురామతంత్రమును మాని కల్పసూత్రప్రకారము శ్రీచక్రార్చనాదులను జరపవలెను. అట్లు చేసినవారు పరిశుద్ధులగుదురు.

పైనుదాహరించిన అంశములందు గల లోపములను విమర్శించి నాకు తెలిపినచో సమాధానమును తెలుపఁగలను.

ఇట్లు విద్వజ్జనవిధేయుఁడు

సింహంభట్ల రామమూర్తిశాస్త్రి

ఉపోద్ఘాతము

ఆర్యులగు విద్వన్మహాజనులకు విజ్ఞాపనము:—

శ్రీలలితాసహస్రనామస్తోత్రము సకలజనులకును ఇహపరసాధనములలో నగ్రగణ్యముగా నున్న దను విషయము ప్రసిద్ధముగా నున్నది. దీనికిఁ గారణము:—

ప్రపంచమునందుఁ గల సకలప్రాణులు సుఖమును గోరి వ్యయప్రయాసలతో సకలకార్యముల నాచరించుచున్నారు. అట్టి సుఖమునకు పరిణామము ఆనందము. ప్రపంచమునందుఁ గల సకలవిధానందములు బ్రహ్మానందముయొక్క ప్రతిబింబములు గాను, వాసనలుగాను ఉన్నందున, ఆ యానందము లన్నిటి కంటె బ్రహ్మానందమే ముఖ్యమైనది. అది లభించుటకు స్వస్వ రూపపరిజ్ఞానము (తన నిజరూపమేది ? ఎట్టిది ? అని విచారించి వాస్తవమును తెలిసికొనుటయే) ముఖ్యసాధనము. ఇందు కొఱకు సకలసత్కర్మలు, తపస్సులు, దానములు, ధర్మములు నేర్పడినవి.

ఇక్కాలమందలి జనులు ఆలసులు, మందబుద్ధులు, అల్పాయుష్కులు, క్షుద్రభోగములం దాశ గలవారలుగా నున్నందున లోకమాత యగు పరదేవత సకలజనులయం దను గ్రహబుద్ధితో వశిన్యాది వాగ్దేవతల కాజ్ఞాపించఁగా వారు బ్రహ్మానందసాధనములగు అనేక రహస్యార్థములు గల ఈలలితా

రహస్య సహస్రనామస్తోత్రమును రచించిరి. ఈ నామములందు శరీరరహస్యము, శ్రీవిద్యారహస్యము, శ్రీచక్రరహస్యము, మాతృకారహస్యము, పిండాండబ్రహ్మాండములందుఁగల రహస్యములును, సకలోపనిషదర్థముతో ప్రకాశించుచున్నవి. భక్త జనులలో అనేకులకు సంస్కృతజ్ఞానము శూన్యము. అయినను ఇహపరసుఖమందు కోరిక సర్వజనసామాన్యముగా నున్నది

ఈ నామములందు మంత్రసంకేత, చక్రసంకేత, పూజా సంకేతములు అను అనేకరహస్యార్థములు ఇమిడి యున్నవి. నామసంస్మరణము—మోక్షార్థానుభవమును, అర్థానుభవమును, శ్రద్ధాభక్తులను కలుగఁజేయును. పరాశక్తి పరమశివులు—కామేశ్వరి కామేశ్వరులుగా అవతరించి శ్రీవిద్యా శ్రీచక్ర రూపముగా నుండి సృష్టికి మాతాపితరులుగా నున్నారు. ఈ నామములకు సంపూర్ణమైన అర్థమును పరమశివుఁడును తెలిసికొనలేదు. పరాశక్తికే తెలియును. ఈ నామము లన్నియు అన్ని మంత్రములుగా నున్నవి.

ఈ మంత్రార్థమును ఆంధ్రభాషలో వెల్లడింపవలె నని అనేకులు నన్ను ప్రోత్సాహపఱచినందున వారికోరికను పరదేవతాజ్ఞగా నేను శిరసావహించి కించిద్భుఁడనైనను పరాశక్తి కృపచే నాకుఁ గల జ్ఞానానుభవముతో ఆంధ్రభాషయందు ఈ రహస్యనామసహస్రమునకుఁ దాత్పర్యమును, విశేషార్థములను వ్రాయఁబూనితిని.

చరమజన్మమునందుఁగాని శ్రీవిద్య లభింపదు. ఆట్టి భక్తులకును, నాలుగాశ్రమముల వారిని అజ్ఞానాశక్తతలచే

సంభవించిన వారి వారి యాశ్రమధర్మలోపములకును ఈ నామ పారాయణము నిష్కృతియై సంపూర్ణ ఫలము నిచ్చునదిగా నున్నది. దీని ఫలము మూఁడవ అధ్యాయమందు విరివిగా చెప్పఁబడినది. ఇహపరసుఖములను కోరువారికి ఈ లలితా సహస్రనామ పారాయణము ముఖ్యసాధనముగా నున్నది. ఇయ్యది దేహాయాసము, ద్రవ్యవ్యయము లేకయే పాఠకులకు సకలైశ్వర్యములను, జీవన్ముక్తిని అచిరకాలములో నిచ్చును.

ప్రాజ్ఞులగు విద్వజ్జనులు ప్రతినామమునకు తాత్పర్యమును పరిశీలించి దోషములను పరిత్యజించి విశేషార్థములను గ్రహింతురుగాక!

సర్వే జనా స్సుఖినో భవంతు

ఇట్లు

విద్వజ్జనవిధేయుఁడు

సింహంభట్ల రామమూర్తిశాస్త్రి

అకారాది నామ సంఖ్యానుక్రమణిక

౯౬౦ అకాన్తా
౯౬ అకుళా
౪౯౯ అఖమాలాది
౫౫౩ అగ్రగణ్యా
౫౧౭ అచ్యుతాది
౫౫౪ అచిన్త్యరూపా
౯౬౬ అజా
౬౬౩ అజాజైత్రీ
౯౯౩ అజ్ఞానధ్వాన్త
౬౦౯ అతిగర్వితా
౫౪౯ అదృశ్యా
౯౯౯ అదృశ్యచారిత్రా
౯౯౧ అనఘా
౫౦ అనవద్యాఙ్గీ
౯౬౬ అనర్ఘ్యకైవల్య
౬౯ అనాకలితసా
౬౯౬ అనాదినిధనా
౪౯౫ అనాహతాబ్జ
౯౧౫ అనిర్వృతిప్రదా
౬౭౩ అనుగ్రహదా
౫౪౧ అనుత్తమా
౯౬౦ అనేకకోటి
౯౭౦ అన్తర్ముఖ
౬౪౬ అపరిచ్ఛేద్యా
౬౬౯ అపర్ణా
౪౧౩ అప్రమేయా
౯౯౦ అభ్యాసాతిశయా
౫౩౭ అమలిన్
౯౧౪ అమూర్తా
౪౯౩ అమృతాది
౬౧౬ అమేయాత్మా
౯౯౪ అమ్బా
౬౯౫ అమ్బికా
౪౬౭ అయీ
౯౯౪ అయోనిః
౩౭ అరుణారుణ
౬౯౪ అవరదా
౩౯౯ అవ్యక్తా
౯౯౬ అవ్యాజకరుణా
౬౭ అశ్వారూఢా
౧౫౫ అష్టమీచన్ద్ర
౬౬౬ అష్టమూర్తి
౫౧౫ అస్థి సంస్థితా
౧౦౩ ఆజ్ఞాచక్రాన్తరాళ
౫౬౧ ఆజ్ఞాచక్రాబ్జ
౬౧౭ ఆత్మా
౫౯౩ ఆత్మవిద్యా
౬౧౫ ఆదిశక్తిః
౭౬౯ ఆనన్దకలికా
౯౯౪ ఆబాలగోప
౬౯౫ ఆబ్రహ్మకీటజనని
౪౭౬ ఆరక్తవర్ణా
౯౭౬ ఆలోధనా
౬౫౯ ఇచ్ఛాశక్తిజ్ఞాన
౪౧ ఇన్ద్రగోపపరికీ క్ష
౫౯౪ ఇన్ద్రధనుఃప్రభా
౭౧౬ ఈశా
౭౭౧ ఈశ్వరీ
౯౪౯ ఉదారకీర్తిః
౬ ఉద్యద్భానుసహస్రాభా
౯౪౬ ఉద్దామవైభవా
౬౯౧ ఉన్మేషనిమిషో
౬౩౩ ఉమా
౧౬౫ ఏకాకినీ
౭౬౩ ఓజోవతీ
౭౬ ఓడ్యాణపీఠవాసినీ
౫౯౦ కటాక్షకింకరీభూతకమలా
౯౬ కదమ్బమఞ్జరిక్లృప్తకర్ణపూరమనోహరా
౬౧ కదమ్బవనచారిణీ

౬౦ కదమ్బవనవాసినీ
౩౨౩ కదమ్బకుసుమ
౩౧ కదకాద్రిద
౯౬౪ కనకాఙ్గనక
౭౯౩ కపర్దినీ
౪౪౯ కమలాక్షనిషే
౯౦ కరాఙ్గులినఖో
౩౨౬ కరుణారస
౨౬ కర్పూరవీటికా
౬౧౭ కలానాథా
౭౯౪ కలారూపా
౩౨౯ కలాలాపా
౩౨౭ కలావతీ
౪౪౪ కలికల్మషనాశినీ
౯౪౯ కల్పనారహితా
౯౦౩ కల్యా
౩౨౪ కల్యాణీ
౬౧౧ కళాత్మికా
౭౯౭ కళావిధ
౪౧౩ కాకినీరూప
౪౪౬ కాత్యాయనీ
౩౩౦ కాదమ్బరీ
౩౯౯ కాన్తా
౯౬౧ కాన్తార్ధవిగ్రహా
౪౪౫ కాన్తి
౪౬౪ కాన్తిమతీ
౩౨౨ కామకళారూపా
౯౬౩ కామకేళి

లలితా—3

౪౯౯ కామకోటికా
౬౩ కామదాయినీ
౭౯౪ కామధునీ
౩౭౪ కామపూజితా
౭౯౬ కామరూపిణీ
౭౯౬ కామసేవితా
౬౨ కామాక్షీ
౩౯ కామేశగ్రాతసౌ
౩౦ కామేశబద్ధ
౩౨౩ కామేశ్వరప్రాణ
౩౩ కామేశ్వరప్రేమ
౭౭ కామేశ్వరముఖా
౯౨ కామేశ్వరాస్త్ర
౩౨౧ కామ్యా
౯౬౨ కార్యకారణ
౪౬౪ కాలకణీ
౪౪౭ కాలరాత్రి
౭౯౯ కావ్యకళా
౬౧౩ కావ్యలాపవినో
౯౪౯ కాష్ఠా
౪౯౧ కాళరాత్ర్యాది
౭౦ కిరిచక్రరథా
౬౨౭ క్లీంకారీ
౧౧౦ కుణ్డలినీ
౪౪౭ కుమారగణ
౪౩౯ కుఙ్కుమ
౧౪ కుచకిన్దమణి
౪౪౦ కులకుణ్డాలయా
౯౧ కులసంకేతపాలినీ
౯౭ కులాఙ్గనా
౪౩౬ కుశలా
౯౪ కుశలోమినీ
౯౯౭ కుశరూపిణీ
౯౩ కూటస్థా
౯౦ కూటాపత్తిక
౪౩౪ కూర్మపృష్ఠజ
౩౭౪ కృతజ్ఞా
౬౭౩ కేవలా
౬౭౪ కైవల్యపద
౪౩౭ కోమలాకారా
౭౭౧ కోమలాఙ్గీ
౬౯౦ కోశనాథా
౪౪౧ కౌమార్యాకల్పర
౯౪ క్రతి
౯౭౪ క్రౌంకినీకేళ
౧౬౯ క్రోధశమనీ
౯ క్రోధాకారా
౪౭౯ క్షట్వర్గాది
౯౪౪ క్షయవృద్ధినాశినీ
౭౯౯ క్షరాక్షరాత్మికా
౭౧౯ క్షణాత్మా
౬౩౬ గన్ధర్వసేవితా
౯౪౭ గమ్భీరా
౯౪౬ గర్వితా

౮౫౭ గాఢలోలుపా
౪౭౦ గాయత్రీ
౫౦౧ గుడాన్నప్రీత
౬౦౪ గుణనిధిః
౯౬౧ గుణాతీతా
౭౬౭ గురుప్రియా
౭౧౩ గురుమండల
౬౦౩ గురుమూర్తిః
౬౦౬ గుహజన్మభూ
౭౦౬ గుహాంబా
౭౬౦ గుహ్యాకారాధ్యా
౭౦౭ గుహ్యరూపిణీ
౬౭౪ గుహ్యా
౪౭ గూఢగుల్ఫా
౬౯ గేయచక్రరథా
౬౬౬ గోప్త్రీ
౬౦౫ గోమతా
౬౬౭ గోవిన్దరూపిణీ
౬౩౫ గౌరీ
౪౪౫ చక్రరాజనికే
౬౮ చక్రరాజరథా
౭౫౬ చణ్డముణ్డాసుర
౭౫౫ చణ్డికా
౬౯౧ చతురంగబ
౫౦౫ చతుర్వక్త్రమనో
౭ చతుర్బాహు
౪౩౬ చతుష్షష్టికలా
౪౩౫ చతుష్షష్ట్యుపచా

౪౩౪ చన్దనద్రవదిగ్ధాంగీ
౫౬౪ చన్ద్రనిభా
౪౪౦ చన్ద్రమణ్డలమధ్య
౪౩౯ చన్ద్రవిద్యా
౧౩ చమ్పకాశోక
౪౪౪ చరాచరజగ
౪౩౫ చారుచన్ద్రకళా
౪౪౧ చారురూపా
౪౪౪ చారువేషా
౪౧౬ చిచ్ఛక్తిః
౩౬౦ చితిః
౭౪౯ చిత్కళా
౪ చిదగ్నికుణ్డ
౩౬౪ చిదేకరసరూపిణీ
౫౭ చిన్తామణిగృ
౪౫౧ చిన్మయీ
౪౧౭ చేతశ్చారూపా
౯౧౯ చైతన్యకుసుమ
౧౯ చైతన్యార్ఘ్యరీ
౯౪౪ ఛన్నస్సారా
౪౫౩ జగతీకన్దా
౯౩౫ జగద్ధాత్రీ
౪౧౯ జడశక్తిః
౪౧౯ జడాత్మికా
౯౪౩ జనని
౯౫౧ జన్మమృత్యు
౭౬౬ జపాపుష్పనిభా

౭౯౯ జయత్సేనా
౩౭౭ జయా
౭౪౫ జరాధ్వాన్తరవి
౪౫౭ జాగరిణీ
౩౭౯ జాలంధరస్థితా
౭౧ జ్వాలామాలినికా
౯౯౦ జ్ఞానగమ్యా
౯౯౧ జ్ఞానజ్ఞేయస్వరూ
౬౪౩ జ్ఞానదా
౯౭౯ జ్ఞానముద్రా
౬౪౪ జ్ఞానవిగ్రహా
౪౯౪ డాకినీశ్వరీ
౪౯౯ డామర్యాదిభి
౧౦౭ తటిల్లతాసమ
౩౬౩ తత్పదలక్ష్యార్థా
౯౦౭ తత్త్వమయీ
౯౦౯ తత్త్వమర్థస్వరూ
౯౦౬ తత్త్వాధికా
౪౪౪ తత్త్వానసా
౩౬౦ తనుమధ్యా
౩౬౧ తమోపహా
౯౬౦ తరుణాదిత్య
౩౫౯ తరుణీ
౯౪౭ తలోదరీ
౪౪౫ తస్థే
౬౬ తాటంకయుగ
౩౫౭ తాపత్రయాగ్ని
౩౫౯ తాపసారాధ్యా

౪౪౯ తామ్బూలపూరిత
౩౦ తారాకాన్తితిర
౨౭౦ తిరోధానకరీ
౪౮౬ తుర్యం
౬౬౭ తుర్యా
౪౪౩ తుష్టిః
౪౪౩ తేజోవతీ
౨౪౯ తైజసాత్మికా
౯౭౭ త్రయీ
౪౯౯ త్రికూటా
౯౯౬ త్రికోణగా
౪౯౭ త్రికోణాన్తర
౯౯౩ త్రిఖణ్డేశా
౯౯౪ త్రిగుణా
౭౬౩ త్రిగుణాత్మికా
౯౭౭ త్రిజగద్వన్ద్యా
౯౯౯ త్రిదశేశ్వరీ
౪౪౩ త్రినయనా
౯౭౪ త్రిపురమాలినీ
౬౭౬ త్రిపురా
౯౭౬ త్రిపురామ్బికా
౯౭౯ త్రిపురాశ్రీవశం
౭౯౭ త్రిపుషా
౬౭౯ త్రిమూర్తిః
౪౭౭ త్రిలోచనా
౭౬౦ త్రివర్గదాత్రీ
౯౭౩ త్రివర్గనిలయా
౯౭౪ త్రిస్థా
౭౬౦ త్ర్యమ్బికా
౬౩౦ త్ర్యక్షరీ
౪౯౧ త్వక్స్థా
౬౦౦ దక్షయజ్ఞవినా
౯౭౩ దక్షిణాదక్షిణా
౭౭౫ దక్షిణామూర్తి
౬౦౯ దణ్డనీతిస్థా
౪౧౭ దధ్యన్నాసక్త
౪౯౧ దయామూర్తిః
౬౦౭ దరహాసోజ్జ్వ
౯౭౪ దరస్మేరముఖా
౬౦౧ దరాందోళిత
౯౭౭ దళముద్రాసమా
౪౪౭ దంష్ట్రోజ్జ్వలా
౬౦౯ దహరాకాశ
౪౬౦ దాడిమీకుసుమ
౪౯౯ దాక్షాయణీ
౬౩౧ దివ్యగన్ధాఢ్యా
౬౭౧ దివ్యవిగ్రహా
౬౯౪ దీక్షితా
౧౯౧ దుఃఖహన్త్రీ
౧౯౪ దురాచారశమనీ
౭౭౭ దురాధర్షా
౭౭౧ దురారాధ్యా
౧౯౯ దుర్గమా
౧౯౦ దుర్గా
౧౯౪ దుర్లభా
౧౯౩ దుష్టదూరా
౬౪౦ దృశ్యరహితా
౪౬ దేవకార్యసము
౬౪ దేవ్యాగణసం
౬౦౭ దేవేశీ
౭౦౧ దేశకాలాపరి
౬౯౬ దైత్యశమనీ
౪౯౯ దైత్యహన్త్రీ
౧౯౪ దోషవర్జితా
౭౪౪ ద్రాక్షాఖర్జూరతుల
౭౬౪ ద్యుతిధరా
౪౭౩ ద్విజబృన్దనిషే
౬౬౪ ద్వైతవర్జితా
౪౪౬ ధరధాన్యవివర్ధినీ
౪౪౫ ధనాధ్యక్షా
౯౫౭ ధన్యా
౯౫౬ ధరసుతా
౯౫౫ ధరా
౯౫౯ ధర్మపర్వినీ
౪౫౫ ధర్మాధర్మవివ
౪౪౪ ధర్మాధారా
౯౫౪ ధర్మిణీ
౪౪౬ ధృతిః
౬౪౧ ధ్యానగమ్యా
౪౫౪ ధ్యానధ్యాతృ
౯౧౭ ధీరసమర్చితా
౯౧౬ ధీరా
౪౪ నఖదీధితి
౭౩౪ నటేశ్వరీ

౪౫౦ నవ్దివీ
౭౩౩ నవ్దివిద్యా
౧౯ నవచంపకపుష్పా
౩౪ నవద్రుమ
౪౬౦ నళినీ
౯౯ నాదరూపా
౯౦౧ నాదరూపిణీ
౩౪ నాభ్యాలవాల
౭౩౩ నామపారాయ
౩౦౦ నామరూపవివ
౯౯ నారాయణీ
౫౬౯ నిఖిలేశ్వరీ
౩౭ నిజసల్లాప
౯౦౭ నిజాక్షారూప
౧౩ నిజారుణప్రభా
౩౮౮ నిత్యక్లిన్నా
౫౬౬ నిత్యక్లేదా
౧౪౯ నిత్యబుద్ధా
౧౪౪ నిత్యముక్తా
౪౩౦ నిత్యయావనా
౧౪౮ నిత్యశుద్ధా
౧౩౬ నిత్యా
౭౩ నిత్యాపరాక్ర
౩౯౧ నిత్యాషోడశికా
౫౬౮ నియస్త్రీ
౧౩౩ నిరంజనా
౧౫౧ నిరుత్తరా
౧౯౭ నిరత్యయా
౧౯౬ నిరపాయా
౧౫౦ నిరవద్యా
౧౬౧ నిరవంకాకారా
౧౩౭ నిరాకారా
౧౩౮ నిరాకులా
౧౩౩ నిరాధారా
౧౭౭ నిరాబాధా
౮౭౬ నిరామయా
౮౭౭ నిరాలమ్బా
౧౪౭ నిరాశ్రయా
౧౫౫ నిరీశ్వరా
౧౪౩ నిరుపప్లవా
౩౦౯ నిరుపమా
౧౫౪ నిరుపాధిః
౧౩౯ నిర్గుణా
౧౯౦ నిర్మలా
౧౭౪ నిర్మమా
౧౭౮ నిర్మదా
౧౬౪ నిర్మదా
౧౬౪ నిర్మమా
౧౩౫ నిర్మలా
౧౬౦ నిర్మోహా
౩౯౦ నిర్వాణసుఖ
౧౭౬ నిర్వికల్పా
౧౪౫ నిర్వికారా
౬౬౭ నిర్వృతా
౧౩౪ నిశ్లేషా
౧౭౧ నిష్కళా
౧౬౦ నిష్పన్నా
౧౫౩ నిష్కళంకా
౧౪౦ నిష్కలా
౧౯౬ నిష్క్రియా
౧౯౩ నిష్ప్రపంచా
౧౪౬ నిష్ప్రపంచా
౧౪౬ నిష్ప్రమా
౧౫౬ నిష్ప్రమాణా
౧౬౫ నిష్పాపా
౧౬౯ నిష్పోధా
౧౭౬ నిస్పంశయా
౪౬౯ నిస్సీమమహిమా
౧౯౪ నిస్తులా
౭౯౯ నిస్త్రైగుణ్యా
౧౫౬ నీరాగా
౧౯౫ నీలచికురా
౯౦౦ నైష్కర్మ్యా
౭౭౪ పఞ్చకృత్యప
౪౭౯ పఞ్చకోశాన్తర
౩౧ పఞ్చతన్మాత్ర
౯౪౭ పఞ్చప్రేతమ
౭౪౯ పఞ్చప్రేతాసనా
౭౫౧ పఞ్చబ్రహ్మస్వ
౫౯ పఞ్చబ్రహ్మాసన
౯౪౯ పఞ్చభూతేశీ
౯౪౯ పఞ్చమీ
౫౧౪ పఞ్చయజ్ఞ
౪33 పఞ్చాశత్పీఠ

౯౫౦ పఞ్చసంఖ్యోప
౪౫౫ పదద్వయప్రభా
౨౪౭ పద్మశయనా
౨౯౦ పద్మశోభన
౨౩ పద్మరాగశిలా
౨౪౯ పద్మరాగసమ
౨౭౯ పద్మాసనా
౩౬౯ పరదేవతా
౯౧౨ పరమన్త్రవిభేదినీ
౬౧౯ పరమా
౯౦౯ పరమాణుః
౨౫౨ పరమానన్దా
౩౯౬ పరమేశ్వరీ
౯౩౯ పరమోదారా
౯౦౬ పరంజ్యోతిః
౯౦౭ పరంధామా
౩౬౬ పరా
౭౯౨ పరాకాశా
౯౦౯ పరాత్పరా
౫౦౩ పరానిష్ఠా
౭౯౦ పరాపరా
౯౪౦ పరామోదా
౫౭౨ పరాశక్తిః
౩౫౪ పశుపాశని
౪౯౨ పశులోకభయం
౩౬౯ పశ్యన్తీ
౭౭౩ పాటలీకుసుమ
౧౬౭ పాదసారిణీ

౭౪౩ పాపారణ్యదవా
౪౯౦ పాయసాన్న
౨౪౬ పార్వతీ
౬౧౯ పావనాకృతిః
౯౧౧ పాశవస్త్రీ
౯౧౦ పాశహస్తా
౫౦౭ పీతవర్ణా
౫౪౨ పుణ్యకీర్తిః
౫౪౩ పుణ్యలభ్యా
౫౪౪ పుణ్యశ్రవణ
౨౯౯ పుణ్యాపుణ్యా
౯౦౨ పురాతనా
౯౯౧ పురుషార్థా
౫౪౫ పులోమజార్చితా
౯౦౧ పుష్టా
౯౦౪ పుష్కరా
౯౦౫ పుష్కరేక్షణా
౪౪౪ పుష్టిః
౯౦౩ పూజ్యా
౯౭౫ పూర్వజా
౯౯౨ పూర్ణా
౯౩౦ ప్రకటాకృతిః
౯౩౯ ప్రగల్భా
౯౨౭ ప్రచణ్డా
౫౨౩ ప్రజ్ఞానఘన
౬౧౦ ప్రతిపన్ముఖ్య
౯౨౯ ప్రతిష్ఠా
౩౬౭ ప్రత్యక్చితీ

౭౯౧ ప్రత్యగ్రూపా
౩౯౪ ప్రభారూపా
౩౯౩ ప్రభావతీ
౯౨౬ ప్రసవిత్రీ
౩౯౫ ప్రసిద్ధా
౨౬౧ ప్రాఙ్నాథ్తికా
౭౯౩ ప్రాణదా
౯౩౨ ప్రాణదాత్రీ
౭౯౪ ప్రాణరూపిణీ
౯౩౦ ప్రాణేశ్వరీ
౭౩౧ ప్రియంకరీ
౭౭౦ ప్రియవ్రతా
౭౩౦ ప్రేమరూపా
౫౪౬ బద్ధమోచనీ
౫౧౧ బన్ధినాశని
౯౬౪ బన్ధూకకుసుమ
౫౪౭ బర్బరాలకా
౬౭౭ బలిప్రియా
౯౭౧ బహిర్ముఖసుదుర్లభ
౯౨౪ బహురూపా
౯౬౫ బాలా
౯౭౪ బిన్దుతర్పణ
౩౦౯ బిన్దుమణ్డల
౧౧౧ బిసతన్తు
౯౨౫ బుధార్చితా
౬౭౩ బృహతీ
౬౭౯ బృహత్సేనా
౯౦౫ బ్రైన్దవాసనా

౯౬౬ బ్రహ్మ
౧౦౦ బ్రహ్మగ్రన్థివిభే
౬౬౫ బ్రహ్మరూపా
౬౯౧ బ్రహ్మణీ
౬౭౬ బ్రహ్మత్రైక్యస్వ
౬౭౬ బ్రహ్మసన్దా.
౯౩ బ్రహ్మోపేన్ద్రే
౬౭౪ బ్రాహ్మణీ
౬౭౫ బ్రాహ్మీ
౫౪౭ భక్తచిత్త
౫౬౭ భక్తనిధిః
౩౭౬ భక్తమానస
౧౧౭ భక్తసౌభాగ్య
౪౦౪ భక్తహార్దతమో
౧౧౯ భక్తిగమ్యా
౧౧౯ భక్తిప్రియా
౩౫౩ భక్తివశ్యకల్పల
౧౬౦ భక్తివశ్యా
౬౭౭ భగమాలినీ
౬౭౯ భగవతీ
౭౧౫ భగారాధ్యా
౩౪ భణ్డపుత్రవ
౭౬ భణ్డసైన్యవ
౬౫ భణ్డాసురవ
౭౯ భణ్డానుసేవ్యే
౧౧౫ భద్రప్రియా
౧౧౬ భద్రమూర్తిః
౯౬౧ భయాపహా
౪౪౩ భవచక్రప్రవ
౭౪౬ భవదారసుధా
౧౩౫ భవనాశినీ
౪౪౬ భవరోగఘ్నీ
౧౧౬ భవానీ
౧౧౪ భవారణ్య
౭౪౬ భాగ్యాబ్ధిచన్ద్రికా
౬౭౫ భానుమణ్డల
౫౯౩ భాలస్థా
౪౪౧ భావజ్ఞా
౧౧౩ భావనాగమ్యా
౬౪౦ భావాభావవివ
౬౭౪ భాషారూపా
౬౯౪ భువనేశ్వరీ
౬౬౬ భూమరూపా
౧౭౯ భేదనాశినీ
౬౭౬ భైరవీ
౬౯౩ భోగినీ
౯౩౩ మద్గుళాకృతిః
౫౬౪ మఞ్జుసంస్థా
౪౪౫ మతిః
౫౭౬ మత్తా
౪౯౫ మణిపూరా
౧౦౧ మణిపూరాంత
౪౩౬ మదఘూర్ణిత
౧౫౯ మదనాశినీ
౪౩౩ మదపాటల
౪౩౧ మదశాలినీ
౫౧౦ మధుప్రీతా
౭౧౪ మధుమతీ
౩౭౦ మధ్యమా
౯౩౦ మనస్వినీ
౬౩౪ మనువిద్యా
౬౦౭ మనోన్మనీ
౯౪౧ మనోమయీ
౧౦ మనోరూపేషు
౪౧౫ మనోవాచామ
౪౪౬ మన్త్రసారా
౭౯౬ మన్త్రిణీన్యస్తరా
౭౫ మన్త్రిణ్యమ్బా
౬౪ మన్దస్మిత
౭౭౬ మన్దారకుసుమ
౧౬౫ మమతాహన్త్రీ
౪౭ మరాళీమన్ద
౪౫౪ మలయాచల
౭౭౪ మహతీ
౫౪౦ మహనీయా
౪౦౩ మహాకామేశన
౬౩౩ మహాకామేశమ
౭౫౧ మహాకాళీ
౫౭౬ మహాకైలాస
౭౪ మహాగణేశ
౭౫౬ మహాగ్రాసా
౬౩౭ మహాచతుష్షష్టి
౬౬౬ మహాతన్త్రా
౬౩౪ మహాత్రిపుర

౩౦౯ మహాదేవీ
౫౯ మహాపద్మాట
౩౧౪ మహాపాతక
౮౧ మహాపాశుప
౩౧౩ మహాపూజ్యా
౫౭౧ మహాప్రళయ
౩౭౬ మహాబలా
౩౩౩ మహాబుద్ధిః
౩౩౧ మహాభైరవ
౩౧౯ మహాభోగా
౩౭౭ మహామన్త్రా
౩౧౫ మహామాయా
౩౭౪ మహాయన్త్రా
౩౩౦ మహాయాగ
౩౩౫ మహాయోగేశ్వరీ
౩౧౪ మహారతిః
౩౧౩ మహారూపా
౩౧౦ మహాలక్ష్మీః
౪౪ మహావణ్యా
౫౪౩ మహావిద్యా
౪౯౩ మహావీరేన్ద్రీ
౩౭౧ మహావీర్యా
౩౧౭ మహాశక్తిః
౭౫౩ మహాశనా
౧౦౯ మహాసక్తిః
౩౧౬ మహాసత్త్వా
౩౭౯ మహాసనా
౫౯౩ మహాసామ్రాజ్య
౩౩౪ మహాసిద్ధిః
౭౧౪ మహీ
౯౩౩ మహేశీ
౩౩౩ మహేశ్వర
౭౫౦ మహేశ్వరీ
౩౭౦ మహైశ్వర్యా
౪౦ మాణిక్యముకు
౪౫౭ మాతా
౫౭౭ మాతృకావర్ణ
౫౭౫ మాధ్వీపానాల
౯౩౧ మానవతీ
౭౧౬ మాయా
౭౪౫ మార్తాణ్డభైరవా
౪౫౫ మాలినీ
౫౦౦ మాంసనిష్ఠా
౩౦౪ మాహేశ్వరీ
౫౬౫ మిత్రరూపిణీ
౭౩౫ మిథ్యాజగద
౪౩౪ ముకున్దా
౭౩౬ ముక్తిదా
౪౩౯ ముక్తినిలయా
౭౩౭ ముక్తిరూపిణీ
౧౬ ముఖచన్ద్ర
౫౬౩ ముఖ్యా
౪౬౪ ముద్గా
౫౧౯ ముద్రాదశా
౪౧౬ మునిమానస
౪౧౩ మూర్తాద్వై
౪౯ మూలకూట
౩౯౭ మూలప్రకృతి
౪౪ మూలమన్త్ర
౪౪౦ మూలవిగ్రహ
౫౧౩ మూలాధారా
౯౯ మూలాధారైక
౫౬౧ మృగాక్షీ
౩౧౧ మృడప్రియా
౫౬౪ మృడానీ
౫౭౯ మృగాళమృదు
౭౪౯ మృత్యుదారు
౧౪౧ మృత్యుమథనీ
౫౦౯ మేదోనిష్ఠా
౫౩౪ మేధా
౭౭౫ మేరునిలయా
౫౭౦ మైత్ర్యాదివా
౧౬౩ మోహనాశినీ
౫౬౭ మోహినీ
౪౪౩ యజమానస్వరూ
౪౪౭ యజ్ఞకర్త్రీ
౪౪౧ యజ్ఞప్రియా
౭౬౯ యజ్ఞరూపా
౪౭౪ యశస్వినీ
౫౩౪ యోనిముద్రా
౬౫౭ యుగంధరా
౬౫౪ యోగదా
౬౫౬ యోగానందా
౬౫౩ యోగినీ

౬౫౫ యోగ్యా	౩౦౫ రాజరాజార్చితా	౪౯౫ వక్త్రాదికాయుధా
౯౯౫ యోనినిలయా	౬౦౪ రాజరాజేశ్వరీ	౯౪౪ వజ్రిణీ
౯౦౩ యోనిముద్రా	౩౦౦ రాజీవలోచనా	౪౬౦ వజ్రేశ్వరీ
౪౯౯ రక్తవర్ణా	౩౦౬ రాజ్ఞీ	౪౯౬ వదనత్రయ
౩౦౯ రక్షణీ	౬౦౫ రాజ్యదాయినీ	౪౦౩ వదనద్వయా
౩౧౭ రణత్కింకిణి	౬౦౯ రాజ్యలక్ష్మీ	౧౩ వదనస్మర
౩౧౬ రతిప్రియా	౬౦౬ రాజ్యవల్లభా	౪౩౯ వదనైకసమ
౩౧౫ రతిరూపా	౩౧౯ రామా	౩౪౯ వన్దారుజన
౩౦ రత్నకింకిణికా	౩౧౦ రాహుగస్మీ	౩౪౦ వన్దార్య
౩౭ రత్నగ్రైవేయ	౧౦౪ రుద్రగ్రన్థివిభేదినీ	౪౩౦ వయోఽవస్థా
౩౭౦ రమణలంపటా	౭౬౯ రుద్రరూపా	౩౩౧ వరదా
౩౧౦ రమణీ	౪౯౦ రుధిరసంస్థితా	౫౧౦౪ వరదాదినిషే
౩౧౩ రమా	౭౪౪ రోగపర్వత	౮౫౦ వర్ణరూపిణీ
౭౪౧ రమ్యాదివన్దితా	౩౫ లక్ష్యరోమలతా	౬౦౯ వర్ణాశ్రమ
౩౦౭ రమ్యా	౭౪౦ లఙ్గా	౬౭౦ వసుదా
౫౯౬ రవిప్రభా	౭౩౯ లయకరీ	౩౫౭ వహ్నిమణ్డల
౭౯౯ రసజ్ఞా	౧౦౦౦ లలితాంబికా	౬౪౦ వాగధీశ్వరీ
౮౦౦ రహఃశేవధిః	౫౦౩ లాకిన్యమ్బా	౩౫౦ వాగ్వాదినీ
౩౧౧ రస్యా (రంస్యా)	౭౩౮ లాస్యప్రియా	౯౦౯ వాఞ్ఛితార్థ
౩౮౭ రహస్తర్పణ	౬౮౪ లీలాక్లప్తబ్రహ్మాణ్డ	౩౫౧ వామకేశి
౩౮౧ రహోయాగ	౮౬౫ లీలావిగ్రహధారీ	౯౪౫ వామకేశ్వరీ
౩౧౭ రక్షాకరీ	౯౬౬ లీలావినోదినీ	౪౬౯ వామదేవీ
౪౯౪ రాకిన్యమ్బా	౬౬౪ లోకయాత్రా	౩౩౭ వామనయనా
౩౧౪ రాకేన్దువదనా	౯౬౦ లోకాతీతా	౩౩౩ వారుణీమద
౧౫౭ రాగమథనా	౬౪౭ లోపాముద్రా	౪౫౧ విఘ్ననాశినీ
౮ రాగస్వరూప	౧౭౧ లోభనాశినీ	౩౪౬ విజయా
౬౦౭ రాజకృపా	౪౫౪ లోలాక్షీకామ	౬౫౧ విద్యాలక్ష్మీ
౬౦౪ రాజపీఠనివేశిత	౧౮ వక్త్రలక్ష్మీపరీ	౬౦౭ విద్యానకలనా

౬౫౩ విజ్ఞానఘన
౯౦౪ విదగ్ధా
౫౪౯ విద్యా
౪౦౬ విద్యావిద్యా
౧౯౧ విద్రుమాభా
౩౩౭ విధాత్రీ
౩౩౬ విన్ధ్యాచల
౮౮౭ విప్రప్రియా
౮౮౮ విప్రరూపా
౫౪౮ విమర్శరూపిణీ
౩౪౭ విమలా
౯౪౩ విమానస్థా
౮౩౭ వియత్ప్రకాశ
౫౫౦ వియదాది
౭౭౯ విరజా
౯౩౭ విరాగిణీ
౭౭౮ విరాడ్రూపా
౩౪౦ విలాసినీ
౮౩౫ విలిక్తస్థా
౪౦౧ వివిధాకారా
౯౩౬ విశాలాక్షీ
౭౬ విశుక్రప్రాణ
౪౭౫ విశుద్ధచక్ర
౮౩౪ విశృంఖలా
౬౩౭ విశ్వగర్భా
౮౯౦ విశ్వగ్రాసా
౭౮౦ విశ్వతోముఖి
౭౫౯ విశ్వధారిణీ
౮౮౯ విశ్వధ్రువణ
౯౩౪ విశ్వమాతా
౬౫౬ విశ్వరూపా
౩౩౪ విశ్వాధికా
౩౮౪ విశ్వసాక్షిణీ
౧౦౬ విష్ణుగ్రన్థి
౩౩౯ విష్ణుమాయా
౮౯౩ విష్ణురూపిణీ
౮౯౪ వీరగోష్ఠీప్రియా
౮౩౬ వీరమాతా
౮౯౬ వీరా
౭౭౭ వీరారాధ్యా
౬౭౧ వృద్ధా
౩౩౮ వేదజనీ
౩౩౫ వేదవేద్యా
౬౫౬ వేద్యవర్జితా
౩౭౧ వైఖరీరూపా
౮౯౬ వైష్ణవీ
౩౯౯ వ్యక్తావ్యక్తస్వ
౪౦౦ వ్యాపినీ
౪౬౧ వ్యాహృతిః
౯౪౬ వ్యోమకేశి
౮౭ శక్తికూటైకతా
౯౬౩ శమాత్మికా
౧౫౪ శమ్భుమోహినీ
౧౬౯ శరచ్చన్ద్రనిభా
౧౬౫ శర్మదాయినీ
౧౬౪ శర్వాణీ
౯౫౩ శర్మదా
౧౬౬ శాఙ్కరీ
౧౩౦ శాతోదరీ
౧౪౧ శాన్తా
౪౪౭ శాన్తిః
౧౩౧ శాన్తిమతీ
౮౫౩ శాస్త్రయోనికా
౧౬౭ శామ్భవీ
౧౬౩ శారదారాధ్యా
౯౫౧ శాశ్వతీ
౯౫౭ శాశ్వతైశ్వర్యా
౭౦౫ శాస్త్రమయీ
౮౪౫ శాస్త్రప్రకాశా
౪౬ శిజ్ఞానమణి
౫౯౧ శిరస్థితా
౫౭ శివకామేశ్వరాంక
౪౦౮ శివఙ్కరీ
౬౭౭ శివజ్ఞానప్రదా
౪౦౫ శివదూతీ
౪౧౦ శివపరా
౪౦౯ శివప్రియా
౪౦౭ శివమూర్తిః
౯౯౯ శివశక్త్యైక్య
౫౩ శివా
౪౦౬ శివారాధ్యా
౪౧౭ శిష్టపూజితా
౪౧౧ శిష్టేష్టా
౫౭౬ శుక్లసర్వా

౫౩౧ శుక్లసుస్థితా
౯౫౩ శుద్ధమానసా
౨౫౫ శుద్ధవిద్యా
౭౬౫ శుద్ధా
౭౦౨ శుధకరీ
౫౦౬ శూలాద్యాయుం
౩౭౬ శృఙ్గారరసపం
౬౩౪ శైలేన్ద్రీతనయా
౪౬౨ శోధినీ
౬౦౩ శోధనాసులభా
౪౦౬ శ్యామాభా
౧౨౭ శ్రీకరీ
౩౯౨ శ్రీకంఠార్ధశరీరిణీ
౯౯౬ శ్రీచక్రరాజనిల
౯౯౭ శ్రీమత్త్రిపుర
౩ శ్రీమన్నింహాస
౮౫ శ్రీమద్యాగ్భవ
౫౬ శ్రీమన్నగరినా
౨ శ్రీమహారాజ్ఞీ
౧ శ్రీరూపా
౫౦౫ శ్రీవిద్యా
౯౯౮ శ్రీశివా
౫౦౭ శ్రీషోడశాక్షరీ
౫౩౯ శ్రుతిః
౯౭౯ శ్రుతిసంస్తుత
౨౦౬ శ్రుతిసీమన్త
౧౦౦ షట్చక్రోపరిసం
౩౦౬ షడంగదేవతా
౯౯౯ షడధ్వాతీత
౫౭౩ షడాసనా
౩౦౭ షాడ్గుణ్యపరి
౪౭౨ షడ్వర్యా
౪౯౦ సకలాగమసందో
౬౧౪ సచామరరమా
౭౦౦ సచ్చిదానన్ద
౭౭౦ సతీ
౭౯౧ సత్యక్షాసా
౭౧౦ సత్యరూపా
౦౧౭ సత్యప్రకా
౬౯౩ సత్యసన్ధా
౬౪౬ సత్యానన్దస్వరూ
౬౬౧ సదసద్రూపధారి
౩౫౬ సదాచారప్రవ
౯౭౧ సదాశివకుటు
౭౦౯ సదాశివపతి
౭౭౭ సదాశివా
౯౭౦ సదోదితా
౭౦౧ సద్గతిప్రదా
౩౦౩ సద్యఃప్రసాదినీ
౭౭౬ సనకాదిసమా
౯౦ సమయాచార
౯౭ సమయాన్తస్థా
౫౦౭ సమస్తభక్తసుఖ
౬౬ సమ్మోహినీ
౭౧౦ సమ్రాజ్ఞీశ్వరీ
౧౯౦ సమాసాధిక
౭౦౪ సరస్వతీ
౭౦౭ సర్వగా
౧౯౬ సర్వేక్షా
౭౦౬ సర్వేశస్త్రరూపా
౭౭౪ సర్వేశంత్రేశీ
౫౩౭ సర్వోముఖీ
౭౦౦ సర్వమన్త్రా
౭౦౪ సర్వమన్త్రస్వరూ
౭౦౩ సర్వమయీ
౫౫౭ సర్వమృత్యు
౭౦౩ సర్వమోహినీ
౭౦౫ సర్వయన్త్రాత్మికా
౫౯౯ సర్వరక్షోబలాభి
౬౪౫ సర్వవేదాన్త
౫౫౧ సర్వవ్యాధిప్రశ
౬౯౭ సర్వశోకవినాశనీ
౭౫౦ సర్వసాక్షిణి
౧౯౯ సర్వశక్తిమ
౯౬౭ సర్వాతీతా
౬౫౯ సర్వాధారా
౯౯౫ సర్వానుల్లంఘ్య
౭౧౯ సర్వాన్తర్యామినీ
౯౧౩ సర్వాపద్వినివా
౫౧ సర్వాభరణ
౬౩౦ సర్వాయుధధరా
౪౯ సర్వారుణా
౬౯౦ సర్వార్థదాత్రీ
౭౬౩ సర్వావస్థావివ
౭౦౭ సర్వేశ్వరీ
౦౫౭ సర్వోపనిషత్

౭౦౯ పరోక్షాపాధివిని
౫౩౩ పర్వాదనప్రీత
౯౧౬ పవ్యాపపవ్య
౫౬౮ పవప్రదళపద్మ
౬౮౪ పవప్రపాత్
౬౮౬ పవప్రకీర్ష పద
౬౮౩ పవస్రాక్షీ
౧౦౫ పవస్రారాంబు
౧౭౩ పంశయస్నీ
౮౮౦ పంసారపబ్ధ
౬౬౮ పంహారిణీ
౩౫౫ పంహృతాశేష
౫౬౦ సాకిన్యమ్మా
౩౮౫ సాక్షీపర్జితా
౬౯౪ సాగరమేఖలా
౭౧౧ సాధు
౧౬౮ సాధ్వీ
౧౯౭ సాన్ద్రీకరుణా
౯౦౯ సామగాన
౭౯౬ సామరస్యప
౬౮౬ సామ్రాజ్యదాయినీ
౬౯౯ సావిత్రీ
౪౭౬ సిద్ధవిద్యా
౪౭౩ సిద్ధమాతా
౪౭౧ సిద్ధేశ్వరీ
౬౩౬ సిన్దూరతిల
౯౬౮ సుఖకరీ
౧౯౬ సుఖప్రదా
౬౮౧ సుఖారాధ్యా
౧౦౬ సుధాధారాధి
౬౧ సుధాసాగర
౧౭౯ సుధాహృతిః
౬౬౦ సుప్రతిష్ఠా
౬౬౦ సుప్తా
౭౬౧ సుభగా
౪౬౧ సుభ్రూః
౯౬౭ సుమధ్యలీ
౪౫౫ సుముఖ
౫౫౫ సుమేరుమ
౪౬౩ సురనాయికా
౯౭౦ సువాసినీ
౯౭౧ సువాసిన్యర్చన
౯౬౯ సుషేమాధ్యా
౪౬౭ సూత్రరూపిణీ
౬౬౪ సృష్టికర్త్రీ
౯౧౦ సౌమ్యా
౩౬ స్తనభారదళ
౯౫౪ స్తుతిమతీ
౯౫౭ స్తోత్రప్రియా
౪౯౬ స్నిగ్ధౌదనప్రీత
౫౪౦ స్మృతిః
౭౫౩ స్వకంఠ్రా
౬౫౪ స్వపస్తీ
౪౧౪ స్వప్రకాశా
౬౩౪ స్వర్గగర్భా
౭౬౪ స్వర్గాపవర్గ
౫౫౬ స్వధా
౯౦౫ స్వభావమధురా
౪౪౪ స్వస్తిమతీ
౯౧౪ స్వస్థా
౩౬౫ స్వాత్తాసనస్థలసీ
౯౭౯ స్వాత్తారామా
౫౦౪ స్వాధిష్ఠానాముృ
౫౪ స్వాధీశవల్లభా
౫౩౫ స్వాహా
౯౪ హరసోదర్యాన్ని
౫౦౬ హరిద్రాన్నైక
౬౯౭ హరిబ్రహ్మేన్ద్రీ
౫౦౫ హంసవతీముఖ్య
౪౫౬ హంసినీ
౫౦౭ హాకినీరూప
౫౯౫ హృదయస్థా
౩౦౩ హృద్యా
౩౦౪ హేయోపాదే
౩౦౧ హ్రీంకారీ
౩౦౭ హ్రీంమతీ
౭౬౭ హయగ్రీవవిద్యుక్తా
౩౪౪ హయవృద్ధివిని
౭౫౭ హరాహరాన్తికా
౭౬౯ క్షీప్రప్రసాదినీ
౩౪౩ క్షోభ్రక్షోభ్రకృ
౩౪౫ క్షోభ్రపాలసమ
౩౪౧ క్షోభ్రస్వరూపా
౩౪౭ క్షోభ్రేశీ
౪౬౬ క్షోభిణీ

శ్రీ ర స్తు

శ్రీగణేశాయ నమః

శ్రీ లలితాసహస్రనామస్తోత్రమాహాత్మ్యము

పూ ర్వ భా గ ము

ప్ర థ మా ధ్యా య ము

శ్లో. శ్రీవిద్యాం జగతాం ధాత్రీం సర్గస్థితిలయేశ్వరీమ్,
నమామి లలితాం నిత్యాం మహాత్రిపురసుందరీమ్. ౧

తా. శ్రీవిద్యా, లలితా, పంచదశీ, షోడశాక్షరీ - ఇని శ్రీవిద్యాస్వరూపములు. శ్రీ బీజప్రధానమైనది గనుక శ్రీవిద్య అనే సుకేశము. రాజరాజేశ్వరీ మంత్రమునకు షోడశాక్షరి అనియు ప్రసిద్ధి గలదు. శ్రీదేవీ ప్రతిపాదకములు గాన, బాలాపంచదశీ విద్యలకును శ్రీవిద్య లను వాడుక గలదు. మంత్రదేవతల కభేదముగాన శ్రీవిద్యాస్వరూపిణి అనియు, చతుర్దశ భువనములకు తల్లి అనియు, సృష్టిస్థితిసంహారముల కీశ్వరి యనియు, నాశరహితమైనదియు నగు త్రిపురసుందరీ స్వరూప లలితాంబనుగూర్చి నమస్కరించుచున్నా నని భావము. సుందరమైన స్వరూపము గలది గనుక 'లలితా' యను నామము కలిగినది అని భావము.

ఉద్యత్కోటిరవిప్రఖ్యాం మహాత్రిపురసుందరీమ్,
పాశాబ్జకోదండప్రసూనవిశిఖాం స్మరేత్. ౨

తా. వామోర్ధ్వకరమందు పాశమును, దక్షిణోర్ధ్వకరమం దంకుశమును, వామాధఃకరమందు చెఱకువిల్లును, దక్షిణాధఃకరమందు పుష్పబాణములును గలదియు, కోటిసంఖ్యగల ఉదయకాలసూర్యులతో సమానమైన

ఎట్టని కాంతి గలదియు నగు శ్రీమహాత్రిపురసుందరీదేవిని స్మరించుచున్నా
నని ధ్యానింపవలెను.

బ్రహ్మవిద్యాగురుపరంపరావర్ణనమ్

శ్లో. ప్రకాశరూపం శివ మాదినాథం
పరాంబికాం శంకర మాదిదేవమ్,
నారాయణం పద్మభువం వసిష్ఠం
శక్తిం చ తత్పుత్రపరాశరం చ.

వ్యాఖ్యాకృతస్తుతిః

శ్రీమత్సత్యానన్దనాథమున్మీలితాభిధాధరమ్,
అస్మద్గురువరం సర్వపురుషాన్థద మాశ్రయే. ౧
సింహంభట్లసువంశ్యేన రామమూర్తిమసీషిణా,
శ్రీజ్ఞానానన్దనాథేతి దీక్షానామవిరాజినా. ౨
విదుషాం పరితోషాయ క్రియతే దేశభాషయా,
లలితానామసాహస్రవహస్యార్థప్రకాశనమ్. 3
సన్తోఽనుగృహ్య గృహ్ణన్తు స్వరూపజ్ఞానదాయకమ్,
లలితాప్రీతయే నిత్య మనుసంధాన మాచరేత్. ౪

ఏకధా చ ద్విధా చైవ త్రిధా షోడశధా పునః,
బహుధా యా కళా ప్రోక్తా త్రికళా మాం సదాఽవతు.

టీ. సకలభూతములందును జీవస్వరూపముగా నుండునదియు, మోక్ష
లక్ష్మీస్వరూపమైనదియు, సచ్చిదానందలక్షణములు గలదియు నగు ఏ బ్రహ్మ
కళ, ఏకధా = ఏకాకారముగాను, శ్రుతి. ఏకమే వాద్వితీయం బ్రహ్మ,
'సర్వం ఖల్విదం బ్రహ్మ' అనే శ్రుతులచేత నేకాకారముగాను; ద్విధా =
ప్రకృతిపురుష లనియు, శివశక్తు లనియు, ప్రకాశవిమర్శ లనియు, భార్యా'
భర్తలనియు, మాతాపితరు లనియు, కార్యకారణము లనియు, ద్వంద్వ

రూపమును పీఠ పొందినదో; త్రిధా=గుణత్రయము, మూర్తిత్రయము, బీజత్రయము, జ్ఞాతృ జ్ఞానజ్ఞేయములు, మన్త్రదేవతోపాసకులు, మాతృ మాన మేయములు, దేవత భక్తాగ్రనామములు మొదలగు త్రిపుటీస్వరూపముగా పీఠ సకల నిగమాగమములందు ప్రసిద్ధముగ నున్నదో; పీఠి షోడశధా=పది యాఱు కళలుగా చంద్రమియం దున్నదో కామేశ్వర్యాది చిత్కాన్తము పంచదశ నిత్యలు, బిందుస్థానమందున్న కళ మహానిత్య. మహాకామేశ్వరీ దేవితో షోడశనిత్యలుగను, అట్టి నిత్యాస్వరూపముగా పీఠ చెప్పఁబడు చున్నదో; బహుధా = పీఠి అణిమాదిదేవతలుగాను, అనంతకోటి బ్రహ్మాండ ములుగాను, అనంతకోటి జీవరాసులుగాను, అనంతదేవతా నామములుగాను పీఠ కళయందు ఉన్నవని నిగమాగమములు చెప్పుచున్నవో అట్టి శ్రీలలితా రూపము గల కామకళాస్వరూపమైన శ్రీరాజరాజేశ్వరీదేవి మమ్ము సర్వదా రక్షించుగాక అని వ్యాఖ్యాత ఇష్టదేవతను ప్రార్థించుచున్నాఁడు.

పారాయణక్రమః

అగస్త్య ఉవాచ.—

హయాననా! మహాబుద్ధే! సర్వశాస్త్రవిశారద!,
కథితం లలితాదేవ్యా శ్చరితం పరమాద్భుతమ్. ౧

అవ:—తమ గురువైన హయగ్రీవులను గుఱించి అగస్త్యులవారు ప్రశ్న చేయుచున్నారు.—

శా. పూర్వకాలమందు నైమిశారణ్యమందు మహాసత్రయాగమందు బ్రహ్మాండపురాణశ్రవణకాలమందు శౌనకాదిఋషులకు సూతులు హయగ్రీవాగస్త్యసంవాదమును ఉపదేశించియున్నారు. సకలశాస్త్రములు తెలిసిన-మహాబుద్ధిశాలివైన ఓ హయగ్రీవస్వామీ! కరుణ అత్యద్భుతమైన లలితాదేవియొక్క చరిత్రమును సెలవిచ్చిరి.

పూర్వం ప్రాసుర్భవో మాతు స్తతః పట్టాభిషేచనమ్,

భండాసురవధశ్చైవ విస్తరేణ త్వయోదితః. ౨

తా. శ్రీదేవీప్రాదుర్భావమును చెప్పినారు. తరువాత శ్రీదేవికి దేవతలు, ఋషులు - త్రైలోక్యసామ్రాజ్యపట్టాభిషేకమునొనర్చుట చెప్పినారు. భండాసురయుద్ధమును, భండాసురసంహారమును చెప్పినారు.

వర్ణితం శ్రీపురం చాపి మహావిభవవిస్తరమ్,
శ్రీమత్పంచదశాక్షర్యాః మహిమా వర్ణితస్తథా. 3

తా. సకలైశ్వర్యయుక్తమైన శ్రీపురము వర్ణింపబడినది. శ్రీవిద్యా పంచదశాక్షరీమంత్రమహిమ వర్ణింపబడినది.

షోఢాన్యాసాదయో దేవ్యాః న్యాసఖండే ప్రకీర్తితాః,
అంతర్యాగక్రమశ్చైవ బహిర్యాగక్రమస్తథా. ౪

తా. న్యాసఖండమందు షోఢాన్యాసాదులు చెప్పబడినవి. అంతర్యాగక్రమము, బహిర్యాగక్రమమును చెలవిచ్చినారు.

మహాయాగక్రమశ్చాపి పూజాఖండే సమీరితః,
పురశ్చరణఖండే తు జపలక్షణ మీరితమ్. ౫

తా. పూజాఖండమందు మహాయాగక్రమమును చెప్పినారు. పురశ్చరణఖండమందు జపలక్షణము చెప్పబడినది.

హోమఖండే త్వయా ప్రోక్తా హోమద్రవ్యవిధిక్రమః,

తా. హోమఖండమందు హోమద్రవ్యభేదములు చేయు విధానము చెప్పితిరి.

చక్రరాజస్య విద్యాయాః శ్రీదేవ్యా దేశికాన్నతోః. ౬
రహస్యఖండే తాదాత్మ్యం పరస్పర ముదీరితమ్,
స్తోత్రఖండే బహువిధా స్తుతయః పరికీర్తితాః. ౭

తా. రహస్యఖండమందు శ్రీచక్రమునకు, శ్రీవిద్యకు, శ్రీదేవికి గురు

శిష్యులకు ఆనోర్యతాదాత్మ్యమును సెలవిచ్చినారు. స్తోత్రఖండమందు ఆనేకస్తోత్రములు చెప్పఁబడినవి.

మంత్రిణీదండినీదేవ్యోః ప్రోక్తే నామసహస్రకే,
న తు శ్రీలలితాదేవ్యాః ప్రోక్తం నామసహస్రకమ్. ౮

తా. మంత్రిణీదేవి యగు శ్యామలాంబాసహస్రనామములను, దండినీ దేవి యగు వారాహీదేవి సహస్రనామములను సెలవిచ్చినది గాని లలితాదేవి సహస్రనామములను మాత్రము నా కుపదేశించలేదు.

తత్ర మే సంశయో జాతో హయగ్రీవ! దయానిధే!,
కిం వా త్వయా విస్మృతం తత్! జ్ఞాత్వా వా సముపేక్షితమ్?

తా. దయాసముద్రుడైన ఓ హయగ్రీవస్వామీ! ఈ విషయమై తాము పరాకు చిత్తగించినారా! లేక జ్ఞాపకమున్నను ఉపేక్షించినారా? అని సంశయము కలిగినది.

మమ వా మోగ్యతా నాస్తి శ్రోతుం నామసహస్రకమ్,
కిమర్థం భవతా నోక్తం తత్ర మే కారణం వద. ౧౧

తా. లలితాసహస్రనామములు వినుటకు నాకు యోగ్యత లేదా? వీల తమరు సెలవియ్యలేదు! దానికిఁ గారణము సెలవియ్యవలె నని అగస్త్యుఁ డడిగెను.

సూత ఉవాచ:—

ఇతి పృష్టో హయగ్రీవో మునినా కుంభజన్మనా,
ప్రహృష్టో వచనం ప్రాహ తాపసం కుంభసంభవమ్. ౧౧

తా. అగస్త్యులచేత హయగ్రీవు లీరీతిని అడుగఁబడినవారై సంతోషించి అగస్త్యులకు గుఱించి వచనమును పలుకుచున్నారు.

శ్రీహయగ్రీవ ఉవాచ:—

లోపాముద్రాపతేఽగస్త్య సావధానమనా శృణు,

నామ్నాం సహస్రం యన్నోక్తం కారణం తద్వదామి తే.

తా. శ్రీదేవీభక్తురాండ్రలో ముఖ్యురాలైన లోపాముద్రకు భర్తయైన ఓ అగస్త్యమహర్షీ ! లలితాసహస్రనామములను నీకు ఇదివరలో చెప్పకపోవుటకు గారణమును చెప్పెదను. సావధానమైన మనస్సు కలవాఁడవై వినుము.

రహస్య మితి మత్వాఽహం నోక్తవాన్ తే నచాన్యథా,
పునశ్చ పృచ్ఛతే భక్త్యా తస్మా త్తత్తే వదా మ్యహమ్.

తా. ఆ లలితాసహస్రనామములు రహస్యము లని నీకు చెప్పలేదు. కాని మఱి యేకారణమును లేదు. అయినను నీవు భక్తిశ్రద్ధలు కలిగి అడిగితివి గనుక నీ కిప్పు డుపదేశించుచున్నాను.

బ్రూయా చ్ఛిష్యాయ భక్తాయ రహస్యమపి దేశికః,
భవతా న ప్రదేయం స్యా దభక్తాయ కదాచన. ౧౪

తా. గురువు ఎట్టి మంత్రరహస్యమునైనను భక్తిగల శిష్యునకుఁ జెప్పవలెను. నీకు నేను చెప్పఁబోవు లలితాసహస్రనామములను నీవు భక్తి లేనివాని కెన్నఁడు నుపదేశింపఁగూడదు.

నశఠాయ నదుష్టాయ నావిశ్వాసాయ కర్హిచిత్,
శ్రీమాతృభక్తియుక్తాయ శ్రీవిద్యారాజవేదినే. ౧౫
ఉపాసకాయ శుద్ధాయ దేయం నామసహస్రకమ్,

తా. శఠుఁ డనఁగా గురువు చెప్పిన రహస్యార్థమును తెలిసికొని ఇది వఱకే కాఁబోలు తెలియుఁ గని గాని, తెలిసియుఁ తెలియలేదనిగాని గురువును తిరస్కరించెడివాఁడు. దుష్టుఁ డన గురూపదేశమువలనఁ గలిగిన నిశ్చయమును కాను పెల్లడించి దానిని హేళనచేయువాఁడు. అవిశ్వాసుఁ డనఁగా చెప్పిన రహస్యమును కాను తెలిసికొని యా రహస్యార్థమును, గురువునందును విశ్వాసము లేనివాఁడు. ఇట్టివారికి రహస్యము నుపదేశింపఁగూడదు.

శ్రీదేవియందు భక్తి గలిగి గురుముఖముగా పంచదశీమంత్రరాజమును పొంది పట్టి శ్రీవిద్యోపాసకులకు మాత్రమే ఈ పురదేశింపవలెను.

యాని నామసహస్రాణి సర్వ సిద్ధిప్రదాని వై. ౧౬
తంత్రేషు లలితాదేవ్యా స్తేషు ముఖ్య మిదం మునే!,

కా. కోటిసంఖ్యలుగల దేవీసహస్రనామముల సముదాయములందు బాలా, లఘు, శ్యామలాది దశవిధసహస్రనామములు మాత్రము తక్కువల మూలంచే సిద్ధి నిచ్చునవి యని ప్రసిద్ధిగలవి - యని శ్రీవిద్యాతంత్రములందు పరిగ్రహింపబడినవి. వానిలో ఈలలితాసహస్రనామములు ముఖ్యతమములు.

శ్రీవిద్యైవ తు మంత్రాణాం తత్ర కాది ర్యథా పరా. ౧౭
పురాణాం శ్రీపురమివ శక్తీనాం లలితా యథా,
శ్రీవిద్యోపాసకానాం చ యథా దేవః పర శ్శివః. ౧౮
తథా నామసహస్రేషు పర మేతత్ ప్రకీర్తితమ్,

కా. మంత్రములలో శ్రీవిద్య వి రీతిని ముఖ్యమో, శ్రీవిద్యలలో కాదివిద్య వీలాగు ముఖ్యమైనదో, పురములలోపల శ్రీపురము వీలాగు శ్రేష్ఠమైనదో, శక్తులలోపల లలితాదేవి యే ప్రకారము శ్రేష్ఠమైనదో, శ్రీవిద్యోపాసకులలోపల పరమశివుడెట్లు శ్రేష్ఠుడో, ఆదే విధముగా దేవీ సహస్రనామములలోపల నీ లలితాసహస్రనామములు శ్రేష్ఠములయిన వని భావము.

యథాఽస్య పరనా ద్దేవీ ప్రీయతే లలితాంబికా. ౧౯
అన్యనామసహస్రస్య పాఠాన్న ప్రీయతే తథా,
శ్రీమాతుః ప్రీతయే తస్మా దనిశం కీర్తయే దిదమ్. ౨౦

కా. ఈ లలితాసహస్రనామపాఠమువలన శ్రీలలితాదేవి యే విధముగా సంతోషించునో, ఆ విధముగా ఇతరసహస్రనామముల పఠించుటవలన లలితాదేవి సంతోషింపదలచదు. కనుక శ్రీలలితాంబికయొక్క ప్రీతికొఱకు నిత్యము ఈ లలితాసహస్రనామపారాయణము చేయవలయును.

బిల్వపత్త్రై ర్యశ్చక్రరాజే యోఽర్చయే ల్లలితాంబికామ్,
పద్మైర్వా తులసీపత్త్రై ర్లభే ర్నామసహస్రకైః. 29
సద్యః ప్రసాదం కురుతే తస్య సింహాసనేశ్వరీ,

తా. శ్రీచక్రమునందు లలితాంబను బిల్వదళములచేతను, పద్మముల చేతను, తులసిదళములచేతను ఈ లలితాసహస్రనామములతో నెవ్వఁడు పూజించునో వానియందు శ్రీమద్రాజరాజేశ్వరీదేవి శీఘ్రాతిశీఘ్రముగా ప్రసన్నురాలగుచున్నది.

చక్రాధిరాజ మభ్యర్చ్య జప్త్వా పంచదశాక్షరీమ్. 30
జపాంతే కీర్తయే న్నిత్య మిదం నామసహస్రకమ్,
జపపూజాద్యశక్తశ్చే త్పఠే న్నామసహస్రకమ్. 31

తా. శ్రీచక్రార్చనచేసి పంచదశాక్షరీజపముచేసి తరువాత ఈ సహస్ర నామపారాయణము చేయవలెను. పూజయుఁ, జపమును చేయుట కశక్తుఁడైనవఁడు ఈ సహస్రనామపారాయణమును మాత్రము చేయవలెను.

సాంగార్చనే సాంగజపే యత్ఫలం త దవాప్నుయాత్,
ఉపాసనే స్తుతి రస్యాః పఠే దభ్యుదయో హి సః. 32

తా. ఈ నామపారాయణమాత్రముచేత సంపూర్ణపూజవలనను, సంపూర్ణజపమువలనను గలిగెడి ఫలమును వాఁడుదు రనియుఁ, పూజా జపములను చేసి ఈ స్తోత్రములను పఠించినపుడు విశేషశ్రేయస్సనియుఁ భావము.

ఇదం నామసహస్రం తు కీర్తయే న్నిత్యకర్మవత్,
చక్రరాజార్చనం దేవ్యాః జపో నామ్నాం చ కీర్తనమ్.

తా. శ్రీచక్రార్చన, శ్రీవిద్యాజపము, సహస్రనామపారాయణము సంధ్యావందనాదినిత్యకృత్యములవలె ముఖ్యముగాఁ జేయవలెను. నామ పారాయణమునైనను ఉపాసనలు తప్పక చేయవలెను.

భక్తస్య కృత్య మీదృశ మన్య దభ్యుదయం విదుః.

భక్తస్యా వశ్యక మిదం నామసాహస్రకీర్తనమ్. 28

తా. త్రివిధోపాసకులైన భక్తులకు పూజా, జప, నామపారాయణములు ఆవశ్యకములు. తక్కినన్యాసస్తోత్రాదులు చేసినచొలదుల చేయుమే. భక్తునకు సహస్రనామ పారాయణము ముఖ్యముగా చేయవలసిన దని భావము.

తత్ర హేతుం ప్రవక్ష్యామి శృణు త్వం కుంభసంభవ!,
పురా శ్రీలలితాదేవీ భక్తానాం హితకామ్యయా. 29

తా. నామసహస్రపారాయణ మత్యావశ్యకమైనందులకు కారణమును చెప్పుచున్నాను. ఓ అగస్త్యఋషీ! వినుము. పూర్వమందు శ్రీదేవి భక్తులకు శ్రేయస్సును కలుగఁజేయం గోరికచేతను;

వాగ్దేవీ వశినీ ముఖ్యా స్సమావహూ యేద మబ్రవీత్,
వాగ్దేవతా వశిన్యాద్యా! శృణుధ్వం వచనం మమ. 30

తా. వశిన్యాదివాగ్దేవతలను పిలిపించి ఈ ప్రకారము సెలవిచ్చెను. 'ఓ వశిన్యాది వాగ్దేవతలారా! నావాక్యమును వినవలసినది.

భవతో్యా మత్ప్రసాదేన ప్రోల్లసద్వాగ్విభూతయః,
మద్భక్తానాం వాగ్విభూతిప్రదానే వినియోజితాః. 31

తా. మీరు మా యనుగ్రహమువలన పొందిన సకలవిద్యాసంపత్తిగల వారు గనుక మా భక్తులకు సకలవిద్యాసంపత్తినొసఁగు మాచేత ఆజ్ఞాపింపఁబడుచున్నారు.

మచ్చక్రస్య రహస్యజ్ఞా మమ నామపరాయణాః,
మమ స్తోత్రవిధానాయ తస్మా దాజ్ఞాపయామి వః. 30

తా. మీరు మా శ్రీచక్రరహస్యమును తెలిసినవారును, మా నామ పారాయణమం దాసక్తిగలవారును గనుక నాయొక్కస్తోత్రమును చేయుటకు మిం కాజ్ఞాపించుచున్నాము.

కురుధ్వ మంకితం స్తోత్రం మమ నామసహస్రకైః,
యేన భక్తైః స్తుతాయా మే సద్యః ప్రీతిః పరా భవేత్.

తా. మా రహస్యార్థములతో గూడిన సహస్రనామస్తోత్రమును మీరు రచింపవలెను. ఎట్టి స్తోత్రమును భక్తులు పఠించిన మాకు తల్లికుల మందే ప్రీతికలుగుచున్నదో అట్టి స్తోత్రమును చేయవలెను.'

ఇత్యాజ్ఞప్తా వచో దేవ్య శ్శ్రీదేవ్యా లలితాంబయా,
రహస్యై ర్నామభి ర్దేవ్య శ్చక్రుః స్తోత్ర మనుత్తమమ్.

తా. శ్రీలలితాదేవిచేత ఈ రీతిని వశిన్యాదివాగ్దేవతలాజ్ఞాపింపబడిన వారై శ్రీదేవియొక్క రహస్యనామములచేత శ్రీదేవీస్తోత్రమును రచించిరి.

రహస్యనామసాహస్రమితి త ద్విశ్రుతం పరమ్,
తతః కదాచి త్తదసి స్థిత్వా సింహాసనేఽంబికా. 33

తా. ఆ స్తోత్రము రహస్యనామసాహస్ర మని ఆదివ్యాఖ్యమును పొందినది. తరువాత ఒక సమయమందు లలితాంబ సభలో సింహాసనమందుఁ గూర్చుండి;

స్వసేవావసరం ప్రాదా త్సర్వేషాం కుంభసంభవ!,
సేవార్థ మాగతా స్తత్ర బ్రహ్మణీబ్రహ్మకోటయః. 34

తా. శ్రీదేవి తనసేవానిమిత్తము దర్శనము నిరీక్షించుచున్నదేవతల కందఱకును దర్శనమున కనుజ్ఞనిచ్చెను. అప్పుడు శ్రీదేవియొక్క సేవకొఱకు అనేక కోట్ల సంఖ్యగల బ్రహ్మ సరస్వతీప్రభృతులు వచ్చిరి.

లక్ష్మీనారాయణానాం చ కోటయ స్సముపాగతాః,
గౌరీకోటిసమేతానాం రుద్రాణామపి కోటయః. 35

తా. కోట్ల సంఖ్యగల లక్ష్మీనారాయణులు, కోట్ల సంఖ్యగల గౌరీ రుద్రులు దేవీసేవార్థము వచ్చిరి.

మంత్రిణీ దండినీ ముఖ్యా స్సేవార్థం చ సమాగతాః,
శక్తయో వివిధాకారా స్తేషాం సంఖ్యా న విద్యతే. 31

తా. మంత్రిణీదేవి యను శ్యామలాంబయు, దండనాయికయను వారాహీదేవియం, మఱితం నానారూపములు అనేకనామములు గల అనేక శక్తిసముదాయములును దర్శనము నిమిత్తము వచ్చిరి. ఆ శక్తులసంఖ్య చెప్ప శక్యము కాదు.

దివ్యౌఘా మానవౌఘాశ్చ సిద్ధౌఘాశ్చ సమాగతాః,
తత్ర శ్రీలలితాదేవీ సర్వేషాం దర్శనం దదౌ. 32

తా. దివ్యౌఘమయిన బ్రహ్మాదులును, సిద్ధౌఘమైన సనకాదులును, మానవౌఘమైన వ్యాసాగలును వచ్చియుండఁగా, ఆ సభలో నుండఁజాలును శ్రీదేవి దర్శనము నిచ్చెను.

తేషు దృష్ట్వోపవిష్టేషు స్వే స్వే స్థానే యథాక్రమమ్,
తత్ర శ్రీలలితాదేవీ కటాక్షేణోదితాః. 33

తా. వచ్చినదేవత లందఱు శ్రీదేవిదర్శనము చేసి వారివారి స్థానము లందు యథాక్రమముగాఁ గూర్చుండియుండఁగా, శ్రీలలితాదేవియొక్క కటాక్షముతోఁ గూడిన నేత్రసంజ్ఞచేత ప్రేరితలయిన;

ఉత్థాయ వశినీముఖ్యా బద్ధాంజలిపుటా స్తదా,
అస్తువ న్నామసాహస్రై స్స్వకృతై ర్లలితాంబికామ్. 34

తా. వశిన్యాదివాగ్దేవతలు లేచి నిలువఁబడి జోడించిన అంజలి కల వారలయి తాము రచించిన సహస్రనామములచేత లలితాదేవిని స్తోత్రము చేసిరి.

శ్రుత్వా స్తవం ప్రసన్నాఽభూ ల్లలితా పరమేశ్వరీ,
తే సర్వే విస్మయం జగ్ముర్యే తత్ర సదసి స్థితాః. 35

తా. లలితాపరమేశ్వరి ఆ స్తోత్రమును విని చాల సంతోషపడెను. ఆ సభలో నున్నవా రందఱును ఆశ్చర్యమును పొందిరి.

తతః ప్రోవాచ లలితా సభస్యా దేవతాగణాన్,
మయాఽజ్ఞప్తైవ వాగ్దేవ్య శ్చక్రు స్తోత్ర మనుత్తమమ్.
అంకితం నామభి ర్దివ్యై ర్మమ ప్రీతివిధాయకైః,
త చ్ఛృణుధ్వం సదా యూయం స్తోత్రం మత్ప్రీతివృద్ధయే.

తా. తరువాత ఆ సభలోపల నున్న దేవతాసమూహమును గాంచి శ్రీలలితాదేవి, 'ఓ దేవతలారా! వినుఁడు. ఈ ఉత్తమమైన స్తవమును వశిన్యాది వాగ్దేవతలు మా ఆజ్ఞచేతనే చేసిరారు. మాకు సంతోషమును కలుగఁజేయుం నామనామములతోఁగూడిన నామసహస్రస్తోత్ర పారాయణమును మీరు సర్వదా మాప్రీతికొఱకు చేయవలెను. ఇది మాయాజ్ఞ. మీరు అందఱు వినవలసినది' అని శ్రీదేవి దేవతలకు సెలవిచ్చెను.

ప్రవర్తయధ్వం భక్తేషు మమ నామసహస్రకమ్,

తా. 'ఓ సభ్యులారా! వినుండు. మీరు మా భక్తులయందు మానామములతోఁ గూడిన ఈ సహస్రనామస్తోత్రమును, ఉపదేశించి వృద్ధిచేయవలయును.

ఇదం నామసహస్రం మే యో భక్తః పఠతే సకృత్. 83
స మే ప్రియతమో జ్ఞేయ స్తస్మై కామాన్ దదా మ్యహమ్,

తా. మాయొక్క ఈ నామసహస్రమును వీ భక్తుఁడు, ఒకమాఱైనను పఠించునో వాఁడు మా యనుగ్రహమునకు పాత్రుఁడు. వానికి అన్నికోరికలను ఇచ్చువుచున్నాను.

శ్రీచక్రే మాం సమభ్యర్చ్య జప్త్వా పంచదశాక్షరీమ్. 84
పఠ్వానామసహస్రం మే కీర్తయే న్మమ తుష్టయే,

తా. శ్రీచక్రమందు నన్ను పూజించి, పంచదశాక్షరీమంత్రమును జపించి తదువాత సహస్రనామపారాయణ చేయవలెను.

మా మర్చయతు వా మా వా విద్యాం జపతు వా న వా.
కీర్తయే న్నామసాహస్ర మిదం మత్ప్రీతయే సదా,
మత్ప్రీత్యా సకలా కామా లభతే నాత్ర సంశయః.

తా. శ్రీచక్రార్చనమును చేసినను, చేయకపోయినను, మంత్రజపము చేసినను లేకపోయినను, నాప్రీతికొఱకు సహస్రనామపఠనమును సదా చేయవలెను. అట్టివాడు మాప్రీతిచే సమస్తలోకికలను పొందఁగలడు. దీనికి సంశయము లేదు.

తస్మా న్నామసహస్రం మే కీర్తయధ్వం సదాఽఽదరాత్,

తా. అందువలన మాయొక్క సహస్రనామమును ప్రేమగలవారై మీరు సదా పారాయణచేయవలెను.'

శ్రీహయగ్రీవ ఉవాచ:—

ఇతి శ్రీలలితేశాని శా స్తి దేవా సహానుగా. ౪౭

తా. ఇట్లు పరివారములతోఁగూడిన సకలదేవతలను లలితాపరమేశ్వరి ఆజ్ఞాపించెను.

తదాజ్ఞయా తదాఽఽరభ్య బ్రహ్మవిష్ణుమహేశ్వరాః,
శక్తయో మంత్రిణీముఖ్యా ఇదం నామసహస్రకమ్. ౪౮

తా. శ్రీదేవి ఆజ్ఞాప్రకారము ఆదిమొదలు బ్రహ్మవిష్ణురుద్రులు, శ్యామలాంబాది శక్తులను ఈ లలితాసహస్రనామస్తోత్రమును.

పఠంతి భక్త్యా సతతం లలితాపరితుష్టయే,
తస్మా దవశ్యం భక్తేన కీర్తనీయ మిదం మునే!. ౪౯

తా. లలితాప్రీతికొఱకు పఠకము పఠించుచున్నారు. దానివలన ఓ

అగస్త్యఋషీ! భక్తునిచేత ముఖ్యముగా ఈ సహస్రనామస్తోత్రము పఠింపఁ బడవలసినది.

ఆవశ్యకత్వే హేతు స్తే మయా ప్రోక్తో మునీశ్వర!,
ఇదానీం నామసాహస్రం వక్ష్యామి శ్రద్ధయా శృణు. ౫౦

తా. ఈ సహస్రనామ పారాయణము ఆవశ్యకమైనందులకు కారణమును నీకు చెప్పినాను. ఈ పైని సహస్రనామములను చెప్పుచున్నాను. సావధానుఁడవై వినుఁ' మని అగస్త్యునకు హయగ్రీవులు నామావళిని ఉపదేశించుచున్నా రని భావము.

ఇతి శ్రీబ్రహ్మాండపురాణే, హయగ్రీవాగస్త్యసంవాదే,
లలితాసహస్రనామస్తోత్ర పూర్వభాగో నామ
ప్రథమోఽధ్యాయః.

ఇతి శ్రీ మత్పదవాక్యప్రమాణ పారావారపారీణధురీణ సర్వతంత్ర స్వతంత్ర త్రైలింగదేశస్థ సమయాచారతీర్థోద్ధారక దక్షిణాచారప్రవర్తక ప్రకాశానందనాథ చరణారవింద సేవాపరాయణ సచ్చిదానందనాథకర కమలసంజాతాంతేవాసియు, కాశికగోత్రోద్భవ భాగీరథీరాయద్వితీయపుత్రులును, జ్ఞానానందనాథదీక్షితనామవిరాజమానులును, కామకలాసూత్ర మాతృకాచక్రవివేకాద్యనేక తత్త్వగ్రంథరహస్యార్థ ప్రకాశకులు నగు బ్రహ్మశ్రీసింహంభట్ల రామమూర్తిశాస్త్రులవారిచేత శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పూర్వభాగమునకు పరిచయ మను కార్యము సంపూర్ణముగా రచింపఁ బడినది.

శ్రీ లలితాంబా పరదేవతార్పణ మస్తు.

శ్రీ ర స్తు

శ్రీలలితాసహస్రనామస్తోత్రమ్

న్యాసమ్

అస్య శ్రీ లలితాసహస్రనామస్తోత్రమాలామంత్రస్య, వశిన్యాది వాగ్దేవతా ఋషయః, అనుష్టుప్ఛన్దః, శ్రీలలితాపరా భట్టారికామహాత్రిపురసుందరీ దేవతా, ఐం బీజం, క్లీం శక్తిః. సౌః - కీలకం. మమ చతుర్విధపురుషార్థసిద్ధ్యర్థే జపే వినియోగః, ఐం - అంగుష్ఠాభ్యాం నమః, క్లీం - తర్జనీభ్యాం నమః, సౌః - మధ్యమాభ్యాం నమః, సౌః - అనామికాభ్యాం నమః, క్లీం - కనిష్ఠికాభ్యాం నమః, ఐం - కరతలకరపృష్ఠాభ్యాం నమః, ఐం-హృదయాయ నమః, క్లీం - శిరసే స్వాహా, సౌః - శిఖాయై వషట్, సౌః - కవచాయ హుం, క్లీం - నేత్రత్రయాయ వౌషట్, ఐం-అస్త్రాయ ఫట్, భూర్భువస్సువరోమితి దిగ్బంధః.

ధ్యానమ్

అరుణాం కరుణాతరఙ్గితాక్షీం
ధృతపాశాఙ్కుశపుష్పబాణచాపామ్,
అణిమాదిభి రావృతాం మయూఖై
రహ మిత్యేవ విభావయే మహేశీమ్.

ధ్యాయే త్పద్మాసనస్థాం వికసితవదనాం పద్మపత్రాయతాక్షీం

ఐం క్లీం శ్రీం శ్రీమాత్రే నమః.
శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ శ్రీమత్సింహాసనేశ్వరీ,
చిదగ్నికుండసమ్భూతా దేవకార్యసముద్యతా.
ఉద్యద్భానుసహస్రాభా చతుర్బాహుసమన్వితా,
రాగస్వరూపపాశాఢ్యా క్రోధాకారాఙ్కుశోజ్జ్వలా.
మనోరూపేక్షుకోదండా పంచతన్మాత్రసాయకా,

ముదస్మితప్రభాపూరమజ్జత్కామేశమానసా. ౧౧
అనాకలితసాదృశ్యచుబుకశ్రీవిరాజితా,
కామేశబద్ధమాంగల్యసూత్రశోభితకంధరా. ౧౨
కనకాంగదకేయూరకమనీయభుజాన్వితా,
రత్నగ్రైవేయచింతాకలోలముక్తాఫలాన్వితా. ౧౩
కామేశ్వరప్రేమరత్నమణిప్రతిపణస్తనీ,
నాభ్యాలవాలరోమాళిలతాఫలకుచద్వయీ. ౧౪
లక్ష్యరోమలతాధారతాసమున్నేయమధ్యమా,
స్తనభారదళన్మధ్యపట్టబన్ధవళిత్రయా. ౧౫
అరుణారుణకాసుంభవస్త్రభాస్వత్కటీతటీ,
రత్నకింకిణికారమ్యరశనాదామభూషితా. ౧౬
కామేశజ్ఞాతసౌభాగ్యమార్దవోరుద్వయాన్వితా,
మాణిక్యమకుటాకారజానుద్వయవిరాజితా. ౧౭
ఇంద్రగోపపరిక్షిప్తస్మరతూణాభజంఘికా,
గూఢగుల్ఫా కూర్మపృష్ఠజయిష్ణుప్రపదాన్వితా. ౧౮
నఖదీధితిసంఛన్ననమజ్జనతమోగుణా,
పదద్వయప్రభాజాలపరాకృతసరోరుహా. ౧౯
శింజానమణిమంజీరమండితశ్రీపదాంబుజా,
మరాలీమందగమనా మహాలావణ్యశేవధిః. ౨౦
సర్వారుణాఽనవద్యాంగీ సర్వాభరణభూషితా,
శివకామేశ్వరాంకస్థా శివా స్వాధీనవల్లభా. ౨౧
సుమేరుశృంగమధ్యస్థా శ్రీమన్నగరనాయికా,

చింతామణిగృహాంతస్థా పంచబ్రహ్మాసనస్థితా. ౨౨
మహాపద్మాటవీసంస్థా కదంబవనవాసినీ,
సుధాసాగరమధ్యస్థా కామాక్షీ కామదాయినీ. ౨౩
దేవర్షిగణసంఘాతస్తూయమానాత్మవైభవా,
భండాసురవధోద్యుక్తశక్తిసేనాసమన్వితా. ౨౪
సంపత్కరీ సమారూఢసింధురవ్రజసేవితా,
అశ్వారూఢాధిష్ఠితాశ్వకోటికోటిభిరావృతా. ౨౫
చక్రరాజరథారూఢసర్వాయుధపరిష్కృతా,
గేయచక్రరథారూఢమంత్రిణీపరిసేవితా. ౨౬
కిరిచక్రరథారూఢదండనాథపురస్కృతా,
జ్వాలామాలినికాక్షిప్తవహ్నిప్రాకారమధ్యగా. ౨౭
భండసైన్యవధోద్యుక్తశక్తివిక్రమహర్షితా,
నిత్యాపరాక్రమాటోపనిరీక్షణసముత్సుకా. ౨౮
భండపుత్రవధోద్యుక్తబాలావిక్రమనందితా,
మంత్రిణ్యంబావిరచితవిషంగవధతోషితా. ౨౯
విశుక్రప్రాణహరణవారాహీవీర్యనందితా,
కామేశ్వరముఖాలోకకల్పితశ్రీగణేశ్వరా. ౩౦
మహాగణేశనిర్భిన్నవిఘ్నయంత్రప్రహర్షితా,
భండాసురేంద్రనిర్ముక్తశస్త్రప్రత్యస్త్రవర్షిణీ. ౩౧
కరాంగులినఖోత్పన్ననారాయణదశాకృతిః,
మహాపాశుపతాస్త్రాగ్నినిర్దగ్ధాసురసైనికా. ౩౨
కామేశ్వరాస్త్రనిర్దగ్ధసభండాసురశూన్యకా,

బ్రహ్మోపేంద్రమహేంద్రాదిదేవసంస్తుతవైభవా. 33
హరనేత్రాగ్నిసందగ్ధకామసంజీవనౌషధిః,
శ్రీమద్వాగ్భవకూటైకస్వరూపముఖపంకజా. 34
కంఠాధఃకటిపర్యంతమధ్యకూటస్వరూపిణీ,
శక్తికూటైకతాపన్నకట్యధోభాగధారిణీ. 35
మూలమంత్రాత్మికా మూలకూటత్రయకళేబరా,
కులామృతైకరసికా కులసంకేతపాలినీ. 36
కులాంగనా కులాంతస్థా కౌలినీ కులయోగినీ,
అకులా సమయాంతస్థా సమయాచారతత్పరా. 37
మూలాధారైకనిలయా బ్రహ్మగ్రంథివిభేదినీ,
మణిపూరాంతరుదితా విష్ణుగ్రంథివిభేదినీ. 38
ఆజ్ఞాచక్రాంతరాళస్థా రుద్రగ్రంథివిభేదినీ,
సహస్రారాంబుజారూఢా సుధాఽఽసారాభివర్షిణీ. 39
తటిల్లతాసమరుచిః షట్చక్రోపరిసంస్థితా,
మహాశక్తిః కుండలినీ బిసతంతుతనీయసీ. 40
భవానీ భావనాగమ్యా భవారణ్యకుఠారికా,
భద్రప్రియా భద్రమూర్తిర్భక్తసౌభాగ్యదాయినీ. 41
భక్తప్రియా భక్తిగమ్యా భక్తివశ్యా భయాపహా,
శాంభవీ శారదారాధ్యా శర్వాణీ శర్మదాయినీ. 42
శాంకరీ శ్రీకరీ సాధ్వీ శరచ్చంద్రనిభాననా,
శాతోదరీ శాంతిమతీ నిరాధారా నిరంజనా. 43
నిర్లేపా నిర్మలా నిత్యా నిరాకారా నిరాకులా,

నిర్గుణా నిష్కళా శాంతా నిష్కామా నిరుపప్లవా. ౪౪
నిత్యముక్తా నిర్వికారా నిష్ప్రపంచా నిరాశ్రయా,
నిత్యశుద్ధా నిత్యబుద్ధా నిరవద్యా నిరంతరా. ౪౫
నిష్కారణా నిష్కళంకా నిరుపాధి ర్నిరీశ్వరా,
నీరాగా రాగమథనీ నిర్మదా మదనాశినీ. ౪౬
నిశ్చింతా నిరహంకారా నిర్మోహా మోహనాశినీ,
నిర్మమా మమతాహంత్రీ నిష్పాపా పాపనాశినీ. ౪౭
నిష్క్రోధా క్రోధశమనీ నిర్లోభా లోభనాశినీ,
నిస్సంశయా సంశయఘ్నీ నిర్భవా భవనాశినీ. ౪౮
నిర్వికల్పా నిరాబాధా నిర్భేదా భేదనాశినీ,
నిర్నాశా మృత్యుమథనీ నిష్క్రియా నిష్పరిగ్రహా. ౪౯
నిస్తులా నీలచికురా నిరపాయా నిరత్యయా,
దుర్లభా దుర్గమా దుర్గా దుఃఖహంత్రీ సుఖప్రదా. ౫౦
దుష్టదూరా దురాచారశమనీ దోషవర్జితా,
సర్వజ్ఞా సాంద్రకరుణా సమానాధికవర్జితా. ౫౧
సర్వశక్తిమయీ సర్వమంగళా సద్గతిప్రదా,
సర్వేశ్వరీ సర్వమయీ సర్వమంత్రస్వరూపిణీ. ౫౨
సర్వయంత్రాత్మికా సర్వతంత్రరూపా మనోన్మనీ,
మాహేశ్వరీ మహాదేవీ మహాలక్ష్మీ ర్మృడప్రియా. ౫౩
మహారూపా మహాపూజ్యా మహాపాతకనాశినీ,
మహామాయా మహాసత్వా మహాశక్తి ర్మహారతిః. ౫౪
మహాభోగా మహైశ్వర్యా మహావీర్యా మహాబలా,

మహాబుద్ధి ర్మహాసిద్ధి ర్మహాయోగేశ్వరేశ్వరీ. ౫౫
మహాతంత్రా మహామంత్రా మహాయంత్రా మహాసనా,
మహాయాగక్రమారాధ్యా మహాభైరవపూజితా. ౫౬
మహేశ్వరమహాకల్పమహాతాండవసాక్షిణీ,
మహాకామేశమహిషీ మహాత్రిపురసుందరీ. ౫౭
చతుష్షష్ట్యుపచారాఢ్యా చతుష్షష్టికళామయీ,
మహాచతుష్షష్టికోటియోగినీగణసేవితా. ౫౮
మనువిద్యా చంద్రవిద్యా చంద్రమండలమధ్యగా,
చారురూపా చారుహాసా చారుచంద్రకళాధరా. ౫౯
చరాచరజగన్నాథా చక్రరాజనికేతనా,
పార్వతీ పద్మనయనా పద్మరాగసమప్రభా. ౬౦
పంచప్రేతాసనాసీనా పంచబ్రహ్మస్వరూపిణీ,
చిన్మయీ పరమానందా విజ్ఞానఘనరూపిణీ. ౬౧
ధ్యానధ్యాతృధ్యేయరూపా ధర్మాధర్మవివర్జితా,
విశ్వరూపా జాగరిణీ స్వపంతీ తైజసాత్మికా. ౬౨
సుప్తా ప్రాజ్ఞాత్మికా తుర్యా సర్వావస్థావివర్జితా,
సృష్టికర్త్రీ బ్రహ్మరూపా గోప్త్రీ గోవిందరూపిణీ. ౬౩
సంహారిణీ రుద్రరూపా తిరోధానకరీశ్వరీ,
సదాశివానుగ్రహదా పంచకృత్యపరాయణా. ౬౪
భానుమండలమధ్యస్థా భైరవీ భగమాలినీ,
పద్మాసనా భగవతీ పద్మనాభసహోదరీ. ౬౫
ఉన్మేషనిమిషోత్పన్నవిపన్నభువనావలిః,

సహస్రశీర్షవదనా సహస్రాక్షీ సహస్రపాత్. ౬౬
ఆబ్రహ్మకీటజననీ వర్ణాశ్రమవిధాయినీ,
నిజాజ్ఞారూపనిగమా పుణ్యాపుణ్యఫలప్రదా. ౬౭
శ్రుతిసీమంతసిందూరీకృతపాదాబ్జధూళికా,
సకలాగమసందోహశుక్తిసంపుటమౌక్తికా. ౬౮
పురుషార్థప్రదా పూర్ణా భోగినీ భువనేశ్వరీ,
అంబికాఽనాదినిధనా హరిబ్రహ్మేంద్రసేవితా. ౬౯
నారాయణీ నాదరూపా నామరూపవివర్జితా,
హ్రీంకారీ హ్రీమతీ హృద్యా హేయోపాదేయవర్జితా. ౭౦
రాజరాజార్చితా రాజ్ఞీ రమ్యా రాజీవలోచనా,
రంజనీ రమణీ రస్యా రణత్కింకిణిమేఖలా. ౭౧
రమా రాకేందువదనా రతిరూపా రతిప్రియా,
రక్షాకరీ రాక్షసఘ్నీ రామా రమణలంపటా. ౭౨
కామ్యా కామకలారూపా కదంబకుసుమప్రియా,
కల్యాణీ జగతీకందా కరుణారససాగరా. ౭౩
కళావతీ కళాలాపా కాంతా కాదంబరీప్రియా,
వరదా వామనయనా వారుణీమదవిహ్వలా. ౭౪
విశ్వాధికా వేదవేద్యా వింధ్యాచలనివాసినీ,
విధాత్రీ వేదజననీ విష్ణుమాయావిలాసినీ. ౭౫
క్షేత్రస్వరూపా క్షేత్రేశీ క్షేత్రక్షేత్రజ్ఞపాలినీ,
క్షయవృద్ధినినిర్ముక్తా క్షేత్రపాలసమర్చితా. ౭౬
విజయా విమలా వంద్యా వందారుజనవత్సలా,

వాగ్వాదినీ వామకేశీ వహ్నిమండలవాసినీ. ౭౩
భక్తికల్పలతికా పశుపాశవిమోచనీ,
సంహృతాశేషపాషండా సదాచారప్రవర్తికా. ౭౪
తాపత్రయాగ్నిసన్తప్తసమాహ్లాదనచన్ద్రికా,
తరుణీ తాపసారాధ్యా తనుమధ్యా తమోఽపహా. ౭౫
చితిస్తత్పదలక్ష్యార్థా చిదేకరసరూపిణీ,
స్వాత్మానన్దలవీభూతబ్రహ్మాద్యానన్దసన్తతిః. ౭౬
పరా ప్రత్యక్చితీరూపా పశ్యన్తీ పరదేవతా,
మధ్యమా వైఖరీరూపా భక్తమానసహంసికా. ౭౭
కామేశ్వరప్రాణనాడీ కృతజ్ఞా కామపూజితా,
శృఙ్గారరససమ్పూర్ణా జయా జాలన్ధరస్థితా. ౭౮
ఓడ్యాణపీఠనిలయా బిన్దుమణ్డలవాసినీ,
రహోయాగక్రమారాధ్యా రహస్తర్పణతర్పితా. ౭౯
సద్యఃప్రసాదినీ విశ్వసాక్షిణీ సాక్షివర్జితా,
షడఙ్గదేవతాయుక్తా షాడ్గుణ్యపరిపూరితా. ౮౦
నిత్యక్లిన్నా నిరుపమా నిర్వాణసుఖదాయినీ,
నిత్యా షోడశికారూపా శ్రీకణ్ఠార్ధశరీరిణీ. ౮౧
ప్రభావతీ ప్రభారూపా ప్రసిద్ధా పరమేశ్వరీ,
మూలప్రకృతిరవ్యక్తా వ్యక్తావ్యక్తస్వరూపిణీ. ౮౨
వ్యాపినీ వివిధాకారా విద్యాఽవిద్యాస్వరూపిణీ,
మహాకామేశనయనకుముదాహ్లాదకౌముదీ. ౮౩
భక్తహార్దతమోభేదభానుమద్భానుసన్తతిః,

శివదూతీ శివారాధ్యా శివమూర్తి శివంకరీ. ౮౮
శివప్రియా శివపరా శిష్టేష్టా శిష్టపూజితా,
అప్రమేయా స్వప్రకాశా మనోవాచామగోచరా. ౮౯
చిచ్ఛక్తి శ్చేతనారూపా జడశక్తి ర్జడాత్మికా,
గాయత్రీ వ్యాహృతి స్సంధ్యా ద్విజబృందనిషేవితా. ౯౦
తత్త్వాసనా తత్త్వమయీ పంచకోశాంతరస్థితా,
నిస్సీమమహిమా నిత్యయౌవనా మదశాలినీ. ౯౧
మదఘూర్ణితరక్తాక్షీ మదపాటలగండభూః,
చందనద్రవదిగ్ధాంగీ చాంపేయకుసుమప్రియా. ౯౨
కుశలా కోమలాకారా కురుకుల్లా కులేశ్వరీ,
కులకుండాలయా కౌళమార్గతత్పరసేవితా. ౯౩
కుమారగణనాథాంబా తుష్టిః పుష్టి ర్మతి ర్ధృతిః,
శాంతి స్స్వస్తిమతీ కాంతి ర్నందినీ విఘ్ననాశినీ. ౯౪
తేజోవతీ త్రినయనా లోలాక్షీ కామరూపిణీ,
మాలినీ హంసినీ మాతా మలయాచలవాసినీ. ౯౫
సుముఖ నళినీ సుభ్రూశ్శోభనా సురనాయికా,
కాలకంఠీ కాంతిమతీ క్షోభిణీ సూక్ష్మరూపిణీ. ౯౬
వజ్రేశ్వరీ వామదేవీ వయోఽవస్థావివర్జితా,
సిద్ధేశ్వరీ సిద్ధవిద్యా సిద్ధమాతా యశస్వినీ. ౯౭
విశుద్ధిచక్రనిలయా రక్తవర్ణా త్రిలోచనా,
ఖట్వాంగాదిప్రహరణా వదనైకసమన్వితా. ౯౮
పాయసాన్నప్రియా త్వక్స్థా పశులోకభయంకరీ,

అమృతాదిమహాశక్తిసంవృతా డాకినీశ్వరీ. ౯౯
అనాహతాబ్జనిలయా శ్యామాభా వదనద్వయా,
దంష్ట్రోజ్జ్వలాఽక్షమాలాదిధరా రుధిరసంస్థితా. ౧౦౦
కాళరాత్र్యాదిశక్త్యౌఘవృతా స్నిగ్ధౌదనప్రియా,
మహావీరేంద్రవరదా రాకిణ్యంబాస్వరూపిణీ. ౧౦౧
మణిపూరాబ్జనిలయా వదనత్రయసంయుతా,
వజ్రాదికాయుధోపేతా డామర్యాదిభిరావృతా. ౧౦౨
రక్తవర్ణా మాంసనిష్ఠా గుడాన్నప్రీతమానసా,
సమస్తభక్తసుఖదా లాకిన్యంబాస్వరూపిణీ. ౧౦౩
స్వాధిష్ఠానాంబుజగతా చతుర్వక్త్రమనోహరా,
శూలాద్యాయుధసంపన్నా పీతవర్ణాఽతిగర్వితా. ౧౦౪
మేదోనిష్ఠా మధుప్రీతా బందిన్యాదిసమన్వితా,
దధ్యన్నాసక్తహృదయా డాకినీరూపధారిణీ. ౧౦౫
మూలాధారాంబుజారూఢా పంచవక్త్రాఽస్థిసంస్థితా,
అంకుశాదిప్రహరణా వరదాదినిషేవితా. ౧౦౬
ముద్గౌదనాసక్తచిత్తా సాకిన్యంబాస్వరూపిణీ,
ఆజ్ఞాచక్రాబ్జనిలయా శుక్లవర్ణా షడాననా. ౧౦౭
మజ్జాసంస్థా హంసవతీ ముఖ్యశక్తిసమన్వితా,
హరిద్రాన్నైకరసికా హాకినీరూపధారిణీ. ౧౦౮
సహస్రదళపద్మస్థా సర్వవర్ణోపశోభితా,
సర్వాయుధధరా శుక్లసంస్థితా సర్వతోముఖీ. ౧౦౯
సర్వౌదనప్రీతచిత్తా యాకిన్యంబాస్వరూపిణీ,

స్వాహా స్వధా మతి ర్మేధా శ్రుతి స్స్మృతి రనుత్తమా. ౧౧౦
పుణ్యకీర్తిః పుణ్యలభ్యా పుణ్యశ్రవణకీర్తనా,
పులోమజార్చితా బంధమోచనీ బంధురాలకా. ౧౧౧
విమర్శరూపిణీ విద్యా వియదాదిజగత్ప్రసూః,
సర్వవ్యాధిప్రశమనీ సర్వమృత్యునివారిణీ. ౧౧౨
అగ్రగణ్యాఽచింత్యరూపా కలికల్మషనాశినీ,
కాత్యాయనీ కాలహంత్రీ కమలాక్షనిషేవితా. ౧౧౩
తాంబూలపూరితముఖీ దాడిమీకుసుమప్రభా,
మృగాక్షీ మోహినీ ముఖ్యా మృడానీ మిత్రరూపిణీ. ౧౧౪
నిత్యతృప్తా భక్తనిధి ర్నియంత్రీ నిఖిలేశ్వరీ,
మైత్ర్యాదివాసనాలభ్యా మహాప్రళయసాక్షిణీ. ౧౧౫
పరాశక్తిః పరానిష్ఠా ప్రజ్ఞానఘనరూపిణీ,
మాధ్వీపానాలసా మత్తా మాతృకావర్ణరూపిణీ. ౧౧౬
మహాకైలాసనిలయా మృణాళమృదుదోర్లతా,
మహనీయా దయామూర్తి ర్మహాసామ్రాజ్యశాలినీ. ౧౧౭
ఆత్మవిద్యా మహావిద్యా శ్రీవిద్యా కామసేవితా,
శ్రీషోడశాక్షరీవిద్యా త్రికూటా కామకోటికా. ౧౧౮
కటాక్షకింకరీభూతకమలాకోటిసేవితా,
శిరస్థితా చంద్రనిభా ఫాలస్థేంద్రధనుఃప్రభా. ౧౧౯
హృదయస్థా రవిప్రఖ్యా త్రికోణాంతరదీపికా,
దాక్షాయణీ దైత్యహంత్రీ దక్షయజ్ఞవినాశినీ. ౧౨౦
దరాందోళితదీర్ఘాక్షీ దరహాసోజ్జ్వలన్ముఖీ,

గురుమూర్తి ర్గుణనిధి ర్గోమాతా గుహజన్మభూః. ౧౨౧
దేవేశీ దండనీతిస్థా దహరాకాశరూపిణీ,
ప్రతిపన్ముఖ్యరాకాంతతిథిమండలపూజితా. ౧౨౨
కళాత్మికా కళానాథా కావ్యాలాపవినోదినీ,
సచామరరమావాణీసవ్యదక్షిణసేవితా. ౧౨౩
ఆదిశక్తి రమేయాత్మా పరమా పావనాకృతిః,
అనేకకోటిబ్రహ్మాండజననీ దివ్యవిగ్రహా. ౧౨౪
క్లీంకారీ కేవలా గుహ్యా కైవల్యపదదాయినీ,
త్రిపురా త్రిజగద్వంద్యా త్రిమూర్తి స్త్రిదశేశ్వరీ. ౧౨౫
త్ర్యక్షరీ దివ్యగంధాఢ్యా సిందూరతిలకాంచితా,
ఉమాశైలేంద్రతనయా గౌరీ గంధర్వసేవితా. ౧౨౬
విశ్వగర్భా స్వర్ణగర్భా వరదా వాగధీశ్వరీ,
ధ్యానగమ్యాఽపరిచ్ఛేద్యా జ్ఞానదా జ్ఞానవిగ్రహా.
సర్వవేదాంతసంవేద్యా సత్యానందస్వరూపిణీ,
లోపాముద్రార్చితా లీలాక్లృప్తబ్రహ్మాండమండలా. ౧౨౭
అదృశ్యా దృశ్యరహితా విజ్ఞాత్రీ వేద్యవర్జితా,
యోగినీ యోగదా యోగ్యా యోగానందా యుగంధరా.
ఇచ్ఛాశక్తిజ్ఞానశక్తిక్రియాశక్తిస్వరూపిణీ,
సర్వాధారా సుప్రతిష్ఠా సదసద్రూపధారిణీ. ౧౩౦
అష్టమూర్తి రజాజైత్రీ లోకయాత్రావిధాయినీ,
ఏకాకినీ భూమరూపా నిర్ద్వైతా ద్వైతవర్జితా. ౧౩౧
అన్నదా వసుదా వృద్ధా బ్రహ్మాత్మైక్యస్వరూపిణీ,

బృహతీ బ్రాహ్మణీ బ్రాహ్మీ బ్రహ్మానందా బలిప్రియా. ౧౩౨
భాషారూపా బృహత్సేనా భావాభావవివర్జితా,
సుఖారాధ్యా శుభకరీ శోభనా సులభాగతిః. ౧౩౩
రాజరాజేశ్వరీ రాజ్యదాయినీ రాజ్యవల్లభా,
రాజత్కృపా రాజపీఠనివేశితనిజాశ్రితా. ౧౩౪
రాజ్యలక్ష్మీః కోశనాథా చతురంగబలేశ్వరీ,
సామ్రాజ్యదాయినీ సత్యసంధా సాగరమేఖలా. ౧౩౫
దీక్షితా దైత్యశమనీ సర్వలోకవశంకరీ,
సర్వార్థదాత్రీ సావిత్రీ సచ్చిదానందరూపిణీ. ౧౩౬
దేశకాలాపరిచ్ఛిన్నా సర్వగా సర్వమోహినీ,
సరస్వతీ శాస్త్రమయీ గుహాంబా గుహ్యరూపిణీ. ౧౩౭
సర్వోపాధివినిర్ముక్తా సదాశివపతివ్రతా,
సంప్రదాయేశ్వరీ సాధ్వీ గురుమండలరూపిణీ. ౧౩౮
కులోత్తీర్ణా భగారాధ్యా మాయా మధుమతీ మహీ,
గణాంబా గుహ్యకారాధ్యా కోమలాంగీ గురుప్రియా. ౧౩౯
స్వతంత్రా సర్వతంత్రేశీ దక్షిణామూర్తిరూపిణీ,
సనకాదిసమారాధ్యా శివజ్ఞానప్రదాయినీ. ౧౪౦
చిత్కళానందలతికా ప్రేమరూపా ప్రియంకరీ,
నామపారాయణప్రీతా నందివిద్యా నటేశ్వరీ. ౧౪౧
మిథ్యా జగదధిష్ఠానా ముక్తిదా ముక్తిరూపిణీ,
లాస్యప్రియా లయకరీ లజ్జా రంభాదివందితా. ౧౪౨
భవదావసుధావృష్టిః పాపారణ్యదవానలా,

దౌర్భాగ్యతూలవాతూలా జరాధ్వాంతరవిప్రభా. ౧౪౩
భాగ్యాబ్ధిచంద్రికా భక్తచిత్తకేకిఘనాఘనా,
రోగపర్వతదంభోళి ర్మృత్యుదారుకుఠారికా. ౧౪౪
మహేశ్వరీ మహాకాళీ మహాగ్రాసా మహాశనా,
అపర్ణా చండికా చండముండాసురనిషూదినీ. ౧౪౫
క్షరాక్షరాత్మికా సర్వలోకేశీ విశ్వధారిణీ,
త్రివర్గధాత్రీ సుభగా త్ర్యంబకా త్రిగుణాత్మికా. ౧౪౬
స్వర్గాపవర్గదా శుద్ధా జపాపుష్పనిభాకృతిః,
ఓజోవతీ ద్యుతిధరా యజ్ఞరూపా ప్రియవ్రతా. ౧౪౭
దురారాధ్యా దురాధర్షా పాటలీకుసుమప్రియా,
మహతీ మేరునిలయా మందారకుసుమప్రియా. ౧౪౮
వీరారాధ్యా విరాడ్రూపా విరజా విశ్వతోముఖీ,
ప్రత్యగ్రూపా పరాకాశా ప్రాణదా ప్రాణరూపిణీ. ౧౪౯
మార్తాండభైరవారాధ్యా మంత్రిణీ న్యస్తరాజ్యధూః,
త్రిపురేశీ జయత్సేనా నిస్త్రైగుణ్యా పరాపరా. ౧౫౦
సత్యజ్ఞానానందరూపా సామరస్యపరాయణా,
కపర్దినీ కళామాలా కామధుక్కామరూపిణీ. ౧౫౧
కళానిధిః కావ్యకళా రసజ్ఞా రసశేవధిః,
పుష్టా పురాతనా పూజ్యా పుష్కరా పుష్కరేక్షణా. ౧౫౨
పరంజ్యోతిః పరంధామ పరమాణుః పరాత్పరా,
పాశహస్తా పాశహంత్రీ పరమంత్రవిభేదినీ. ౧౫౩
మూర్తామూర్తానిత్యతృప్తా మునిమానసహంసికా,

సత్యవ్రతా సత్యరూపా సర్వాంతర్యామినీ సతీ. ౧౫౪
బ్రహ్మణీ బ్రహ్మజననీ బహురూపా బుధార్చితా,
ప్రసవిత్రీ ప్రచండాఽజ్ఞా ప్రతిష్ఠా ప్రకటాకృతిః. ౧౫౫
ప్రాణేశ్వరీ ప్రాణదాత్రీ పంచాశత్పీఠరూపిణీ,
విశృంఖలా వివిక్తస్థా వీరమాతా వియత్ప్రసూః. ౧౫౬
ముకుందా ముక్తినిలయా మూలవిగ్రహరూపిణీ,
భావజ్ఞా భవరోగఘ్నీ భవచక్రప్రవర్తినీ. ౧౫౭
ఛందస్సారా శాస్త్రసారా మంత్రసారా తలోదరీ,
ఉదారకీర్తి రుద్దామవైభవా వర్ణరూపిణీ. ౧౫౮
జన్మమృత్యుజరాతప్తజనవిశ్రాంతిదాయినీ,
సర్వోపనిషదుద్ఘుష్టా శాంత్యతీతకళాత్మికా. ౧౫౯
గంభీరా గగనాంతస్థా గర్వితా గానలోలుపా,
కల్పనారహితా కాష్ఠాఽకాంతా కాంతార్ధవిగ్రహా ౧౬౦
కార్యకారణనిర్ముక్తా కామకేళితరంగితా,
కనత్కనకతాటంకా లీలావిగ్రహధారిణీ. ౧౬౧
అజా క్షయవినిర్ముక్తా ముగ్ధా క్షిప్రప్రసాదినీ,
అంతర్ముఖసమారాధ్యా బహిర్ముఖసుదుర్లభా. ౧౬౨
త్రయీ త్రివర్గనిలయా త్రిస్థా త్రిపురమాలినీ,
నిరామయా నిరాలంబా స్వాత్మారామా సుధాసృతిః. ౧౬౩
సంసారపంకనిర్మగ్నసముద్ధరణపండితా,
యజ్ఞప్రియా యజ్ఞకర్త్రీ యజమానస్వరూపిణీ. ౧౬౪
ధర్మాధారా ధనాధ్యక్షా ధనధాన్యవివర్ధినీ,

విప్రప్రియా విప్రరూపా విశ్వభ్రమణకారిణీ. ౧౬౫
విశ్వగ్రాసా విద్రుమాభా వైష్ణవీ విష్ణురూపిణీ,
అయోని ర్యోనినిలయా కూటస్థా కులరూపిణీ. ౧౬౬
వీరగోష్ఠీప్రియా వీరా నైష్కర్మ్యా నాదరూపిణీ,
విజ్ఞానకలనా కల్యా విదగ్ధా బైందవాసనా. ౧౬౭
తత్త్వాధికా తత్త్వమయీ తత్త్వమర్థస్వరూపిణీ,
సామగానప్రియా సౌమ్యా సదాశివకుటుంబినీ. ౧౬౮
సవ్యాపసవ్యమార్గస్థా సర్వాపద్వినివారిణీ,
స్వస్థా స్వభావమధురా ధీరా ధీరసమర్చితా. ౧౬౯
చైతన్యార్ఘ్యసమారాధ్యా చైతన్యకుసుమప్రియా,
సదోదితా సదాతుష్టా తరుణాదిత్యపాటలా. ౧౭౦
దక్షిణా దక్షిణారాధ్యా దరస్మేరముఖాంబుజా,
కౌలినీ కేవలాఽనర్ఘ్యకైవల్యపదదాయినీ. ౧౭౧
స్తోత్రప్రియా స్తుతిమతీ శ్రుతిసంస్తుతవైభవా,
మనస్వినీ మానవతీ మహేశీ మంగళాకృతిః. ౧౭౨
విశ్వమాతా జగద్ధాత్రీ విశాలాక్షీ విరాగిణీ,
ప్రగల్భా పరమోదారా పరామోదా మనోమయీ. ౧౭౩
వ్యోమకేశీ విమానస్థా వజ్రిణీ వామకేశ్వరీ,
పంచయజ్ఞప్రియా పంచప్రేతమంచాధిశాయినీ. ౧౭౪
పంచమీ పంచభూతేశీ పంచసంఖ్యోపచారిణీ,
శాశ్వతీ శాశ్వతైశ్వర్యా శర్మదా శంభుమోహినీ. ౧౭౫
ధరా ధరసుతా ధన్యా ధర్మిణీ ధర్మవర్ధినీ,

లోకాతీతా గుణాతీతా సర్వాతీతా శమాత్మికా. ౧౭౬
బంధూకకుసుమప్రఖ్యా బాలా లీలావినోదినీ,
సుమంగలీ సుఖకరీ సువేషాఢ్యా సువాసినీ. ౧౭౭
సువాసిన్యర్చనప్రీతాఽశోభనా శుద్ధమానసా,
చిందుతర్పణసంతుష్టా పూర్వజా త్రిపురాంబికా. ౧౭౮
దశముద్రాసమారాధ్యా త్రిపురాశ్రీవశంకరీ,
జ్ఞానముద్రా జ్ఞానగమ్యా జ్ఞానజ్ఞేయస్వరూపిణీ. ౧౭౯
యోనిముద్రా త్రిఖండేశీ త్రిగుణాంబా త్రికోణగా,
అనఘాఽద్భుతచారిత్రా వాంఛితార్థప్రదాయినీ. ౧౮౦
అభ్యాసాతిశయజ్ఞాతా షడధ్వాతీతరూపిణీ,
అవ్యాజకరుణామూర్తి రజ్ఞానధ్వాంతదీపికా. ౧౮౧
ఆబాలగోపవిదితా సర్వానుల్లంఘ్యశాసనా,
శ్రీచక్రరాజనిలయా శ్రీమత్త్రిపురసుందరీ ౧౮౨
శ్రీశివా శివశక్త్యైక్యరూపిణీ లలితాంబికా,
ఏవం శ్రీలలితాదేవ్యా నామ్నాం సాహస్రకం జగుః. ౧౮౩

ఇతి శ్రీబ్రహ్మాండపురాణే, ఉత్తరఖండే, శ్రీహయగ్రీవాగస్త్య సంవాదే, శ్రీలలితారహస్యనామసాహస్రస్తోత్రకథనం నామ

ద్వితీయోఽధ్యాయః.

శ్రీ ర స్తు

శ్రీ లలితా సహస్రనామావళి

ప్రథమ శతకము

ఉ పో ద్ఘా త ము

శ్రీరాజరాజేశ్వరీపరాభట్టారికాదేవి భక్తబృందమును తరింపఁ జేయవలయు ననుచ్ఛ ప్రాదుర్భవించినవెంటనే వశిన్యాదివాగ్దేవతలఁ జూచి మాయొక్క నామములచే నొప్పుచున్న రహస్యనామసహస్రమును మా ప్రీతికొఱకు రచింపవలసిన దని ఆజ్ఞాపించెను. అంతట వశిన్యాది వాగ్దేవతలు శ్రీ లలితాసహస్రనామముల నొసర్చి యొక సమయమున దేవీసన్నిధానమందు బ్రహ్మాది దేవత లందఱు నున్న సమయమునందుఁ జేతులు జోడించినవారై యీ రీతిని స్తోత్రముచేసిరి.

౧. శ్రీమాత్రే నమః.

శ్రీదేవి జనసమరణప్రవాహమందుఁ బడి ప్రకృతివశులై తమ తమ నిజరూపములను మరచి ఆధ్యాత్మికాదితాపత్రయదుఃఖముల ననుభవించుచున్న జనులను చూచి దయార్ద్రురాలై యాలోచించి, ఆట్టి జనులను సులభమయిన ఉపాయముచేత మరల వారి నిజస్వరూపపరిజ్ఞానము కలవారినిగాఁ జేయవలయు ననుసంకల్పము కలదియై లలితాంబిక యను మహానామము చివర కలసిన రహస్యార్థముగల పవిత్రనామస్తోత్రమును రచింపు మని వశిన్యాదివాగ్దేవతల కాజ్ఞాపింపఁగా వా రీ స్తోత్రమును చేసిరి. ఇందుఁగల నామములు గర్భీకృతముగా నున్న ప్రకాశవిమర్శకర్తలును జ్ఞానాజ్ఞానములు సకల ప్రపంచమునఁ గల చిద్బిందురూపములును అనామార్థవిచారణగాను విమ

ర్థముగాను వికసనముగా నున్నది యీవ్యాఖ్యానము. అందువలన పౌనఃపున్యఫలమును లభింపఁజేయును. ఆదియే బోధ యని తాత్పర్యము. అట్టి ఫలప్రాప్తి కొఱకు ఆంధ్రభాషలో నీ తాత్పర్యము వ్రాయఁబడుచున్నది.

తాత్పర్యము. ౧. సర్వలక్షణములు గల్గి ప్రకాశించుచున్న ఆదిలక్ష్మీ స్వరూపురాలు గనుక 'శ్రీమాతా' అని పేరు గల్గెను.

౨. సకలసంపదలను, బ్రహ్మపదప్రాప్తిని భక్తులకుఁ గలుగఁజేయుటచే గనుక 'శ్రీమాతా' అని.

3. శ్రీశబ్దము వాక్ప్రపంచము గావున వాఙ్మయములను గలుగఁ జేయుటకు ఈమెలో సమానులు ఏ దేవతలు లేరు గాన 'శ్రీమాతా' అని.

౪. శ్రీబీజము వైఖరీరూపమందుఁ గలదైనందున దానికిఁ దల్లి గనుక పరాశక్తిస్వరూపురా లని భావము. శబ్దబ్రహ్మము సాదాత్మకముగాను, వర్ణాత్మకముగాను రెండు ఆకారములు గలది యగుచున్నది. సాదము సప్తస్వరములు ఆకారాది హకారాంతవర్ణములు గలది. అందుకు సర్వకారణము బిందువు పరావస్థ. దానివికసనము పశ్యంతి, అష్టవర్గలు మధ్యమ, వీఁబది వర్ణములువైఖరి. దీనికి అధికారణములు పరావస్థ గాన 'శ్రీమాతా' అని.

౫. శ్రీబీజమందున్న శవర్ణ షేఫ తురీయ స్వరములు పశ్యంతిజన్యమో గుణవాచకములు. వీనిమేళనము గుణత్రయసంవలితమైన అవ్యక్త మనఁబడును. శబ్దబ్రహ్మస్వరూపము గనుక శ్రీబీజము అవ్యక్తస్వరూప మనియు అవ్యక్తమునకు జన్మస్థానమగు బిందురూపపరాశక్తియే అని 'శ్రీమాతా'యం అనిపించుకొనును.

౬. మాతా అనుపదముచేత మాతృపద మున్నచోట మానమేయములు గలవనే నియమము ననుసరించి మాతృ మాన మేయము లనే త్రిపుటి చెప్పఁబడుచున్నది. ఈ త్రిపుటికి అధిదేవతగా త్రిపుట్యాకారమైన త్రికోణచక్రాధిదేవత గాన అవ్యక్తస్వరూపిణియు,నవవర్ష వయోవిశిష్టయు నగు బాలాత్రిపురసుందరీదేవి అని మాతృశబ్దముచేత తెలియఁచున్నది. ఈ బాలాదేవికి జనని

యగు బిందుమండలమందున్న కామేశ్వరీదేవి శ్రీశబ్దస్వరూపిణి గాన 'శ్రీమాతా' యని, కామేశ్వరీదేవిని స్తుతించిరారు,

8. పూజనీయులయిన మాతాపితృగురువులు మొదలగువారిపేరులు 'శ్రీగురు, శ్రీచక్ర, శ్రీరామ' యని పలుపుట లోకప్రసిద్ధము. కావున 'శ్రీమాత' యని వ్యవహరింపఁబడినది.

9. ఓయీ! శ్రీభట్టారికాదేవికి సార్థకములయిన అనేకనామము లుండఁగా, 'మాతా' అని వీవేహేతువుచే నందు రనిన వినుము. లోకమందు సమస్తజనులను ఆపత్కాలమందు 'అమ్మా' అని తల్లిని తలఁచుట ప్రసిద్ధముగా నున్నది. తనను కనిన తల్లియు, గురుభార్యయు, తన అన్నగారిభార్యయు మున్నగువారు తల్లులనే వాడుక గలదు. వీరికిఁ దాపత్రయరూపమయిన దుఃఖములను పోగొట్టు సామర్థ్యము లేదు. అందువలన పరోత్తమమయి పదియు, సకల జగత్తులకుఁ దల్లియు నయిన శ్రీదేవియే దాఁటుటకు శక్యము గాని దుఃఖములను బోఁగొట్టు సామర్థ్యము కలది గాన మందుగా 'శ్రీమాతా' అని ప్రారంభించిరారు. శ్రు. తై త్తిరీయే:—"యస్తా దృఙ్మాతా జాయస్తేతి." ఇంతను నీ శ్రీబీజమం దనేకరహస్యార్థము లున్నవి. అవి మందు వివరింపఁ బడుచున్నవి. (శ్యామకరము.)

2. శ్రీమహారాజ్ఞ్యై నమః.

తా. 1. షోడశకలాపరిపూర్ణము సకలప్రపంచపాలనసామర్థ్యము కలిగిన సామ్రాజ్యలక్ష్మీస్వరూపురాలు గనుక 'శ్రీమహారాజ్ఞీ' అని నామము గల దని తాత్పర్యము. శ్రు. తై త్తిరీయే:—"యస్తా దృఙ్మాతా జాయస్తే. యేన జాతాని జీవన్తీతి" వీబ్రహ్మశక్తివలన సకలభూతములు పుట్టుచున్నవో అది 'శ్రీమాత' అనియు, సకలప్రపంచపాలనసామర్థ్యము కలది "శ్రీమహారాజ్ఞీ" అనియు శ్రుత్యర్థము. (పంచామకరము.)

3. శ్రీమత్సింహాసనేశ్వర్యై నమః.

తా. ఇ. సామ్రాజ్యాధిపతులగు రాజులకు దగినట్లు ప్రకాశించు చున్న సింహాసనము కలది.

ఉ. సర్వదా సింహమే వాహనముగాఁ గలది.

3. సింహశబ్దము వర్ణవ్యత్యయమయినపుడు వ్యాకరణనియమముచేతను హింసాశబ్దమయినందునఁ బ్రపంచలయకాలమందుఁ గాలాగ్నిరూపముగల కాళీస్వరూపురూపాలయి సర్వజగత్సంహారమందు సమర్థ కలది. (అష్టాక్షరము.)

అవ. ఈ రీతిని మూఁడునామములచేతను బ్రహ్మస్వరూపిణి యగు పరాశక్తి సృష్టి స్థితి లయములకుఁ గర్త్రిగా నున్న దని చెప్పఁబడినది. శ్రీవ్యాసులవారిచేఁ జేయఁబడిన బ్రహ్మాండపురాణములలో నున్న పరాశక్తి లలితాస్వరూపముగా నవతరించుట మొదలగు కథాక్రమమును ఆశ్రయించియే తిరోధానానుగ్రహములు, బంధమోక్షస్వరూపాదిసకలమును జూపింప సారంభించుచున్నారు:—

ర. చిదగ్నికుండసంభూతాయై నమః.

తా. ఇ. 'చిత్' అనగా పరబ్రహ్మస్వరూపము. ఆ ప్రకాశరూపము బ్రహ్మతేజస్సని చెప్పఁబడుచున్నది: ఆదియే అగ్నికుండము. దానియందుఁ బుట్టినది. శ్రుతి. "ఏకమే వాద్వితీయం బ్రహ్మ, న ద్వితీయోఽస్తి." సృష్ట్యాదిని అఖండాకారమైన బ్రహ్మతేజస్సుమాత్రమున్నదనియు, రెండవ పదార్థము లేదనియు శ్రుత్యర్థము. "శ్రుతి. "సోఽకామయత బహుస్యాం ప్రజాయేయేతి" సృష్ట్యారిర్భావకాలమందు సముద్రమం దలలవలె చిద్రూపమైన బ్రహ్మతేజస్సు ఇచ్ఛాశక్తిరూపముగా ప్రత్యక్షమైన దని ఈ శ్రుత్యర్థము.

ఉ. అగ్నికుండమనే చిత్ = బ్రహ్మతేజస్సునందుఁ బుట్టినది అని తెలియఁబడుచున్నది. (అక్షరము.)

అవ. నిత్యసత్యస్వరూప యగు దేవి అవతరించుట అసంభవ మను శంకకు సమాధానము చెప్పఁబడుచున్నది:—

౫. దేవకార్యసముద్యతాయై నమః

శా. బ్రహ్మేంద్రాదిదేవతల కార్యము లనగా భండాసురవధ, మహిషాసురవధ మొదలగునవి. అందునిమిత్తమై ఆవిర్భవించినది. నిత్యస్వరూపురాలుగా నున్న దేవికి అగ్నికుండమందు పుట్టుకను చెప్పుట అసందర్భమను శంకను పోగొట్టుటకుగాను దేవకార్యార్థము ఆవిర్భవించిన దని చెప్పఁబడెను. బ్రహ్మాండ మార్కండేయాదిపురాణములయందు, బ్రహ్మ ఇంద్రుఁడు మొదలగుదేవతలు భండాసురమహిషాసురాదిరాక్షసులచేత బాధితులై శోకమాతయగు జగదేవతను ప్రార్థింపఁగా వారి కొరకుగా దేవకార్యముకొఱకు లలితారూపమును ధరించి శ్రీచక్రమందున్న బిందుమండలమం దుండి తన శరీరమందు కలిగిన కిరణసమూహ మునే అణిమాద్యావరణదేవతలతోఁగూడ శ్రీ చక్రాకారముగా నావిర్భవించి ప్రత్యక్షమైనది. ఇందుకు, శ్రుతిస్మృతి పురాణేతిహాసములందు అనేక ప్రమాణవచనములు గలవు. గ్రంథవిస్తరభయము చేత ఇచట చూపింపలేదు. మాచే న్యాయఁబడిన కామకళావిలాస సూత్ర వ్యాఖ్యానమందును, మాతృకావిలాసవ్యాఖ్యానావసరమందును ప్రమాణములు, రహస్యార్థములు అనేకముగా వెల్లడింపఁబడినవి. (అష్టాక్షరము.)

ఆవ. ఈరీతిని చిద్రూపమయిన ప్రకాశాంశను జెప్పి, విమర్శాంశను వర్ణించుచున్నారు :—

౬. దివ్యగంధాద్యనుపమాస్త్రభూషాయై నమః.

శా. ౧. కనయందు వేయికిరణములు కలవాఁడు సూర్యుఁడు. అనేక సూర్యులు ప్రళయకాలమందు ఉదయించినపుడు కలిగిన రక్తకాంతితో సమానమైన రక్తకాంతి కలది.

౨. లలితాదేవి వేయిమంది సూర్యులతో సమానమైన ఎట్టినికాంతికల దనియు, శ్రీదేవియందు ఎరుపురంగు సుప్రసిద్ధ మనియు వాడుక కలదు. దేవతాకారము ప్రకాశ మనియు, అట్టి ఆకారమందుఁగల సౌహిత్యము విమర్శాంశ మనియు, ఉభయసమేళనము పరాశక్తి అనియు రహస్యార్థము. (అష్టాక్షరము.)

అవ. ఇట్టిప్రకాశవిమర్శల సామరస్యస్వరూపము గల శ్రీదేవికి స్థూల మనియం, సూక్ష్మ మనియం, పర మనియం మూఁడురూపములు గలవు. వాని యందు కరచరణాదులు కలది స్థూలరూపము. మంత్రమయమయినది సూక్ష్మ రూపము. వాసనామయ మయినది పరరూపము. వానిలో స్థూలరూపమును ఇచట వివరించుచున్నారు.—

౭. చతుర్బాహుసమన్వితాయై నమః.

తా. నాలుగుకరములు కలదిగాఁ బరదేవత ప్రత్యక్షమైనది. మీఁదుగా రెండు హస్తములును, క్రిందుగా రెండుహస్తములును కలది. (అష్టాక్షరము.)

౮. రాగస్వరూపపాశాఢ్యాయై నమః.

తా. దేనియం దే సత్త్వగుణత్రయము కలిసినదో అట్టి బ్రహ్మతేజస్సు, భక్తసంరక్షణార్థము కరచరణాదులు గల రూపము ధరించి, లలితాకారముగాఁ ప్రత్యక్షమైనది. అట్టి ఆకారమందు ఆయుధములతోఁగూడిన నాలుగు భుజములు కలదిగా ధ్యానింపఁబడినది. ఎడమవైపు మీఁదిహస్తమందు పాశము కలది. దేవతయొక్క ఆ శక్తియే పాశాకారమును బొందినది. (అష్టాక్షరము.)

౯. క్రోధాకారాంకుశోజ్జ్వలాయై నమః.

తా. కుడివైపున ఉన్న మీఁదిహస్తమందు అంకుశము గలది. అమ్మ వారి క్రోధమే అంకుశాకారమును పొందినది. అంకుశముచేతఁ బ్రకాశించు చున్న హస్తము కలది. (అష్టాక్షరము.)

౧౦. మనోరూపేక్షుకోదండాయై నమః.

తా. శ్రీదేవియొక్క క్రిందివామహస్తమందు ఎఱ్ఱచెఱకు అను ధనుస్సు కలది. సంకల్పములకే మన స్సని సుజ్ఞ కలదు. పరదేవతకు మనస్సే చెఱకువిల్లుగా నున్నది. (అష్టాక్షరము.)

౧౧. పంచతన్మాత్రసాయకాయై నమః.

తా. శబ్ద స్పర్శ, రూప, రస, గంధములు పృథివి మొదలగు పంచ భూతముల ఆంశములు. వానివానిగుణములు ధర్మములు. ఆ తన్మాత్రలు అయిదును పాణాకారములను పొంది, శ్రీదేవి కుడిభాగమందున్న క్రింది పాహువును అలంకరింపఁజేయుచున్నవి. (అష్టాక్షరము.)

౧౨ నిజాయుణప్రభాపూరమజ్జద్బ్రహ్మాండమండలాయై నమః.

తా. శ్రీదేవి తనయొక్క ఎట్టనికాంతిసముదాయమందు లీనమైన బ్రహ్మాండమండలములు కలవి. సూర్యచంద్రులకాంతివలె శ్రీదేవిశరీరము నుండి ఎట్టని కిరణసమూహము బయలుదేరఁగా ఆ కాంతిలో అనేక బ్రహ్మాండ ములు మేళనమై అన్నియం, ఎట్టనికాంతికలవైన వనియం. ఈ రూపమును ధ్యానించువారికి సర్వజనవశ్యము, సర్వజగద్వశ్యము నగు ననియం భావము. (షోడశాక్షరము.)

౧౩. చంపకాశోకపున్నాగసౌగంధికలసత్కచాయై నమః.

తా. ఈప్రకరణమందు అగ్నికుండమందు శ్రీదేవి ప్రాదుర్భావము శిరస్సు మొదలుకొని క్రమముగా ప్రత్యక్షమైనందున సృష్టిక్రమము నను సరించి శిరస్సునుండి పాదపద్మాశమువఱకు వర్ణింప నారంభించిరి. చంప కము, ఆశోకము, పున్నాగము మొదలగు వృక్షముల పుష్పములే ప్రధాన ములుగా నున్నందున ఆ పుష్పముల సుగంధముచేత ప్రకాశించుచున్న కొప్ప కొలది. ఈ పుష్పపరిమళమువంటి పరిమళము అమ్మవారికొప్పనందు స్వతసిద్ధ ముగా నున్నది. (షోడశాక్షరము.)

౧౪. కురువిందమణిశ్రేణీకనత్కోటీరమండితాయై నమః.

తా. ఎట్టనికాంతియం, కామానురాగాద్యనేకగుణములు గల కురు విందశిలల గర్భములందు పుట్టిన పద్మరాగమణిగణఖచితకిరీటమును వెలుఁగుచున్న కిరీటముచేతఁ బ్రకాశించుచున్నది. (షోడశాక్షరము.)

౧౫. అష్టమీచంద్రవిభ్రాజదళికస్థలశోభితాయై నమః.

తా. శ్రీదేవి అర్ధచంద్రాకారమై ప్రకాశించుచున్న ఫాలప్రదేశము కలది. (షోడశాక్షరము.)

౧౬. ముఖచంద్రకళంకాభమృగనాభివిశేషకాయై నమః.

తా. ముఖ మనే చంద్రబింబమందు కళంకమువంటి కస్తూరితిలకము గలది. (పాదతాడనము.)

౧౭. వదనస్మరమాంగల్యగృహతోరణచిల్లికాయై నమః.

తా. అమ్మవారిముఖ మనే మన్మథుని మాంగల్యగృహముయొక్క ముందటిద్వారమున భ్రూలత, కనుబొమలు తోరణముగా నున్నవి. (పాదతాడనము.)

౧౮. వక్త్రలక్ష్మీపరివాహచలన్మీనాభలోచనాయై నమః.

తా. ముఖకాంతి యను ప్రవాహమునందు సంచలించుచున్న మత్స్యముల వంటి నేత్రములు గలది. (పాదతాడనము.)

౧౯. నవచంపకపుష్పాభనాసాదండవిరాజితాయై నమః.

తా. నూతనమైన శేత అప్పుడే వికసించిన శేత సగము వికసించిన సంపెంగమొగ్గతో సమానమైన నాసికాదండముచేత ప్రకాశించుచున్నది - సంపెంగమొగ్గవంటి నాసిక కలది. (పాదతాడనము.)

౨౦. తారాకాంతితిరస్కారినాసాభరణభాసురాయై నమః.

తా. శుక్రాంగారక లనే నక్షత్రముల కాంతులను తిరస్కరించుచున్న మాణిక్యముక్తికములచేత కూర్పబడిన నాసాభరణము (అనగా ముక్కెర) కలది. (పాదతాడనము.)

౨౧. కదంబమంజరీక్లృప్తకర్ణపూరమనోహరాయై నమః.

తా. కర్ణోపరిభాగమందు గల చిన్న కడిమి పూగుత్తిచేత ప్రకాశించుచున్నది. (పాదతాడనము.)

౨౨. తాటంకయుగళీభూతతపనోడుపమండలాయై నమః.

తా. సూర్యచంద్రమండలములే తాటంకద్వయము (అనగా చెవ్వలయందు ధరించు కమ్మలు) అను ఆభరణముగా గలది. బ్రహ్మాండాకార

మైన పరాశక్తియొక్క చెవియందలి కమ్మలు అను ఆధరణములుగా చంద్ర సూర్యమండలములు నున్న పని భావము. ఇట్టి సంపద మఱి ఏ దేవతలకు లేదు. (షోడశాక్షరము.)

౨౩. పద్మరాగశిలాదర్శపరిభావికపోలభువే నమః.

తా. శ్రీమాతేశ్వరీదేవి గండస్థలములు (అనగా చెక్కిట్లు) అతినిర్మలములుగాను, నునుపుగాను, ఎఱ్ఱనికాంతిగలవిగాను ఉన్నందున, దర్పణమును, ఎదురుగాను ఉన్న తనభర్త అయిన శ్రీమాతేశ్వరుని స్వరూపము, ఆచెక్కిళ్ల యందు ప్రతిఫలించుచున్నదిగాన, అద్దమందు ఇంతభాగుగాఁ బ్రతిబింబమగుపడదనియు, పద్మరాగఫలకములకు ఇంత నునుపు ఎఱ్ఱనిరంగు లేదనియు, కనుక ఆరెంటిని అమ్మవారి చెక్కిట్లు ఆక్షేపించుచున్న పనియు, శ్రీదేవి చెక్కిట్లు అద్దముకన్న నునుపును, పద్మరాగముకన్న ఎఱ్ఱనికాంతియుం గల పనియు భావము. (షోడశాక్షరము.)

౨౪. నవవిద్రుమబింబశ్రీన్యక్కారిరదనచ్ఛదాయై నమః.

తా. శ్రీదేవి ఓష్ఠద్వయము (రెండు పెదవులును) ఉన్నతముగాను, ఆధకమైన ఎఱ్ఱనిరంగు కలవిగాను ఉన్నందున నూతనముగాఁ బుట్టిన పగడపుదీగెయొక్కశోభను, సుందరత్వమును, బాగుగాపండిన దొండపండువంటి ఎఱ్ఱదనమును, పగడపుదీగెవంటి నిడుపును ఉన్నతమును గలది. (షోడశాక్షరము.)

౨౫. శుద్ధవిద్యాంకురాకారద్విజపంక్తిద్వయోజ్జ్వలాయై నమః.

తా. ౧. శ్రీవిద్యాపూర్ణదీక్షయందు, ప్రధానవిద్య షోడశాక్షరీవిద్య శుద్ధవిద్య అను మూఁడుబీజములు కలదని ప్రసిద్ధిగా నున్నది. షోడశాక్షరీవిద్యకును శుద్ధవిద్య ఆనేపదము పరిణుచుచున్నది. అందుఁగల పదియూఱుబీజములు అంకురములు. శ్రీదేవి దంతపంక్తియందును సామాన్యకలక్షణప్రకారము పదియూఱుచొప్పున ఉన్నందున శ్రీవిద్యావర్ణములే అమ్మవారిదంతపంక్తిగా ఉన్న పని చెప్పినారు. ప్రతిబీజమందును, శివశక్తిభాగములు రెండును రెండు దళములుగా ఉన్నందున దంతపంక్తులు రెండుగా అయినవి. కలిసి మొత్తము

రెండు ఆగఁచున్నవి. శ్రీరాజరాజేశ్వరీ మంత్రపర్ణములు, ఆమెయొక్క దంతపఙ్క్తులుగా ఉన్నవి.

ఆ. ద్విజశబ్దము దంతములందును, బ్రాహ్మణులందును వర్తించుచున్నందున వేదాదిసకలవిద్యలను బ్రాహ్మణులను బొందిన వనియు, వారినుండి ఇతరులకు ఉపదేశపరంపరగా విస్తరించినందున బ్రాహ్మణులు విద్యాంపరస్వరూపు లనియు, వారును బ్రహ్మస్వరూపిణి యగు పరదేవత ముఖమునుండియే జన్మించినవారు గాన ఆంబొముఖమం దున్న దంతపఙ్క్తి ద్వయము బ్రాహ్మణాకార మనియు ద్విజశబ్దమువలన శ్లేషార్థము.

3. లేక, 'శుద్ధవిద్యా చ బాలా చ ద్వాదశార్థా మతంగినీ' ఇత్యాది అనుత్తరాపర్యంతములగు ముప్పదిరెండుదీక్షలు తంత్రశాస్త్రములందు సుప్రసిద్ధము లయియున్నవి. అట్టి 32 దీక్షలచేత సంస్కరింపఁబడినవారిచేతనే బొందఁదగినది యసి భావము.

4. సమయాచారము, దక్షిణాచారము, కౌళాచారము, వామాచారము అని శ్రీవిద్యోపాసనలో నాలుగు మార్గము లున్నవి. అంతర్యాగ బహిర్యాగములు రెండును వీనికి భేదములుగా నున్నవి. సమయదక్షిణములు రెండును వేదసమ్మతములు; బ్రాహ్మణార్హములు. తక్కిన రెండును శూద్రులకును, బైరాగులకుఁ బ్రవర్తకులకుఁ దంత్రములయందుఁ జెప్పఁబడినవి; వేదబాహ్యములు. ఈ కౌళవామాచారమును ముందు కౌళపదసామాన్యవ్యాఖ్యాన మందు వివరింపఁబడును గాన ఇచట విస్తరింపలేదు. (షోడశాక్షరము.)

౩౬. కర్పూరవీటికామోదసమాకర్షద్దిగంతరాయై నమః.

శా. ఁ. శ్రీదేవియొక్క ముఖమందు కర్పూరాదిసుగంధద్రవ్య సంయుతమగు కర్పూరవీటిక గలదు.

శ్లో. ఏలా లవంగ కర్పూర కస్తూరీ కేసరాదిభిః,
జాతీఫలదలైః పూగైః లాంగల్యాభరణాగరైః,

చూర్ణైః ఖదిరసారైశ్చ యుక్తా కర్పూరవీటికా.

అను ప్రమాణవచనము ననుసరించి వీలకులు, లవంగములు, పచ్చకర్పూరము, కస్తూరి, కుంకుమపువ్వు, జాజికాయ, జాపత్రి, చలువమిరియాలు, శుంఠి, కాచు, పోకలు మున్నగు ద్రవ్యములను చూర్ణముచేసి యట్టి చూర్ణముతోడ కాంబూలము సేవించిన కర్పూరవీటిక యనంబడును. అట్టి కర్పూరవీటికను శ్రీదేవి సేవించి యుండుటచేత తద్వీటికాపరిమళము పదిదిక్కులందు వ్యాపించియున్న దని భావము.

ఉ. పరదేవతా ముఖకమలమునుండి లయలుదేరిన కాంబూలకబళన మునుగాని, పరిమళమునుగాని ముందుగా గ్రహించుటయందు దశదిగ్దేవతలు ఆసక్తిగలిగి యున్నారు. (అమ్మవారికాంబూలకబళనమును, ఆ పరిమళమును కోరి దిగ్దేవత లాశ్రయించియున్నా రని భావము.) (పోడశాక్షరము.)

౩౭. నిజసల్లాపమాధుర్యవినిర్భర్త్సితకచ్ఛపైశ్యై నమః.

తా. శ్రీదేవియొక్క వాక్యములందున్న మాధుర్యముచేత వీణా నాదమందున్న మాధుర్యము తిరస్కరింపఁబడుచున్నది. వీణానాదమాధుర్య మందు శుకశారికాదినాదమువలెనే స్వరము మాత్రము కొంచెము పోలిక కలిగినందున, ఆంబావాక్యములందు వర్ణవిభాగము స్పష్టతరముగా నున్నందున మాధుర్యము అధికముగా నున్న దనియు, దేవీవాక్కులు వీణానాదమును తిర స్కరించుచున్న వనియు భావము. (పోడశాక్షరము.)

౩౮. మన్దస్మితప్రభాపూరమజ్జత్కామేశమానసాయై నమః.

తా. ఇ. శ్రీదేవియొక్కముఖము సర్వదా చిఱునవ్వుతోఁ గూడి యున్నందున ఆ మందహాసముయొక్క కాంతిప్రవాహమునందు శ్రీదేవి భర్తయైన కామేశ్వరుని మనస్సు, మునుఁగుచు తేలుచు అస్వాధీనముగా నున్నది. (పోడశాక్షరము.)

ఉ. శ్రీదేవిహాసము మోహినీదేవతాస్వరూపము గావున స్వయముగా

శ్రు. 'ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్. అను శ్రుతివలన ఈ పరాశక్తి ఆనంద స్వరూపము గలది గనుక లోపులవలెను ధర్తను బూర్ణముగా స్వరూపవిస్ఫూర్తునిగాఁ జేయ లేదని భావము. 'కామేశ' అనే పదమందున్న కామశబ్దము మన్మథవాచకముగాని, త్రిమూర్తులలో నున్న రుద్రపరముగాని కాదనియు, కామకలారూపపరశివవాచక మనియు గ్రహింపవలెను. కామకలాభేదములు ముందు వివరింపఁబడును. (షోడశాక్షరము.)

౨౯. అనాకలితసాదృశ్యచుబుకశ్రీవిరాజితాయై నమః.

తా. శ్రీదేవి చుబుకమునకు సమానవస్తువులే దొరకనందున ఆద్దము నందు గల వస్తులక్ష్యము కొంచెము సామ్యముగాఁ జెప్పఁదగినదిగా నున్నది. ఆట్టిశోభచేతఁ బ్రకాశించుచున్న చుబుకము(గడ్డము)కలది.(షోడశాక్షరము.)

౩౦. కామేశబద్ధమాంగల్యసూత్రశోభితకన్ధరాయై నమః.

తా. (కామేశ్వరుని) అనఁగా పరమశివునిచేఁ గట్టఁబడిన మంగళ సూత్రముచేఁ బ్రకాశించుచున్న కంఠము కలది. (ఈ మాంగల్యసూత్రము కామోజ్జీవనహేతుభూతమగు సౌభాగ్యాభరణము.) సకలాభరణములకును ఇది ప్రథమాభరణముగా నున్నది. (షోడశాక్షరము.)

౩౧. కనకాంగదకేయూరకమనీయభుజాన్వితాయై నమః.

తా. ౧. సువర్ణముచేత నిర్మింపఁబడిన నాలుగు భుజకీర్తులచే మనోహరమైన భుజములు గలది.

౨. లేక సువర్ణనిర్మితములగు అంగదము, కేయూరము అను భూషణములచేత అలంకరింపఁబడిన బాహువులు గలది యనియుం జెప్పవచ్చును. (షోడశాక్షరము.)

౩౨. రత్నగ్రైవేయచిన్తాకలోలముక్తాఫలాన్వితాయై నమః.

తా. శ్రీదేవికంఠాభరణములు వర్ణింపఁబడుచున్నవి. నవరత్నములచేఁ గూర్పఁబడిన కంఠమాలయు, సువర్ణమయమైన చింతాకము,

(మెఱుపుఁదీగె—ఇది ఆంధ్రదేశమందు స్త్రీలచేత ధరింపఁబడుచున్న స్రాధీ సాధరణము.) ముక్యాలహార మనే మూఁడు కంఠాభరణములు కలది. (షోడశాక్షరము.)

33. శ్రీమేశ్వరప్రేమరత్నమణిప్రతిపణస్తనద్వయ్యై నమః.

శ్రీ. జగన్నాథ తన భర్తయైన శ్రీమేశ్వరునిప్రేమ అనే రత్నమును కొనుటకు జగజ్జీవనభూతములైన తన స్తనద్వయమునే ప్రతిపణముగా (అనఁగా మూల్యముగా) నిచ్చినది. ఒక ప్రేమరత్నమునకు రెండు రత్నములను మూల్యముగా నిచ్చికొన్నందున మూల్యము ద్విగుణమైనది. అట్టి వస్తువునందు కన్నఁడుపు పరాపు (అనఁగా ఉపేక్ష) ఉండ దనియు, శ్రీమేశ్వరుని యందు లలితాదేవి బద్ధానురాగయయి యుండు ననియు శ్రీదేవియొక్క పాతివ్రత్యాతిశయము సూచిత మగుచున్న దని భావము. (షోడశాక్షరము.)

34. నాభ్యాలవాలరోమాళిలతాఫలకుచద్వయ్యై నమః.

శ్రీ. శ్రీమాతయొక్క తుమ్మెదలవంటి రోమరాజి (అనఁగా నూఁగారు) అనే లతకుఁ దన్నాభిప్రదేశము ఆలవాలము (పాదు)గా నున్నది. అట్టి రోమరాజి అనే లతకుఁ గుచద్వయము ఫలముగా ఉన్నది. సాముద్రిక శాస్త్రప్రకారము సులక్షణములు గలది. (షోడశాక్షరము.)

35. లక్ష్యరోమలతాధారతా సమున్నేయమధ్యమాయైనమః.

శ్రీ. శ్రీదేవికి మధ్యప్రదేశము (అనఁగా పూర్వకాయ, ఉత్తర కాయములకు సంధిస్థలము) కలదా? లేదా? అని సందేహము కలుగఁగా, ఉన్న దని నిశ్చయించుటకు పెల్లడిగా ఆగపడుచున్న నూఁగారువలన (నూఁగారు మధ్యప్రదేశం దుర్భ్రత్తి గలది గాన) మధ్యప్రదేశము కలదని ఊహించుట శాధారమైనది. సూక్ష్మమధ్య యని భావము. సన్నమైన నడుము కలుగుట స్త్రీలకు శుభలక్షణముగా నున్నది. (షోడశాక్షరము.)

36. స్తనభారదళన్మధ్యపట్టబన్ధవళిత్రయాయై నమః.

శ్రీ. శ్రీదేవిమధ్యభాగమందు వళిత్రయ మున్నది. ఈ వళిత్రయము

మాంసశరీరమం దున్న స్తనభారముచేత, మధ్యప్రదేశ మల్పమైనందున వంగి పోవునేమో అని సువర్ణవస్త్రముచేత మధ్యప్రదేశదార్ఢ్యముఁ జూపు మువ్వారు వ్రేసి కట్టినట్లుగా లోఁచుచున్న దని భావము. ఇందువలన సూక్ష్మమధ్య, వళిత్రయము, ఉన్నతకుచములు—ఇట్టు శ్రీసౌమ్యద్రికాస్త్రోక్త సులక్షణము లన్నియుం గల దని అభిప్రాయము. (సోదాహరము.)

32. అరుణారుణకౌసుంభవస్త్రభాస్వత్కటీతట్యై నమః.

తా. శ్రీదేవి అత్యంతము ఎఱ్ఱనైన కుసుంభారంగు చీరచేఁ ప్రకాశించుచున్న కటిప్రదేశము గలది. కుసుంభారంగుపస్త్రమందు ప్రీతిగలిగి ధరించిన దని భావము. (సోదాహరము.)

33. రత్నకింకిణికారమ్యరశనాదామభూషితాయై నమః.

తా. శ్రీలలితాదేవి రత్నమయములయిన చిఱుగంటలచేఁ ప్రకాశించుచున్న బంగారు మొలనూలుచేత అలంకృతయై యున్నది. (సోదాహరము.)

34. కామేశజ్ఞాతసౌభాగ్యమార్దవోరుద్వయాన్వితాయై నమః.

తా. కామేశ్వరునిచేత మాత్రమే తెలియఁబడుచున్న సౌభాగ్య మార్దవ గుణములు గల ఊరుద్వయము గలది. (సోదాహరము.)

35. మాణిక్యమకుటాకారజానుద్వయవిరాజితాయై నమః.

తా. అఖండమయిన మాణిక్యముచేత నిర్మింపఁబడిన టోపివలె ప్రకాశించుచున్న జానువుల (అనఁగా మోఁకాళ్లు)చేత ప్రకాశించుచున్నది. (సోదాహరము.)

36. ఇంద్రగోపపరిక్షిప్తస్మరతూణాభజంఘికాయై నమః.

తా. అమ్మవారి బొంగులు (పిక్కలు) వర్షాకాలమందు ఆర్ద్రీపురువులు అను మిక్కిలి యెఱ్ఱనిధారువు గల క్రిమికాలిచే నిర్మింపఁబడిన మన్మథుని అమ్ములపొదులవలె నున్న వని భావము. అధికమైన ఎఱ్ఱనిరంగు కలవి. (సోదాహరము.)

౪౨. గూఢగుల్ఫాయై నమః.

శా. శ్రీదేవిగుల్ఫములు = (చీలమండలు) దట్టముగా మాంసపూరిత ములుగా నున్నవి. (చతురశీరము.)

౪౩. కూర్మపృష్ఠజయిష్ణుప్రపదాన్వితాయై నమః.

శా. శ్రీదేవి మీఁగాళ్లు తాఁబేలుఁవీపును జయింప నిచ్ఛకల వని తోఁచుచున్నది. కూర్మపృష్ఠముకంటె నెత్తుగా నున్న పాదముల ఉపరిభాగము (మీఁగాళ్లు) కలది. ఇది సాముద్రికశాస్త్రముప్రకారము శుభకరము. (ద్వాదశాశీరము.)

౪౪. నఖదీధితిసంఛన్న నమజ్జనతమోగుణాయై నమః.

శా. జగన్నాథపాదములందుఁ గల చంద్రతుల్యములగు నఖముల యొక్క కాంతిచేత నమస్కరించు భక్తులైన బ్రహ్మ విష్ణువ్రమొదలగు జను లందున్న తమోగుణము నశించుచున్నది. పగలు సూర్యునికాంతిచేను, పూర్ణిమరాత్రి చంద్రునికాంతిచేను అంధకారము పూర్తిగా నఁంచి పోవుచున్నది. అట్లులే, శ్రీదేవినఖచంద్రకాంతిచేత నమస్కరించు భక్త జనుల అజ్ఞానము పూర్తిగా నశించుచున్నది. బ్రహ్మాదిదేవతాబృందము భక్త జనులుగ నున్నారు. (షోడశాశీరము.)

౪౫. పదద్వయప్రభాజాల పరాకృతసరోరుహాయై నమః.

శా. ఁ. శ్రీదేవియొక్క సౌభ్యవాదిగుణములుగల చరణయుగళము యొక్క కాంతినమూహముచేత పద్మములు తిరస్కరింపఁబడినవి. పద్మముల కంటె చక్కఁగా శోభించు పాదయుగళము గలది శ్రీదేవి యని భావము.

ఁ. శ్రీదేవి పాదద్వంద్వమందు దక్షిణపాదము ప్రకాశాంశము, శుక్లచరణము. వామము, విమర్శాంశము రక్తచరణము. రెండుకాంతులమేళ నము రక్తశుక్లప్రభామిశ్రకాంతి కమలకాంతిని తిరస్కరించుచున్నది. కమలకాంతియుం రక్త శుక్ల మేళనము కలది. అయినను ఇంత శోధ లేదు. (షోడశాశీరము.)

౪౬. శింజానమణిమంజీరమండితశ్రీపదాంబుజాయై నమః.

తా. మంజీరము లనఁగా 'అందెలు' అను పాదాభరణ విశేషము. ఆవి గజ్జలు చేర్చఁబడినయెడల 'గజ్జెలందెలు' అని వ్యవహరింపఁబడును. గజ్జెలకు బదులుగా రత్నములే ఇచట సమకూర్చఁబడి యుండును. ధ్వనిచేయుచున్న మణులుగల అందెలతో అలంకరింపఁబడిన పాదారవిందములు గల దని భావము. (పాడకాభరము.)

౪౭. మరాళీమందగమనాయై నమః.

తా. శ్రీదేవి స్త్రీజాతిహంసయొక్క నడకవంటి మందగమనము కలది. హంసల జాతియే మందగమనము కలది. అందులో ఆడుహంసలు మిక్కిలి మందమైన నడక కలవి గాన 'మరాళీ మందగమనా' అని ప్రయోగము. (అష్టాభరము.)

౪౮. మహాలావణ్యశేవధయే నమః.

తా. శ్రీదేవి శరీరముయొక్క ఆకారము, విశేషసౌందర్యము కలిగి ఉన్నందునను, మృదువుగా నున్నందునను, సౌందర్యనిధివలె నున్నది. శ్రీదేవి శరీరమునుండి సౌందర్యము బయలుదేరి కరచరణాద్యాకారమును పొంది ప్రకాశించుచున్న దని భావము. (అష్టాభరము.)

౪౯. సర్వారుణాయై నమః.

తా. శ్రీమాత పసుపుచారంగువస్త్రము, రక్తచందనము, మాణిక్య రచితాభరణములు, మందారపుష్పమాలికలు సహస్రసూర్యకాంతి కలిగి యున్నందువలన సర్వారుణ అని ప్రసిద్ధి కలిగినది. శ్రీదేవికి ఎట్టినిరంగుదయి అధికప్రీతి గల దని భావము. (చతురాభరము.)

౫౦. అనవద్యాంగ్యై నమః.

తా. శిరస్సునుండి పాదనఖములపర్యంతమయిన సకలావయవములు

సులక్షణములు గలవి. ఒకటైనను నింద్యముకాదు. కనుకనే, లలితాంబికయను సార్థకనామ మేర్పడెను. లలిత మనఁగా సుందరమని యర్థము.(పంచాశ్లోకము.)

౫౧. సర్వాభరణభూషితాయై నమః.

తా. శ్రీదేవి చూడామణి మొదలుగొని పాదాంగుళీయకపర్యంతము, కల్పసూత్రమందు చెప్పిన చతుష్షష్ట్యాచారములందున్న మహాపతకచ్ఛన్న పీరాది సర్వాభరణములచేత అలంకరింపఁబడియున్నందుపలన సర్వాభరణ భూషిత అని చెప్పఁబడుచున్నది. (స్త్రీల ఆభరణములు ౪౪ అని కాళికా పురాణమునందు చేర్కొనఁబడినవి. కల్పసూత్రములందు మఱిగొన్ని చెప్పఁబడినవి.) లోకమందున్న స్త్రీలలో వారి వారి అధికారానుసారము, ఆ యా వస్తువులను ధరించుట శ్రేయస్కరముగా నున్నది. గొన్నివస్తువులు భూషించుటకుమాత్రమేగాని, ధారణాధికారము అందఱకు లేదు. శ్రీదేవికి అన్ని వస్తువులను ధరించుటకు సర్వాధికారము గలదు. (అష్టాశ్లోకము.)

ఆవ. పైరీతిని శ్రీలలితాదేవి స్థూలరూపమును వర్ణించి ఆ లలితాదేవి యందు స్థానములను వర్ణించుచున్నారు.—

౫౨. శివకామేశ్వరాంకస్థాయై నమః.

తా. పరాశక్తి రూపములేనిదైనను, లేజోమయమైనదర్శనమం దవ యవస్ఫూర్తియం, శ్వేతరక్తనీలాదిరూపభేదమును ప్రత్యక్షముగా నున్నట్లు స్థూలశరీరము గల భండాసుర మహిషాసురాదుల వధాదికమును కరచరణ రూపమును ధరించి గాని చేయఁటకు సాధ్యమౌను గాన, ఆ రీతిని ప్రత్యక్ష మైనది. స్థూలసూక్ష్మపరాభేదము లనునవి శ్రీదేవికి యథార్థముగా లేవని భావము. శివ కామ ఈశ్వరశబ్దములు ప్రజ్ఞానఘనస్వరూపబ్రహ్మపరములు. అట్టి కామేశ్వరుని వామోరువునందు ఉనికి గలది. (అష్టాశ్లోకము.)

౫౩. శివాయై నమః.

తా. ౧. కామేశ్వరీకామేశ్వరులం సమానధర్మములు గలవారు గనుక వారిరువురకును భేదములేనందున శ్రీదేవికి శివా అని నామము కలిగినది.

2. సకలసంపదలను ఇచ్చునది గనుక శివ అనియుం; సర్వసంపదలకు స్వరూపముగా గల దనియుం;

3. ఉత్తమమయిన మోక్షమును ప్రసాదించి, స్వరూపజ్ఞానమును ఇచ్చుచుది గనుక శివ అనియుం;

4. మంగళప్రదమైన సుగుణములు గలిగి యున్నందున శివ అనియుం వాడుక గలిగినది.

5. 'శివ' అనగా ముక్తిస్వరూపమని త్రిపుటియందు మధ్యమపదము జ్ఞానము, ఆదియే ప్రజ్ఞానము. అట్టి యాకారము కలది. (ద్వ్యక్షరము.)

56. స్వాధీనవల్లభాయై నమః.

తా. తనయందు శక్తిలేనపుడు ఎవరుగాని తమ తమ కార్యములయందు సమర్థులు కాలేరనియుం, శివశక్తులకు ధర్మధర్మిభావము సహజ మనియుం తెలియఁదున్నది. శ్రీచక్రమందున్న బిందువు శివరూపము, త్రిభువనచక్రము శక్తిరూపముగా నున్నందున, బిందువు త్రిభువనచక్రాధీనముగా నున్నందున ఈ నామము సార్థకమైనది. బిందుప్రథయే ఈ శ్రీచక్రాకారముగాఁ బరిణమించినందున, కామేశ్వరీకామేశ్వరులు అన్యోన్యకారణము గలవారు. కనుక లలితాదేవికి తన భర్తయగు కామేశ్వరుఁడు స్వాధీనుఁ డనిభావము. (షడక్షరము.)

ఇవ. శ్రీదేవికి కామేశ్వరుని వామోత్సంగము నివాసస్థాన మని ఇది వఱకు చెప్పఁబడినది. ఇక ఇకరస్థలములను చెప్ప నారంభించినారు.—

57. సుమేరుశృంగమధ్యస్థాయై నమః.

తా. శ్రీచక్రమం దూర్ధ్వకోణములం గాలుగు శివచక్రము లనియుం. అధోముఖకోణములు అయిదు శక్తిచక్రము లనియు సంకేతము గలదు. ఆ రీతిని మేరుశిఖరమందును మూఁడుశృంగము లున్నవనియుం, వాని మధ్యను ఉన్నతమైన నాలుగవశృంగము నాలుగువందల యోజనముల విస్తీర్ణము

గర్గీయంన్న దనియం, దానియందు ధర్తయసు కామేశ్వరునిలోఁగూడ కామేశ్వరీదేవి ఉన్నదనియం భావము. శ్రీచక్రలవ్తాండపిండాండములు సమాన ధర్మములు కలవి. (అష్టాక్షరము.)

అవ. శ్రీలలితాదేవి నివసించు పట్టణము నిరూపింపఁబడుచున్నది.—

౫౬. శ్రీమన్నగరనాయికాయై నమః.

తా. ౧. శ్రీమహాలక్ష్మిపలే లక్షించునది శ్రీనగరము. ఆది రెండు విధములుగా ఉన్నది. ఒకటి మేరుపర్వతశిఖరము దున్నదనియం, రెండవది భళలవ్తాండములపైని, సుధాసాగరమధ్యమున్న రత్నద్వీపమందు శ్రీదేవి నివాసస్థానమైన శ్రీనగర మున్న దనియం భావము.

౨. నగరశబ్దము శ్రీచక్రపరమని గౌడపాదసూత్రములం దున్నం దున శ్రీచక్రపరముగా చెప్పినందునను శ్రుతిసిద్ధముగా నున్నందున శ్రీచక్రమునకు ఆధ్యక్షురాలు.

౩. శ్రీలలితా సహస్రనామస్తోత్రమందు రహస్యనామము లని ఉన్నందున బాహ్యార్థము, రహస్యార్థము ఆని రెండర్థము లున్నట్లు స్పష్టమగు చున్నది. అందు శ్రీదేవ్యవతారము, భండాసురయుద్ధము, దేవతలు శ్రీదేవిని స్తుతించుట మొదలగు పురాణోక్తమైన కథ బాహ్యార్థముగాను; స్వరూప జ్ఞానసాధనము ఆధ్యాత్మికపరముగాను నున్నది రహస్యార్థముగాను గ్రహింప వలయును. ప్రథమకథకమందు నామములందు కతిపు రహస్యార్థమును అచ్చటచ్చట బాహ్యార్థమును కనఁబడుచున్నవి. అందువలన శ్రీనగరశబ్దము శ్రీచక్ర పరమైనందున లవ్తాండపిండాండములు, మాతృకా శ్రీచక్రములు సమానధర్మములు కలవైనందున ఈ నామమును శ్రీనగరములుగాఁ జేయఁబడ్డవి. ఈ నామమింటికి శ్రీదేవి ప్రభు వనియం, ఇవి శ్రీదేవికి నివాసస్థానము లనియం భావము.) (అష్టాక్షరము.)

౫౭. చింతామణిగృహాన్తస్థాయై నమః.

తా. ౧. కోరిన ఫలములను ఇచ్చునది కనుక చింతామణి యని పేరు. అట్టి

రత్నఖచిత శిలలచేత రచింపఁబడిన ప్రాకారము గల గృహమందు శ్రీదేవి వసించుచున్నందున ఈ నామము గలిగినది.

౫. గౌడపాదాచార్య విరచిత సూత్రభాష్యమందుఁ జింతితార్థ ప్రదములైన మంత్రములకు ఉత్పత్తిస్థానమనియు, అట్టి మంత్రనిర్మాణ క్రమము విస్తరింపఁబడినది. అందువలన శ్రీచక్రము మూలకాచక్ర మని ప్రసిద్ధి గనుక శ్రీచక్రబ్రహ్మాండపిండాండములు సమానధర్మములు గలవై నందున ఈ నాలుగును చింతామణిగృహములుగానే ఉన్నవి. అన్నిటిని శ్రీదేవి ప్రభువుగా ఉన్నది. (అష్టాక్షరము.)

౫౮. పంచబ్రహ్మాసనస్థితాయై నమః.

తా. ౧. పంచబ్రహ్మలచేత నిర్మింపఁబడిన మంచాకారమైన ఆసన మందు శ్రీరాజరాజేశ్వరీదేవి ఉన్నదని, రుద్రయామిళాది గ్రంథములందును, సనకవసిష్ఠాదిపంహితలందును సకలాగమసిద్ధముగా నున్నది. బ్రహ్మ, విష్ణు, రుద్రేశ్వరులు నలుగురు నాలుగు పాదములుగా నున్న మంచాకారమగును, సదాశివుఁడు పర్యంకాకారమగును, తదుపరిభాగమందు రాజరాజేశ్వరీ దేవియగు ఉన్నది గనుక ఈనామము సార్థకముగా నున్నది.

౨. శ్రీచక్రమధ్యభాగమందు ఆగ్నేయముఖముగానున్న విమర్శాంక కోణపంచకము, బ్రహ్మాది సదాశివాంతపంచబ్రహ్మమయమంచకము, సదా శివుఁడు పర్యంకము. అది శ్రీరాజరాజేశ్వరీదేవి నివాసస్థానము కావున నిట్లు చెప్పఁబడినది.

౩. శ్రీదేవిస్థూలాకారమందున్న మూలాధారస్వాధిష్ఠానముల ఉపరి బ్రహ్మగ్రంథియు, మణిపూరానాహతములపైని విష్ణుగ్రంథియు, విశుద్ధ ఆజ్ఞా కమలములపైని రుద్రగ్రంథియు, లలాటమునుండి శిరోమధ్యభాగపర్యంత మందు ఈశ్వరస్థితియు, తదుపరి ద్వాదశాంతమందు బిందుస్థానమందు సదాశివ స్థానమనియు, ఆపైని చిత్కలారూపముగా శ్రీదేవియున్నది. గనుక పంచబ్రహ్మ

కార ఆసనత్వము శ్రీదేవికి సిద్ధించినది. బిందుపసకు క్రిందుగా బ్రహ్మాదులు ఆధారస్థానములందు గ్రంథిరూపముగా నిమీలితాక్షులై శ్రీదేవీధ్యానపరులై తురీయ తురీయాతీతదశలను బొందిరి, బ్రహ్మానందానుభవములో నున్నందున ఈ నామసిద్ధి అని శాత్పర్యము. బ్రహ్మాది పదాశివాంత పంచబ్రహ్మలు, పృథివ్యాది పంచభూతములు, తదుద్భవయములు—ఈమొత్తమునం దున్న పక్షా 'శ్రీదేవి' అని రహస్యార్థము.

౪. పద్మోద్భవాదిపంచబ్రహ్మమంత్రములు పర్యంక సహితమైన నాలుగు పాదములుగల మంచాకారమైన ఆసనరూపముగా ఉన్న పనియూ, దానిపైని శ్రీదేవి స్వరూపానందానుభవము కలిగి ఉన్నదనియుఁ దెలియ వలయును.

౫. పృథివ్యాదిపంచభూతములును పంచబ్రహ్మాకారములు గనుక వీనితోఁగూడిన బ్రహ్మాండము నాలుగు పాదములు పర్యంకముగల మంచాకారమయిన ఆసనముపైని శ్రీదేవి బ్రహ్మానంద మనుభవించుచున్నది గనుక వీ 'ప్రపంచబ్రహ్మాసనస్థిత' అను నామము కలిగినది. (అష్టాక్షరము)

౫౯. మహాపద్మాటవీసంస్థాయై నమః.

శా. ఁ. గొప్పపద్మములయొక్క వనమందుఁగల పద్మమధ్యమందున్న దని శాత్పర్యము. రుద్రయామిళాది గ్రంథములలో—మణిపురపర్ణకమందు బ్రహ్మాండోదరిభాగమున మూఁడులక్షల యోజనముల విస్తీర్ణముగల పద్మాటవి కలదనియుఁ, ఆ పద్మాటవియందుఁగల పద్మములు శాతోదరప్రమాణమైన కేసరములు కలిగి మకరందప్రవాహమును ప్రవించుచుండు ననియుఁ జెప్పఁబడినది. ఇట్టి గొప్ప పద్మవనమునందు శ్రీదేవి నివసించుచున్నది.

౨. బ్రహ్మరంధ్రస్థిత సహస్రారకమలమే పద్మాటవి అనియూ, అందుఁ గల బిందుస్థానమందు శ్రీదేవి ఉన్నంకవను. పిండాండబ్రహ్మాండములు సమానధర్మములు కలవనియు అదుగోపనిషత్తునందుఁ జెప్పఁబడియున్నది కనుకను వీ నామము కల్గినది. (అష్టాక్షరము.)

౬౦. కదంబవనవాసిన్యై నమః.

లలితా—?

తా. కదంబవనమందున్న పదనమందు శ్రీదేవి ఉనికి గలది. (అష్టాక్షరము.)

వామకేశ్వరవచనము:—

"బిందుస్థానం సుధాసింధుః పంచయోన్యః సురద్రుమాః" అని.

౬౧. సుధాసాగరమధ్యస్థాయై నమః.

తా. ౧. బ్రహ్మాండోదరిభాగమందు సుధాసముద్రము కలదు. తన్మధ్యప్రదేశమందు రత్నద్వీపమున్నది. ఆ రత్నద్వీపమధ్యభాగమునందుఁ గల చింతామణి గృహమందు శ్రీదేవి యున్నది.

౨. పిండాండమందు సహస్రారకమలకర్ణికారూపచంద్రమండలమే అమృతసరస్సనియుఁ; రత్నద్వీపము, చింతామణిగృహము, కల్పవనము, విహరవనము మున్నగునవి యన్నియు ఆచ్ఛటనే యున్న వనియు, అచట శ్రీదేవి విహరించుచున్న దనియు నర్థము.

౩. రుద్రయామిళాదిగ్రంథములందు శ్రీచక్రమధ్యబిందువు సుధాసింధు వనియు, పంచయోనులు విహరశ్రేణి యనియు, అష్టదళపద్మదళాదికము మహాపద్మవన మనియు, రత్నద్వీపము చింతామణిగృహమం దున్న దనియు భావము. (అష్టాక్షరము.)

౬౨. కామాక్ష్యై నమః.

తా. ౧. శ్రీదేవి చంద్రసూర్యాగ్నిమండలములు నేత్రములుగా నున్నది. మనోహరమైన సుందరమైన నేత్రములు కలది. (శ్రీదేవియొక్క కటాక్షమే భక్తులకు అన్నికోరికలను ఇచ్చుచున్నదని భావము.) (త్ర్యక్షరము.)

౨. కాంచిపీఠము నధిష్ఠించియున్న శ్రీకామాక్షీదేవతాస్వరూపయనియు భావము.

౬౩. కామదాయిన్యై నమః.

తా. భక్తజనులకు కోరికలను ఇచ్చునది యని గాని, తమ భక్తులకు

శామేశ్వరరూప సాక్షాత్కారమును కలుగఁజేయునది యనిగాని, ఈశ్వరాధిదక్షాదమును కలుగఁజేయునది యనిగాని చెప్పవచ్చును. (పంచాక్షరము.)

౬౪. దేవర్షిగణసంఘాతస్తూయమానాత్మవైభవాయై నమః.

శా. ఁ. శ్రీదేవి సర్వలక్షణసంపన్నయు, సర్వాలంకారభూషితయు, సాయుధయు, సకలపరివార చతురంగసేనా సహితయు నయి, బ్రహ్మాదిదేవతల స్తోత్రములు సంగీకరించి చిదగ్నికుండమునుండి శ్రీచక్రమధ్యమునుండి ప్రత్యక్షమైన స్వరూపమును బ్రహ్మాదిదేవతలు, వసిష్ఠాదిమహర్షులు, నారదాది దేవఋషుల జయజయధ్వనులతో పరాశక్తివైభవమును, అనంతశక్తిసామర్థ్యమును వర్ణించుచు స్తోత్రము చేసిరి.

ఆ. శ్రీదేవి స్థూలరూపకార్యములను స్పష్టముగా వర్ణించుచు, పర రూప పక్షమందు, దేవఋషిసంఘముచేత స్తుతింపఁబడిన దను విశేషణమువలన ఆత్మపరమందు దేవాదిసకలప్రాణులయం దుండునదియు, ఆనందమును పరిచయముగలదియు, సకలప్రేమలకు ఆస్పదమైన తమ తమ ఆత్మయే దేవతగా ఉన్న దనియు రహస్యార్థము. లలితాదేవి ప్రపంచమే శరీరముగా గల దని సనత్కుమారసంహిత ప్రమాణము. 'స్వాత్మైక్యరూపాధిక్వైవ లేఖి' చాపవోపమిత్. ఈ రీతిని గొన్ని నామములు ఉభయార్థములు గలవి గలవు. (షోడశాక్షరము.)

ఆవ. శ్రీదేవి దేవకార్యమందు ఉద్యుక్తురాలని యే స్థూలశరీరకార్యములు చెప్పఁబడినవో వానిని స్పష్టపరచుచున్నారు.—

౬౫. భండాసురవధోద్యుక్తశక్తిసేనాసమన్వితాయై నమః.

శా. ఁ. భండుఁడను రాక్షసుని యుద్ధము మొదలగునవి లలితోపాఖ్యానమందు విస్తరింపఁబడినవి. రుద్రకోపాగ్నిచే మన్మథదహనానంతరమున ఆ భస్మమును చిత్రకర్మ అను ప్రమథుఁడు విగ్రహాకారముగా రచించెను. దానిని బ్రహ్మ చూచి 'భండ భండ' అని నిషేధవాక్యమును పలికెను. అంతట ఆ విగ్రహము సప్రాణమై భండుఁ డను నామముగలవాఁడై, రుద్రకోపానలముచేఁ

ఉట్టినందున ఉగ్రకర్మలవాడై రాక్షసులకు రాజై దేవతలను బాధించు చుండెనని పురాణగాథ. ఆధండరాక్షసవధయందు ఉద్యుక్తమైన బ్రాహ్మ్యాది శక్తిసేనాసమూహములోఁగూడి లలితాదేవి ప్రకాశించుచున్నది.

ఉ. రహస్యార్థముగ తన స్థూలశరీరమే నే నని, లేక సూక్ష్మమైన జీవత్వమే నే నను అజ్ఞానసహితమైన జీవభావమే ధండాసురుఁడు. స్వాత్మయే లలితాదేవి. శమదమవైరాగ్యతోగూడిన పరమములు శక్తిసేనా సమూహము. తన నిజరూపమును మఱచి ఆత్మయందు అనాత్మబుద్ధియం, అనాత్మలైన దేహేంద్రియాదులందు ఆత్మయనెడి బుద్ధియం కలుగుట అణవ మలము. అట్టి అజ్ఞానమే బంధము. అట్టి బంధకారణమైన జీవభావమును సమూలముగా జుఱించుటయం దుద్యుక్తులైన భక్తసమూదాయము కల దని తాత్పర్యము. బాల్యమందు పుంస్త్వశక్తి లీనమైయుండి యౌవనమందు వికసించినట్లు సకలశక్తులు ఆత్మయందు లీనమై యిన్నవి. మోహోచ్చ గలిగి నపుడు ఆ శక్తు లన్నియం స్ఫుటమగుచున్నవి. అంతర్ముఖయందు జేవసేనలు, రాక్షససేనలు రెండు బలములు అన్యోన్యజయకాంక్ష కలిగి ఉన్న వియు, సద్వృత్తులు దేవసేనగాను, దుర్వృత్తులు రాక్షససేనగాను, సర్వవృత్తిసాక్షిగా శ్రీదేవి యున్నదనియు భావము. (పాదరాక్షరము.)

౬౬. సంపత్కరిసమారూఢసింధుర వ్రజసేవితాయై నమః.

తా. ఁ. సంపత్కరి అనేదేవత కలదు. ఆ దేవత శ్రీదేవియంకుశము వలనఁ గల్గినది. గజసేనలయం దధిష్ఠానిగా నుండి రణభోజాల మనేగజము నధిష్ఠించి, కోటిసంఖ్యగల భద్ర మన్ద మృగాదిభేదములుగల గజసేనా సమూహముతోఁ గూడి సన్నద్ధయై శ్రీదేవిని సేవించుచున్నది.

ఉ. రహస్యార్థము సుఖసంపన్నయి యగు చిత్తవృత్తి. సంపత్కరీదేవ తగా నున్నది. దానియం దధిష్ఠించిన గజసమూహరూపవిషయసముదాయము చేత సేవింపఁబడుచున్న దని భావము. (పాదరాక్షరము.)

౬౭. అశ్వారూఢాధిష్ఠితాశ్వకోటికోటిభి రావృతాయై నమః.

శా. ఁ. ఆగమములందు 'ఆశ్వారూఢ' అనే దేవతయు, మంత్ర మును కలవు. ఆదేవత 'అపరాజితా' అనే అశ్వము నధిష్ఠించి, వాయువేగము గల కోటికోట్లు ఆశ్వారూఢలైన శక్తిసేన లధికారిణిగా నుండి ఆ సేనలతో గూడ శ్రీదేవిని సేవించుచున్నది.

ఆ. ఇంద్రియములే అశ్వములు. మనస్సే ఆశ్వారూఢ అను దేవత. అట్టి ఇంద్రియాశ్వముల నధిష్ఠించిన మనస్సు, మనస్సునకు ఇంద్రియముల ద్వారా వృత్తినిర్గమమువలన ఒక మనస్సుచేతనే అనేక ఇంద్రియముల నధిష్ఠించుచు అనేకవృత్తుల ననుభవించుచున్నది. ఇద్ధీయాధిష్ఠితమైన మనశ్శక్తి ఆత్మదేవతను సేవించుచున్నదని భావము. (సోదరాక్షరము.)

ఓం. చక్రరాజరథారూఢసర్వాయుధపరిష్కృతాయై నమః.

శా. ఁ. చక్రరాజ మనఁగా శ్రీచక్రము. మంత్రిణీయను శ్యామ లాంబరథము గేయచక్రము; దండనాయిక యను వారాహీరథము కిరి చక్రము; ఆనందధ్వజము, నవపర్వములు నవావరణములు, పదియోజనముల ఉన్నతము శాలుగుయోజనముల విస్తీర్ణము కలవి; మంత్రిణీరథము వారాహీ రథము సప్తపర్వములు, శాలుగుయోజనములు కలవి. దేవీరథమున కుభయ పార్శ్వములయందును ఈ రెండురథము లుండును. ఈ మూఁడును అనపాయ ములుగా సర్వదా కలసియుండును. ఇట్టి చక్రరాజము, శ్రీదేవి ఆయుధము లును సకలాస్త్రములును కలిగియున్నందున ఆయుధములచే, అలంకరింపఁబడిన రథములకలవి శ్రీదేవి యని భావము.

ఆ. ఆత్మపరము—చిత్కళారూపము ఆత్మశక్తి. స్థూలసూక్ష్మకారణ ములనే శరీరత్రయము రథత్రయముగా నున్నది. మనస్సు మంత్రిణీదేవి, బుద్ధి వారాహీదేవి, జ్ఞానసాధనములు, సత్కర్మధర్మములు, ఆత్మానాత్మవిచారణయు, మంత్రములు ఆయుధములుగా నున్నది. కావ్యదృష్టిచే జగత్తును చిన్మయ ముగా చూచుట ఈశ్వరతత్వము. సర్వమును చిన్మయముగా చూచుటకు బ్రహ్మ

శివత్వము. త్రిపుటీరహితమైన చిన్మయానుభవస్థితి శుద్ధవిద్యగా నున్నది. ఇదియే తురీయాతీత మనఁబడును. (షోడశాక్షరము.)

౬౯. గేయచక్రరథారూఢ మంత్రిణీపరిసేవితాయై నమః.

తా. ౧. గేయచక్రమను రథమందున్న మంత్రిణీస్వరూపమైన శ్యామలాదేవిచేత సేవింపఁబడుచున్నది.

౨. రహస్యము— శ్రీచక్రమందు బిందువు నాక్రమించియున్న త్రికోణచక్రము గేయచక్రము, త్రిపురామంత్రిణీశక్తి, మంత్రార్థమును తమ ప్రభువైన ఆత్మను బోధించునది. ఆత్మాభిముఖమైన బుద్ధియే మంత్రిణీశక్తి. శరీరపక్షము సూక్ష్మశరీరాభిమాని యని భావము. (షోడశాక్షరము.)

౭౦. కిరిచక్రరథారూఢ దండనాథపురస్కృతాయై నమః.

తా. ౧. కిరి అనఁగా వరాహము. అట్టి ఆకారముగాని, లేక వరాహ ముచేత లాగఁబడునట్టిగాని రథము నధిష్ఠించిన దండనాథ యగు వారాహీ దేవిచేత సేవింపఁబడుచున్నది.

౨. శ్రీచక్రము దక్షకోణాదిచక్రములు స్థూలశరీరములు. వారాహీ రథము. ఆత్మపరమైన విచారణ గల మనస్సే దండనాయిక. సృష్టిలయములు ఆత్మదేవత. విమేషోన్మేషములు బంధమోక్షములు వీరి ఆధీనములుగా నున్న వని గ్రహింపవలెను. (షోడశాక్షరము.)

౭౧. జ్వాలామాలినికాక్షిప్తవహ్నిప్రాకారమధ్యగాయై నమః.

తా. ౧. చంద్రకళలు (౧౫) పదునైదును నిత్యాశక్తులుగా నున్నవి. షోడశకళల మహానిత్యగా నిత్యలు పదియాఱుగా నున్నవి. ఆదియే శ్రీదేవి స్వరూపము. పదునాలుగవది జ్వాలామాలిని శ్రీదేవిచేత ఆక్షిప్తింపఁబడి, నూఱు యోజనముల విస్తీర్ణము, మూఁడుయోజనముల ఉన్నతముగా అగ్నిప్రాకారము యుద్ధభూమియందు నిర్మింపఁబడినది. ఆ మధ్యను చతురంగబలసహితముగా శ్రీదేవి ఉన్న దని భావము.

ఆ. పహ్నిశబ్దము దినరూపము. ప్రాకారశబ్దము రాత్రిరూపము. ఈ దినము రాత్రియను ప్రపంచముయొక్క సృష్టిలయములను దెలుపుచున్నవి. పరాశక్తి ఈరెంటిమధ్యను వీనితో సంబంధము లేనిదై సాక్షీస్వరూపముగా నున్నది. చిదానందస్వరూపిణి అని భావము. (షోడశాక్షరము.)

౭౨. భండసైన్యవధోద్యుక్త శక్తివిక్రమహర్షితాయై నమః.

తా. ఆ. భండాసురుని చతురంగబలమంయొక్క వధయం దుద్యుక్తులైన బ్రాహ్మ్యాది అఱువదిశాలుగురోట్ల శక్తిసేనల పరాక్రమమును చూచి సంతోషించుచున్నది.

ఆ. భండుఁ డనఁగా జీవభావము. వానిసైన్యము దైవికవృత్తులు. వానిపరాక్రమము చూచి ఆట్టి దైవికవృత్తులను వధించుటయం దాసక్తిగల తమసేనలను ఆదైవికవృత్తులను చూచి, ఆత్మదేవత ఆనందించుచున్నది అని భావము. (షోడశాక్షరము.)

౭౩. నిత్యాపరాక్రమాటోప నిరీక్షణసముత్సుకాయై నమః.

తా. ఆ. నిత్య లనఁగా కామేశ్వర్యాది చిత్రాంతమైన పంచదశ నిత్యాధిదేవతలు. ఆ నిత్యాదిదేవతలు దమనకుఁడు మున్నగు పదుగైదుగురు భండాసుర సేనానాయకులను వారివారి సేనలతోఁగూడ వధించిరి. ఆట్టివారి పరాక్రమాటోపము చూచుటకు ఉత్సాహము గలది అని భావము.

ఆ. అనాదిసిద్ధమైన ఆత్మశక్తులం వారిపరాక్రమము చూడఁగా ప్రతిక్షణమందును సంతోషము కలుగుచున్నది. స్వస్వరూపమైన చిత్కళ ఒక మారు స్ఫురించినయెడల ఇతరద్వైతవృత్తులు కలుగవు. క్రమముగా జ్ఞానము వృద్ధియగుచున్నది. (షోడశాక్షరము.)

౭౪. భండపుత్రవధోద్యుక్త బాలవిక్రమనందితాయై నమః.

తా. ఆ. భండాసురుని కుమారులు చతుర్బాహుఁడు మొదలు ఉపమాయనివఱకు ముప్పదిమంది. వారిని శ్రీలలితాదేవి కుమార్తె అయిన తొమ్మిది

సంవత్సరములు వయస్సుగల బాలాత్రిపురసుందరి వధించినది. ఆ వృత్తాంత మును విని శ్రీదేవి సంతోషించినది.

ఉ. విమర్శశక్తి బాలాస్వరూపము. అట్టి విమర్శవలన మోహమునకు ముఖ్య ప్రతిబంధరూపములగు ద్వైతవృత్తులు, అవిద్యావృత్తులు నశించు చున్నవి. అందువలన ఆత్మకు ఆనందము కలుగుచున్నది అని రహస్యార్థము. (షోడశాక్షరము.)

౭౫. మంత్రిణ్యమ్బావిరచిత విషంగవధతోషితాయై నమః.

టీ. ఇ. విషంగుఁ డని విశుక్రుఁ డని భండాసురుని భ్రాతలు. విషం గునితో మంత్రిణీదేవిని, విశుక్రునితో దండినీదేవిని యుద్ధముచేయుటకు శ్రీదేవి ఆజ్ఞాపించెను. శ్యామలాంబ విషంగుని వధించిన దని విని లలితాంబ సంతోషించినది.

ఉ. రహస్యార్థము:—వాక్యార్థవిచారయుక్తబుద్ధివలన ద్వైతవృత్తి భేదజ్ఞానము నశించిన దని భావము. (షోడశాక్షరము.)

౭౬. విశుక్రప్రాణహరణ వారాహీవీర్యనందితాయై నమః.

టీ. ఇ. విశుక్రుఁడను రాక్షసుని దండిని యను వారాహీదేవి వధించినది. ఆ దండినీదేవి పరాక్రమమును విని శ్రీదేవి సంతోషము కలదైనది.

ఉ. బాలాంబచేత హతులైన భండపుత్రులు అణవాదిమలస్వరూపులు, విషంగుఁడు విషయాభిలాషి, విశుక్రుఁడు అహంకారస్వరూపుఁడు. బాలామంత్రిణీదండినులు అంతర్వృత్తి విశేషములుగా నున్నారు - అని రహస్యార్థము. సద్వృత్తులవలన విషయాభిలాష తొలగుటచేత స్వాత్మదేవత ఆనందమును పొందుచున్నది. (షోడశాక్షరము.)

౭౭. కామేశ్వరముఖాలోకకల్పితశ్రీగణేశ్వరాయై నమః.

టీ. ఇ. పూర్వసామయం దుదాహరించిన విశుక్రుఁడు దేవతలపై జయ విఘ్నముఁ గొఱకు గర్యాతి (రెండుక్రోసులు) పెడల్నుగల శిలాపట్టమందు అల

నాది దేవతాస్థక సంపుటికమైన (అష్టకోణనామకం యంత్రం విలిఖ్య దేవీ పీఠామధ్యే స్థాపితం) అష్టకోణములుగల జయవిఘ్నమను యంత్రమును శ్రీదేవి యొక్క పీఠామధ్యభాగమునందు స్థాపించినాడు. శ్రీదేవి విఘ్నరూపమును చూచి, ఆశ్చర్యపడి అపాంగదృష్టిచేత కామేశ్వరముఖచంద్రుని చూడగానే ఉభయముఖచంద్రకిరణమేళనముచేత మహాగణపతి ప్రాదుర్భవించెను.

ఉ. ఆత్మప్రమందు గూఢమైన వివర్త మొదలగు ఆత్మవృత్తులచేత ప్రపంచదేహాదివాదులందుఁ గల పర్యాత్మజ్ఞానము నశించుఁగా స్వాత్మ దీపకము ఆనందము కలుగుచున్న దని పూర్వము చెప్పఁబడినది. ప్రపంచాది పర్యాత్మ వృత్తులు తిరిగి ఉత్పన్నము కాకుండ నశించుటకు శివసూత్రమునందు చెప్పిన రీతి ధారించవలెను. ప్రపంచము పుర్యష్టకాత్మకము. ప్రపంచ దేహాదివాదులు చిన్మయములు గాన విశ్వాత్మర్యామి గణపతి. చిత్కళాస్వరూపుఁడు కామేశ్వరుఁడు. సర్వము చిన్మయముగా అఖండాకారజ్ఞానమునకల జీవన్ముక్తుఁడు అగుచని జీవపూజచిక్నిలిలము చిక్కనుగాన జీవునకు శాశ్వతము చెప్పఁగూడదు. కాన మేను జీవన్ముపూజ్యుడనుట జీవన్ముక్తాత్మశాశ్వతము చెప్పఁబడినది. ఆత్మప్రతిబింబమును జ్ఞానోదయమే జీవన్ముక్తియము; జీవన్ముక్తజ్ఞానమే పునర్జన్మకారణము; గాన చిద్రూపవిశ్వమజ్ఞానోదయమునకలన, అవిద్యా నివృత్తికలన దేహేంద్రియాదులు ఉన్నపుడే జీవన్ముక్తావస్థను పొందుచున్నాడు.

చ. మహాగణేశనిర్భిన్నవిఘ్నయంత్రప్రహర్షితాయై నమః.

తా. ఇం మహాగణపతి చేతను అగుర్వత్రయోక్తమగు విఘ్నయంత్రము పూర్తిగా చూర్ణముగా చేయఁబడినందున శ్రీదేవి సంతోషించినది.

ఉ. రమాస్థానము—ప్రపంచదేహాదులయందు చిద్రూపజ్ఞానము కరిగిపోవుట మరల సంశయజ్ఞానము కలుగుచున్నందున తన్నివృత్తికి ఉపాసనము

చూపించుచున్నారు. పూర్ణష్టకాధిపతి గణపతి యందయించినందున విఘ్న యంత్రము చూర్ణమైనది. అందువలన శ్రీదేవి సంతోషించిన దని చెప్పి నందున పూర్ణష్టకము చిన్మయముగాన సర్వమును చిన్మయముగా భావనా ధార్ఢ్యముగా నున్నపుడు చిదానందలాభము కలుగునని, దానికి మధ్య విశ్రాంతిహేతువని. మధ్యవిశ్రాంత మనగా వికల్పక్షయరూపమైన చిదాత్మ భావన యని. త్రిపుటియందు జ్ఞానము మధ్యపదము. అది విస్తృతిని పొందగా పూర్వోత్తరములందున్న జ్ఞాతృజ్ఞేయములు జ్ఞానమందు లీనమగు చున్నవి. శాన అది చిదానందలాభకరము.

3. తురీయం తురీయావస్థ జాగ్రత్సుషుప్తుల మధ్యవర్తి గాన, ఆది పృథ్వి పొందినపుడు జాగ్రత్సుషుప్తులు తన్మయ మగుచున్నవి. తురీయంలు శివస్వరూపులు. తురీయాతీతమును పొందినవారు పదాశీవులు అని భావము. మీరు జీవన్ముక్తులుగా నున్నారు. (షోడశాక్షరము.)

28. భండాసురేంద్రనిర్ముక్తశస్త్రప్రత్యస్త్రవర్షిణ్యై నమః

కా. 1. భండాసురుని కుమార్లు, భ్రాతలు, సేనానాయకులు, సేనలు శక్తిసమూహాములచేత సశింపఁజేయఁబడిరి. తరువాత భండాసురుఁడే శ్రీదేవితో యుద్ధముచేయుచు అస్త్రములు శస్త్రములు ప్రయోగింపఁగా, శ్రీదేవి వానికి ప్రతికూలమైన అస్త్రశస్త్రములను వర్షముగా వర్షించుచు విజృంభించినది.

ఉ. వివర్జజ్ఞానము కలవారికి శూన్యభావము, ప్రపంచదేహజీవాదులందు సత్యములను ద్వైతపృత్తులు కలిగినను సర్వము బ్రహ్మస్వరూప మని చిన్మయజ్ఞానము ప్రతికోటిగా నుండి వానిని సశింపఁజేసి ఆత్మను సచ్చిదానందమయముగాఁ జేయును. (షోడశాక్షరము.)

29. కరాంగుళినఖోత్పన్ననారాయణదశాకృతయే నమః.

కా. 1. భండాసురుఁడు బలరాక్షసరాజులను పుట్టించు సర్వాస్త్రాస్త్రము ప్రయోగింపఁగా సోమకాసుర బలి రావణ హిరణ్యాక్షాది రాక్ష

సులు పుట్టి యుద్ధమునకు వచ్చియుండగా శ్రీదేవి తన దశసంఖ్యగల తన చేతిచక్రాయుధముండి మత్స్య, కూర్మ, వరాహ, నృసింహ, రామాది దశావతారములను విష్వంక్సేన పుట్టింపగా వారు ఆ యసురాక్షసులను వధించిరని భావము.

ఉ. జీవసంబంధమైన సుషుప్త్యాద్యవస్థాపంచకమును, ఈశ్వరసంబంధమైన సృష్ట్యాది పంచకృత్యములును శ్రీదేవి నఖాగ్రములవలనఁ గలిగినవి. (అనఁగా నిరాయాసముగా సృజించినదని శాక్తేయము.) ఈ రెండు పంచకములు మూలకి ప్రతిబంధకములు. చిన్మయభావన ప్రతిబంధరాహిత్య మని భావము. (సౌభాగ్యరత్నాకరము.)

౮౧. మహాపాశుపతాస్త్రాగ్నినిర్దగ్ధాసురసైనికాయై నమః.

శా. ఉ. పాశుపతాస్త్రమునకు నైని మహాపాశుపతాస్త్రము, సదాశివ దైవతము. శ్రీదేవి దానిని ప్రయోగింపఁగా మిగిలిన రాక్షససైన్యాయకులందఱును ఆ యస్త్రమువలనఁ బుట్టిన అగ్నివలన దగ్ధమైరి.

ఉ. అభ్యాసకారకత్వమునఁజేత కలిగిన శ్రేష్ఠమైన ఆద్వైతవృత్తులనే మహాపాశుపతాస్త్రాగ్నిచేత ద్వైతవృత్తులు నశించి భస్మావశేషమైన పని రహస్యము. ఆత్మాత్మవిచారణయే మహాపాశుపతాస్త్రాగ్నిగా నున్నది. దుర్వాసనాక్షయమైన దని రహస్యము. వాసనాక్షయము కానిది స్వరూపధ్వంసము, తురీయము స్థిరపడదు. (సౌభాగ్యరత్నాకరము.)

౮౨. కామేశ్వరాస్త్రనిర్దగ్ధసభండాసురశూన్యకాయై నమః.

శా. ఉ. సదాశివాస్త్రమునందె ఉత్తమమైన కామేశ్వరాస్త్రమును కామేశ్వరీదేవి భండునిమీఁదికి ప్రయోగింపఁగా ఆయస్త్రాగ్నిచేత శూన్యకమును వేరు గల యతని నగరముతోడ ఉపసహితముగా భండాసురుఁడు దహింపఁబడినాఁడు. (సౌభాగ్యరత్నాకరము.)

ఉ. ఆత్మపరము-ద్విరేఫపరము చెప్పిన అర్థములవలన, జీవభావమును పైన జేయత్రయ వామాత్రయ రూప ద్వైతవృత్తులు అను భండదుష్టత్రయము,

పుత్రులను, కుమారీమంత్రిణీచండికులను త్రిపుటి విమర్శరూపాద్వైతపుత్తుల చేత హతులైరనియు, రాజైన జీవభావమే భండుడుమూలక్రమము ఉన్నట్లు చెప్పబడినది. పాశుపత మహాపాశుపతములు ప్రయోగింపబడినవి. వీని పైని కామేశ్వరాస్త్రములు భండవధకు గోరి కామేశ్వరీదేవి ప్రయోగింపగా తూన్యక మను పట్టణము— జనహితముగా వాడును వరించినాడని, స్వాత్మశక్తి స్వస్వరూపజ్ఞానయుక్తమైనపుడు దేహత్రయాభిమానవినహితముగా జీవభావము జ్ఞానాగ్నిచే దగ్ధమగుచున్నదని. అందువలన ఆత్మకు చిదానంద లాభ మైనదనియు, జన్మకారణమైన మూలాజ్ఞానవినాశమువలన మోక్షలాభ మనియుఁ దాత్పర్యము. జీవుడు నిత్యుడు చిత్కళయే గాన ఆతనికి నాశములేదు. జీవభావము వరించును. (షోడశాక్షరాత్మకము.)

ఆ 3. బ్రహ్మోపేంద్రమహేంద్రాదిదేవసంస్తుతవైభవాయై నమః.

తా. ఇ. బ్రహ్మ విష్ణురుద్రాదిదేవతలు భండాసురపీడితులై పరాశక్తిని స్తుతింపగా దేవకార్యార్థము చిదగ్నికుండమందు శ్రీదేవి ప్రత్యక్షమైనది. ఆ శక్తిదేవతలు స్తుతించి కమలాధలను విన్నవము చేయగా దేవతా వేనా వహితయై శ్రీదేవి భండాసురునితో యుద్ధమునకేపి వకలవేనలతోను ప్రకాశహితమైన వాని పట్టణములోను భండాసురని వధించి దేవకార్యము జరిపినదై కృతకృత్యతను పొందినది. ఆట్టి శ్రీదేవిపరాక్రమమును బ్రహ్మ విష్ణురుద్రాది దేవతలు మరల స్తుతించి, శ్రీదేవివలన వరములుపొంది వన్నిధానమందు అర్ధాంబులై యుండిరని భావము.

ఆ. రహస్యార్థము — పైని చెప్పినరీతిని వకలమైన ద్వైతవృత్తులతోఁగూడ జీవభావము అద్వైతజ్ఞానమును, అఖండాకారచిదానందోదయమువలన భేదవృత్తి వరించినదైనపుడు జీవుడు నిత్యుడు. సాక్షిరూపి గాన జీవభావ నాశమైనపుడు ప్రత్యగాత్మయను సాక్షిని చిన్మయత్వసిద్ధి కలుగుచున్నది. ఇదియే తురీయావస్థగా నున్నది. వకలవృత్తి

రాహిత్యమై చిదానందాతథవములో నుండుట తురీయాతీత మనఁబడును. వీరు పరశివతుల్యులు, సర్వదేవపరిచితులు, జీవన్ముక్తులు, దేహేంద్రియాదు లన్నను దగ్ధపటమువలె అవి వీరికి పునర్జన్మకారణములు కావీరవ్. వీరి ప్రవృత్తి నివృత్తిరూప మని రహస్యార్థము. (పాదకాఠిరము.)

౮౮. హరనేత్రాగ్నిసందగ్ధ కామసఞ్జీవనౌషధయే నమః.

కా. ని. ఈశ్వరుని మూడవనేత్రరూపమైన అగ్నిచేత దగ్ధమై భస్మావశేషమైన మన్మథుని మరల ప్రతిపుట్టు మని ప్రత్యక్షదేవతలును, మన్మథనిభార్య యగు రతిదేవియు శ్రీపరాశక్తిని ప్రార్థింపఁగా, విరక్తుడైన కామేశ్వరుని స్వాభిముఖునిగా చేయుంటవలన భండాసురవధానంతరమందు, లలితాంబచేత మరల మన్మథుఁడు జీవించినాఁ డనియు, పూర్వము శరీరము కలవాఁడనియు, ఇపుడు శరీరరహితుఁ డనియు, అట్టి మన్మథజీవనమనకుఁ బరదేవతాకటాక్షము సంజీవనమూలికవంటి దనియు భావము.

ఉ. రహస్యార్థము:—స్వస్వరూపములు హరించునది కనుక 'హరః' అని. హరనేత్రాగ్ని అనఁగా మూలజ్ఞానము దానిచేత పూర్తిగా దహింపఁ బడిన కామేశ్వరరూపమైన ఆత్మయే అవిద్యావరణముచే స్వస్వరూపవిస్మృతి కలిగి జీవభావమును పొందినది. శ్రీవిద్యోపాసనబలన అవిద్యామలరూప ఆవరణరహితమై తన పూర్వరూపమును—అనఁగా ప్రత్యగ్రూపమును, మోక్షమును పొందిన దనియు, జీవనకు ప్రత్యక్త్వము క్రొత్తగా రాఁజే దనియు, ఇట్టి ధ్రువనివృత్తికి శ్రీదేవికటాక్షము పునర్జీవనకు పనౌషధి వంటిదనియును భావము. (పాదకాఠిరము.)

ఆవ. ఇంతవఱకు శ్రీదేవి స్థూలరూపముచేతఁ జేయఁదగిన భండాసుర యుద్ధాదికమును ద్వంద్వార్థశ్లేషగా వర్ణించి, ఇచట స్థూలభిన్నమైన సూక్ష్మ రూపమును స్థూలరూపాభిన్నముగా వర్ణింప నారంభించినారు.—

౮౯. శ్రీమదాగ్భవకూటైక స్వరూపముఖపంకజాయై నమః.

కా. స్థూలము కరచరణాదులు కలది. సూక్ష్మము మంత్రమయము. ఆ సూక్ష్మరూపముకూడ మూఁడువిధములుగా నున్నది. సూక్ష్మము, సూక్ష్మతరము

సూక్ష్మతమము. స్థూలము త్రిపదాగాయత్రి. సూక్ష్మము పంచదశీవిద్య. సూక్ష్మ తరము కామకలాబీజము. సూక్ష్మతమము పరాస్రాంతర చంద్రమండలా కారము. ఆదియే చిత్కల. పరమాత్మ జ్ఞానప్రదమైనదియు, వాక్కులను పుట్టించునదియు గనుక ఈ విద్యారూపపంచదశీవిద్యలో మొదటి కూటము. అయిదు బీజములు గలది వాగ్భవకూటము. ఆదియే శ్రీదేవి స్థూలరూపమందు సుఖముగా నున్నది. (షోడశాక్షరము.)

ఓఓ. కంఠాధఃకటిపర్యంత మధ్యకూటస్వరూపిణ్యై నమః.

తా. కంఠమునుండి కటిపర్యంతము గల ప్రదేశమునకు "శరీరమధ్య" మని పంజ్ఞ కలదు. పంచదశీమంత్రము దున్న కామరాజ మను మధ్యమ కూటము శ్రీదేవిశరీరమందు మధ్యప్రదేశముగా ఉన్నది. (షోడశాక్షరము.)

ఓ౨. శక్తికూటైకతాపన్న కట్యధోభాగధారిణ్యై నమః.

తా. పంచదశీమంత్రమందుఁగల కామరాజ బీజములు గల శక్తికూటమే కటిప్రదేశమునకుఁ గిందిభాగ మగు శ్రీలలితాదేవిశరీరము. శ్రీవిద్యా పంచదశీ మంత్రస్వరూప మని, మంత్రమే శరీర మని చెప్పినందున ఇది సూక్ష్మరూపము. (షోడశాక్షరము.)

ఓఓ. మూలమంత్రాత్మికాయై నమః.

తా. చతుర్విధపురుషార్థములకు మూలకారణ మగుటచేత మూల మనఁ బడెడి పంచదశీమూలమంత్రమే స్వరూపముగా నున్నది. (షడక్షరము.)

ఓఓ. మూలకూటత్రయకళేబరాయై నమః.

తా. ఇ. మూలమంత్రమందున్న కూటత్రయమే శరీరముగాఁ గల దని తాత్పర్యము. ఈబీజమే ఆత్మగా కల దని, చిద్రూప మని భావము. మూల మన్త్ర మనఁగా "క్లీం" అనే కామకలాబీజము. శవర్ణ రేఫ తురీయస్వర బిందువులు కామను అవయవములు. ఈ అంశమును ముందు విస్తరింతుము.

ఉ. రహస్యార్థము.—శ్లో॥ రెండుశ్లోకములకు విశేషార్థము చూపింపఁ బడుచున్నది ద్విజత్వ సాధనభూతమైన వేదమాత యగు గాయత్రీమంత్రము త్రిపదా అని, తురీయపాద యని అధికారిశారీరకవ్యాముగా ఉపాసనలో నున్నది. సమష్టిని గాయత్రీమంత్రము బ్రహ్మస్వరూపమైన శ్రీదేవికి స్థూల శరీరము శ్రీవిద్య సూక్ష్మశరీరము. పంచదశీబీజములు గాయత్రిపలన త్రిపురోపనిషత్తునందు ఉద్ధారమైనవి. శ్రీబీజప్రధానమైనది కావున శ్రీవిద్య అను వ్యవహారము వాడుకయందు కలిగినది. చిత్కలాస్వరూప. మని భావము. (దశాశీరము.)

శ్లో॥ పంచదశీవిద్య కూటత్రయము. షోడశీవిద్య కూటచతుష్టయము మూర్తివిద్య ఒక బీజమందే షోడచతుష్టయము ఇమిడియున్నందున ఆ బీజము కామకలాస్వరూప మని సంకేతము. దానికి మూలము లేనందున ఆదియే మూలమంత్రము. వికాశీవిద్య పంచదశీవిద్య వృద్ధిక్షయములు గల పదు నయిదు చంద్రకలలస్వరూపము అని షోడశీకలవలన ఊహన్నయుగుచున్నవి. దానియందు లీనమగుచున్నవి గాన ఆ కల నిత్యకలగా నున్నది. దానియం దున్న బీజములు శ్రీదేవికి అవయవములు. ఆ మూలమంత్రము ఆత్మస్వరూ పము అని ముందు కామకలాకావ్యవ్యాఖ్యానమందు విస్తరింపఁగలము.

౯౦. కులామ్నాయైకరసికాయై నమః.

శా. ఈ నామమునుండి ఆఱునామములను, మఱియు అచ్చటచ్చట రూఢిచేత కౌళాచారపరములుగా నున్నవి. అంతరంగబహిరంగములచేత కౌళ మని, దక్షిణ మని ఆద్వైతస్వరూపమైన బ్రహ్మశక్తి ఈభేదకల్పన. ఎందువల్ల ననఁగా—సకలజనులు అధికార శారీరకవ్యాముచేత బ్రాహ్మణాది చతుర్వర్ణములుగా అజ్ఞానముచే ఆవరింపఁబడి యున్నారు. దయాపరు డైన పరమేశ్వరుఁడు త్రైవర్ణికుల నుద్దేశించి వారు కరించుటకు ఆఱువది కాలంగు తంత్రములను నిర్మించెను. బ్రాహ్మణుల నుద్దేశించి స్వకంత్ర తంత్రములను నిర్మించెను. త్రైవర్ణికులకు సన్న్యాసాధికారము ఎట్లు లేదో ఆ రీతినే త్రైవర్ణికులకు సమయాచారము నధికారముకూడ లేదు. అటువలెనే

ఉక్తవిధికారులైన బ్రాహ్మణులకు తంత్రమార్గమం దధికారము లేదు. బ్రాహ్మణులకు ఆవైదిక తంత్రమార్గ ప్రవృత్తి అధోగతిప్రాప్తికి హేతువగు చున్నది-అని పూర్వాచార్యులగు శ్రీశంకరగౌడపాదాచార్యవిద్యారణ్యా చార్యాదులు తమ తమ మతమును ఆయా గ్రంథములందు చెల్లడించిరి. సర్వ సమఁడైన పరమేశ్వరుఁడు బ్రాహ్మణులకొఱకు సమయదక్షిణాచారములను, క్షత్రియాదులకు కౌళ వామమార్గములను నిర్మించెను. వసిష్ఠాదిసంహితలందు సమయ దక్షిణములును, చతుష్షష్టితంత్రములందు వామమును, కౌళమును విస్తరింపఁబడినవి. ఈ యంధయములకును అంతర్యాగ బహిర్యాగములం దత్యంతభేదము గలదు. సమయాచారస్వరూపము ముందు వివరింపఁబడును. కౌళవామములు అంతర్యాగబహిర్యాగపరములు. బహిర్యాగమైన వామా చారమందు మాంసాదులతో పూజాకలాపము కలుగును. ఇది వీరి బహిర్యాగ క్రమము. అంతర్యాగమందు బ్రహ్మరంధ్రాదియగు సుషుమ్నానాడి విశుద్ధాది మూలాధారాంత కమలములందు ప్రదక్షిణక్రమముగా గమనము కలిగి మూలాధారము దుటికి గలది; పరాహారమైన వక్రగతి కలిగినందున దానికి కుండలీ నామము కలిగినది. వాయుధారణ కుంభకముచేత దానిని విజృం భింపఁజేసినపుడు కమలషట్కమును భేదించుకొని పరమస్మారకర్ణికకు దానివేగ కలుగుననియు, అందువలన చంద్రమండలమునుండి అమృతస్రావమై పదునాలుగువేల నాడీసముదాయమునకు తృప్తి కలుగఁజేయుననియు, అది కులామృతమనియు కొందఱ ఆంతర్యాగము. వీరికి మూలాధారస్వాధిష్ఠానములే లయస్థానములు, పూజాస్థానములు. ప్రకృతము వాయుసాధనము మున్నగు సంప్రదాయానుభవము గల గురుపరంపరయే లోపించినది. వామ మనఁగా నెనుక చెప్పిన బాహ్యపూజాకలాపము గనుక అట్టి కులామృతమందు ముఖ్యమైన ఆసక్తి కలది. (అష్టాక్షరము.)

౯౧. కులసంకేతపాలిన్యై నమః.

తా. కాలమతప్రతిపాదకగ్రంథములను, ఆయా ద్రవ్యములందుఁ గల సంకేతములను రహస్యముగా నుంచవలె నని భావము. ఉపాస్యోపాసకులు

భూతాదిశరీరము అంతయు చిద్రూపభావనలో చేయవలెను. బహిర్యాగ మందు యవనిక(తెర) లాగల జరిగింపు మని ఆట్టి తీర్థప్రసాదానుభవములేని భాగ్యహీనులు లోకవ్యగ్రులైనందున అన్యథా భావింతు రని తంత్రములందు తెరచాటు పుట్టినది. (అష్టాదశరహస్యము.)

౯౩. కులాంగనాయై నమః.

శా. కులశబ్దము వస్తుస్వరూపమందును, జాతియందును, వంశ మందును, స్వభావమందును వర్తించుచున్నది గాన పాతివ్రత్యాదిసుగుణ ములు గల వంశమందు పుట్టిన దనియు, పతివ్రత అనియు శాక్తపర్యము. మతాంతరమందు తంత్రములలో చెప్పిన ఆయా జాతి స్త్రీలయందును పర దేవత ప్రకృతిరూపముగా నున్నది అనియు, సూర్యకిరణప్రసారమువలె భేదములేక సర్వాంతర్యామిని యనియు భావము. (చతురశ్రము.)

౯3. కులాంతస్థాయై నమః

శా. ౧. కుల మనఁగా ఇంద్రియసమూహము. అందు నివసించునది. మాతృ మేయముల మధ్యను కులము మానరూపముగా నున్నది.

౨. మతాంతరమందు, మూలాధారమందు కుండలిన్యాకారముగా నున్న దని కులశాస్త్రములు, ఆదువిద్యాలును తంత్రములు. వానియం దున్నది గాన 'కులాంతస్థా' అని భావము. మూలాధారస్వాధిష్ఠానములు సమయాచా రులకు శామ్రాజ్యలోక మని వీనిని విడిచి మణిపూరమందు శ్రీదేవియొక్క యుత్పత్తిని భావించిరి. కొందరు స్వాధిష్ఠానమూలాధారములు గాన గాఢప్రాకృతు లని గౌడపాదాచార్యులవారు, సుధగోదయస్తోత్రమం దుదాహరించిరి (చతు రశ్రము.)

౯౪. కౌలిన్యై నమః.

శా. ప్రతిగృహమందును, ప్రతిదేశమందును, ప్రతిశరీరమందును, ప్రతిగ్రామమందును, ప్రతివంశమందును, ప్రతివనమందును శ్రీదేవి భూతిరూ పమునుచున్నది.

భవిష్యత్తులో 'భూజనీయా జనైర్దేవీ స్థానే స్థానే పురేపురే,

గృహే గృహే శక్తిభిరై: గ్రామే గ్రామే వసే వసే-ఇతి. (త్ర్యక్షరము.)

౯౫. కులయోగిన్యై నమ:.

తా. భావ్యమందు శ్రీచక్రార్చన కుల మనియు, అది భావ్యజాతులచే చేయఁదగిన దనియు, బ్రహ్మవేత్తలు అంతరారాధనపరు లనియు, వీరిని సమయాచార మనియు రూఢిగా నున్నది. కులమార్గము వామాచారమందు పూజింపఁబడుచున్నందున 'కులయోగిని' అని నామసిద్ధి. (పంచాక్షరము.)

౯౬. అకులాయై నమ:.

తా. మూలాధారము క్రిందను సహస్రారము కల దనియు, అది రక్తకమల మనియు, బ్రహ్మరంధ్రోపరిభాగమందున్న సహస్రారము శుక్లకమల మనియు, దాని కర్ణిక చంద్రమండల మనియు గలదు. అందు నివసించునది గాన 'అకులా' అని నామము కలిగినది. (త్ర్యక్షరము.)

౯౭. సమయాన్తస్థాయై నమ:.

తా. ౧. పూర్వాచార్యులు సమయశబ్దమునకు వేదపరముగా వ్యాఖ్యానమును చేసినందున వేదములందు అర్థరూపముగానున్నదనియు, శివభక్తులకు పంచవిధసామ్యము లున్నందున సమయనామము కలిగిన దనియు, సనకాదిఋషులు అంతర్యాగ బహిర్యాగవిధుల నుద్దేశించి అయిదు సంహితలను రచించినారు గాన ఆ సంహితార్థస్వరూపిణి అనియు చెప్పిరి. అంతర్యాగ బహిర్యాగములందు వేదమార్గసమ్మితము సమయాచార మని తాత్పర్యము. భావ్యమందు శ్రీచక్రార్చన వేదమార్గసమ్మతముగా చేయుటమే దక్షిణాచార మనియు, సహస్రారమందు లయాదులు అంతర్యాగ మనియు-సమయాచార మనియు భావము.

౨. శివభక్తులకు పంచవిధసామ్యములు కలిగినందున సమయా అని; ౧. అధిష్ఠానసామ్యము, శ్రీచక్రవాసము, లేక బ్రహ్మాండపిండాండములు; ౨. ఆసనస్థానసామ్యము పృష్ట్యాదికృత్యము; ౩. ఆవస్థానసామ్యము క్రియాదికము; ౪. నామసామ్యము కామేశ్వరీకామేశ్వరులు; ౫. రూపసామ్యము ఆయుధాదికము. ఉభయులకు ఈ పంచవిధసామ్యము కలిగినందున 'సమయా' అని నామము. (పంచాక్షరము.)

౯౮. సమయాచారతత్పరాయై నమః.

తా. ఇవియందు కొలదిమైన నామములను వర్ణించినందున శ్రీవిద్యోపాసకులకు ఇదియే ఆచరణీయమని బ్రాహ్మణులను మోహముపొందును రని ఆట్టి భ్రమనివారణకొఱకు వేదమార్గసమ్మతమైని సమయాచారసంబంధములయిన నామములను చూపిరి. సమయాచారమందు ఆత్యంతప్రీతి కలదని భావము. ఈ రీతి నున్నను అవిద్యాలమునచేతను, గౌరవరాహిత్యమునను ఆనేకులు బ్రాహ్మణులును కులాచారమందు మోహము పొందుచున్నారు. (అష్టాక్షరము.)

౯౯. మూలాధారైకనిలయాయై నమః.

తా. మూలాధారకమలమందు కుండలినీ రూపముగా సర్వదా నిద్రావస్థ కలిగియున్నది. పరాశక్తి బ్రహ్మనాడి యగు సుషుమ్నాస్వరూపముగా ఉన్న దని భావము. (అష్టాక్షరము.)

౧౦౦. బ్రహ్మగ్రంథివిభేదిన్యై నమః.

తా. ౧. ఆరోహణక్రమముచేత శ్రీదేవియొక్క సూక్ష్మశరీరమందు మూలాధారాది - ఆజ్ఞాకమలముపర్యంతము ఆఱు చక్రము లున్నవి. రెండేసి చక్రములపైని, ఒక్కొక గ్రంథివరుసను మూడు గ్రంథులు కలవు. మూలాధారస్వాధిష్ఠానములపైని బ్రహ్మగ్రంథిస్థానము; బ్రహ్మయే గ్రంథిగా నున్నాడనిగాని బ్రహ్మనిర్మితమైన గ్రంథి అనిగాని కావచ్చును. దానిని విశేషముగా భేదించునది గనుక ఈ నామము కలిగినది. 'శ్రు. త కల్పస్తా తదేవానుప్రవిశత్" అను శ్రుతిప్రకారము గర్భస్థజంతువునందు మూడవ మాసమందు చిత్కలాప్రవేశ మగును.

౨. రహస్యార్థము—సహస్రారకమలాంతర్గతకర్ణికా రూప బిందు స్థానము; చిన్మయ కామేశ్వరీస్థానము పిండాండసృష్ట్యాదిని చిద్రూపిణియైన భగవతి పరానాడీరూపమునం దిర్గమించి సుషుమ్నారూపముగా ఆనందముఖముగా సర్వగతి గలదై మూలాధారమును పొంది నిద్రను పొందిన సర్పముపలె అచట ఉన్నది. సాధకునకు అనేక జన్మార్జిత సత్కర్మయూ చరణరూప పుణ్యఫలముచేత నీ జన్మమును కాపాడుటయు బాధలుండి తరింపవలె నని మోక్షమందు కోరిక గలుగుచున్నది. ఆట్టి సంకల్పము

పలన పద్మరుపుల సాక్షయించి వారిపలన స్వస్వరూప విచారణ కలిగినపుడు తన నిజరూపమును తెలియును గాని ఇచ్ఛారూపమైన కామేశ్వరి పరాశాక్తీ రూపముగా స్వస్థానమైన సహస్రారమందున్న తన భర్తయగు కామేశ్వరుని పొందుటకు ఊర్ధ్వగతి కలదై ఆజ్ఞాకమలములను, మూడు గ్రంథులను భేదించుకొని అతిక్రమించి తనభర్తను పొంది సుఖముగా నుండును. సహస్రారమునుండి పుట్టిన మాయారూప మనస్సు మరల స్వస్థానమందు లయ మగుటయే మోక్షము. ఇదంతయు భావన.

3. "గ్రన్థి ర్నామ సతాద్యవస్తుద్వయ స్యాభేద్యం, అనోన్యతాదాత్మ్యాపన్నత్వం గ్రన్థిః ధియం స్వప్రకాశవిమర్శశక్తిం గ్రసతి మాయారూపేణాచ్ఛాద్య గృహ్ణాతీతి గ్రన్థిః" ఇచట గ్రంథి అనగా సత్యమగు చిత్కల, అసత్యమగు మాయాస్వరూప ప్రకృతి—ఈ రెండును మేళనము పొంది పోల్చుటకు శక్యముకాక, అన్యోన్యము కలిసి యుండుటయే. స్వాధిష్ఠాన మణిపూరములమధ్యను వాగ్భవమాయాబీజస్థానము బ్రహ్మ సరస్వతుల స్థాన మని సకలమునకు అధిష్ఠానమైన చిత్కల ఆనే అత్తను అవిద్యారూపముగా ఆవరించి జీవుడను భ్రమను చిత్కలయందు కలుగఁజేసినందున అన్నమయకోశస్వరూపమైన స్థూలదేహమందు నేను నన్నభిమానము కలిగి జాగ్రదవస్థను పొందిన విశ్వుడను జీవుడు 'బ్రహ్మగ్రంథి' అనిపించుకొనును.

సంవిద్రూపిణియగు జ్ఞానస్వరూప పరాశక్తికృపవలన తన నిజరూపము చిత్కలయేగాని స్థూలశరీరము మాత్రము కాదను జ్ఞానము కలుగును. అదియే బ్రహ్మగ్రంథిభేదము అని తాత్పర్యము.

ఇతి శ్రీమత్పదవాక్యప్రమాణ పారావారపారీణధురీణ పరమతఖండన స్వతంత్ర తైలింగ్యదేశస్థవమయాచారజీర్ణోద్ధారక ప్రకాశానందనాథగురుచరణారవింద సేవాపరాయణ సత్యానందనాథకరకమలసంజాతాస్థేవాసులును, కాశికాక్షేత్రోద్భవ భాగీరథీరాయకాస్త్రులవారి ద్వితీయపుత్రులును, జ్ఞానానందనాథ దీక్షానామవిరాజితులును నగు బ్రహ్మశ్రీ సింహంభట్ల రామమూర్తి శాస్త్రులవారిచేత బ్రహ్మాండపురాణాంతర్గత హయగ్రీవాగస్త్యసంవాదరూప శ్రీలలితాదివ్యనామసహస్రస్తోత్రమందు ప్రథమశతకమునకు వరిమళ మను సంజ్ఞగల ప్రతినామతాత్పర్యము సమాప్తము.

శ్రీ ర స్తు

శ్రీలలితాసహస్రనామావళి

ద్వి తీ య శ త క ము

౧౦౧. మణిపూరాంతరుదితాయై నమః.

తా. ఁ. నాభిస్థానమందు దశదళములు గల మణిపూరకమలమందు సమయాచారమందు, శ్రీదేవి సగుణరూపమును, కరచరణాద్యాకారములను ధ్యానించి మణిపూరమం దుత్పత్తియం, మణులను నవరత్నములచేతను అలంకరించి, అనాహతమందు పుష్ప ధూప దీపోపచారము లిచ్చి విశుద్ధ మందు నైవేద్య తాంబూలము లర్పించి, ఆజ్ఞాకమలమందు నీరాజన మిచ్చి, సహస్రారమధ్యను పొందించి, యనన్యభావ్యంతరము భావించి, తాను సైనుండి మురల భగవదీనిర్గమావసరసమయమును నిరీక్షించుటయే సమయాచార మని పూర్వాచార్యులు నిర్దేశించిరి. శ్రు. "యోఽహం పుష్పం వేద, పుష్పవా న్ఫలవా నస్యతి. "తం వో గృహ్ణా మ్యుత్తమ మితి." "యోఽపు సాపం ప్రతిష్ఠితాం వేద ప్రత్యేవతిష్ఠతి" ఇతి.

ఁ. రహస్యార్థము:—లోకమందు నాభికిందుగా నున్న మణి పూరమందు పిండోత్పత్తియం, వృద్ధిశం గలుగుచున్నది. స్థూలాకారమందు మణిపూరమందు చంద్రాగ్నిసూర్యాదుల ఉత్పత్తిని ఆరుణోదనిచ్ఛ్రితి చెప్పుచున్నది. సహస్రారకమలమునకు మణిపూరసరస్సు ఉత్పత్తిస్థానము. సుషుమ్నాకారమైన బ్రహ్మనాడి కనకనాళము. సహస్రారగత చంద్రుఁడు జలపుష్పము. అట్టిచంద్రుని తెలిసికొన్న పుణ్యపురుషుఁడు, ఆ చంద్రాకార మును, అట్టి కిరణసముదాయమును కలవాఁడై, ఈశ్వరుఁ డనిపించుకొను మని

త్రుటితాత్పర్యము. కనుక శ్రీదేవి మణిపూరమధ్యనుండి ఉద్భవించి సాధకులకు ప్రత్యక్షమగును.

3. వెనుక బ్రహ్మగ్రంథి బింబప్రతిబింబోధయాభావమైన తమఃకలుషసత్వముగల స్థూలదేహాభిమాన మని చెప్పి, ఆ గ్రంథిని భేదించి మణిపూరమును పొందినమీఁద సాధకులకు చిత్కళాదర్శన మగును (అష్టాక్షరము.)

౧౦౫. విష్ణుగ్రంథివిభేదిన్యై నమః.

తా. ౧. ఆనాహత విశుద్ధ కమలములమధ్యను కామరాజమాయా బీజస్థానమందు లక్ష్మీనారాయణస్థానమందు ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయములైన మూఁడు కోశములను సూక్ష్మశరీరమం దధిష్ఠానమగలవాఁడై స్వప్నావస్థను పొంది తైజసుఁ డనఁ బేరు గల జీవుఁడు, భావాభావములు బింబప్రతిబింబములలో సమానమైన జీవబ్రహ్మల 'అన్యోన్యాధ్యాస విష్ణుగ్రంథి' అని చెప్పఁబడుచున్నది.

౨. పరదేవత మణిపూరమం దుత్పన్నమై అనాహతకమలమును పొంది అచట సాధకులచేత పంచోపచారములచేత పూజింపఁబడి పతిదర్శనకాంక్షతో వెనుకన్న విష్ణుగ్రంథిని భేదించిన దని ఇదివఱకు సాధకులకు బ్రహ్మగ్రంథివిభేద మనఁగా స్థూలశరీరబ్రహ్మండాదులు అసత్య మని జీవత్వము, నిజమునే జ్ఞానము కలిగినది. అట్టిభ్రమయే విష్ణుగ్రంథి గాన విష్ణుమాయను తెలిసికొనుట కష్యము కాదని వాడుక. శ్రీదేవి పరానాడీరూపముగా అనాహతమును పొందినది. అనాహత మనఁగా లోకమందు ఘంటలు మొదలగునవి మఱియొకవస్తువుచేత కొట్టఁబడినందున ధ్వనిని ఇచ్చుచున్నవి. ఈ కమలమందు నాదము స్వయముగానే కలుగుచున్నది. ఇచట పరాశక్తి పతిదర్శనోత్సాహముచే నాదబ్రహ్మాకారమైన మంగళధ్వనులతో బయలుదేరి స్వస్థానమైన సహస్రారకమలమందు శివేశ్వరుని దర్శనమును పొందును గాన, ఈ నాదము నాశ్రయించి పుణ్యపురుషులను అనాయాసముగా స్వరూపమును పొందించును. అటుల శివేశ్వరునకు బోధించును. తరువాత నున్న విష్ణుగ్రంథిని భేదించినది—అనఁగా సాధకులం

చిత్కళాదర్శనమై స్థూలదేహప్రపంచములు అసత్యము లని తెలిసినపైని జీవత్వము నిజ మని నిశ్చయము కలుగును. భావనాదార్ఢ్యము గురుకటాక్షము వలన, విచారణబలమువలన, జీవత్వము స్వప్నసదృశ మని స్థూలముపలెనే సూక్ష్మశరీరముకూడ కల్పితముగాని తన నిజరూపము కా దని, నిశ్చయజ్ఞాన ముదయించు నని భావము శ్రు. "పద్మకోశప్రతీకాశగ్ం హృదయం చాప్యధోముఖం" ఇత్యారభ్య "పరమస్వరా" డిత్యన్తమ్. (ఆష్టాక్షరము.)

౧౦3. ఆజ్ఞాచక్రాంతరాళస్థాయై నమః.

తా. భ్రూమధ్యమందు రెండు దళములుగల ఆజ్ఞాచక్రమును పరా ధట్టారిక పొంది రెండు దళములమధ్య కర్ణికయం దున్న దని, ఆచటికి జ్యోత్స్నామయమైన స్వస్థానము దగ్గఱ యగుటచేత నిజమైన తత్త్వ స్వరూపము తెలిసి తెలియన ట్లుండునని భావము. (ఆష్టాక్షరము.)

౧౦౪. రుద్రగ్రంథివిభేదిన్యై నమః.

తా. రుద్రగ్రంథి అనగా రెండు దళములు గల ఆజ్ఞాకమలము పై భాగమందు త్రిపుటిరూపమైన మూలప్రకృతిస్థానమందు ప్రతిబింబానన్దమయ కోశరూప సుషుప్త్యవస్థను పొందిన ప్రాజ్ఞుడనే జీవుడు ప్రతిబింబానందము ననుభవించుచు, కలుషసత్త్వప్రధానమైన ప్రకృతి గలవాడై స్పష్టమైన ప్రతి బింబసమానుడై జీవబ్రహ్మలయొక్క ఆనన్యాధ్యాసయే రుద్రగ్రంథి అని చెప్పఁబడుచున్నది. శ్రు. "ప్రజ్ఞానం బ్రహ్మ" అనే శ్రుతిబలన సాధకుని స్థూలశరీరమందు సూక్ష్మకారణశరీరములు దృగ్గోచరము గానివై మేళనముగా నున్నవి. వీనిలో నున్నవి స్థూలపరికరముల విమర్శింపగా ఇరువదిరాలుగు తత్త్వము లని, శరీరత్రయ మని, పంచకోశము లని, గ్రన్థిత్రయ మని పండ్రెండు కలిగియున్నవి. ఇట్టి సమూహము స్థూలము. ఈ సమూహమునకు పూర్వార్థము లేదు. నేను, నాది అనే అన్నచ్చుల్లలు 'అ+హం' అను రెండు వర్ణముల మేళనశబ్దము. ఇదియే ఆత్మమంత్రముగా నున్నది. పంచాశద్వర్ణము

లలో ఆదివర్ణము అకారము, అంత్యవర్ణము హకారము. ఈ రెండిటియొక్క మేళనమందు శబ్దబ్రహ్మ మంతయు ఇమిడి యున్నది. శరీరమందు శిరో మధ్యమసహస్రార మని శాస్త్రనియమము. అచట సకలవ్యవహారహేతువైన చిత్కల సాక్షీగా నున్నది. అది ప్రజ్ఞాన మని శ్రుతులవలన చెప్పఁబడు చున్నది. అహం మనునది దానిపేరు. ఆపేరు స్థూలశరీరమందు వాడుక బ్రహ్మ గ్రంథి అని. సూక్ష్మాభిమాని అయిన జీవక్వమందు వాడుక విష్ణుగ్రంథి అని. కేవల మిథ్యారూపము ఉభయకారణములయందు వాడుక రుద్రగ్రంథి అని చెప్పఁబడుచున్నది. ఆట్టి చిత్కలయొక్క తేజఃపుంజము విగసించి శరీర త్రయమందు లీనమై చైతన్యరూపముగా ఉన్నంతకాలము సకలవ్యవహార ములు జరుగుచున్నవి గాన అట్టిప్రజ్ఞానము పైని చెప్పిన సముదాయములో ముఖ్యవస్తువు గాన నేననునది అట్టిసాక్షిగాని దిగువనున్న శరీరత్రయమందు వర్తింప దని విమర్శవలన తెలిసికొనుటయే గ్రంథిత్రయభేదము. ఆ శక్తి మనలో నున్న చిత్కలది గాన చిత్కల పరానాడీరూపముగా నుండి స్వస్థా నమును పొందుటకు దగ్గఱయైనకొలది ఆయాగ్రంథిభేద మని భావము. ముందు స్వస్థానస్వరూపము తెలియఁచున్నది. శ్రు. "భిద్యతే హృదయగ్రంథి శ్ఛిద్యన్తే సర్వసంశయాః, క్షీయన్తే చాస్య కర్మాణి కస్మిన్ దృష్టే పరావరే. జ్ఞాత్వాదేవం పాశవానిః" ఇత్యాదు లనేక ప్రమాణములున్నవి. (అష్టాక్షరము.)

౧౦౫. సహస్రారాంబుజారూఢాయై నమః.

తా. వేయిదళములు గల కమలమం పరదేవత శిరస్సునందు ద్వాదశారము నకు సంకేతమై బ్రహ్మరంధ్ర మని, అచట చంద్రమండలాకారముగా చిత్కల సాక్షీరూపముగా నున్నది—ఆ స్థానమును పొందినది అని ఈ నామార్థము. ప్రకాశరూప బిందుమండలముతండి విభాగమై వివర్శశక్తి పరానాడీరూప మునుపొంది ఆర్ధ్వముఖముగాను, సృష్ట్యభిముఖమును, మూలాధారమునుపొంది ఆదియే వాసస్థానముగాను ఉన్నది. అకమలము మాయారూప మూలరూప ప్రకృతిస్థానమైనందున దానిచే నావరింపఁబడి మేఘముచే ఆవరింపఁబడిన

సూర్యునివలెను తన నిజ స్వరూపమును, స్వస్థానమును మరచి అజ్ఞానమును పొంది ప్రపంచము. దేహేంద్రియాదులు సత్యమను జ్ఞానముగలిగి ఇంతకన్న వేరు వస్తువు లేదని స్థూలశరీరాభిమానముగల పామరజనుఁడు ఉండును. ఇది బ్రహ్మగ్రంథిస్వరూపము జన్మాంతరపుణ్యమువలన జనులకు మోక్షమందు కోరిక పుట్టును. అపుడు దానికి ముఖ్యసాధనమైన తన నిజరూప విచారణ యందు ఇచ్ఛ కలుగుచున్నది. ఆదియే పరాశక్తికి ఊర్ధ్వగమనాభిలాషగా నున్నది. అపుడు స్వరూపానుభవము గురువులను, ఉపనిషద్వేదిని ఆశ్రయించి వారు చెప్పినరీతిని విచారింపఁగా స్థూలశరీరము నేను కాదని తెలియును. ఆదియే బ్రహ్మగ్రంథిభేదన. పిమ్మట సూక్ష్మశరీరము నే ననియం, తనకు పూర్వోత్తర జన్మలు కలవనియం, త్రిగుణాత్మకమైన ద్వైతమును ప్రతిపాదించు వేదశాస్త్రములందు ప్రమాణబుద్ధి కలుగుటయు, జీవత్వ సత్య జ్ఞానము విష్ణుగ్రంథి విమర్శవలన వశించును. అపుడు మూలప్రకృతిమాత్రము నిజ మనే సగుణవృత్తియే ద్వైతవృత్తి. అది కలది కారణశరీరము. స్వాత్మ దేవత శరీరత్రయమును విరసించినపుడు జీవితకాలమువఱకు సాక్షిగా సహస్రారం దుండు నని భావము. (అష్టాక్షరము.)

౧౦౬. సుధాసారాభివర్షిణ్యై నమః.

శా. అమృతధారలను వర్షించునదిగాన పరాశక్తికి ఈ నామము కలిగినది. బ్రహ్మగ్రంథి విభేదమునుండి ఇంతవఱకు చెప్పిన నామములవలన ఫలితార్థము సంకేతముగా తెలియుచున్నది. అవిద్యామిశ్ర కలలబ్రహ్మము నాలుగు పాదములు కల దనియు, శుద్ధబ్రహ్మమునకు ఎట్టిభేదము లేదనియు శ్రుతులు చెప్పుచున్నవి. శ్రీదేవి స్థూలశరీరమందు మూలాధారాది ఆజ్ఞాంతము పాదత్రయము. భ్రూమధ్యము ఇడా, పింగళా, సుషుమ్నల త్రికూట స్థానము. ఆదియే అవ్యక్తస్థానము. ఆపై విద్యాదశాంతమువఱకు తురీయ పాదము జ్యోత్స్నాలోకము. అచట అహోరాత్రముల భేదము లేదు. ఏ విధమైన ద్వైతవృత్తియు అచట లేదు. సహస్రారాంతర్గత చంద్రమండ

పింగళ, సుషుమ్న' అను మూడును ప్రధానములు. అందు మధ్యనర్తియై, జీవస్వరూపియై సహస్రారమునుండి మూలాధారపర్యంతము వ్యాపించియున్న సుషుమ్నానాడి అగ్నిమండలాకారమయిన పరాశక్తిస్వరూపముగా నుండి నీలమేఘములమధ్య నున్న మెరుపులీగవలె ప్రకాశించుచున్నది. శ్రు. "నీలతోయదమధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా" ఇతి. (అష్టాక్షరము)

౧౦౮. షట్చక్రోపరిసంస్థితాయై నమః.

తా. సుషుమ్నారూపము గల పరాశక్తి ఆరోహణక్రమముగా మూలాధార స్వాధిష్ఠాన మణిపూర అనాహతవిశుద్ధ ఆజ్ఞాచక్రములపైని జ్యోత్స్నాలోకమైన తురీయఘటమందు సహస్రారాంతర్గత చంద్రమండలమధ్య నున్న కామేశ్వరునితో సామరస్యమును పొంది ఉన్నది. (అష్టాక్షరము.)

౧౦౯. మహాపద్మాట్వ్యై నమః.

తా. ౧. శ్రీదేవి కామేశ్వరుని సామరస్యమును పొందుటయే ఉత్సవరూపము. అట్టి ఉత్సవమందు మిక్కిలి ఆసక్తిగల దని గాని, కేవల అభేదభావమం దాసక్తి గల దనిగాని భావము.

౨. ఆత్మపరము:—స్థూల సూక్ష్మ కారణశరీరములందుఁ గల సత్యత్వ జ్ఞానము పూర్తిగా వాసనాక్షయమై సహస్రారాంతర్గత చంద్రమండలమధ్యస్థ మైన సాక్షిస్వరూప చిత్కళాస్వరూపము తనదని సంశయ విపర్యయ రహిత మైన జ్ఞానమం దాసక్తియే మోక్షము. కాన దానియం దాసక్తి గల దని భావము. (చతురక్షరము.)

౧౧౦. కుండలిన్యై నమః.

తా. పరాస్వరూపమైన సుషుమ్నానాడి సహస్రార మూలాధార మధ్యకమలము లకు ప్రగతీనక్రమముగా ఆరోహణావరోహణగమనము కలది గాన వక్రగతి గల భుజంగి (సర్ప) సామ్యము గలది. (చతురక్షరము.)

౧౧౧. బిసతంతుతనీయస్యై నమః.

శా. రత్నాకల్పితమైన మకుటమ్మునొకో కాదనకూడుమకుళ్ళ మన్న
మాత్మతంత్రమాత్మమ గలిగి శ్రు. 'పిలోయవ మకుళస్థా స్వాత్మైక్యైక
స్వరూప - ధర్మాధర్మ వోలకపడి మము భ్యుతాపిని బ్యంతు శ్రుతి
ప్రమాణముగా మన్నిచి (అస్వతంత్రము)

౧౧౩. భవాన్యై నమః

శా. ఎ. భవ్యు శబ్దంగా మహాదేవుని లేక రుపారమును, లేక మన్న
ఘని పేరుకలిగినది భవాని. 'భవు మహాదేవు పుసారు కాదు వా ఆక
యుంటేపడుతాని భవానీ' అని విన్నవము శ్రో. "పత్రో భవో భవ
కాపై భవ పృహారహారుని, శర్వాణినా పిము చేసి భవానీ రుద్రాణీ"
అని చెప్పబడినది

ఈ భవుని యొక్క భవాని యనియు చెప్పవచ్చును

3. లేక, బాహ్యాత్మిమును చరచేశ్వరుడు భవ్య వని చేసి ఉన్న
బాహ్యపుపదు భవుని పేరుకలిగినది కుక భవాని యని చెప్పుటయిను
'యస్మా న్నమతి భూతాని. కార్యే స్తే భావయతి చ, భవతా చ్చావ
స్సైవ భూతానాం వ భవ ప్రభవ' అని వాయుపురాణే

౪. లేక, శ్రీదేవియొక్క పురాతత్వకరమంలో స్థాళేశ్వర మను
పీఠము వర్ణించబడియును దేవతకు 'భవాని' యను నామము గలదు. (ప్ర
పంచాదమనందు గల ఆస్థానపుర పీఠిక్ష్మలాధ్యాయమునందు "స్థాళేశ్వరీ
భవాన్యాఖ్యా దివ్యకే వాపవర్గదా" అని చెప్పబడియున్నది
(శ్రేష్ఠము)

ఈ షడ్వరణుకు దేవతాస్వరూపమును చెప్పి ఆట్టి స్వరూపమును
పొందుటకు ఉపాయమును విరూపించుచున్నాడు :—

౧౧3. భావనాగమ్యాయై నమః

శా. ఎ. దేవతాకారమును స్థాపించుట అను చిత్రవృత్తి 'భావన'
అనబడును. అట్టి భావనచేత పొందబడినది అని భావము. వాస్తవాని గుణ
రూపాది మాత్రము విషయమైనది కన్నది అని ఎట్లనగా :—

1. కామ్యము విగ్రహములు మొదలు ఉపాధులయిందు ఖ్యాతి యుంది కవనకాలంలో దేవతాధ్యాన చేయుట కామ్యము. 2. కవ వ్యవయకమలమందు దేవతాధ్యాన శ్లోకములు బహుళ రాజము. 3. సాధని కోమధ్యమున్న సాహిత్య చిత్రాలయందు తా దవ ఆహంకారమును లయింపజేయుటయే సాధ్యము. ఇది ఉత్తమము.

ఈ ప్రకారాకారము—ఆకృతిమ పుంధ్యానము. ఉన్నది వర్ణనము మిశ్రమము, మిళితము. ఉన్నదినుండి లింపవున ప్రధాన మయిము. ప్రత్యాహ్యహారలక్ష్యధ్యానము మూలకపది ఇది ధ్యానము భావ వాచార్థ మిగ్రహానుగ్రహా ధరతో ధని శ్రుతిలో దట్టి పరాయి రిచ్చిము దిహితమైన భావనాచార్యమునన విగ్రహానుగ్రహసామర్థ్యము కలుగు చున్నది. (సుచాతీరము)

౧౧౮. భవాపవర్గికుశాలాయై నమః.

తా. పుసార మవ ఆత్మానుభవ ఫలాయము = మంత్రగొత్తినంటి వి భుగ్యాళిపథులకు శ్రీవిద్యాపూజితమైన పునఃజాతీమంత్రోపాస కులకుమన్నటో వారికి దివ్యత్వ కలుగుచున్న దయిము. దేవ జ్ఞ కలి పథము పుణ్యక స్వరూపులుగా మంచి దయిము ధ్యానము (ఆస్థానము)

౧౧౯. భవ్యప్రియాయై నమః.

తా. మంగళములను, శుభములను శ్రీవిద్యలు దయిము, శ్రీదేవి మంగళ స్వరూపురా దయిము ధ్యానము. (వసుచీరము)

౧౨౦. భవ్యమూర్తయే నమః.

తా. శ్రీదేవి శ్రేష్ఠమైన స్వరూపము కలదని ధ్యానము. (వసుచీరము.)

౧౨౧. భక్తిసౌభాగ్యదాయిన్యై నమః.

తా. శ్రీదేవి తన భక్తులకు భక్తులపట్ల భక్తులని యిచ్చు, దేవ మధ్యానామము లలితాంబికే చెందు గుణ భక్తులకు సామర్థ్యమున్ని భక్తుల దయిము ధ్యానము. (ఆస్థానము)

౧౧౮. భక్తప్రియాయై నమః.

తా. భక్తి కలవారియందు ప్రేమ కలది. భక్తి రెండు విధములుగా ఉన్నది. ముఖ్య మని, గౌణ మని. అంతరంగమందు ఈశ్వరసంబంధమైన చిత్తవృత్తివిశేషమందుగల ప్రీతి ముఖ్యభక్తి. గౌణ మనఁగా బాహ్యమందు తన యిష్టదేవతాసేవా భజన నామస్మరణాదులు. ఇవి అష్టవిధములు అని, నవవిధములని దశవిధములని అనేకభేదము లున్నవి. ఆట్టి భక్తి గలవారి యందు ప్రేమకలది. (చతురశ్రము.)

౧౧౯. భక్తిగమ్యాయై నమః.

తా. భక్తిచేత పొందఁదగిన ది భావము. మోక్షమందు ప్రేమగల వాఁడై అంతరంగ బహిరంగములందు భక్తి గలిగిన ఆత్మానాత్మవిచారపరునకు శ్రీదేవియొక్క నిజరూపము ప్రత్యక్ష మగును. అదియే మోక్ష మని శ్రుతులవలనఁ జెప్పఁబడుచున్నది.

అ. నిజముగా కనవిగాని శరీరజీవాదులందు 'నాది; నేను' అనే భ్రమయే బంధము. మరల జన్మకారణము. దానినాశమే మోక్ష మని శ్రుతుల అభిప్రాయము. (చతురశ్రము.)

౧౨౦. భక్తివశ్యాయై నమః.

తా. స్వాత్మదేవత భక్తిచేత స్వాధీనమగు నని, స్వరూపజ్ఞానమం దాసక్తియే భక్తి అని పూర్వము వివరింపఁబడినది. శ్రీదేవియందు భక్తి కలిగి నపుడు ఆత్మానాత్మవిచారణ కలవానిగాఁ జేయును. ఆ విచారణవలన మధ్యను కలిగిన దేహేంద్రియాదులే నేనను భ్రమ నివారణయై స్వాత్మయే సాక్షి (ప్రత్యగాత్మ)గా చిత్కలయే యున్న దని నిశ్చయజ్ఞానము కలుగును. అదియే జీవన్ముక్తి అనియు, మోక్ష మనియు ప్రసిద్ధి. కనుక భక్తిచేత దేవత స్వాధీనము. (చతురశ్రము.)

౧౨౧. భయాపహాయై నమః.

తా. అరణ్యాదిస్థలములందును, జలములందును, వ్యాధి మొదలగు ఆపదలందును జేసినామములను స్మరించినయెడల సకలభయములు నివారణ మగునని శ్రుతులు, స్మృతులు, పురాణములు చెప్పుచున్నవి. (చతురశ్రము.)

౧౦౨. శ్యామ్బవ్యై నమః.

తా శంభునిభార్య శాంభవి. శాంభవీముద్ర అనియుం శావచ్చును. తురీయావస్థయందు ఈముద్ర వినియోగము. ముద్రాలక్షణము:—దృష్టి జెప్పపాటులేక, బాహ్యమును చూచినట్లు అంతరంగమందు భ్రూమధ్యనున్న చిత్కలయందు లక్ష్యము కలది 'శాంభవీముద్ర'ని భావము.(త్ర్యశ్రము.)

౧౦౩. శారదారాధ్యాయై నమః.

తా. శ్రీదేవి సరస్వతీదేవిచేత పూజింపఁబడుచున్నది. వశిన్యాది వాగ్దేవతలచేతను, పండితులచేతను పూజింపఁబడుచున్నందున ఈ నామము కలది. (పంచాశ్రము.)

౧౦౪. శర్వాణ్యై నమః.

తా. పరమేశ్వరుని యెనిమిది స్వరూపములలోను శర్వనామము గల ఈశ్వరుఁడు జలరూపముగా ప్రత్యక్షముగా నున్నాఁడు. తద్భార్య శర్వాణీ రూపముగా శ్రీదేవి ఉన్నందున ఈ నామము సిద్ధించినది. (త్ర్యశ్రము.)

౧౦౫. శర్మదాయిన్యై నమః.

తా. శర్మశబ్దము సుఖమందును, బ్రాహ్మణులయందును వర్తించు చున్నందున భక్తులకు సుఖమును ఇచ్చునది యనియు, బ్రాహ్మణుఁ డనఁగా బ్రహ్మను పొందఁగోరుచున్నవాఁడు, లేక బ్రహ్మస్వరూపుఁడు గాన బ్రహ్మ పదవిని సాధకుల కిచ్చునది యనియుం భావము. (పంచాశ్రము.)

౧౦౬. శాంకర్యై నమః.

తా. భక్తులకు సుఖము గలుగఁజేయువాఁడు గనుక, శంకరుఁడు అని. తద్భార్య శాంకరి అని భావము. (త్ర్యశ్రము.)

౧౨౭. శ్రీకర్యై నమః.

తా. భక్తులకు ఆష్టైశ్వర్యములను ఇచ్చునది యని భావము. (త్ర్యక్షరము.)

౧౨౮. సాధ్వ్యై నమః.

తా. లలితాంబ పాతివ్రత్యము ఇతర స్త్రీలకు పొంద శక్యము కాదని కాలత్రయములయందును, ప్రతిసృష్టియందును, ప్రతికల్పమందును శంకరార్ధశరీరముగా నున్నది. (ద్వ్యక్షరము.)

౧౨౯. శరచ్చంద్రనిభాననాయై నమః.

తా. శ్రీదేవిముఖము శరత్కాలచంద్రునివలె నున్నది. (అష్టాక్షరము.)

౧౩౦. శాతోదర్యై నమః.

తా. శ్రీదేవి సన్నని నడుము కలదని గాని, ఆసేగ గువాలుగ్గల హీమపంతుని కుమార్తెయని గాని, సకలజనహృదయములందును చిదగ్నిరూపముగా ఉన్నదని గాని శాతోదరి అను నామము కలిగినది. (చతురక్షరము.)

౧౩౧. శాన్తిమత్యై నమః.

తా. శ్రీదేవి శాంతమైన మనస్సు కలదని భక్తులయందు ఔద్ధత్యము, లీక్ష్ణత్వము లేని దని భావము. శాంతిని పొందిన మనస్సుకల దనఁగా తురీయావస్థయందు మనోవృత్తులు లయమై బుద్ధిమాత్రము నిశ్చయించును గాన ప్రజ్ఞానఘనమాత్రము శరీరముగా కల దని రహస్యార్థము. (చతురక్షరము.)

౧౩౨. నిరాధారాయై నమః.

తా. పరాశక్తి ఏ విధమైన ఆధారముగాని లేనిదయి, సకలప్రపంచమునకును తానే ఆధారముగా ఉన్నది. దీపమునకు వత్తి, తైలము ఆధారములు. అగ్నికి ఇంధనములు ఆధారములు. జీవునకు శరీరము ఆధారము. ఇటుల ఆధారములేని వస్తువులేదు. అట్లే సకలప్రపంచమునకు పరాశక్తియే ఆధారము. పరాశక్తి 'మఱొకవస్తువు ఆధారముగా లేనందున ఆధారాపేక్ష లేనిది సంవిద్రూపిణి. (చతురక్షరము.)

ఆని జ్ఞానమునకే సంజ్ఞని నామాంశరము. ఆదియే సాక్షి. దానియందు మనోలయము మోక్ష మనఁబడుచున్నది (చతురక్షరము.)

౧౩౩. నిరంజనాయై నమః.

తా. అంజన మనఁగా కాలిమ, ఆవరణము. ఆది లేనిది గనుక నిరంజన ఆని. కాలిమ ఆనఁగా మలత్రయము. స్థూలశరీరాభిమానము. అణవ మలము సూక్ష్మమాయికమలము, కార్మికమలము. తదుపరి తురీయకూటము జ్యోత్స్నాలోకము. మలత్రయరహితము. అచట చంద్రమండలమందు చిత్కలారూపముగా శ్రీదేవి యున్నందున నిరంజన ఆని ప్రసిద్ధి కలిగినది. ఆత్యంతము సంతోషము కలదనియు చెప్పవచ్చును. ఆనందస్వరూపిణి కావున నిట్టి యర్థము గలిగియున్నది. (చతురక్షరము.)

౧౩౪. నిర్లేపాయై నమః.

తా. లేప మనఁగా కర్మసంబంధము. ఆది లేనిది గాన నిర్లేప ఆని వాడుక. (త్ర్యక్షరము.)

౧౩౫. నిర్మలాయై నమః.

తా. అణవాదిమలత్రయము అవిద్యారూపము. సూర్యసన్నిధియందు అంధకారము లేనటుల అవిద్యాసంబంధము లేనిది గాన నిర్మల ఆని నామము కలిగినది. (త్ర్యక్షరము.)

౧౩౬. నిత్యాయై నమః.

తా. సృష్ట్యాదిని, అంతమందును, మధ్యను ఉన్నది. నాశరహిత గనుక నిత్య ఆని నామము కలిగినది. (ద్వ్యక్షరము.)

౧౩౭. నిరాకారాయై నమః.

తా. ఆకారములేని దని. కరచరణాదిరూపము గుణత్రయములవలన కలుగుచున్నది. పరాశక్తి గుణములకు పూర్వపది గాన ఆకారములేని దనియు, భావనకు లేజోమయ యనియుం భావము (చతురక్షరము.)

౧౩౮. నిరాకులాయై నమః.

తా. చిత్తచాంచల్యము లేనిది. (చతురక్షరము.)

౧౩౯. నిర్గుణాయై నమః.

తా. ఎట్టి గుణములు లేని దని శ్రుతులు కూడ చెప్పుచున్నవి. (త్ర్యక్షరము.)

౧౪౦. నిష్కలాయై నమః.

తా. నిష్కల యనఁగా కళారహిత. కల అనఁగా అంశము. బిందు రూపమైన పూర్ణమునుండి అంశలు కలుగుచున్నవి గాన నిష్కల అనినందున పూర్ణత్వము ద్యోతక మగుచున్నది. (త్ర్యక్షరము.)

౧౪౧. శాన్తాయై నమః.

తా. శాంతమైన స్వభావము కల దని లేక శవర్ణమునకు ముందుగా నున్న అమృతబీజస్వరూప మని. నిస్తరంగమైన అమృతసర స్సని ఫలి తార్థము. (ద్వ్యక్షరము.)

౧౪౨. నిష్కామాయై నమః.

తా. నశించిపోయిన ఇచ్ఛ కలది. "సంపూర్ణకామస్య కిమిచ్ఛే! ది. శ్రు. పూర్ణమదః పూర్ణమిద మితి శ్రుతేః. నిష్క మయతీతి వా" నామము. (త్ర్యక్షరము.)

౧౪౩. నిరుపప్లవాయై నమః.

తా. ఏ విధమైన నాశముగాని ఉపద్రవముగాని లేని దని. ఇరువది నాలుగు తత్త్వములకును, వృద్ధిక్షయములు, న్యూనాధికములు కలవు. ఇరువది అయిదవ కళ ఆత్మస్వరూపము. దానికి నాశము లేదు. (పంచాక్షరము.)

౧౪౪. నిత్యముక్తాయై నమః.

తా. శ్రీదేవిభక్తులు నిత్యముక్త లని; అట్టి భక్తులు గల దని భావము. (చతురక్షరము.)

౧౪౫. నిర్వికారాయై నమః.

తా. శ్రీదేవి పరమాత్మస్వరూపము గాన ఏ విధమైన మార్పులు లేనిది. అవ్యక్తమహదాదులు మార్పు గలవి. వానికి పశ్చాద్రూపముగా నున్న దని భావము. (చతురశ్రరము.)

౧౪౬. నిష్ప్రపంచాయై నమః.

తా. పృథివ్యాదిపంచభూతసంబంధము లేనిది. వానికి ఆశ్రయముగా నున్నది. ఆకాశములమునుండి దిగువ నున్న కూటత్రయము పంచభూత మయము. ఆ పైని తురీయకూటము. అచట నున్న చిత్కళల ప్రపంచసంబంధము లేనిది, కాంత మైనది; మంగళస్వరూపము. రెండవ వస్తువు లేనిది తురీయమని మాండూక్యకారిక. (చతురశ్రరము.)

౧౪౭. నిరాశ్రయాయై నమః.

తా. సకలమునకు బ్రహ్మము ఆశ్రయముగా నున్నందున, బ్రహ్మమునకు మఱియొక వస్తువు ఆశ్రయాపేక్ష లేదని భావము. బ్రహ్మకు శరీర మాశ్రయముగా ఉన్న దను చార్వాకమతము నిషేధింపఁబడినది. (చతురశ్రరము.)

౧౪౮. నిత్యశుద్ధాయై నమః.

తా. ప్రపంచోత్పత్తికి పూర్వమందును, పరమందును, స్థితిలోను మాలిన్యరహితమైనది. అణవాదిమలత్రయసంబంధము లేని దని సామీయగు పురుషుఁడు పాదరసమువలె దేనిని అంటనివాఁ దని శ్రుతి. 'శ్రు. అస్య ర్ఘృళ్ళ మహాఁ శుచిః' (చతురశ్రరము.)

౧౪౯. నిత్యబుద్ధాయై నమః.

తా. ౧. సుషుప్తి స్వప్న జాగ్రత్తురీయములందు సమముగా ప్రకాశించుచున్న "చిద్రూపిణి" యని భావము. 'శ్రు. న హి విజ్ఞాతు ర్విజ్ఞాతే ర్విపరిలోపో విద్యత' ఇతి.

౨. షడ్దర్శనపూజయందు జైనదర్శనోపాస్యముగా దేవి పూజావిధా

పము నిరూపితమయి యుండుటచేత తదుపాస్య యగు "కాకారాదేవీస్వరూపిణీ" యనియం చెప్పవచ్చును. (చతురశ్రరమం.)

౧౫౦. నిరవద్యాయై నమః.

కా. ఈన భక్తులయొక్క అవిద్యారూపమైన పాపమును పోగొట్టి రక్షించునదియం, నరకబాధలను తొలగించునదియం, అట్టి జ్ఞానమును కలుగఁ జేయునదియం నని భావము. శ్రు. "నిరవద్యం నిరంజన" మిది శ్రుతేః. "అవద్యా న్నరకా నిర్గతా యత్ప్రసాదా దితి వా." (చతురశ్రరమం.)

౧౫౧. నిరన్తరాయై నమః.

కా. పృథివ్యాద్యాకాశాంతపంచభూతములును, త్రిపుటియం స్పష్టమైన భేదధర్మములు కలవి. అటుల బ్రహ్మాయం ఒక పదార్థముగా భేదబుద్ధితో భావింపఁగూడ దనియం. సర్వపరిపూర్ణ మనియం భావము. (చతురశ్రరమం.)

౧౫౨. నిష్కారణాయై నమః.

కా. సకలప్రపంచమునకును కారణముగా నున్న బ్రహ్మమునకు కారణాన్తరము లేదు. కారణకార్యభావరహితము నిత్య మని భావము. బ్రహ్మమును పుట్టించువాఁడును, ఆతనికి ప్రభువును లేఁ డని శ్రుతి. "న చాస్య కశ్చి జ్జనితా న చాధిపః" ఇతి శ్రుతేః. (చతురశ్రరమం.)

౧౫౩. నిష్కళంకాయై నమః.

కా. కళంకరహితమైన దనియం, ప్రకాశమానమైన దనియం భావము. (చతురశ్రరమం.)

౧౫౪. నిరుపాధయే నమః.

కా. స్ఫటికమందున్న లోహితత్వమునకు మంకెనపుష్పము ఉపాధిగా నున్నది. అటుల బ్రహ్మస్వరూపిణి యగు శ్రీదేవికి వస్త్వంతరాపేక్ష లేదనియం, ఆమె స్వప్రకాశస్వరూపిణి యనియం భావము. (చతురశ్రరమం.)

౧౫౫. నిరీశ్వరాయై నమః.

శా. సకలమునకుఁ దానే ప్రభ్వి గాన, తనకు ప్రభువులేనిది. (చతురశ్రము.)

౧౫౬. నీరాగాయై నమః.

శా. అభిలాషలేనిది. పూర్ణత్వమును పొందిన సకలవాంఛలు కలది. (త్ర్యశ్రము.)

౧౫౭. రాగమథనాయై నమః.

శా. పరదేవత తన భక్తులకు వైరాగ్యస్వరూపజ్ఞానమును కలుగఁజేసి గ్రామ్యభోగాభిలాషను పోఁగొట్టునది. (పంచాశ్రము.)

౧౫౮. నిర్మదాయై నమః.

శా. మదరహితమైన దనియం, సర్వదా జాగరూకత గల దనియుం భావము. (త్ర్యశ్రము.)

౧౫౯. మదనాశిన్యై నమః.

శా. భక్తులయొక్క దుర్మదమును, మత్తతను పోఁగొట్టునది. (పంచాశ్రము.)

౧౬౦. నిశ్చింతాయై నమః.

శా. చింత ఆనఁగా మనస్సునకు విచారమును, దుఃఖమును కలుగఁ జేయం స్మరణము. అట్టి విచారము లేనిది. (త్ర్యశ్రము.)

౧౬౧. నిరహంకారాయై నమః.

శా. అహంకారము సాత్వికాదిభేదములలో త్రివిధముగా నున్నది. స్థూలశరీరమందు నేనను అహంకారము తామసము. సూక్ష్మశరీరాభిమానము రాజసము. కారణ శరీరాభిమానము సాత్వికము. ఈ త్రివిధాహంకారము లను బద్ధకారణములే. అట్టి యహంకారత్రయము లేనిది. తన నిజరూపము చిత్కల అని తెలియుటయే మోక్షము. (పంచాశ్రము.)

౧౬౨. నిర్మోహాయై నమః.

తా. స్వస్వరూపవిస్మృతి, అసత్యములైన పంచేంద్రియ స్థూలాది దేహాదికములందు సత్యత్వజ్ఞానము - ఇది మోహ మనఁబడును. ఇట్టి మోహము లేనిది. (త్ర్యక్షరము.)

౧౬౩. మోహనాశిన్యై నమః.

తా. మోహ మనఁగా ద్వైతకల్పన. వికల్పజ్ఞానమును భక్తులకు గలుగఁజేయునది గాన మోహనాశిని. శ్రు. 'ఏక మేవాద్వితీయం బ్రహ్మ' వికల్పజ్ఞానము కలవారికి శోకమోహాదులు లేవని శ్రుతి. (పంచాక్షరము.)

౧౬౪. నిర్మమాయై నమః.

తా. దేహదేవప్రపంచాదులందు సత్యత్వబుద్ధియే మమకారము. అఖండాకారబ్రహ్మజ్ఞానముచేత ద్వైతజ్ఞానరాహిత్యము నిర్మమత్వము. ఆట్టి నిర్మమత్వము గల దని భావము. (త్ర్యక్షరము.)

౧౬౫. మమతాహన్త్ర్యై నమః.

తా. భక్తులయొక్క మమకారమును పోఁగొట్టునది. దేవ శరీరాదులం దహంభావమే మమత. ఆ మమత్వము, అద్వైతకల్పత్తియు, నిజమయిన స్వస్వరూపపరిజ్ఞానము లేనిది పోదు గనుక ఆట్టి జ్ఞానమును కలుగఁజేయునది. (పంచాక్షరము.)

౧౬౬. నిష్పాపాయై నమః.

తా. పాప మనఁగా అజ్ఞానము; అవిద్య. ఆట్టిది లేనిది 'నిష్పాప' యని చెప్పఁబడును. వస్తువిమర్శవలన సత్యము తెలియును. అందువలన 'విమర్శరూపిణి' అని భావము. (త్ర్యక్షరము.)

౧౬౭. పాపనాశిన్యై నమః

తా. శ్రీదేవి స్వయం త్రోపాసనపూజాస్మరణాదు లాచరిం భక్తుల పాప మూలను నశింపచేయును. పాద్మే పుష్కరఖండే:—"మేరుపర్వతమా త్రోఒకి

రాశిః పాపస్య కర్మణః, శాక్తాయసీం సమాసాద్య సర్వతి ఋణమాత్రతః." దేవీభాగవతే:—"ఛిత్వా ఛిత్వా చ భూతాని హత్వా సర్వ మిదం జగత్, ప్రణమ్య శిరసా దేవీం న స పాపై ర్విలిప్యతే" ఇతి. బ్రహ్మాండపురాణేఽపి:- "పర్ణాశ్రమవిహీనానాం పాపిష్ఠానాం నృణామపి, యద్రూపధ్యాన మాత్రేణ దుష్కృతం సుకృతాయతే" ఇత్యాది బహువచనాని సన్తి. (పంచాశ్చరము.)

౧౬౮. నిష్క్రోధాయై నమః.

శా. ఒకరియందు ద్వేషము గాని, ఒకరియందు ప్రియము గాని లేనిది. 'న మే ద్వేష్యోఽస్తి న ప్రియః' అని భగవద్గీత. (త్ర్యక్షరము.)

౧౬౯. క్రోధశమన్యై నమః.

శా. భక్తులకు బంధకారణమును, అరిషడ్వర్గాంతర్గతమును అగు క్రోధ మును నశింపఁజేయునది గాన నీ నామము కలిగినది. (పంచాశ్చరము.)

౧౭౦. నిర్లోభాయై నమః.

శా. గొప్ప ఔదార్యము కలదైనందున లోభగుణము లేనిది. స్వభక్తులకు తన సర్వస్వమును, తన భర్తను, తన స్వరూపమును గూడ ఇచ్చు చున్నది గాన లోభత్వమే లేనిది. (త్ర్యక్షరము.)

౧౭౧. లోభనాశిన్యై నమః.

శా. స్వభక్తులయం దున్న సకలగుణములను సంహరించుచుట్టి లోభ గుణమును నశింపఁజేయునది. (పంచాశ్చరము.)

౧౭౨. నిస్సంశయాయై నమః

శా. పోయిన సంశయము గల దని. చిత్కలను విచారింపఁగా దేహేంద్రియాదులు మిథ్య లగుచున్నవి. స్వాత్మసాక్షాత్కార మైనపుడు నిస్సంశయముగా నున్నది. (చతుర్థశ్చరము.)

౧౭౩. సంశయఘ్న్యై నమః.

తా. భక్తులయొక్క సర్వసంశయములను పోగొట్టునది. శ్రు. "భిద్యంతే సర్వసంశయాః." (చతురశీరము.)

౧౭౪. నిర్భవాయై నమః.

తా. జననము లేనిది. బ్రహ్మస్వరూపిణి గావున ఆశాది. శ్రు. "ఆశాదిమ క్షురం బ్రహ్మే"తి శ్రుతేః. (త్ర్యశీరము.)

౧౭౫. భవనాశిన్యై నమః.

తా. శ్రీదేవి స్వభక్తులయొక్క బంధకారణమైన సంసారరూపమయిన యజ్ఞానమును - పునర్జన్మబీజమును నశింపఁజేయుచున్నది. (పంచాశీరము.)

౧౭౬. నిర్వికల్పాయై నమః

తా. శూన్య మనే శబ్దజన్యజ్ఞానము అస్తి అను శబ్దమువలన పోయి నది గాన వికల్పరహిత యనియు, తురీయావస్థయందు వృత్తి శూన్యమగు చున్నందున వికల్పరహిత యనియు, తనకంటె వేఱగు వస్తువు లేనందునను, సక లము తానే అయినందుననను వికల్పరహిత యనియు భావము. (చతురశీరము.)

౧౭౭. నిరాబాధాయై నమః.

తా. సత్యమైన చిత్కలయం దజ్ఞానముచేత జగజ్జీవాదులు కల్పితము లుగా నున్నవి. నిజమైన జ్ఞానము కలిగినపుడు ఆ జగదాదులకు బాధ కలుగ చున్నది. కాని ఆకియందున్న చిత్కలకు బాధలేదు కాన 'నిరాబాధా' అని చెప్పఁబడుచున్నది. (చతురశీరము.)

౧౭౮. నిర్భేదాయై నమః.

తా. పరాశక్తి పరమశివునితోఁ గొంచెమైనను భేదములేనిది. ప్రపంచమందుఁ గల భేదజ్ఞానము ప్రకృతిసంబంధము గాన పరాశక్తి అభేద స్వరూపము. పర్యాంకర్యామిత్వము, సర్వపూర్ణత్వము గలది. తన భక్తులను భేదజ్ఞానరహితులనుగా చేసి మహావాక్యార్థబోధకు కలుగఁజేసి బ్రహ్మపరోక్ష జ్ఞానము కలవారినిగా చేయునది యని భావము. (త్ర్యశీరము.)

౧౭౯. భేదనాశినైన్యై నమః.

శా. తన భక్తులకు శరీరజీవాదులు నేసను భేదజ్ఞానమును నశింపఁజేసి బ్రహ్మాత్మలకు అభేద మనే జ్ఞానమును కలుగఁజేయుంనది. (పంచాహ్నిరము.)

౧౮౦. నిర్నాశాయై నమః.

.శా. శ్రీదేవి నాశరహిత యైనదని. జననమరణరహిత యని భావము. "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" యని శ్రుతి. (త్ర్యహ్నిరము.)

౧౮౧. మృత్యుమథనైన్యై నమః.

శా. తమ భక్తులకు మృత్యు వను మరణధర్మమును నశింపఁజేసి, అమృతత్వమును - మోక్షమును ఇచ్చునది యనియు, శ్రీవిద్యోపాసకులను రుద్రస్వరూపులనుగాఁ జేయుంనది యనియు భావము. (పంచాహ్నిరము.)

౧౮౨. నిష్క్రియాయై నమః.

శా. విహితనిషిద్ధక్రియలు లేనిది. త్రిపుటీభేదమును నశింపఁజేసి తానే త్రిపుటిగా నుండి భక్తులకు తురీయజ్ఞానమును కలుగఁజేయుంనది యని భావము. (త్ర్యహ్నిరము.)

౧౮౩. నిష్పరిగ్రహాయై నమః.

శా. సర్వకామపరిపూర్తి గలది కనుక ప్రతిగ్రహము త్యాగము అనే ధర్మములు లేని దనియు, భక్తులనుహూడ అట్టివారినిగానే చేయుంనది యనియు భావము. (పంచాహ్నిరము.)

౧౮౪. నిస్తులాయై నమః.

శా. తనతో సమానమయినట్టి గాని, అధికమయినట్టి గాని, చేయిన వస్తువు లేనిది. (త్ర్యహ్నిరము.)

౧౮౫. నీలచికురాయై నమః.

శా. నల్లని కుంతలములు గలది (సౌందర్యలక్షణము.) (పంచాహ్నిరము.)

౧౮౬. నిరపాయాయై నమః.

తా. నాశరహితమైన నిత్యవస్తువు. శ్రు. "సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మేతి". (చతురశ్రము.)

౧౮౭. నిరత్యయాయై నమః.

తా. న్యూనాధికధర్మరహిత యనియు, భావాభావధర్మరహిత యనియు భావము. (చతురశ్రము.)

౧౮౮. దుర్లభాయై నమః.

తా. యోగులకు కూడ పొంద శక్యము కానిది. భాగ్యహీనులకు లభ్యముకానిది. (త్ర్యశ్రము.)

౧౮౯. దుర్గమాయై నమః.

తా. భాగ్యహీనులకు పొంద శక్యము కానిది. (త్ర్యశ్రము.)

౧౯౦. దుర్గాయై నమః.

తా. ౧. దుర్గుఁ (దనే రాక్షసుఁ)డు ఇన్ద్రాదిదేవతలను బాధింపఁగా వారు పరాశక్తిని ప్రార్థింపఁగా ప్రత్యక్షమై ఆ రాక్షసుని వధించి దేవతలను శత్రుబాధనుండి రక్షించినది గాన దుర్గానామము శ్రీలలితాంబికకు సిద్ధమైనది. (ద్వ్యశ్రము.)

౨. కాశీక్షేత్రమునందు సుబాహు వను రాజునకు వరము లొసంగి ఆతనిచేత సంప్రార్థితయై ఆచ్చట "దుర్గా" దేవి యను పేరుతో నివసించు నటుల అనుగ్రహ మొసంగిన శ్రీలలితాంబికయొక్క అవతారనామము.

3. నవవర్ష యగు (తొమ్మిదిసంవత్సరముల వయస్సు కలిగి) పెండ్లికాని బాలికకు (కన్యకు) దుర్గ యని పారిభాషికనామము. తత్స్వరూపిణి యని భావము.

౧౯౧. దుఃఖహాన్యై నమః.

శా. సంసారదుఃఖములను భక్తులకుఁ బోఁగొట్టునది. ఆధ్యాత్మికములు వ్యాధిమొదలగునవి. ఆధిభౌతికములు మృగాద్యుపద్రవములు. ఆధిదైవికములు ఆశనిపాతాదులు. ఇట్టి శాపత్రయములను భక్తులకు వారింపఁజేయునది. (చతురశ్రము.)

౧౯౨. సుఖప్రదాయై నమః.

శా. తన భక్తులకు ఐహికసుఖములను, ఆంతమందు కైవల్యమును ఇచ్చునది. (చతురశ్రము.)

౧౯౩. దుష్టదూరాయై నమః.

శా. అపవాదములు చేయు దుర్జనులకు దూరముగా నున్నది. వారికి పొంద శక్యముకానిది. (చతురశ్రము.)

౧౯౪. దురాచారశమన్యై నమః.

శా. తన భక్తులయొక్కఆచ్ఛాసకృతశాస్త్రవిరుద్ధమైన దురాచారదోషములను పూజాజప స్మరణాదులచేత పోఁగొట్టుచున్నది. (సప్తాశ్రము.)

౧౯౫. దోషవర్జితాయై నమః.

శా. రాగద్వేషాదిదోషములు లేనిది. (పంచాశ్రము.)

౧౯౬ సర్వజ్ఞాయై నమః.

శా. భూతభవిష్యద్వర్తమానజ్ఞానము కలది. (త్ర్యశ్రము.)

౧౯౭. సాన్ద్రికరుణాయై నమః.

శా. భక్తులయందు విస్తారమైన కరుణ కలది. (పంచాశ్రము.)

౧౯౮. సమానాధికవర్జితాయై నమః.

శా. పరదేవతలో సమానులు గాని అధికులు గాని దేవతాన్తరము మఱియెవరును లేని దని భావము. (అష్టాశ్రము.)

౯౯౯. సర్వశక్తిమయ్యై నమః.

తా. శ్రీచక్రమందుఁగల అణిమాది భగమాలినిపర్యంతమయిన శక్తి సముదాయము, బాలాశ్యామలాదిశక్తులు, సకలమంత్రములందున్న శక్తిబీజములు-ఇవి యన్నియుం శ్రీదేవిస్వరూపములే యని భావము. (సదర్థరము.)

౧౦౦. సర్వమఙ్గళాయై నమః.

తా. శ్రీదేవియందు సకలమంగళములు ఉన్నందున సర్వమంగళ అనియుఁ, సకలశుభములు శ్రీదేవి స్వరూపము లనియుం భావము. (పంచాశ్చరము.)

ఇతి శ్రీమత్పరవాక్యప్రమాణపారావారపారీణధురీణ సర్వతన్త్ర స్వతన్త్ర శ్రీవిద్యాగదేశికప్రపమయాచారజీర్ణోద్ధారక ప్రజ్ఞానన్దనాథ గురుచరణారవిన్దపరాగమణి పరమానన్దనాథ కరకమలసంజాతాస్తేవాసులును, కాశికసగోత్రోద్భవ భాగీరథీరాయశాస్త్రులవారి ద్వితీయపుత్రులును జ్ఞానానన్దనాథదీక్షానామధేయులును అగు బ్రహ్మశ్రీ సింహాంధ్ర - రామమూర్తిశాస్త్రులవారిచేత వ్రాయఁబడిన బ్రహ్మాండపురాణాన్తర్గత హయగ్రీవాగస్త్యసంవాదరూప శ్రీలలితా దివ్యనామసహస్ర స్తోత్రమందు ద్వితీయశతకమునకు పరిమళ మను సంజ్ఞగల ప్రతినామతాత్పర్యము సమాప్తము.

శ్రీ ర స్తు

శ్రీలలితాసహస్రనామావళి

తృతీయశతకము

౨౦౧. సద్గతిప్రదాయై నమః.

శా. శ్రీదేవి తనయొక్క పూజా జప స్మరణాదికృత్యముల నొనర్చు భక్తజనులకు ఇహమందు సర్వసుఖములను, పరమందు స్వర్గాది మోక్షాంతము లగు సద్గతులను, శేష బ్రహ్మము నెఱుంగునట్టి జ్ఞానమును ఇచ్చునది యని భావము. (పంచాక్షరము.)

౨౦౨. సర్వేశ్వర్యై నమః.

శా. సామరూపాత్మకమైన సకలప్రపంచమునకును ప్రభ్వి యని భావము. (చతురక్షరము.)

౨౦౩. సర్వమయ్యై నమః.

శా. శివాది కీటాంతమైన ప్రపంచము మదధ్వలతో నిండి యున్నది. ఆ పరమేశ్వరుని విరాడ్రూపము. కాన శివశక్తులకు భేదము లేనందుచను, మదధ్వల ఉత్పత్తి సర్వకారణమైన పరాబిందువువలన క్రమముగా వికసించి నదిగాన సకలము పరాస్వరూప మనియు సువర్ణముచే నిర్మితమైన వస్తుసమూహ మంతయు స్వర్ణమయ మయినటులను, మృత్తికచే నిర్మితమయిన దంతయు మృణ్మయ మయినటుల పరాశక్తిచేత నిర్మితమయిన దంతయు పరాశక్తి మయమే యని భావము. (చతురక్షరము.)

౨౦౪. సర్వమంత్రస్వరూపిణ్యై నమః.

శా. పట్టకోటిమహామంత్రములును శ్రీదేవియొక్క స్వరూపములు.

మంత్రములు పంచాశద్వర్ణమయములు. వర్ణములు వైఖరీరూపములు. వైఖరి పరాబిందువులన క్రమముగా కలిగినది కాన సకలమంత్రములు పరాశక్తి స్వరూపము లని భావము. (అష్టాక్షరము.)

౩౦౫. సర్వయంత్రాత్మికాయై నమః.

కా. లోకమందు దేవత లెందఱో అన్నిమంత్రములును, అన్నియన్త్రములును గలవు. సకలమంత్రములు, దేవతలు శ్రీదేవీస్వరూపము లేటులనో, అట్లే సకలయన్త్రములును శక్తిమయములుగా ఉన్నవి. సకలయంత్రములందును ప్రాణశక్తి ఆత్మగా ఉన్నందున ఈ నామము సార్థకముగా ఉన్నదని భావము. (షడక్షరము.)

౩౦౬. సర్వతంత్రరూపాయై నమః.

కా. వామకేశ్వరాది సకలతన్త్రములును దేవీప్రతిపాదకములే గాన 'సర్వతన్త్రరూపా' అని నామము. కేవల వామాచారయుక్తములైన చతుష్షష్టి తంత్రములును, బ్రాహ్మణోచితమైన స్వతంత్రతన్త్రములును అని సర్వశబ్దసార్థక్యము. శ్రుతి. "బహుధాఽప్యాగమైర్ భిన్నాః పన్థాన స్సిద్ధిహేతవః, త్వయ్యేవ నిపతం త్యేతే ప్రాకశ్చిస్సర్ధ్వా ఇవే"తి. (షడక్షరము.)

౩౦౭. మనోన్మన్యై నమః.

కా. భ్రూమధ్యమునుండి ఎనిమిదవ చక్రము బ్రహ్మరంధ్రమునకు క్రిందుగా మనోన్మనీస్థానము. అది మనోలయస్థానము. అచట ఆహోరాత్ర భేదము లేదు. అది నిర్వికల్పమని, శివశక్తిమేళనరూపమని, రుద్రవక్త్ర మని చెప్పబడుచున్నది. (శ్రుతి "మనోన్మన్యాయ నమ"ఇతి. "నిరస్తవిషయా సఙ్గం కృత్వా చిత్తముద్ధం మనో మయి, యదా యాత్యున్మనీభావం తదా తత్పరమం పదమ్" మితి. "ధ్యానధ్యాతృధ్యేయభేదాభావో యథా సత్యతి నిర్భేద, తథోన్మనత్వం భవతి బ్రహ్మామృతనిషేవణాత్" ఇతి.)

౩౦౪. మాహేశ్వర్యై నమః.

శా. త్రిమూర్తులు సగుణులు. మహేశ్వరుఁడుమాత్రము నిర్గుణుఁడు. ఈ త్రిమూర్తులకు కారణస్వరూపుఁడు, నిర్గుణుఁడు నగు మహేశ్వరుని భార్య మాహేశ్వరియుం నిర్గుణస్వరూపిణియే గాన తురీయమిథున మని భావము. (చతురక్షరము.)

౩౦౫. మహాదేవ్యై నమః.

శా. ౧. సకలదేవతలకంటె అధికుఁడగు పరమేశ్వరుఁడు మహాదేవ నామము కలవాఁడు. ఆతనిభార్య స్వశక్తిరూపిణియే గాన మహాదేవి అని నామసిద్ధి కలిగినది. (చతురక్షరము.)

ఉ. గండకీనదియందుఁగల చక్రతీర్థము నధిష్ఠించియున్న పీఠదేవికి 'మహాదేవి' యని పేరు ప్రసిద్ధము. తత్స్వరూపిణి యని భావము.

౩౧౦. మహాలక్ష్మ్యై నమః.

శా. ౧. సాంబమూర్తి వామోరుప్రదేశం దున్న పరదేవతయొక్క లేజస్సమూహము శక్తిరూపముగా నావిర్భవించినది. ఆ పరమేశ్వరియే మహాలక్ష్మి అని భావము.

ఉ. కరవీరక్షేత్రాధిష్ఠానదేవత 'మహాలక్ష్మి. తత్స్వరూపిణి యని భావము. (చతురక్షరము.)

౩౧౧. మృడప్రియాయై నమః.

శా. సకలజనులకు సుఖమును కలుగఁజేయుం సత్త్వగుణాశ్రయుఁడైన ఈశ్వరుఁడు మృడనామము గలవాఁడు. ఆతనిభార్య కనుక 'మృడప్రియ' అని భావము. (చతురక్షరము.)

౩౧౨. మహారూపాయై నమః.

శా. ౧. మూర్తిత్రయము, సర్వకారణము గల శివరూపము గల పరాశక్తి మహారూప బ్రహ్మస్వరూపిణి అని భావము.

ఈ. ప్రధాన, పురుష, వ్యక్త, కాలము లను రూపచతుష్టయముకంటె ఉత్కృష్టమయిన రూపముగలది కావున 'మహారూప' యని చెప్పఁబడు చున్నది. (చతురర్థరము.)

213. మహాపూజ్యాయై నమః.

తా. సర్వజనపూజ్యులైన బ్రహ్మాదులచేత పూజింపఁబడుచున్నది గాన మహాపూజ్య అని ప్రసిద్ధి. (చతురర్థరము.)

214. మహాపాతకనాశిన్యై నమః.

తా. గొప్పవైన బ్రహ్మహత్యాదిమహాపాపములు తొడ పరాశక్తి నామస్మరణమువలన నశించుచున్నవి గాన మహాపాతకనాశిని అని నామము కలిగినది. "బహునాఽత్ర కిముక్తేన శ్లోకార్ధేన వదామ్యహమ్, బ్రహ్మహత్యాశతం వాఽపి శివాభూతా వినశ్యతి" దిని. (అష్టార్థరము.)

215. మహామాయాయై నమః.

తా. బ్రహ్మాదులకుఁగూడ మోహమును గలుగఁజేయునది గాన మహామాయ అని పేరు గలిగినది. (చతురర్థరము.)

216. మహాసత్త్వాయై నమః.

తా. విశేషమైన బలము గల దని భావము. (చతురర్థరము.)

217. మహాశక్త్యై నమః.

తా. గొప్ప సామర్థ్యము కల దని భావము. (చతురర్థరము.)

218. మహారత్యై నమః.

తా. జ్ఞానులకు విషయవాంఛలకంటె మిక్కిలి శ్రీరతి పరదేవత యందు గలదు గాన మహారతి అని నామము కలిగినది. (చతురర్థరము.)

219. మహాభోగాయై నమః.

తా. నిరతిశయ సుఖము గాని, మితిములేని ధనము గాని కల దని భావము. (చతురర్థరము.)

౨౨౧. మహైశ్వర్యాయై నమః.

శా. అధికమైన ప్రభుత్వమును, అత్యంతమైన విశ్వర్యమును కల దని భావము. (చతురశ్రము.)

౨౨౧. మహావీర్యాయై నమః.

శా. గొప్ప సామర్థ్యముగాని, గొప్ప ప్రభుత్వముగాని, గొప్ప తేజస్సుగాని కలది. (చతురశ్రము.)

౨౨౨. మహాబలాయై నమః.

శా. గొప్ప చతురంగసేనలుగాని, పరాక్రమసామర్థ్యములుగాని, దేవీభక్తులైన భుసుండాదివాయసములుగాని గల దని భావము. యోగవాసిష్ఠ రామాయణమందు వసిష్ఠునితో భుసుండుఁ దను శాకము స్వవృత్తాంతమును తెల్పుచుఁ దనకు శ్రీదేవివరమువలన జీవన్ముక్తియు, దీర్ఘదర్శనము కలిగిన దని చెప్పెను. (చతురశ్రము.)

౨౨౩. మహాబుద్ధ్యై నమః.

శా. శ్రీదేవి గొప్పబుద్ధిగలది కనుక 'మహాబుద్ధి' యని చెప్పఁబడును. ఎట్టిబుద్ధిచేత బ్రహ్మజ్ఞానము కలుగుచున్నదో, అదియే మహాబుద్ధి. అదియే స్వస్వరూపజ్ఞానము. ఎవనిచేత బ్రహ్మవస్తువు చిత్కూల అని తెలియఁబడు చున్నదో, వాఁడే సకలమును తెలిసినవాఁ డగును. వాఁడే మహాబుద్ధిగలవాఁ డని భావము. (చతురశ్రము.)

౨౨౪. మహాసిద్ధ్యై నమః.

శా. అణిమాద్యష్టసిద్ధులు గలది 'మహాసిద్ధి' యని భావము. (చతు రశ్రము.)

౨౨౫. మహాయోగేశ్వరేశ్వర్యై నమః.

తా. మహాయోగేశ్వరులకు ప్రథ్వి, బ్రహ్మ విష్ణు రుద్రులు యోగేశ్వరులు. వారికి ప్రథ్వి యని భావము. (అష్టాక్షరము.)

౩౩౬. మహాతంత్రాయై నమః.

తా. లోకమందు తులార్ణవాద్యనేకతన్త్రములు అల్పఫలదములు కలవు. శ్రీవిద్యాతన్త్రము స్వతన్త్రతన్త్ర మని, మహాతంత్ర మని కాదివిద్యా తన్త్ర మని ప్రసిద్ధము. అట్టి స్వరూపము గల దని భావము. (చతురక్షరము.)

౩౩౭. మహామన్త్రాయై నమః.

తా. సప్తకోటిమహామన్త్రములును ఆత్మపరముగానే యున్నందున మహాతంత్రస్వరూపిణి అని భావము. కాలరమూలకును మన్త్రసంజ్ఞ కలదు. కాని అవి కేవలము విహిత ఫలము నిచ్చునవి. కావున మహామంత్రము లనఁ బడఁజాలవు. శ్రీవిద్యాషోడశాక్షరీమన్త్రముమాత్రము మహామన్త్ర మనఁ బడును. (చతురక్షరము.)

౩౩౮. మహాయన్త్రాయై నమః.

తా. మహాయన్త్రశబ్దము శ్రీచక్రమునందు రూఢము. శ్రీచక్రమునకు సిద్ధవజ్ర మనియుఁ, శ్రీవిద్యయను కాదివిద్యాతంత్రమునకు స్వతన్త్రతన్త్ర మనియుఁ, ఈశ్వరముఖోద్భూతమైన బిరుదులు గలవు గావ శ్రీచక్రరూప మైనది 'మహాయన్త్ర' యని భావము. (చతురక్షరము.)

౩౩౯. మహాసనాయై నమః.

తా. పృథివిమొదలు ముప్పదియాఱు తత్త్వములును ఆసనముగాఁ గలది. సకల తత్త్వములను ఆశ్రయించి యున్నది కనుక 'మహాసన' యని భావము. (చతురక్షరము.)

౩౪౦. మహాయాగక్రమారాధ్యాయై నమః.

తా. బ్రాహ్మణులు కల్పసూత్రప్రకారము భూపురాది విన్యస్తము చతుష్షష్ట్యుపచారములచేత శ్రీచక్రమును పూజించుట మహాయాగము.

ఇది మొదటిది. రెండవది ఆంతర్యాగము. ఇతర యాగములు విలంబకాల మందు ఫలము నిచ్చును కనుక బహిర్యాగములు. ఆంతర్యాగము సగుణము, నిర్గుణము, సాధారణము, నిరాధారము. ఈ భేదములను తెలిసికొని భావనోదయమత్పూజారంభము ఆంతరంగమందు చేయునది ఆంతర్యాగ మని ఉభయ మును అధికారభేదముచేత మహాయాగ మనఁబడుచున్నది. ఇట్టి విధిచేత ఆరాధింపఁదగిన దని భావము. (అష్టాక్షరము.)

ఓం మహాభైరవపూజితాయై నమః.

శా. కల్పాంతమందు పరిపూర్ణ మహాభైరవాకారమును పొంది నాఁడు. అట్టి భైరవునిచేఁ బూజింపఁబడిన దని భావము. (అష్టాక్షరము.)

ఓం మహేశ్వరమహాకల్పమహాతాండవసాక్షిణ్యై నమః.

శా. మహాప్రళయమందు మహేశ్వరుఁడు మాత్రము ఉండి, మహా నందోద్రేకముచేత మహాతాండవమును చేయుచుండఁగా కామేశ్వరీదేవి సకలభూతములను తనయం దుంచుకొని ఆ తాండవమునకు సాక్షిణిగా ఉన్నది. (షోడశాక్షరము.)

ఓం మహాకామేశమహిష్యై నమః.

శా. కామేశ్వరునితో త్రైలోక్య సామ్రాజ్య పట్టాభిషేకమును పొందిన రాజ్యలక్ష్మీస్వరూపురా లని భావము. (అష్టాక్షరము.)

ఓం మహాత్రిపురసుందర్యై నమః

శా. శ్రీచక్రమందు బిందువు నాక్రమించియున్న ప్రకృతి త్రిగుణము అవ్యక్తస్వరూపము. కోణబిందువులు మూఁడును త్రిపుటిస్వరూపములు; సత్త్వ రజ స్తమోగుణస్వభావులైన బ్రహ్మ విష్ణు రుద్ర స్వరూపములు. అట్టి శ్రీచక్రమునకు అధిపతిన్ గాన 'మహాత్రిపురసుందరీ' అను నీ నామము కలిగినది. (అష్టాక్షరము.)

ఓం చతుష్షష్ట్యుపచారాఢ్యాయై నమః.

తా. బ్రాహ్మణవర్ణోచితమైన దక్షిణాచారక్రమముగా నిర్మింపఁబడి కల్పసూత్రప్రకారము శ్రీచక్రార్చనయందు చతుష్షష్ట్యుపచారములచేతను శ్రీచక్రము పూజింపఁబడినది. శ్రీచక్రార్చావిధి వామదక్షిణాచారములకు భేదముగా నున్నందున బ్రాహ్మణుల నుద్దేశించి వసిష్ఠాదిఋషులు వేదమూర్గ సమ్మతముగాఁ గల్పసూత్రమును, పూజాఖండమును నిర్మించిరి. తదనుసారముగా చతుష్షష్ట్యుపచారములతో శ్రీదేవి ఆరాధింపఁబడినది. కపిల దత్తాత్రేయ దుర్వాస పరశురామాదులు కొన్ని వామాచారపరులు గాన బ్రాహ్మణేతర త్రైవర్ణికులకొఱకు శ్రీపరశురాములవారు పూజాఖండమును సూత్రములుగా రచించినారు. ఆ పూర్వమున త్రైవర్ణికులు ఆచరించుచు వారి స్వధర్మమై ఉన్నది. ఇతర దేవతలకు చతుష్షష్ట్యుపచారాధికారము లేదు. వీరికై అధికారము ఎవరికిని లేదు. (అష్టాక్షరము.)

31౬. చతుష్షష్టికలాపరిపూర్ణ్యై నమః.

తా. చతుష్షష్టికల లనఁగా ఆఱువదినాలుగు విద్యలు. నాలుగు వేదములు, ఆఱు అంగములు, అష్టాదశపురాణములు, షడ్దర్శనములు మున్నగునవి. భగవతి కై సకలవిద్యాస్వరూపము గల దని భావము. (అష్టాక్షరము.)

332. మహాచతుష్షష్టికోటియోగినీగణసేవితాయై నమః.

తా. శ్రీదేవి ఉపప్రాణభూతులు, సేనానాయికలు, శ్రీచక్రద్వితీయ భూపురాధిష్ఠాత్రులగు బ్రాహ్మ్యాద్యష్టమాతృకలు. వారిలో ఒక్కొకరికి ఎనమండుగురు చొప్పున సైనికులు. చతుష్షష్టి (౬౪) సంఖ్యగల శక్తిసేనలు గలవారు. సర్వసమష్టి నాలుగువేలతొంబదియాఱుకోట్లు (౪౦౯౬ కోట్లు) శక్తిసేనాసమూహముచేత సేవింపఁబడుచున్నదని భావము. (షోడశాక్షరము.)

33౮. మనువిద్యాయై నమః.

తా. శ్రీవిద్యాంతర్గతమైన పంచదశీవిద్యకు మను, చంద్ర, కుబేరాదులు పండ్రెండుగురు ఉపాసకులు. వారు ప్రత్యేకము కూటత్రయాత్మక

ముగా మంత్రోద్ధారణముచేసి శ్రీదేవిని ఉపాసించిరి గాన 'మనువిద్య' యని చెప్పఁబడినది. (చతురశ్రము.)

౩౩౯. చన్ద్రవిద్యాయై నమః.

శా. చంద్రునిచేత నిర్మింపఁబడిన పంచదశీవిద్యాస్వరూపిణి అని భావము. (చతురశ్రము.)

౩౪౦. చన్ద్రమండలమధ్యగాయై నమః.

శా. చంద్రమండల మధ్యస్థ యైన దని భావము. ఆచట ధ్యానింపఁ దగినది. (అష్టాశ్రము)

౩౪౧. చారురూపాయై నమః.

శా. సుందరమైన ఆకారము కల దని భావము. (చతురశ్రము.)

౩౪౨. చారుహాసాయై నమః.

శా. సుందరమైన మందహాసము కల దని భావము. (చతురశ్రము.)

౩౪౩. చారుచన్ద్రకళాధరాయై నమః.

శా. చంద్రకళలు పదునయిదు వృద్ధిక్షయములు గలవి. పదునాఱవది నిత్యాసంజ్ఞ కలది. ఆ కళను ధరించిన దని, శ్రీవిద్యాషోడశమంత్రస్వరూపురా లని, కామకళా ఏకాక్షరీవిద్య నిత్యకళాస్వరూపము గాన రుద్రుపిణి అని భావము. (అష్టాశ్రము.)

౩౪౪. చరాచరజగన్నాథాయై నమః.

శా. స్థావరజంగమస్వరూపమైన సకలప్రపంచమునకు ప్రభ్వి యని భావము. (అష్టాశ్రము.)

౩౪౫. చక్రరాజనికేతనాయై నమః.

శా. శ్రీచక్రమే నివాసస్థానముగాఁ గల దని భావము. (అష్టాశ్రము.)

౩౪౬. పార్వత్యై నమః.

తా. హిమవత్పర్వతుని కుమార్తె అగుటవలన పార్వతి అని నామము కలిగినది. (త్ర్యక్షరము.)

౪౪౭. పద్మనయనాయై నమః.

తా. పద్మములవంటి నేత్రములు గల దగుటచే ఈ నామము కలిగినది. (పంచాక్షరము.)

౪౪౮. పద్మరాగసమప్రభాయై నమః.

తా. పద్మరాగమణి కాంతివంటి ఎట్టని కాంతి గలదనిగాని, లేక ఎట్టదామరపూవువంటి కాంతిగల దని గాని భావము. (అష్టాక్షరము.)

౪౪౯. పంచప్రేతాసనాసీనాయై నమః.

తా. పంచబ్రహ్మలును వాహాది-వారివారి శక్తిరహితులైనపుడు ప్రేత సంజ్ఞకలవారు, కార్యసమర్థులు. కాన వారిచే గల్పింపబడిన మంచాకార మైన ఆసనమందు కూర్చున్న దని భావము. (అష్టాక్షరము.)

౪౫౦. పంచబ్రహ్మస్వరూపిణ్యై నమః.

తా. బ్రహ్మాదిసదాశివాంతమైన పంచబ్రహ్మ స్వరూపముగల దని గాని, సద్యోజాతాది పంచరుద్రులను, వారివలన కలిగిన భూతపంచకము స్వరూపముగ గల దని గాని భావము. (అష్టాక్షరము.)

౪౫౧. చిన్మయ్యై నమః.

తా. చిత్కలయే ఆకారముగా గల దని భావము. (త్ర్యక్షరము.)

౪౫౨. పరమానన్దాయై నమః.

తా. నిజానందస్వరూపిణి యని, ఆదియే తురీయావస్థగా నున్న దని, ఆనందమే బ్రహ్మాకార మని భావము. (పంచాక్షరము.)

౪౫3. విజ్ఞానఘనరూపిణ్యై నమః.

తా. సాంద్రమైన చైతన్యస్వరూపురా లని భావము. (అష్టాక్షరము.)

౪౫౪. ధ్యానధ్యాతృధ్యేయరూపాయై నమః.

శా. ధ్యాన ధాతృ ధ్యేయము లను త్రిపుటి స్వరూపముగాఁ గలది. (అష్టాక్షరము.)

౩౫౫. ధర్మాధర్మవివర్జితాయై నమః.

శా. శ్రుతిస్మృతులచే నియమింపఁబడిన ఆచారము ధర్మమనఁబడును. దానికి విరుద్ధమైనది అధర్మము. ఎంతవఱకు వర్ణాశ్రమధర్మములు గలవారై యున్నారో అంతవఱకు ధర్మాధర్మములకు లోఁబడి ఉండవలెను. ధర్మాధర్మశబ్దములు బంధమోక్షపరములు. పురుషప్రకృతి స్వరూపములు. వానితో సంబంధములేనిది గాన 'ధర్మాధర్మవివర్జితా' అను నామము కలిగినది. (అష్టాక్షరము.)

అవ. ఈ నామమునుండి పందొమ్మిది నామములచేత జీవేశ్వరులకు విభాగమును చూపించుచు వర్ణించుచున్నారు.—

౩౫౬. విశ్వరూపాయై నమః.

శా. బ్రహ్మాండము స్థూలరూప మని, సూక్ష్మరూప మని రెండు విధములుగా ఉన్నది. స్థూలము విరాడ్రూపము. సమష్టిజీవసమూహము సూక్ష్మము. ఒక మనుష్యుని శరీరజీవాదులు వ్యష్టి. ఈ స్థూల సూక్ష్మములు సమానధర్మములు గలవి. ఈ యంధియమును, వీనియందున్న విభాగసంకేతములును పరదేవతాస్వరూపము లని వర్ణించుచున్నారు. వెనుక 'సరోజాధివినిర్ముక్తా' అని వర్ణించినందున జీవాజీవబ్రహ్మాండాదులకు అభేదభావనగా ఉన్నదని భావము. ప్రతిమనుష్యునకు జాగ్రత్తు స్వప్నము సుషుప్తి అని మూఁడు అవస్థలు గలవు. జాగ్రదవస్థాభిమాని అయిన జీవుఁడు విశ్వుఁడనియం, స్వప్నావస్థాభిమాని తైజసుఁ డనియఁ, సుషుప్త్యవస్థాభిమాని ప్రాజ్ఞుఁ డనియం. ఇది వ్యష్టి. సమష్టిలో వైశ్వానర, హిరణ్యగర్భేశ్వరులు. వీరే స్థూలసూక్ష్మ కారణ శరీరత్రయాభిమానులు. స్థూలశరీరాభిమాని యైన జాగ్రదవస్థాపన్నజీవుఁడు విశ్వుఁ డని నామము గలవాఁడు. పరాశక్తియే విశ్వరూపముగా అభేదముగా ఉన్న దని భావము. (చతురక్షరము.)

312. జాగరిణ్యై నమః.

తా. సర్వేంద్రియసూక్ష్మార్థిజ్ఞానము గల విశ్వుఁ డనే జీవుని అవస్థ జాగర మనఁబడును. జీవేశ్వరులకు భేదము లేనందున జాగ్రదవస్థ కలది. (చతురక్షరము.)

313. స్వప్నాయై నమః.

తా. 'నిద్రావస్థాయా మన్తఃప్రజ్ఞామాత్రేణ ప్రపంచానుభవో వాసనారూపేణ స స్వప్నః' నిద్రావస్థలో మానసిక ప్రపంచానుభవము స్వప్న మనఁబడును. సూక్ష్మరూపముగా పరాశక్తి ఉన్నందున స్వప్నంతీ నామము కలిగిన దని భావము. (త్ర్యక్షరము.)

314. తైజసాత్మికాయై నమః.

తా. స్వప్నావస్థయం దున్న తైజసుఁ డనే సూక్ష్మదేహాభిమాని యగు జీవునియందు ఆత్మరూపముగా ఉన్నందున తైజసాత్మిక అని నామము కలిగినది. (పంచాక్షరము.)

315. సుప్తాయై నమః.

తా. సుషుప్త్యవస్థకు సమ్యక్సాదావస్థ అని నామాంతరము. అందుకు ప్రాజ్ఞుఁ డను సమష్టి ఈశ్వరుఁడే అభిమాని గనుక సుప్తావస్థాస్వరూపిణి అని అభేదభావనగా వర్ణించినా రని భావము. (ద్వ్యక్షరము.)

316. ప్రాజ్ఞాత్మికాయై నమః.

సుషుప్త్యవస్థయం దున్న కారణశరీరాభిమాని యైన ప్రాజ్ఞునియందు ఆత్మరూపముగా ఉన్నందున ఈ నామము కలిగినది. 'ప్రాజ్ఞాత్మిక' యని భావము. (చతురక్షరము.)

317. తుర్యాయై నమః.

తా. మనోబుద్ధుల మార్పులవలన జాగ్రదాద్యవస్థలు కలుగుచున్నవి. మనోబుద్ధులు నేత్రగోళము నాశ్రయించి ఉన్నపుడు జాగ్రదవస్థ. కంతగత

మైనపుడు స్వప్నము, వ్యాపకమగుటమైనపుడు గాఢసుషుప్తి, కలన్నును, సహస్రారమధ్యమును పొందినపుడు తురీయ మనఁబడును. తురీయము జాగ్రత్తులో నుండి పొందఁబడినది. జాగ్రత్తులో పద్మాసనాసీనుఁడై పూర్ణమైన దృష్టికలిగి మనోబుద్ధులను సహస్రారమును పొందించి మనస్సును వృత్తిశూన్యముగా లయింపఁజేసి బుద్ధిని లయింపకుండ నిలిపి సకలప్రపంచము చిన్మయముగా భావించుటయే తురీయ మనఁబడును. ఆభ్యాసపాటవముకొలఁది దీర్ఘకాలము సూక్ష్మముగాఁ దోఁచును. శ్రుతి. 'యత్ర నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమా భూమాత్వేవ విజిజ్ఞాసితవ్య ఇతి.

భూమైవ సుఖం = భూమావస్థయే తురీయ మనఁబడుచున్నది. తురీయప్రాప్తియే జీవన్ముక్తి. ఇట్టి వాడు శివతుల్యుఁడు. పరాశక్తి తురీయాస్థా స్వరూపముగా ఉన్నది గనుక 'తుర్యా' నామము. తురీయదార్ఢ్యమే తురీయాతీత మని భావము. (ద్వ్యష్టరము)

ఓఁ 3. సర్వావస్థావివర్జితాయై నమః.

శా. జాగ్రదాదిసర్వావస్థల నతిక్రమించి, సకలప్రపంచమును అఖండాకారచిన్మయముగా గొంచెమైనను వైశ్యబుద్ధి లేక ఉన్నపుడు సచ్చిదానందోదయ మగును. ఇట్టి వాఁడు అవధూత ననఁబడువాఁడు. వారికి అవస్థాత్రయమునందు తురీయమే గాని యించుకైనను వ్యావహారికము లేదు. వాఁడు జీవన్ముక్తుఁడు. శివతుల్యుఁడు. వారిప్రవృత్తి నివృత్తిగా నున్నది. దేహేంద్రియాదులున్నను వారికి క్రియలు దగ్ధపటమువలె దేహారంభకారణములు కానేరవు. వారికి జన్మకారణమైన మాయాబీజము నశించిన దని భావము. (అష్టాక్షరము.)

ఓఁ 4. సృష్టికర్త్రై నమః.

శా. సృష్టి అనఁగా జగన్నిర్మాణము. ఆది రజోగుణప్రధానుఁడైన బ్రహ్మకు ఆధీనము. అట్టి సృష్టిని మూలప్రకృతిరూపమును పొంది చేయువది గాన సృష్టికర్త్రి అని నామము కలిగినది. (చతురక్షరము.)

౩౬౫. బ్రహ్మరూపాయై నమః.

తా. బ్రహ్మ అనఁగా చతుర్ముఖబ్రహ్మస్వరూపుఁడైన ఈశ్వరుఁడు. అట్టి రూపము గలది గాన ఈ నామసిద్ధి కలిగినది. (చతురక్షరము.)

౩౬౬. గోప్త్ర్యై నమః.

తా. గోపన మనఁగా జగత్సంరక్షణము. అది సత్త్వగుణప్రధాన మయిన ఈశ్వరకృత్యము గాన అట్టి రూపము గలిగిన దని భావము. పరిపాలన ధర్మము గల దని భావము. (ద్వ్యక్షరము.)

౩౬౭. గోవిన్దరూపిణ్యై నమః.

తా. గోవిందనామము గల ఈశ్వరుఁడు విష్ణుస్వరూపుఁడు. ప్రకృతియొక్క ప్రథమభాగము మహత్తత్త్వము—ఉమాస్వరూపము. వ్యాపకత్వము గల విష్ణువు శక్తి స్వరూపురా దని భావము. (షడక్షరము.)

౩౬౮. సంహారిణ్యై నమః.

తా. సంహార మనఁగా జగత్తును మార్జముగా నశింపఁజేయుట. అది తమోగుణప్రధానుఁడైన ఈశ్వరునికృత్యము. దానిని చేయునది గాన ఈ నామము కలిగిన దని భావము. (చతురక్షరము.)

౩౬౯. రుద్రరూపాయై నమః.

తా. రుద్రుఁ డనఁగా రుజం = సంసారమును, ద్రావయతి = నశింపఁజేయువాఁడు; రోగములను పోఁగొట్టువాఁడు పరమేశ్వరుఁడు, గాన తత్స్వరూపిణి యైన బ్రహ్మశక్తి గాన ఈ నామము కలిగిన దని భావము. (చతురక్షరము.)

౩౭౦. విరోధానకర్యై నమః.

తా. దీపనాశమువలెను సకలపరికరసహితముగా పరమాణువులో జగత్తును నశింపఁజేసి బీజమును తనయం దుంచుకొనునది గాన 'విరోధానకరీ' నామము కలిగినది. (షడక్షరము.)

౦౭౧. ఈశ్వర్యై నమః.

తా. ముఖ్యమైన శుద్ధసత్త్వప్రధానుడు ఈశ్వరుడు; పంచబ్రహ్మ లలో కాలుగవవాడు. ఆతనితో ఆభేదము గలది గాన ఈ నామము కలిగి నది. (త్ర్యక్షరము.)

౭౭౨. సదాశివాయై నమః.

తా. పంచబ్రహ్మలలో ఆయిదవవాడు సదాశివుడు. ఆతనితో ఆభే దము గలది గాన ఈ నామము కలిగినది. (చతురక్షరము.)

౭౭౩. అనుగ్రహదాయై నమః.

తా. నిశ్శేషముగా ధ్వ సమైన జగత్తును ఎరల సృష్టిబీజము నవగ్ర హించు కృత్యము శ్రీదేవి స్వాధీనము; గాన, అనుగ్రహము నిచ్చునది యని భావము. (పంచాక్షరము.)

౭౭౪. పంచకృత్యపరాయణాయై నమః.

తా. సృష్టి స్థితి సంహార తిరోధానానుగ్రహాః పంచవిధకృత్యాః- ఈ ఆయిదును పంచవిధకృత్యములు. వీనియందు ఆసక్తిగల దనియు, బుద్ధ మోహములు పరదేవతాధీనము లనియు భావము. (అష్టాక్షరము.)

౭౭౫. భానుమండలమధ్యస్థాయై నమః.

తా. సూర్యమండలమధ్యమందున్నది. సూర్యమండలము చంద్రాగ్ని మేళనరూపము గాన బ్రహ్మస్వరూపము. శ్రు. 'ఉద్యంత మస్తాయంత మాదిత్య మభిధ్యాయ'న్నిత్తి శ్రుతిచేత సూర్యమండలము బ్రహ్మస్వరూపము గాన అచట ఉన్న దని భావము. (అష్టాక్షరము.)

౭౭౬. భైరవ్యై నమః.

తా. ప్రపంచ సంహారకాలమం దీశ్వరుడు భైరవరూపమును ధరించి నాడు. తద్భార్య భైరవీనామము కలది. గాన భైరవీనామసిద్ధి కలిగిన దని భావము. (త్ర్యక్షరము.)

౩౨౭. భగమాలిన్యై నమః.

తా. భగశబ్దము షడ్గుణైశ్వర్యపరము గాన గుణసంఖ్యారూప మాల కలది. (పంచాశీరము.)

౩౨౮. పద్మాసనాయై నమః.

తా. బ్రహ్మస్వరూపిణి గాన పద్మాసన అని. లక్ష్మిని భక్తులకు నిచ్చునది కాన పద్మాసన అని నామము కలిగినది. మూలాధారాది సహస్రారాంత కమలములం దునికి గలది గాన 'పద్మాసనా' అనియం భావము. (చతురశీరము.)

౩౨౯. భగవత్యై నమః.

తా. సంపూర్ణైశ్వర్యము, ధర్మము, యశస్సు, కీర్తి, లక్ష్మి, జ్ఞానము, యుక్తాయుక్తవివేకము, విజ్ఞానము, బ్రహ్మజ్ఞానము-ఈ మొదలైన సుగుణములు కలదనియం, వానిని భక్తులకుగలుగఁజేయుంగది యనియం భావము. (చతురశీరము.)

౩౩౦. పద్మనాభసహోదర్యై నమః.

తా. పద్మనాభస్య విష్ణో స్సహోదరీ భగినీతి. సృష్ట్యాదిని విష్ణువు, శక్తియం ఏకాంతమం దుత్పన్నమయినంచున శక్తి విష్ణుసోదరి అని భావము. నారాయణీ అన్నచోటనుకూడ నారాయణస్య భగినీ నారాయణీ అని భావము. కాన పద్మనాభసహోదరీనామసిద్ధి కలిగినది. (అష్టాశీరము.)

౩౩౧. ఉన్మేషనిమిషోత్పన్న విపన్నభువనావల్యై నమః.

తా. పరాశక్తియొక్క నిమేషోన్మేషముల(కనుతెరపుపాట్లు)వలన అనేక కోటి బ్రహ్మాండములు సృష్టి అగుచున్నవి. దేవశలకు కొరపాటు లేదుగదా! ఎట్లు చెప్పి రనఁగా వారి యిచ్ఛామాత్రమాచేత సృష్టి స్థితి లయములు అగుచున్న వని భావము. (షోడశాశీరము.)

౩౩౨ సహస్రశీర్షవదనాయై నమః.

తా. వేలకొలఁది శిరస్సులు ముఖములు కలది. (అష్టాశీరము.)

ఓం3. సహస్రాక్ష్యై నమః.

శా. వేలకొలఁది నేత్రములు కలది 'సహస్రాక్షీ' అని భావము. 'సహస్రాక్ష స్సహస్రపాత్' అని శ్రుతి. (చతురశ్రము.)

ఓం4. సహస్రపదే నమః.

శా. వేలకొలఁది పాదములు కల దని భావము. పరాశక్తి జగదభేద ముగా నున్నందున సకలజీవుల శిరస్సులు, నేత్రములు, పాదములు పరాశక్తివే గాన వేలకొలఁది పాదములు గల దని భావము. (పంచాశ్రము.)

ఓం5. అబ్రహ్మకీటజనన్యై నమః.

శా. బ్రహ్మండము శరీరముగాఁ గలవాఁడు బ్రహ్మ-అనఁగా హిరణ్య గర్భుఁడు. కీట మనఁగా అతిసూక్ష్మజంతువగు క్రిమివిశేషము. ఈ స్థూలసూక్ష్మ గ్రహణముచేత మధ్య పరిమాణము గల శరీరధారులగు ప్రాణికోటి అంతయు గ్రహింపఁబడినది. బ్రహ్మాది స్తంబపర్యంతమైన సకలప్రాణులను బుట్టించునది యని భావము. (అష్టాశ్రము.)

ఓం6. వర్ణాశ్రమవిధాయిన్యై నమః.

శా. ఈ రీతిని సకలజీవులను నిర్మించి ఉత్తమాధికారముగల మనుష్య లను తరింపఁజేయఁదలఁచి వేదస్వరూపమును పొందినది. అట్టి వేదప్రచా రముఁజొఱపి ఉత్తమాధికారభేదము ననుసరించి మనుష్యులను నాలుగు వర్ణము లుగా విభజించి, నాలుగాశ్రమములను గల్పించి ఆ యా వర్ణాశ్రమముల కుచి తమైన ధర్మములను జగన్మాతయే విన్నాటు చేసినది. (అష్టాశ్రము.)

ఓం7. నిజాజ్ఞారూపనిగమాయై నమః.

శా. నాలుగు వేదములును పరదేవతయొక్క ఆజ్ఞారూపముగా నున్నవి. కాన వేదమార్గము ననుసరించిన పురుషులు శ్రీదేవి యనుగ్రహమునకుఁ బాత్రులుగా నున్నా రని భావము. (అష్టాశ్రము.)

౪౮౮. పుణ్యాపుణ్యఫలప్రదాయై నమః.

తా. పూర్వరీతిని నియమించిన వేదమార్గప్రవర్తకులకును తద్విరుద్ధాచరణము గలవారికిని పుణ్యపాపములకు ఫలములైన స్వర్గనరకములను పరదేవతయే పొందించుచున్నది. (అష్టాక్షరము.)

౪౮౯. శ్రుతిసీమన్తసిందూరీకృతపాదాబ్జధూళికాయై నమః.

తా. వేలుగు వేదములును శ్రీదేవిచేత సృజింపబడినవై లోకమాతయగు శ్రీదేవికి సాష్టాంగప్రణామము చేయఁగా వారిశిరస్సులం దేపాదారవిందములం దుదికిపలన ఎఱ్ఱని పాదరజస్సు వారిశిరస్సులకు అంటి సీమంతమందు అలంకారార్థ ముంచిన సిందూరమువలెఁ బ్రకాశించుచున్నది. శ్రుతిసీమంతములు ఉపనిషత్తులు; శుద్ధస్ఫటికమువలె స్వచ్ఛమై సాత్త్వికాంతఃకరణములు గలవి. అట్టి ఉపనిషత్తులను ఎఱ్ఱని పాదారవిందపరాగము సిందూరమువఁటి ఎఱుపురంగుగలవానిగాఁ జేయుచున్న దనియంను. ఉపనిషత్తులు శుద్ధసాత్వికములు. శ్రీదేవిచరణకమలములు భక్తులకు ఇహమందు సకలసంపత్సుఖానుభవములను ఇచ్చుచు మోక్షదములుగా నగును అని భావము. (షోడశాక్షరము.)

౪౯౦. సకలాగమసన్దోహశుక్తిసంపుటమౌక్తికాయై నమః.

తా. సమస్తాగమము లనే ముత్యపుచిప్పల సంపుటమం దున్న అనిముత్యమువంటి దని భావము. సకలాగమగర్భమం దున్న పరమార్థము పరదేవతాపరమాగమే ఉన్నందున సకలాగమమంలం దున్న దని భావము. (షోడశాక్షరము.)

౪౯౧. పురుషార్థప్రదాయై నమః.

తా. పురుషార్థచతుష్టయము నిచ్చునది యని భావము. (షడక్షరము.)

౪౯౨. పూర్ణాయై నమః.

తా. దేశము కాలము వస్తువు - ఇవి ప్రమాణమును తెలుపును. ఈ మూఁడు విధములందును పరిచ్ఛిన్నము లేనిది గాన సర్వపరిపూర్ణవస్తు వని

భావము. ఈ త్రివిధము ప్రకృతిలోనిది. ప్రకృతియొక్క అవ్యంతములు దున్న పరిపూర్ణవస్తువు గాన బ్రహ్మస్వరూపిణి అని భావము. (ద్వ్యక్షరము.)

౨౯౩. భోగిన్యై నమః.

శా. భోగ మనగా సుఖానుభవము. బ్రహ్మానందస్వరూపమును దాని వనుభవించు మనోబుద్ధుల స్వరూపమును గలది గాన ఈ నామము కలిగినది. (త్ర్యక్షరము.)

౨౯౪. భువనేశ్వర్యై నమః.

శా. చతుర్దశభువనములకును ప్రభ్వి గాన భువనేశ్వరి అని భావము. (పంచాక్షరము.)

౨౯౫. అంబికాయై నమః.

శా. అంబయే అంబిక గా నున్నది. జగన్మాత యగు భారతిగాన పృథివీ స్వరూపమును, రుద్రాణిస్వరూపమును, ఇచ్ఛాజ్ఞానక్రియల సమష్టి యగు త్రిమూర్తి మూలప్రకృతియందు గ్రహింపఁబడుచున్నది. (త్ర్యక్షరము.)

౨౯౬. అనాదినిధనాయై నమః.

శా. జననమరణరహితమైన చైసందున నిత్యాస్వరూపము గల దని భావము. (పంచాక్షరము.)

౨౯౭. హరిబ్రహ్మేంద్రసేవితాయై నమః.

శా. విష్ణువు, బ్రహ్మ, ఇంద్రుఁడు మొదలగు దేవతలచేత సేవింపఁ బడుచున్న దని భావము. ఇందువలన బ్రహ్మాదులను సేవించుట భిక్షుకుఁడు భిక్షుకుని యాచించునటులనే యగును శాన సకలజనులకు లోకమాతయే ఆశ్రయింపఁదగిన దనియు, సకలఫలముల నొసంగఁగల దనియుఁ దెలియుచున్నది. (అష్టాక్షరము.)

౨౯౮. నారాయణ్యై నమః.

తా. నరశబ్దము జీవపరము. సకలజీవులకును స్థానము కనుక పరమ శివుఁడు నారాయణుఁడు. ఆతని భార్య నారాయణి అని భావము. (చతు రక్షరము.)

299. నాదరూపాయై నమః.

తా. పరాదులను నాలుగవస్థలు శబ్దబ్రహ్మమునకు కలవు. అందు ముఖ్యము నాదము. కాన "నాదరూప" అని. ప్రపంచము నామరూపాత్మ కము. రూపము తత్త్వమయము ప్రకాశాంశము శివస్వరూపము. నామము వివర్శాంశము. శక్తిస్వరూపము గాన నాదరూప అని నామసిద్ధి కలిగినది. (చతురక్షరము.)

300. నామరూపవివర్జితాయై నమః.

తా. అస్తి భాతి మొదలగు ఐదు అంశలు కలది. ప్రపంచమును సాధకజనులను అందు నామరూపములు, ప్రకృతిస్వరూపములు. అస్తి భాతి ప్రియములు సచ్చిదానందలక్షణములు గాన నామరూపములు లేని బ్రహ్మ స్వరూపిణి అని భావము. జగత్తునందు సకలజీవులందును సకలపదార్థము లందును సత్తారూపముగా శ్రీదేవి యున్న దని భావము. (అష్టాక్షరము.)

ఇది శ్రీమత్పదవాక్యప్రమాణ పారావారపారీణధురీణ సర్వతంత్ర స్వతంత్ర శ్రీమద్దక్షిణామూర్తి లింగదేశిక సమయాచారదీక్షోద్ధారక ప్రకాశానందనాథ గురుచరణారవింద సేవాపరాయణ పరమహంసపరివ్రాజకాచార్యవర్యులును, శ్రీమత్కాళికా పరమోపాసకభాస్కరరాయశాస్త్రులవారి ద్వితీయపుత్రులును, జ్ఞానానందనాథ దీక్షానామ విరాజితులును అగు బ్రహ్మశ్రీ సింహంభట్ట రామమూర్తిశాస్త్రులవారిచేత వ్రాయఁబడిన బ్రహ్మాండపురాణాంతర్గత వాయవీయ వాగ్వస్యసంవాదరూప శ్రీలలితా దివ్యనామసహస్రస్తోత్రమందు తృతీయ శతకమునకు వివరణ మను సంజ్ఞగల ప్రతినామశాత్పర్యము సమాప్తము.

శ్రీ ర స్తు

శ్రీలలితాసహస్రనామావళి

చతుర్థశతకము

300. హ్రీంకార్యై నమః.

శా. ఈ బీజము శక్తిప్రణవపంచకమందు ద్వితీయము. మాయాబీజ మనియు, అవ్యక్త మనియు, శబలబ్రహ్మవాచక మనియు, భువనేశ్వరీమన్త్ర స్వరూప మనియు, అష్టపాశాత్మకమైన లజ్జాస్వరూప మనియు భావము. (త్ర్యక్షరము.)

301. హ్రీమత్యై నమః.

శా. లజ్జావంతురా లనియు, తత్స్వరూపురా లనియు భావము. (త్ర్యక్షరము.)

302. హృద్యాయై నమః.

శా. హృదయమందు ధ్యానింపదగిన దనియు, మహాత్ములగు మునుల హృదయము దునికి కల దనియు, మనోహరమైన ఆకారము గల దనియు భావము. (ద్వ్యక్షరము.)

303. హేయోపాదేయవర్జితాయై నమః.

శా. ఇష్టానిష్టములు, ప్రవృత్తినివృత్తులు లేని దని భావము. సాక్షి స్వరూపురా లని రహస్యార్థము. (అష్టాక్షరము.)

304. రాజరాజార్చితాయై నమః.

శా. పుణ్యునిచేత ఉపాసింపబడిన దని భావము. (షడక్షరము.)

300. రాజ్ఞ్యై నమః.

తా. కామేశ్వరునితో పట్టాభిషిక్తురాలయిన పట్టమహిషీదేవి అని భావము. (వ్యష్ఠ్యరము.)

302. రమ్యాయై నమః.

తా. మనోహరమైన ఆకారము గల దని భావము. (వ్యష్ఠ్యరము.)

303. రాజీవలోచనాయై నమః.

తా. కమలదళములవంటి నేత్రములు గల దని, నేత్రములందు విశేషధావళ్యము, రక్తధాతు మిశ్రమము, సామాన్యకాన్తి శుభలక్షణములు అన్నియు పద్మదళమం దున్నందున దేవియొక్క నేత్రములు అట్టి ఆకారము గల దని భావము. (షడక్ష్యరము.)

305. రక్షాన్యై నమః.

తా. భక్తుల విచారమును పోగొట్టి ఉత్సాహము కలవారినిగాఁ జేయునది యని భావము. (త్ర్యక్ష్యరము.)

310. రమణ్యై నమః.

తా. భక్తులతో బాలురతోవలె క్రీడించునది యని భావము. (త్ర్యక్ష్యరము.)

311. రస్యాయై నమః.

తా. ప్రతిపదార్థమందును, ఇంద్రియగ్రాహ్యమైన సారము రస మనఁబడును. అట్టి రసస్వరూపమైన దని, ప్రతిపదార్థమందుఁ గల సారము భగవతీ స్వరూప మని, రసోఽస్యా అస్తీతి రస్యా-రసగ్రహణరూపముగా నున్న దని, "ప్రజ్ఞానం బ్రహ్మ" అను శ్రుతివలన సకలభూతములందును ప్రజ్ఞానరూపముగా శ్రీదేవి ఉన్న దని, రసగ్రహణశక్తిస్వరూప మని భావము. (వ్యష్ఠ్యరము.)

3౧౨. రణత్కింకిణిమేఖలాయై నమః.

తా. ధ్వనితో కూడిన చిఱుగంటలుగల మొలనూలు గలది. (అష్టాక్షరము.)

3౧౩. రమాయై నమః.

తా. లక్ష్మీశబ్దము సరస్వతీ పార్వతులయందును వర్తించుచున్నది గాన 'రమా' యని భావము. కామకళాస్వరూప యనియు రమాస్వార్థము. (ద్వ్యక్షరము.)

3౧౪. రాకేందువదనాయై నమః.

తా. షోడశకళాయుక్తుడగు పూర్ణచంద్రునివంటి ముఖము కల దని భావము. (షడక్షరము.)

3౧౫. రతిరూపాయై నమః.

తా. రతియను పదము మన్మథుని భార్యయందు రూఢి. రతిదేవి స్వరూపము గల దనియు, కామశబ్దము కామేశ్వరుని పరమైనను గాన రతిశబ్దము కామేశ్వరీపర మగుచున్నది. రమా అను నామమునుండి మూడునామములు అన్వయక్రమముగా గూర్చినపుడు కామకళామంత్రస్వరూప మగుచున్నది. ఈ మంత్రమే శ్రీవిద్యకు మూలమంత్రముగా నున్నది అని భావము. రమా శ్రీకారము. రాకేందువదనా, పూర్ణబింబపు ముఖమందు గలదైన రతి రూపా-కామకళాబీజ మగుచున్న దని మంత్రోద్ధారము. (చతురక్షరము.)

3౧౬. రతిప్రియాయై నమః.

తా. కామపత్ని అయిన రతిదేవియందు ప్రేమగలది. శ్రద్ధా రూపమైన దనియు భావము. (చతురక్షరము.)

3౧౭. రక్షాకర్యై నమః.

తా. భక్తులను సంరక్షించునది యని భావము. (చతురక్షరము.)

3౧౮. రాజ్ఞసమ్రాజ్ఞ్యై నమః.

తా. దేవతాద్వేషులయిన రాక్షసులను సంహరించు స్వభావము గల దని భావము. (చతురక్షరము.)

3౧౯. రామాయై నమః.

తా. సకల పురుషులును శంకరస్వరూపులు. స్త్రీ లందఱు పరదేవతా స్వరూపులు అని భావము. (ద్వ్యక్షరము.)

3౨౦. రమణలంపటాయై నమః.

తా. కామేశ్వరునితో సర్వదా సామరస్యమును పొంది ఉన్న దని భావము. (షడక్షరము.)

3౨౧. కామ్యాయై నమః.

తా. జ్ఞానముచేత పొందఁదగినదైనందున ముముక్షువులచేత కోరఁదగినది గాన కామ్య అని నామసిద్ధి కలిగినది. జ్ఞానస్వరూపిణి అని భావము. (ద్వ్యక్షరము.)

3౨౨. కామకలారూపాయై నమః.

తా. ౧. కామకలాస్వరూపము ఆగమమందు మూఁడువిధములుగాఁ జెప్పఁబడినది. వీనికి వివియోగభేదము ప్రశ్నము. కామకళావిలాసమందు చెప్పిన రీతి:—'బిందుత్రయం వాగ్భవకళా' అనుచోట అగ్రబిందువు కామేశ్వర స్వరూప మనియు, బిందుద్వయము కలాస్వరూప మనియు, స్ఫుటశివ శక్తి సమాగమ బీజాంకురరూపిణి పరాశక్తి. "ప్రారభ్య" కామః కమనీయ తరా కలా చ దవనేందువిగ్రహా భాతీతి. తా. ప్రకాశాంశ యగు సర్వ వర్ణాగ్ర్యమైన అకారమును నిమర్శాంశ యగు సర్వవర్ణాన్త్య మగు హకారము కలసి అహం మను ఆత్మమంత్రము ప్రశ్నము కామకలాస్వరూపము. శిష్య బోధయందు దీని వియోగము.

౨. ఇఁక రెండవది. శ్రు. "యదీగ్ం శృణో త్యలకగ్ం శృణోతి న హి ప్రవేద సుకృతస్య పంథాం" తా. కామరాజబీజమందుఁ గల కకార లకారరహితమైన కేవల బిందుయుక్తతురీయస్వరమును ఈం - అనేదానిని ఎవరు వినుచున్నారో, ఉచ్చరించుచున్నారో వారు సుకృతవంతులు పొందెడి స్వర్గాదులను పొంద రనియు, వారికి కేవలసాయుజ్యప్రాప్తియే అనియుం శ్రుతి భావము. ఈ బీజము చక్రమందు బీజన్యాసములో బిందువందు వినియోగము భావింపఁదగిన దని భావము.

3. మూఁడవది. ఉపాసింపఁదగిన షోడశీకలాస్వరూపము. ఏ బీజము ప్రధాన మైనందున శ్రీవిద్య అను ప్రసిద్ధి కలిగినదో అది ప్రకాశవిమర్శ లనఁ శివశక్తిసామరస్యస్వరూపము. ఆదిలక్ష్మి, నిష్కలా అని వ్యవహారము కలది. ఏహికాముష్మికపూర్ణసుఖదాయిని. ఉపాసనలో దీని వినియోగము వికాహరీ మంత్రము. ఆగమరహస్యే:—"అగ్రబిందుపరికల్పితాసనా మస్యబిన్దురచిత స్తనద్వయామ్, నాభిబిందురళసాగుణాస్పదాం నౌమి లే పరిపాం పరాం కళామ్. ఊకారోర్ధ్వగతో బిన్దుర్ముఖం భాను రక్షోముఖౌ, స్తనౌ దవాన శీతాంశూ యోని ర్హ్యూర్ధ్వకలా ధరేత్." ఈ కామకలాంగసాస్వరూపము సృష్టికి పూర్వమందున్న అఖండాకార నిష్కలబ్రహ్మస్వరూపముగా భావించి ఉపాసింపఁదగిన దని భావము. (షడక్షరము.)

3-౧౩. కదమ్బకుసుమప్రియాయై నమః.

తా. కదంబపుష్పములందు ప్రీతి గల దని భావము. (అష్టాక్షరము.)

3-౧౪. కల్యాణ్యై నమః.

తా. మంగళప్రదమైనది గనుక కళ్యాణి అని నామము కలిగినది. (త్ర్యక్షరము.)

3-౧౫. జగతీకందాయై నమః.

తా. శ్రీదేవి సకలజగదుత్పత్తి కారణమైనది గావ మూల ప్రకృతి, అవ్యక్తరూపమైన దని భావము. (పంచాక్షరము.)

3౨౬. కరుణారససాగరాయై నమః.

తా. లలితాదేవి భక్తులయందుఁ గల కరుణారసముచేత నిండియున్న సముద్రమువంటి దనియు, అపరిమిత దయావంతురా లనియు భావము. తన సర్వస్వమును భక్తులకు నిచ్చునదియు, జీవన్ముక్తిని కలుగఁజేయునదియు నగుట. (అష్టాక్షరము.)

3౨౭. కళావత్యై నమః.

తా. పరాశక్తి అయిదవిద్యాలును విద్యలు స్వరూపముగా కలదనియు, మాతృకయందున్న యేఁబదివర్ణములును దేవతాస్వరూపము లనియు, పూర్ణగాయత్రీ శ్రీవిద్యా షఢ్చదశీవిద్యా షోడశాక్షరీవిద్యా స్వరూప మనియు, వృద్ధిక్షయరహితమైన జీవకళ యగు వికాక్షరీవిద్యయగు కామకళాస్వరూపిణి యనియు, షోడశకళలను శిరోభూషణముగా ధరించిన దనియు భావము. (చతురక్షరము.)

3౨౮. కళాలాపాయై నమః.

తా. అయిదవిద్యాలును విద్యలు శ్రీదేవిమాటలుగా నున్న వనియు, ఆమె అనివృద్ధుడైన పంథామణి కల దనియు, సులభముగా భక్తులను బ్రహ్మస్థానమును గాని, బ్రహ్మజ్ఞానమునుగాని పొందించున దనియు, ప్రపంచమందున్న జలము శ్రీదేవి లాలాజల మనియు భావము. (చతురక్షరము.)

3౨౯. కాన్తాయై నమః.

తా. మనోహరమైన స్వరూపము గలదని గాని, బ్రహ్మవల్లభయే సిద్ధాంతముగాఁ గలదని గాని దీని భావము. (ద్వ్యక్షరము.)

330. కాదమ్బరీప్రియాయై నమః.

తా. కాదంబరి యనఁగా పుష్పాసవము. మధుపంజ్ఞ కలది. అది దేవయోగ్యము. సంవిదాసవములలో సంవిద్రూపాసవమే పరదేవతా ప్రీతికర మని భావము. భూతాఖండే—"సంవిన్మయే పరాదేవి పరామృతచరుప్రియే"

పశ్చిమసంహితా:—"సంవిదాసవయో ర్మధ్యే సంవిదేవ గరీయసీ" అని. (షడక్షరము.)

330. వరదాయై నమః.

తా. శ్రీదేవ్యుపాసపరైన బ్రహ్మవిష్ణ్వాదిదేవతలకు వరముల నిచ్చు సదియు, శ్రేష్ఠమైన, ఉత్తమమైన బ్రహ్మపదమును - అనగా స్వరూప జ్ఞానము నిచ్చున దనియు భావము. (త్ర్యక్షరము.)

331. వామనయనాయై నమః.

తా. సుందరమైన, కరుణారసముతో నున్న నేత్రత్రయము కల దని భావము. (పంచాక్షరము.)

332. వారుణీమదవిహ్వలాయై నమః.

తా. ఖర్జూరమువలన పుట్టిన రసము వారుణి అనిపించుకొనును. వారుణి అను వాయుదేవత గల సాడీవిద్యేకము. దానివలనగాని, దానిని జుఱించుట వలనగాని సహస్రారకమలమునుండి అమృతస్రావ మగుననియు, సుషుమ్నా పరాశక్తి సహస్రారగతమైనపుడు సంవిదమృతానుభవరూప మదోద్రేకము వలన బాహ్యపదార్థజ్ఞానరహితమైన దనియు భావము. (అష్టాక్షరము.)

333. విశ్వాధికాయై నమః.

తా. శివాది క్షిత్యంతమైన సకలప్రపంచముకంటె శ్రేష్ఠురా లనియు అదియందు నున్న దనియు భావము. శ్రుతి. "విశ్వాధికో రుద్రో మహర్షి" రితి. బ్రహ్మస్వరూపిణి అని. (చతురక్షరము.)

334. వేదవేద్యాయై నమః.

తా. ఋగాది శాలుగు వేదములచేతను తెలిసికొనఁదగిన దని, 'ప్రజ్ఞానం బ్రహ్మ' అనునది ప్రారంభించి శాలుగు వేదములకుండి, శాలుగు మహావాక్యము లక్ష్యన్నమైనవి గాన శాలుగు మహావాక్యములచేతను తెలియఁబడుచున్న దనియు, చింతామణి గృహమునకు శాలుగువేదములును

నాలుగు ద్వారములుగా నున్నందున, ద్వారప్రవేశము లేక దేవతాదర్శనము కాదు గాన మహావాక్యవిచారణ ఆవశ్యక మనియు, శుద్ధవిద్యాదిమంత్ర ములు చక్రమందుఁ జతుర్ద్వారభూతములుగా నున్నవి గాన ''వేదవేద్యా'' అను నామము సిద్ధించిన దనియుం భావము. (చతురశ్రరమం.)

336. వింధ్యాచలనివాసిన్యై నమః.

తా. వింధ్య మను పర్వతపుళిఖరమందు నివాసము కల దని వాచ్యార్థము. పృథ్వితత్త్వాన్యమైన మనస్సుగల దనఁగా మనోలయాంతమందు నిలిచిన ప్రకాశనమందు నివాసము కల దని రహస్యము. పృథ్వితత్త్వాన్యమైన ప్రకాశనమే ఆనందస్వరూపము. శ్రుతి. ''ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్.'' ఇదియే తురీయావస్థ. దీనిదార్ఢ్యము తురీయాతీతము. (అష్టాశ్రరమం.)

337. విధాత్ర్యై నమః.

తా. సకలలోకములను పుట్టించునది యని గాని, లేక పోషించునది యని గాని, లేక బ్రహ్మభార్య యను పరస్వతీస్వరూప మని గాని భావము. (షడశ్రరమం.)

338. వేదజనన్యై నమః.

తా. ఋగాది వేదములకు జనని. మాతృస్వరూపురా లని. పరబ్రహ్మ స్వరూపమైన మహాభూతము - అనఁగా విరాడ్రూపమయిుక్క ఉచ్ఛ్వాస నిశ్వాసములు వేదస్వరూపము లని శ్రుతులు చెప్పుచున్నవి అని వాచ్యార్థము. రహస్యార్థము:—శబ్దబ్రహ్మము పరా పశ్యంతీ మధ్యమా వైఖరి అను నాలుగవస్థలను పొందినది. అందు వైఖరి యనఁగా పంచాశద్వర్ణమయి మాతృకాస్వరూపము. అదియందున్న పరాశక్తియే క్రమముగా పశ్యన్త్యాది వ్యవస్థలను పొంది సకల వేదములు సకలశాస్త్రములు - సకలదేశభాషలను ఉత్పన్నమైనవి గనుక అట్టి వైఖరీరూపపరాశక్తియే 'వేదజనీ' అని చెప్పఁబడును. (పంచాశ్రరమం.)

339. విష్ణుమాయాయై నమః.

తా. విష్ణువులుబ్ధమైన దని గాని, ఆవరిచ్ఛున్నదైన విష్ణుతత్త్వసూత్ర

టివ్చేదయుక్తునిగాఁ జేయుఁబట్టి త్రిగుణాత్మకమైన మూలప్రకృతి యని గాని (ఇదియే విష్ణుమాయ) భావము. ఇదియే అవ్యక్తస్వరూపము. కాన ఇదియే ప్రళయసృష్టిగా ఉన్న దని భావము. (చతురశ్రము.)

3౮౮. విలాసిన్యై నమః.

శా. విశ్వోపశక్తిస్వరూపిణి గాన విలాసిని అనియుఁ, బ్రహ్మశక్తి మోక్షమార్గమైన బ్రహ్మరంధ్రము సాచ్చాసింది ఉన్నది గాన మోక్ష మార్గము విచ్చునదియుఁ, ప్రతిబంధకముగను నున్నది గాన 'విలాసిని' అనియుఁ వనిపించుచున్నది. (చతురశ్రము.)

3౮౯. క్షేత్రస్వరూపాయై నమః.

శా. క్షేత్ర మనఁగా కామేశ్వరీకామేశ్వరుల స్థూలాకారములు. వీవాని శీర్యంతమై స్థూలవిరాడ్రూపము గాని, చతుర్వింశతి తత్త్వమయ సకలజీవ స్థూలశరీరములుగాని శ్రీదేవియొక్క ఆకారములుగా నున్నవి. స్థూల రూపము సామరూపాత్మక మంతయుఁ ప్రకృతిమయము. ప్రకృతిభగవ త్పరిణామము గాన 'క్షేత్రస్వరూప' యని భావము. (పంచాశ్రము.)

3౯౦. క్షేత్రేశ్యై నమః.

శా. క్షేత్రము క్షేత్రాధిపతియుఁ తానే యని భావము. (త్ర్యశ్రము.)

3౯౩. క్షేత్రక్షేత్రజ్ఞపాలిన్యై నమః.

శా. క్షేత్రస్వరూపమైన శరీరమును, సుఖదుఃఖములను తెలిసికొను వాఁడు జీవుఁడు గాన క్షేత్రజ్ఞుని, ఈ రెంటిని సంరక్షించునది గనుక 'క్షేత్ర క్షేత్రజ్ఞపాలిని' యను నామము సిద్ధించినది. (అష్టాశ్రము.)

3౯౪. క్షయవృద్ధివినిర్ముక్తాయై నమః.

శా. వృద్ధిక్షయములు శరీరబ్రహ్మాండధర్మములు గాన వానిసంబంధము లేనిది. పరమాత్మస్వరూపిణి అని భావము. శ్రు. "అస్థ్లో వ్యాయం పురుషః."

శరీరత్రయమందును మేళనమై ఉండువాడు గనుక పురుషుడు కలిసి ఉన్నను వీనితో ఆత్మకు సంబంధము లేదని శ్రుతిభావము. (అష్టాక్షరము.)

3౪౫. క్షేత్రపాలసమర్చితాయై నమః.

తా. క్షేత్రపాలుడు దనంగా రూఢిగా జీవుడు. ఆతనిచే పూజింపబడునది యని భావము. (అష్టాక్షరము.)

3౪౬. విజయాయై నమః.

తా. సర్వత్ర జయముకలదనియు, విజయామహార్ఘశాలస్వరూపిణి అనియు భావము. (త్ర్యక్షరము.)

3౪౭. విమలాయై నమః.

తా. అవిద్యాసంబంధము లేని దని భావము. (త్ర్యక్షరము)

3౪౮. వంద్యాయై నమః.

తా. నమస్కరింపదగిన దనియు, తనకంటె నధికులు లేని దనియు భావము. (ద్వ్యక్షరము.)

3౪౯. వందారుజనవత్సలాయై నమః.

తా. భక్తజనులను తన పిల్లలవలె లాలన చేయుండది యనియు, అధిక ప్రేమ కలది యనియు భావము. (అష్టాక్షరము.)

3౫౦. వాగ్వాదిన్యై నమః.

తా. వాగ్రూపము కల దనియు, వాగ్వాదస్వరూపము కల దనియు భావము. (చతురక్షరము.)

3౫౧. వామకేశ్యై నమః.

తా. వామకేశ్వరుడు సదాశివుడు. తద్భార్య 'వామకేశి' నామము గల దని, సుందరమైన కేశకలాపము గల దని భావము (చతురక్షరము.)

3౫౨. వహ్నిమండలవాసిన్యై నమః.

తా. ప్రకాశాంశ బిందు వనియు, వివర్శాంశ త్రికోణమనియు నియ

మమువలన, అగ్నికుండల మనఁగా త్రికోణచక్రము. అందు నివాసము గల దనియుఁ, శ్రీచక్రమందు నవయోనుల పస్తేళసమువలన ఆసేకయోనులు లుత్పన్న మైనవి. వాసిసమూహము మండలము. అందు అయా దేవతామయముగా నివసించున దనియుఁ, లోకమందుఁ గల అగ్నిమండలమందున్న దానాశక్తి స్వరూపురా లనియుఁ భావము. (ఆష్టాక్షరము)

3౫3. భక్తిమత్కల్పలతికాయై నమః.

తా. భక్తజనులకుఁ గల్పలతవలె సకలవాంఛలను ఇచ్చునది యని భావము. (ఆష్టాక్షరము.)

3౫౪. పశుపాశవిమోచన్యై నమః.

తా. అవిద్యాగ్రస్తులు సైవతమూపక్షానము కలవారు పశువులతో సమాన మని భావము. వారు అష్టవిధపాశములచేతను, పంచవిధక్లేశముల చేతను కట్టఁబడియుండు దనియుఁ, అట్టివారు శివభక్తి దేవీభక్తి కలవారై నపుడు సకలపాశములవలనను శ్రీదేవి విడిపించి సకలసుఖముల నిచ్చి జీవన్ముక్తులనుగాఁ జేయుఁ దనియు స్మృతులు, స్మృతులు చెప్పుచున్నవి:—

శ్రు. భిద్యతే హృదయగ్రన్థి శ్ఛిద్యంతే సర్వసంశయాః, క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే. జ్ఞాత్వా దేవం ముచ్యతే పాశబంధనైః.

బృహదారణ్యకే:—ఆత్మానం చే ద్విజానీయా దయమస్మీతిపూరుషః, కిమిచ్ఛన్ కస్య కామాయ శరీరమనుసంజ్వరే దితి. శివభక్త్యైవ సర్వపాశ వాని రితి.

దేవీభాగవతే:—కామో మోహో మదశ్చాపి మాత్సర్యం చాతిదుర్జయం, అన్ధతామిస్ర మిత్యాహుః క్లేశా వై పంచధా స్థితాన్.

శైవంగే—బ్రహ్మాద్యాః స్థావరాన్తాశ్చ దేవదేవస్య శూలినః, పశవఃపరికీర్త్యంతే పతస్తాః పశుపృష్ఠతః. ఇతి. 'చతుర్వింశతితత్త్వాని మాయాకర్మగుణా ఇతి, విషయా అపి కీర్త్యంతే పాశ జీవనిబంధకాల్. వై గృద్ధా శివభక్త్యైవ ముచ్యన్తే సర్వదేహిన' ఇతి. తత్రైవ-అవిద్యా మస్మికాం రాగంద్వేషం

చ ద్వీపదాంబర, పదన్యభినివేశ క్లిష్టక్లేశాః పంచత్వ మాగతాః, అవిద్యా కమ ఇత్యాహు రస్మితా మోహ ఇత్యపి, రాగం తైవ మహామోహం ద్వేషం తామిస్ర మిత్యపి, అంధతామిస్రకం మిథ్యాజ్ఞానినివేశం ప్రచక్షత ఇతి. అర్థః. అత్తాత్మవివేకాభావో అవిద్యా, అనాత్మని దేహాదా వాత్మత్వ విపర్యయః అస్మితా, నేన చ దేవోఽభోగకరణే ప్రకృత్యాదా వధికాసో రాగః, తత్సాధిపరిపంథిని క్రోధో ద్వేషః, త దిద మహిత మితి జ్ఞాత్వా ఽపర్యాలోచ్య తదపి త్యాగోఽభినివేశః. ఇత్యాదయో పాశభేదాః బహవో నిర్ణీతాః. పర్వే శివధర్మ్యా విలీయంతే ఇతి. ఉపపాయాంతరం నాస్తి త్యలమ్. శ్రుతి. "భిద్యతే హృదయగ్రంథిః" (అష్టాక్షరము.)

3౫౫. సంహృతాశేషపాషండాయై నమః.

తా. వేదబాహ్యార్థక్రియానిష్ఠగలవారును, శ్రౌతస్మార్తక్రియా రహితులును పాషండు లని చెప్పబడుదురు. వారిని నిశ్శేషముగా సంహరించేయు నది. (అష్టాక్షరము.)

3౫౬. సదాచారప్రవర్తికాయై నమః.

తా. వేదవిహితాచారము సదాచార మనిపించుకొనును. బ్రహ్మరంధ్రమైనది గాను, శిష్టపరంపరాగతముగాను నుండునట్టియా సదాచారమును విస్తరింపఁజేయునది యని భావము. (అష్టాక్షరము.)

3౫౭. తాపత్రయాగ్నిసంతప్తసమాహ్లాదనచంద్రికాయై నమః.

తా. మానసికవిచారాదులు, శరీరమందుఁ గలిగిన వ్యాధి మొదలగునవి, ఆకసికపాతాదులు - ఇవి తాపత్రయము. ఈ తాపత్రయరూప మనపాశాగ్నిచేత తపింపఁబడిన జనులకు పూర్తిగా సుఖమును కలుగఁజేయుటకు శ్రీదేవి చంద్రకాంతివంటి దని భావము. (పోడశాక్షరము.)

3౫౮. తరుణ్యై నమః,

తా. ఎల్లప్పు డేకరీతి అయిన యౌవనము గలది. సర్వదా పదునాఱు వర్షములు వయస్సుగల దని భావము. (త్ర్యక్షరము.)

3౫౯. శాబసాశాధ్యాయి వగు.

శా. తపశ్శాంతులచేత భూజింపబడుచున్న దని యుగ్గగం. తపశ్శాంతులలో ప్రాప్తించునది యనియం, తపస్సునకు శ్రీపతిస్థగణం [illegible] మూగా నున్న దనియం, అట్టి స్వస్వరూపశ్రాదగం [illegible] సిద్ధించుచున్న దనియం, భాగ్యహీనులకు పొంద శక్యముకాని భావము. (పంచాశ్చరము.)

3౬౦. తనుమధ్యాయి వగు.

శా. సూక్ష్మమైన మధ్యప్రదేశము కలది వగుట చేతనగా, అని, భావము. పరాభక్యంతుల మధ్యావర్తి సూక్ష్ముడధ్యగు, అని, ఆ [illegible] మందు వర్తిస్వరూపురాలగాను, వేదములందు సూక్ష్మమధ్యగా [illegible] గాను ఉన్నదిగాన అట్టి సూక్ష్మమధ్యస్వరూపురాలు [illegible] రశ్చరము.)

3౬౧. తనెగాఁపగుఁగాక వగు.

శా. ధర్మజుడా యుద్ధారుడను పుత్రుండు [illegible] కీయుచుని యుపి ధ్వారము [illegible] మాత్రమును విడ్చి [illegible] ధ్వారముచే పట్టిచేయగ [illegible]

3౬౨. [illegible] వగు.

శా. [illegible]

3౬౩. [illegible] వగు.

శా. [illegible]

మూడుపదములు. త్వం అనఁగా వినువాని దేహేంద్రియజీవాదులుగాక ప్రత్యగాత్మ స్వరూపుఁడగు సాక్షివైన నీ పని; తత్ అనఁగా జగత్సృష్ట్యాదికమునకు కారణ మవ్యాకారణములగు అవ్యక్తబిందువులు శబలబ్రహ్మస్వరూపములు. వాచ్యార్థము తత్పద త్వంపదముల ఐక్యమును అసిపదము చెప్పుచున్నందున, అట్టి సామరస్యస్వరూపము గల శుద్ధబ్రహ్మము లక్ష్యార్థము గాఁగ తత్పదలక్ష్యార్థస్వరూపము నిర్గుణ శుద్ధబ్రహ్మస్వరూపము. (షడక్షరము.)

3౬౨. చిదేకరసరూపిణ్యై నమః.

తా. చిదానందస్వరూపురా లనియు, నిరాకారబ్రహ్మస్వరూపిణి అయినను ఆనందస్వరూపము గలిగి నున్న దనియుం భావము. (అష్టాక్షరము.)

3౬౩. స్వాత్మానన్దలవీభూతబ్రహ్మాద్యానన్దసన్తత్యై నమః.

తా. తైత్తిరీయోపనిషత్తు ఆనందవల్లిలో మానుషానందమునుండి బ్రహ్మానందమువఱకు పర్ణింపఁబడినది. కోరవలసినవస్తువులు లేక సర్వసంపన్నుఁడైన మహారాజు మానుషానందము గలవాఁడు. దేవతలు ఇంద్రుఁడు బ్రహ్మ విష్ణువు రుద్రుఁడు ఈశ్వరుఁడు సదాశివుఁడు పరబ్రహ్మము ఒకరికంటె ఒకరు ఉత్తములు. మానుష్యానందముకంటె మానుషగంధర్వానందము నూఱు రెట్లధికము. ఆరీతిని నూఱేసి భాగములు అధికముగా వారివారి ఆనందము లున్నవి. వీరికి సత్త్వగుణాధిక్యమును, అవిద్యాసంబంధ న్యూనాధిక్యములచేత హెచ్చుతగ్గులు కలిగినవి. శ్రీదేవి యానందము బ్రహ్మానందసముద్రము. దానిలో సృష్టికర్తయగు బ్రహ్మేంద్రాదుల ఆనందములు బిందువులుగా నున్న వని భావము. (షోడశాక్షరము.)

3౬౪. పరాయై నమః.

తా పిండాండబ్రహ్మాండములకును మూలమా శ్రీచక్రమ లకును ప్రధానకారణము శుద్ధబ్రహ్మస్వరూపము. జనిమ్యమాణప్రాణ్యదృష్టకాలమం తటస్థించినపుడు సృష్ట్యాది నిర్వికల్ప సచ్చిదానందమయ లేజోమండలమూ ర్తిమూ ద్వైతవస్తురహితముగా నున్నది.

పెనుగటి సృష్ట్యంతమందు నామరూపాత్మకప్రపంచము వాసనా మయముగా అవ్యక్తమందు క్రమముగా లీనమైనది. అవ్యక్తము బ్రహ్మమందు లీనమైనది. మరల సృష్ట్యాదికాలమందు నిర్గుణబ్రహ్మము బిందుభావమును పొందినది. నిస్తరఙ్గసముద్రమునం దలలవలె బిందువునందున్న మాయాశక్తి విజృంభణచేత ఆ బిందువు వికసించినది. పెనుగటి బిందువు సర్వకారణముగాను, బిందువికసనము అవ్యక్తమును త్రిభుజాచక్రముగాను ఏర్పడినవి. ఆది బిందువు పురుషుడు. అవ్యక్తము మూలప్రకృతి. ఇచ్ఛయు కారణముగానే యుండి ఈ ఉభయమేళనమువలన నామరూపాత్మకమైన కారణ బిందువు వలన జగదుత్పత్తి అయినది. ఈ ద్వంద్వమువలననే మహదాదిచతుర్వింశతి తత్త్వములు రూపాత్మకాభాగాను, శబ్దస్వరూపమైన నామాత్మకాభాగ పరా పశ్యన్తీమధ్యమావైఖరులనే నాలుగవస్థలుగల వాగ్దేవతయు ఉత్పన్నమైనది.

జగత్తు సత్యాసత్యమేళనము. నామరూపములు జడములు. ప్రకృతి భాగములు; అసత్యములు. సచ్చిదానందములు బ్రహ్మభాగములు. సత్యపదార్థము—నామరూపము లను జడస్వరూపోపాధియందు మేళనమై యున్నది. ఈ ఆయిదంశములును కలసి జగత్తు అని వాడుక గనుక సత్యాసత్యమేళన స్వరూపిణి పరావాక్కు అని భావము.

అట్టి జగత్తునందు నామాత్మకమైన శబ్దబ్రహ్మమునకు శబలబ్రహ్మము అని నామాంతరము. దీనిని ఓంకారబిందువుగా గ్రహింపవలెను. ఈ బిందు వికసనము భావిజగత్తునకు అంకురప్రాయము. ఇందువలన నాద మొత్తమైన అవ్యక్తనామము గలదైనది. కాన మహాకారణ బిందువు పరాబిందు వని భావము. కనుక శ్రీదేవీ పరాశక్తి అని నామము కలిగినది. ఈ పరా - పశ్యన్తీ - మధ్యమా - వైఖరులే క్రమముగా బిందు నాద కలాస్వరూప మయి షడధ్వలలో వర్ణ - పదమన్త్రములు ఈ షడధ్వల సృష్టిక్రమమున శరీర ప్రమాణములు వివరాగమములందుఁ గలవు. గ్రంథవిస్తరభీతిచే చూపించలేదు. (ద్వ్యక్షరము.)

3౬౭. ప్రత్యక్చితీరూపాయై నమః.

తా. శ్రీదేవి సాక్షిస్వరూపురా లనియం, మోక్షసాధనమైన అంతర దృష్టి జ్ఞానదృష్టి స్వరూపురా లనియం, శుద్ధబ్రహ్మమయొక్క అంశమైన శబలబ్రహ్మాకారచిద్బిందుస్వరూపురా లనియం భావము. ఈ రెండు నామము లును అగ్రబిందుపరముగానే యున్నవి. (షడక్షరము.)

3౬౮. పశ్యన్త్యై నమః.

తా. పశ్యంతీవాక్కు శ్రీచక్రమందు బిందువు నాక్రమించిన ప్రథమత్రికోణచక్రము. శరీరపక్షమం దవ్యక్తము. భూమధ్యము నాపము వాయువశము గాన సహస్రారబిందువందు ఇచ్ఛాశక్తి యుంత్పత్తి గనుక బిందువే పరావాక్కు. మూలాధారమందు వాయూత్పత్తి గాన మూలా ధార స్వాధిష్ఠానములు పశ్యన్తీవాక్కుగా నున్న వని భావము. పశ్యంతీ స్వరూపముగా నున్న దని భావము. (త్ర్యక్షరము.)

3౬౯. పరదేవతాయై నమః.

తా. ఉత్కృష్టమైన దేవతాస్వరూప మనియం, అవ్యక్తమూల ప్రకృతి గాన పరదేవతాస్వరూప మనియం భావము. (పంచాక్షరము.)

3౭౦. మధ్యమాయై నమః.

తా. మధ్యమ రెండువిధములు గలవి. పరాపశ్యంతుల మధ్యావస్థ. సూక్ష్మమధ్యమ సప్తస్వరమయము. పశ్యన్తీ వైఖరుల మధ్యావస్థ. ఆ-క-చ-ట-ద్యష్టవర్ణమయ మని భావము. ఈ రెండువిధములగు మధ్యమాస్వరూప మని భావము. (త్ర్యక్షరము.)

3౭౧. వైఖరీరూపాయై నమః.

తా. శ్రీదేవి విశేషకరినత్వముకలది గాన వైఖరి అని. పంచాశద్వర్ణ విభాగము వైఖరీరూపము గాన అట్టి యక్షరస్వరూపము గల దని భావము. (పంచాక్షరము.)

32వ. భక్తమానసహంసికాయై నమః.

తా. భక్తులను యోగులయొక్క మన స్సనే మానససరస్సునందు హంసాంగనవలె నివసము కల దని భావము. హంసికా = ఆఁడుహంస. (అష్టాక్షరము.)

32వ. కామేశ్వరప్రాణనాడ్యై నమః.

తా. జగద్రూపకామేశ్వరుని ప్రాణనాడీస్వరూపముగా నున్న దని భావము. (అష్టాక్షరము.)

32శ. కృతజ్ఞాయై నమః.

తా. ప్రాణుల సుకృతదుష్కృతములను సూర్యచంద్రారూపములతో తెలిసికొనునది. (త్ర్యక్షరము.)

32ష. కామపూజితాయై నమః.

తా. మన్మథునిచేత ఉపాసింపఁబడుచున్న దనియం, కామగిరిపీఠ స్వరూపమైన మూలాధారస్వాధిష్ఠానములంను పూజింపఁబడుచున్న దనియం భావము. (పంచాక్షరము.)

32స. శృంగారరసపరిపూర్ణాయై నమః.

తా. శృంగారరసముచేత పూర్ణమైన దనియం, శృంగారరసస్వరూపురా లనియం భావము. మణిపూరకమల మను పూర్ణగిరిపీఠమం దున్నది. (అష్టాక్షరము.)

32హ. జయాయై నమః.

తా. జయస్వరూపురాలు గాన జయా అని నామము కలిగిన దని భావము. (ద్వ్యక్షరము.)

32ళ. జాలంధరస్థితాయై నమః.

తా. కాశీరపీఠమందు ఆనాహతకమలమే జాలంధరపీఠము. అందు నివసించునది యని భావము. (షడక్షరము.)

32౯. షోడ్యాణపీఠనిలయాయై నమః.

తా. భూమధ్యము దున్న ఆజ్ఞాచక్రమలమే షోడ్యాణపీఠము. అచట నివాసము కల దని భావము. (అష్టాక్షరము.)

3౮౦. బిందుమండలవాసిన్యై నమః.

తా. శ్రీచక్రమందు సర్వానందమయము బిందుస్థానముగా నున్నది గాన పిండాండమందు బ్రహ్మరంధ్రాధోభాగము చంద్రమండలము. అచట నివసించునది యని శ్రుతిస్మృతులచే ప్రసిద్ధమైనది. (అష్టాక్షరము.)

3౮౧. రహోయాగక్రమారాధ్యాయై నమః.

తా. రహస్యయాగమందఁ గల క్రమమును గురుముఖమున తెలిసి కొని, ఆ క్రమమున ఆరాధించబడినది. అట్టి యాగమందు ప్రీతిగలది. ఎట్టి యాగమందనిన-సాధకునిశరీరత్రయమునకును, శ్రీచక్రమునకును లయభావన; పరమస్థానాంతర్గత చంద్రమండలమందు శ్రీచక్రమందున్న సర్వానంద మయబిందువును లయభావన; అచట ప్రత్యగాత్మసాక్షులకు పరమాత్మతో నైక్యభావనయం జీవబ్రహ్మల ఐక్యము ప్రకాశవిమర్శలను శివశక్తులకు నైక్యము. సకల ప్రపంచమును అఖండాకారచిన్మయముగా భావించుటయు. ఇది అంతర్యాగమని శ్రుతిస్మృతులును, మహర్షు లందఱును సమ్మతించిరి. ఆట్టి యీ రహోయాగమందు శ్రీదేవి ప్రీతిగలది. (అష్టాక్షరము.)

3౮౨. రహస్తర్పణతర్పితాయై నమః.

తా. ఇచట తర్పణశబ్దము పూజాపరముగా నున్న దని గ్రహింప వలెను. సగుణారాధన బాహ్యమునియం, మానసిక మనియం రెండు విధ ములు. బాహ్యము శ్రీచక్రమందు పర్ణాక్షరమోచికముగా పూజించుట. హృదయకమలమందు శ్రీచక్రమును భావించి మానసికోపచారపూజ చేయుట ఆంతరంగికము. ఈరెండును సగుణములుగాను, త్రివర్గఫలప్రదములుగాను ఉన్నవి. మోక్షకాములు పిండాండ బ్రహ్మాండ శ్రీచక్రముల ఐక్యమును పంపాదించి సహస్రారమందు లయభావనచేయుట ఆంతర్యాగ మనియం,

ఇదియే రహస్యపూజ అనియు, ఇట్టి పూజయందు శ్రీదేవి ప్రీతిగల దని భావము. (అష్టాక్షరము.)

3౮౩. సద్యఃప్రసాదిన్యై నమః.

తా. చెప్పబడిన దహరోపాసనము, రహస్యపూజలు చరితార్థపుము అ కాలమందే స్వాత్మదేవతాసంతుష్టి అగునని భావము. సాక్షీ తన విజయుడ మని తెలియుటయే దేవస్తుతి అని భావము. (షడక్షరము)

3౮౪. విశ్వసాక్షిణ్యై నమః.

తా. పూర్వోక్తప్రకారము స్వాత్మదేవతాత్మసిద్ధి కలిగినపుడు సాధకుని శరీరత్రయమునకుగాని, బాహ్యప్రపంచమునకుగాని తాను సాక్షిగా నున్నాడ నని గాని, వానితో తనకు సంబంధము లేదని గాని, అట్టి జ్ఞానము కలుగును. ఆ జ్ఞానమే శ్రీదేవీస్వరూప మనిగాని, యిదియే ప్రపంచమునకు సాక్షిగా నున్న దనిగాని భావము. అట్టి సాధకుడు తానే ప్రపంచసాక్షి అనియం భావము. (పంచాక్షరము.)

3౮౫. సాక్షివర్జితాయై నమః.

తా. పరదేవత సర్వసాక్షిగా నున్నందున, సాక్షిత్వ సాక్షి అప్రసిద్ధము గాన సాక్షివర్జితా అని నామసిద్ధి కలిగిన దని భావము. సాక్షిమాత్ర భావనవలన తురీయావస్థగా నున్న దనిగాని, సాక్షిజ్ఞానముకూడ లయమై కేవల చిదానందస్వరూపము తురీయాతీతము సాక్షాత్కరిస్తు అని భావము. (పంచాక్షరము.)

3౮౬. షడంగదేవతాయుక్తాయై నమః.

తా. హృదయము, శిరస్సు, శిఖా, వేర్త్ర, కవచ, అస్త్రములు షడంగములు. వీటికి అధిదేవతలు, అంగదేవత లనువారితో కూడి ఉన్న దని. వీరును ఆవరణదేవతలతోకూడ పూజింపదగినవారు. కనుక సర్వదా వారితోకూడి ఉండు నని భావము. (అష్టాక్షరము.)

3౮౭. షాడ్గుణ్యపరిపూరితాయై నమః.

తా. ఐశ్వర్యధర్మాదిపురాణోక్తగుణములును, సంధివిగ్రహాదిధర్మాదులును షడ్గుణములు. వానితో నిండియున్న దని భావము. (అష్టాక్షరము.)

౩౮౮. నిత్యక్లిన్నాయై నమః.

తా. అత్యంత దయార్ద్రహృదయము గల దని భావము. (చతురక్షరము.)

3౮౯. నిరుపమాయై నమః,

తా. శ్రీదేవితో సమానులుగాని, అధికులుగాని లేరని భావము. (చతురక్షరము.)

3౯౦. నిర్వాణసుఖదాయిన్యై నమః.

తా. పరిమితిలేని మోక్షసుఖము నిచ్చునది యని తాత్పర్యము. (అష్టాక్షరము.)

3౯౧. నిత్యాషోడశికారూపాయై నమః.

తా. కామేశ్వర్యాదినిత్యాంతమైన పంచదశనిత్యలును మహానిత్యాకలారూప లలితాంబిక అంగములు పదునాఱవ కలయే అంగి గాన అంగాంగీ భావము కల దని భావము. షోడశనిత్యల స్వరూపముగా నున్న దని ఫలితార్థము. (అష్టాక్షరము.)

3౯౨. శ్రీకంఠార్ధశరీరిణ్యై నమః

తా. ఈశ్వరుని అర్ధశరీరస్వరూపము గల దని తాత్పర్యము. బ్రహ్మాండ పిండాంద శ్రీవిద్యా శ్రీచక్రములు ప్రకాశవిమర్శలగు శివశక్తిమేళనము కలిగాన ఈశ్వరునిగా అర్ధశరీరము కల దని భావము. (అష్టాక్షరము.)

౩౯౩. ప్రభావత్యై నమః.

తా. శ్రీదేవి కిరణసముదాయమే అణిమాద్యావరణదేవతలలో కూడియున్న దని భావము. (చతురక్షరము.)

3౯౪. ప్రభారూపాయై నమః.

శా. ఆణిమాద్యావరణదేవతా స్వరూపురా లని భావము. (చతు రశ్రము.)

3౯౫. ప్రసిద్ధాయై నమః.

శా. సకలజనులును 'అహం, అహ' మ్మని చేసిని వాడుచున్నారో, ఆ పదము పరదేవతాస్వరూపము గాన అందఱిపను తెలిసినది గనుక ప్రసిద్ధా అని నామము కలిగిన దని భావము. (త్ర్యశ్రము.)

3౯౬. పరమేశ్వర్యై నమః.

శా. శ్రేష్ఠమైన ప్రధాశేశ్వరీస్వరూపురాలు. (పంచాశ్రము)

3౯౭. మూలప్రకృత్యై నమః.

శా. ప్రళయసృష్టిరూపమైన ఇచ్ఛాశక్తియే మూలప్రకృతిగా నున్నది. ముందు కలుగఁబోవు సకలమునకును మూలకారణము గనుక మూలప్రకృతి అనియు, దీనికి ప్రకృతి బ్రహ్మమే అనియు, అట్టి బ్రహ్మమునకు ప్రకృతిలేదు గాన అట్టి మూలప్రకృతిస్వరూపురాలు. (పంచాశ్రము.)

3౯౮. అవ్యక్తాయై నమః.

శా. ఇరువదినాలుగవతత్త్వము ప్రళయసృష్టి స్వరూపము. శబల బ్రహ్మాకారము అవ్యక్తమని చెప్పఁబడును. అట్టిస్వరూపముగలది(త్ర్యశ్రము)

3౯౯. వ్యక్తావ్యక్తస్వరూపిణ్యై నమః.

శా. అవ్యక్తము, వ్యక్తమైన మహత్తత్త్వము స్వరూపముగాఁ గల దనియు, నామరూపములు జడస్వరూప మనియు, దానియందు చైతన్య స్వరూపముగా నున్న దనియు భావము. (అష్టాశ్రము.)

౪౦౦. వ్యాపిన్యై నమః.

శా. ఆవంకారాది పృథివీపర్యంత రూపాత్మకశాఖయు, పరాది వైఖర్యంత నామాత్మకశబ్దబ్రహ్మమును పరాశక్తిరూపములు గాన (మధ్య లందును వ్యాపించినది) వ్యాపినీ అని నామసిద్ధి కలిగినది. (త్ర్యశ్రము.)

చతుర్థశతకము సమాప్తము.

శ్రీ ర స్తు

శ్రీ లలితాసహస్రనామావళి

పంచమశతకము

౪౦౧. వివిధాకారాయై నమః.

తా. నామరూపాత్మకమైన సకలప్రపంచమునందును గల నానా రూపములు అనేకభేదములు గల స్వాభేదరూపము గలది. (పంచాక్షరము.)

౪౦౨. విద్యావిద్యాస్వరూపిణ్యై నమః.

తా. ౧. విద్య యనఁగా బ్రహ్మస్వరూపజ్ఞానము. అవిద్య యనఁగా చరమవృత్తిరూపజ్ఞానము. ఈ ద్వివిధజ్ఞానమే స్వరూపముగా గలది విద్యావిద్యాస్వరూపిణి.

తా. ౨. విద్య యనఁగా జంతువులను సంసారబంధమునుండి పదలింపు జ్ఞానము. అవిద్య యనఁగా సంసారబంధమునకు లోనగునటుల చేసెడి జ్ఞానము. ఈ ద్వివిధజ్ఞానము పరాశక్తిస్వరూపమే కావున "విద్యావిద్యా స్వరూపిణి" యనంబడును.

"విద్యాఽవిద్యేతి దేవ్యా ద్వే రూపే జానీహి పార్థివ !,
విద్యయా ముచ్యతే జంతు రవ్యయా బధ్యతే పునః."

(దేవీభాగవతే.)

౩. 'విద్య' యనఁగా చరమవృత్తిరూపజ్ఞానము. 'అవిద్య' యనఁగా భేదభ్రాంతిరూపజ్ఞానము. 'స్వ' మనఁగా పరబ్రహ్మాత్మకజ్ఞానము. ఈ త్రివిధ జ్ఞానమే రూపముగాఁ గలది విద్యావిద్యాస్వరూపిణి.

"భ్రాంతి ర్విద్యా పరంచేతి శివరూప మిదం త్రయమ్,
ఆశ్లేష భిన్నరూపేషు విజ్ఞానం భ్రాంతి రుచ్యతే.
ఆత్మాకాశేన సంయోగ: బుద్ధే ర్విద్యేతి కథ్యతే,
వికల్పరహితం కర్తృత్వం పర మిత్యభిధీయతే."

(లింగపురాణే.) (అష్టాహ్నికము.)

౪౦3. మహాకామేశనయనకుముదాహ్లాదచంద్రికాయై నమః.

తా. పరశివుని నేత్రములనే కలువలు వికసించుటకు శాశ్వతపూర్ణిమనాటి వెన్నెలవంటి దని. కామేశ్వరుని పొందించుటచేత భక్తులకు స్వరూపజ్ఞానానందసుఖములను, మోహమును కలుగఁజేయునది యని భావము. పరశివునకును స్వరూపానందము నిచ్చునది యని తాత్పర్యము. (షోడశాహ్నికము.)

౪౪. భక్తహార్దతమోభేదభానుమద్భానుసన్తత్యై నమః.

తా. శ్రీదేవి తన భక్తుల మనస్సునందున్న ఆవరణశక్తిరూపమైన మాలిన్య మనే చీఁకటిని (అజ్ఞానమును) పోఁగొట్టుటకు సూర్యునికిరణసమూహమువంటి దని భావము. మధ్యాహ్నకాలసూర్యకిరణములు అంధకారమును నశింపఁజేయునట్లు. శ్రీదేవి తన్ను పూజించినవారి మనస్సునం దావరించియున్న అజ్ఞానమును పోఁగొట్టునది. స్వస్వరూపవిస్మృతియే భ్రమ అనియం, బంధమనియం, అజ్ఞాన మనియం. మనోమాలిన్య మనియం చెప్పఁబడును. అది నశించుటయే జ్ఞానము (మోహలాభము కలుగుట) అని భావము. (షోడశాహ్నికము.)

౪౫. శివదూత్యై నమః.

తా. భక్తులకు శ్రీదేవిసాన్నిధ్యము కలుగఁజేయుటకు శివభక్తి దూతికగా నున్న దని యర్థము. ఈశ్వరానుగ్రహము వినాగా స్వాత్మదేవతాసాక్షాత్కారము కలుగ దని భావము. చతురహ్నికము.)

౪౬. శివారాధ్యాయై నమః.

తా. శివునిచేత ఉపాసింపఁబడినది. శ్రీవిద్యలలో కాదివిద్యా అను

పంచదశీవిద్య ఈశ్వరోపబృంహితమై ఉపాసింపబడినది గాన, షోడశాక్షరీమంత్రము సాలుగు కూటములు గలది. రాజరాజేశ్వరీదేవీస్వరూపము. ఆది పదాళివి నిచే ఉపాసింపబడుచున్నది గాన శివారాధ్యా అని నామసిద్ధి కల్గినది. (చతురక్షరము.)

౪౦౭. శివమూర్త్యై నమః.

తా. పరశివుఁడే స్వరూపముగాఁ గల దనియు, శివ-శక్తులకు అభేద మనియు శ్రుతులు చెప్పుచున్నది గాన మంగళప్రదమైన స్వరూపము గల దనియు, మోక్షస్వరూపురా లనియు భావము. (చతురక్షరము.)

౪౦౮. శివంకర్యై నమః.

తా. శ్రీదేవి తన భక్తులను పరశివుని సాయుజ్యముక్తి గలవారినిగాఁ జేయుదని యనియు, మంగళము నిచ్చున దనియు, మోక్షము కలుగఁజేయున దనియు భావము. (చతురక్షరము.)

౪౦౯. శివప్రియాయై నమః.

తా. శివునకుఁ బ్రియురా లని, లేక శివుఁడు ప్రియుఁడుగాఁ గల దని, లేక శివభక్తుల కభేద మని భావము. (చతురక్షరము.)

౪౧౦. శివపరాయై నమః.

తా. శివునికంటెఁ బరమైన దని, ఈశ్వరునకు స్వాత్మలాభము కర్త్యధీ నముగల దని, 'శివః పరో యస్యా ఇతి వా.' శ్రు. "అవ్యక్తా త్పురుషః పరః, పురుషాన్న పరం కించి" దిని. అవ్యక్తస్వరూపమునకు పరమపురుషుఁడే కారణము గనుక 'శివపరా' అని నామము కలిగినది. (చతురక్షరము.)

౪౧౧. శిష్టేష్టాయై నమః.

తా. ౧. శ్రుతిస్మృతులందు విహితమైన తమ తమ వర్ణాశ్రమాచార మూలను ఆచరించువారు శిష్టు లని భావము. వారిచేత పూజింపఁబడునది గనుక

శిష్టేష్టా అనియం, ఏ శ్రీదేవికి అట్టిశిష్టులు ఇష్టులుగాను, భక్తులుగాను నున్నారో ఆ శ్రీదేవి శిష్టేష్టా అనియం అనిపించుకొనును.

ఉ. లేక వేరె - వేరె శ్రుతులచేత సకల జగత్తు నిషేధింపబడగా ఏది మిగిలినదో అదియే బ్రహ్మస్వరూపము. అట్టి నిశ్చయమును నమ్మినవారు శిష్టేష్టులు. శ్రీదేవి వారి స్వరూపముగా నున్న దనిగాని, అట్టివారిని దేవత కును భేదము లేదనిగాని భావము. (క్రమదీపము)

౪౧౨. శిష్టపూజితాయై నమః.

తా. వినుకఁ జెప్పిన లక్షణములు గల శిష్టులసువారిచేత పూజింపఁ బడునది; లేక ఉపాసింపఁబడునది యని భావము. (పంచాక్షరము.)

౪౧౩. అప్రమేయాయై నమః.

తా. వేరకాలవస్తు భేదముచేత ప్రమాణములేని దనియం, ఆకారము బ్రహ్మవిష్ణువాచకము గాన వారికిఁ దెలియఁబడుచున్న దనియం, లేక శ్రుతి ప్రసిద్ధములయిన ఉదకములయందు తెలియఁబడుచున్న దనియం భావము. శ్రు. "మమ యోని రప్స్వన్త స్సముద్రే" ఇతి. (చతురక్షరము.)

౪౧౪. స్వప్రకాశాయై నమః.

తా. ఏ శ్రీదేవి ఆకారము ప్రకాశస్వరూపమో, ఆ దేవికి స్వప్రకాశా అని నామము. చూడునది చూడఁబడునవియుంగూడ ప్రకాశమే అనియం, ప్రకాశమే ఆకారముగాఁ గల దనియం, తాను ప్రకాశించుటకు సూర్య చంద్రా దులవలె అన్యాపేక్ష లేని దనియం, బ్రహ్మవస్తువు స్వయంజ్యోతి అనియం, స్వప్రకాశ మనియం శ్రుతులు చెప్పుచున్న వనియం భావము.(చతురక్షరము.)

౪౧౫. మనోవాచామగోచరాయై నమః.

తా. మనస్సుచేత ఇట్టి ఆకారము గల దని గాని, వాక్కుచేత ఇట్టిదని చెప్పుటకుఁగాని శక్యము కాని దని శ్రుతులును, స్మృతులును చెప్పుచున్నవి. కారణ మేమనగాఁ—

ఈ అంశము విచారణశూన్యులకు ఆశ్చర్యకరము. కాని విమర్శకులకు సాధారణముగనే యున్నది. ఎట్లనిన - పాత్రుఁడుగాని, దొహిత్రుఁడుగాని, తన తాతయొక్క బాల్యమును ఎఱుఁగుదు సనియం, తన తాతయొక్క వివాహమహోత్సవము తనకు బాగుగా తెలియు సనియు, తన ఎదురుగా వివాహము అయిన దనియు చెప్పుట ఎట్టి అసంభవమో, అటులనే కలాతత్త్వభువన ములు, ప్రకాశాంశము, రూపాత్మకమైన శాఖ, దీనిసృష్టిక్రమము, ఆది వస్తువు పరాబిందువు, బిందువికసనము అవ్యక్తము. దానివలన మహత్తత్త్వము. దానివలన అహంకారము. దానివలన మనస్సు. ఇటుల క్రమముగా కలిగినవి. ఆది నున్న పరాబిందుస్వరూపములను, దాని అయిదవతరగతి తరువాత పుట్టిన మనస్సు ఏలాగు కనుగొనఁగలదు? మనస్సు తన తరువాత పుట్టిన ఆకాశాదులనుమాత్రమే గ్రహింపఁగల దని భావము.

ఇఁక వాఙ్మయమైన శాంభవోత్తరకాళిలో పరాబిందువు ఆది నున్నది. ఆ బిందువికసనము వాదము, దానివలన మధ్య, దానివలన వాక్కులు వైఖరీ రూపములు గలవి. ఇవి పర్ణ పద మంత్రములుగా నున్నవి. ఆది నున్న పరా శక్తిని శాలుగవతరగతిలో నున్న వాక్కులు ఎట్లు చెప్పఁగలవు? అందువలన మనోవాక్కులు తమకంటె తరువాత పుట్టిన వస్తువును నిరూపింపఁగలవు గాని, తమపై నున్న వస్తువుయొక్క స్థితిని నిరూపింపలే వని శ్రుతులు చెప్పుచున్నవి మనోవాక్కులయం దున్న సత్తయే బ్రహ్మభాగము గనుక, అట్టి సత్తను కనుగొను మఱియొక మనోవాక్కులు లేవని భావము. (అష్టాక్షరము.)

౪౧౬. చిచ్ఛక్త్యై నమః

కా. సర్వప్రాణులయందును గల జీవకళయే ప్రకాశరూపమైన శక్తి. అదియే చిచ్ఛక్తి. అజ్ఞానమును పోఁగొట్టు జ్ఞానమే చిచ్ఛక్తి అని భావము. (త్ర్యక్షరము.)

౪౧౭. చేతనారూపాయై నమః.

శా. పరమేశ్వరునిశక్తియే చేతశారూపము గలది. అదియే చైతన్య మని భావము. ఇంతకుముందు చెప్పిన చిచ్ఛక్తిధర్మము చైతన్యము. ఇదియే ప్రాణశక్తి, ఇచ్ఛశక్తి, క్రియాశక్తి అని వాడుక. చిక్కిలాస్థానము సహస్రారాంతర్గత బిందుస్థానము. చైతన్యము సర్వశరీరవ్యాపి అని భావము. (పంచాశ్చరము.)

౪౧౮. జడశక్త్యై నమః.

శా. పరబ్రహ్మయందు సకలశక్తులును ఇమిడి యున్నవి. అగ్నియందు దుష్ణశక్తియు, బ్రహ్మయందు సృష్టిశక్తియు, విష్ణువునందు పాలనశక్తియు, ఇవన్నియు పరమాత్మయందు ప్రపంచసర్గసంహారాకారరూపమైన మాయాశక్తి. ఇది పరిణామవిశేషము. జడశక్తిస్వరూపము. సత్తారహితము. విచారింపగా శూన్యముగా ఉన్న దని భావము. అట్టి జడశక్తియు శ్రీదేవి అంశయే గాన 'జడశక్తి' యను నామము కలిగినది. (చతురశ్చరము.)

౪౧౯. జడాత్మికాయై నమః.

శా. పరిపూర్ణమానమైన నామరూపాత్మక జగత్తే స్వరూపముగా నున్న జడస్వరూపమాయారూప మని భావము. పరాశక్తి లేదా ! అని ప్రశ్న కలుగును. దృశ్యమానజగత్తు, ప్రకాశవిమర్శాంశల సామరస్యము. అందు సత్ చిత్ ఆనందము ఈ మూడును ప్రకాశాంశలు. ప్రతివస్తువు నందును గల సత్తాభాగముగా నున్నవి. నామరూపములు రెండును జడములు. విమర్శాంశముగా నున్నందున శ్రు. "సత్యం చానృతం చ సత్య మభవత్" అని సత్యముగా నున్నసత్తయును, అసత్యమైన నామరూపాత్మక జడమును సత్యమే రెండురూపములైన దనియం శ్రుత్యర్థము. ఆస్పదము లేనిచో భ్రమ కలుగదు. కాన అఖండాకారబ్రహ్మమందు ద్వైతప్రపంచభ్రమ కలిగి నందున, అట్టి భ్రమయం భ్రమాస్పదమునుహుద బ్రహ్మస్వరూపమే అని భావము. (చతురశ్చరము.)

౪౨౦. గాయత్యై నమః.

శా. గాయత్రీశబ్దము వేదమాత యగు త్రిపదాగాయత్రీ మంత్ర

ముందు వర్తించుచున్నది. గాయత్రీ ఛందస్సునే సంకేతము. చతుర్వింశ
ద్యక్షరాత్మక మంత్రపరము. ద్వాత్రింశద్యక్షరాత్మకము తురీయపాదసహితము,
పూర్ణగాయత్రీసంజ్ఞకలది. ప్రథమము త్రిపదా కూటత్రయాత్మకము. ద్వితీ
యము చతుష్కూటాత్మకము; షోడశీకలాయుక్తము. ఇది తన్ను గానము
చేయువారిని రక్షించునదియు, పరబ్రహ్మను పొందించునదియనియు, ఇవా
ముందు సకలసంపదల నిచ్చునది యనియు, బ్రహ్మపరోక్షజ్ఞానము నిచ్చి
రక్షించునది యనియు భావము. (త్ర్యక్షరము.)

౪౭౧. వ్యాహృత్యై నమః.

శా. ఆత్యంతము వ్యాప్తమైన దని శబ్దార్థము. గాయత్రీమంత్రము
నకు పూర్వమందు ప్రణవపూర్వకముగ భూః - భువః - సువః అని ఉచ్చరిం
చుట వ్యాహృతి త్రయ మని సమ్ప్రదాయసిద్ధము, భూలోక - భువర్లోక -
స్వర్గలోకములు బ్రహ్మస్వరూపము లని శ్రుతిస్మృతిప్రసిద్ధమై ఉన్నందున
వ్యాపకత్వము శ్రీదేవికి వ్యాహృతులందు సార్థకముగా నున్న దని భావము.
(త్ర్యక్షరము.)

౪౭౨. సన్ధ్యాయై నమః.

శా. ఏకాలమందు బ్రాహ్మణులు బ్రహ్మాత్మల కభేదభావనలో సంశయ
విపర్యయరహితముగా 'సోఽహ మస్మి' అని, లేక 'బ్రహ్మాహ మస్మి' అని
దేవిని ధ్యానించుచున్నారో అది సన్ధ్య యనంబడును. ఆహోరాత్రసంధి
కాలము దుపాసింపదగిన దేవతయొక్క నామము సంధ్య అని. అట్టి దేవ
తయు శ్రీదేవియే గాన సంధ్యానామము కలిగినది. (ద్వ్యక్షరము.)

౪౭౩. ద్విజబృందనిషేవితాయై నమః.

శా. బ్రాహ్మణసమూహము చేతఁగాని, బ్రహ్మాత్మైక్యభావైక్యుల సమూ
హముచేతఁగాని ఉపాసింపఁబడుచున్న దని భావము. (అష్టాక్షరము.)

౪౭౪. తత్త్వాసనాయై నమః.

శా. శివాదిపృథ్వ్యంతమైన సకలతత్త్వములే ఆసనముగాఁ గలది. తత్త్వ

సంఖ్య ఆనేకభేదములుగా నున్నను, చతుర్వింశతితత్త్వములు శ్రుతిస్మృతి సమ్మతములు. వీనియం దన్నియం ఆంతర్భావములుగా నున్నవి. ఇవి ఆత్మవల నవే కలిగినందున వీనికి తత్త్వము లని నామము కలిగినది. స్వయముగా జడ ములు. కనుక తత్త్వభువనాత్మకములు. వీనియందు చిత్కళాసంబంధముచేత పృథివియందు క్రమముగా పుష్పము, పుష్పమందు పరిమళము కలిగినట్లు వీనికి చేతనత్వము సంధించినది. ఈ తత్త్వములద్వారా జ్ఞానులకు బ్రహ్మోపరోక్ష జ్ఞానము కలుగుచున్నది గాన శ్రీదేవికి తత్త్వాసనము సిద్ధించిన దని భావము. (చతురక్షరము.)

ఠ౩౫. తస్యై నమః.

తా. తత్ అను పదము సకల నిగమాగమములచేత తెలియఁబడుచున్న సచ్చిదానందస్వరూప బ్రహ్మవస్తు వాచకము. ఆ తత్పదస్వరూపిణి యని భావము. (ఏకాక్షరము.)

ఠ౩౬. తుభ్యన్నమః.

తా. త్వ మనఁగా తనకంటె వేఱుగానున్న నీ వని అర్థము. ఇచట 'త్వం' అను పదము ద్వైతజ్ఞానము దున్న సగుణోపాసకులగు భక్తులకు ఎదు రుగా లక్ష్యముగా నున్న శ్రీదేవీవర మని భావము. (ఏకాక్షరము.)

ఠ౩౭. ఆర్యై నమః.

తా. ఆయీ అనఁగా సమానధర్మముగల ఎదురుగానున్న మనుష్యుని ఓయీ! అని పిలుచుటకు అర్థము. మాతాపితరులవలె భక్తులకు అభేద భావనగలది గాన 'ఆయీ' అనే పేరున పిలువఁబడుచున్న దని భావము. (ద్వ్యక్షరము.)

ఠ౩౮. పంచకోశాన్తరస్థితాయై నమః.

తా. సకలశరీరములందును అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయము లను ఐదు కోశము లొకదానిలో నొకటి ఇమిడి యున్నవి. ఈ ఆయిదుకోశములే స్థూల-సూక్ష్మ-కారణము లనే శరీరత్రయము.

వీనిలోపల చిత్కళారూపముగా శ్రీదేవి యుండి వీని కన్నిటికిని శక్తిని కలుగఁ జేయుచున్నది. ఈ అర్థమును తైత్తిరీయశ్రుతి చెప్పుచున్నది. శ్రుతియందున్న గుహ అనఁగా పంచకోశములధ్యస్థానము. పరాకాశము, ద్వాదశాంతము. ఇటులనే బ్రహ్మాండమునందును దోపింపఁదగిన దని భావము. (అష్టాక్షరము.)

ఓం నిస్సీరుమహిమ్నే నమః.

తా. పరిమితిలేని ప్రభావము కల దని భావము. (షడక్షరము)

ఓం నిత్యయౌవనాయై నమః.

తా. కాలత్రయములయందును వార్ధక్యము లేని దనియు, సదా పదునాఱుసంవత్సరముల వయస్సుగల దనియు భావము. (పంచాక్షరము.)

ఓం మదశాలిన్యై నమః.

తా. ఇతరవృత్తివ్యాపారరహితమైన పూర్ణానందానుభవముచేత ప్రకాశించుచున్న దని భావము. (పంచాక్షరము.)

ఓం మదఘూర్ణితరక్తాక్ష్యై నమః.

తా. యౌవనోద్రేకముచేత చలించుచున్న రక్తిమ గల నేత్రములు గల దని భావము. చంచలాక్షీత్వము సౌందర్యపూచక మని భావము. (అష్టాక్షరము.)

ఓం మదపాటలగండభువే నమః.

తా. యౌవనముచేత తెలుపు ఎఱుపు రంగులమిశ్రమము గల చెక్కిళ్లు గల దని భావము. (అష్టాక్షరము.)

ఓం చందనద్రవదిగ్ధాంగ్యై నమః.

తా. పరిమళయుక్త చందనద్రవముచేత పూయఁబడిన శరీరముగల దని భావము. (అష్టాక్షరము.)

ఓం చాంపేయకుసుమప్రియాయై నమః.

శా. కుంకుమపుష్పములు ప్రియముగాను ఇష్టముగాను గల దని భావము. (అష్టాక్షరము.)

౪౩౬. కుశలాయై నమః.

శా. సృష్టినిర్వాణము మొదలగు సామర్థ్యములు గల దని భావము. (త్ర్యక్షరము.)

౪౩౭. కోమలాకారాయై నమః.

శా. శ్రీదేవి అతిసుకుమారమైన ఆకారము గల దని భావము. (పంచాక్షరము.)

౪౩౮. కురుకుల్లాయై నమః.

శా. కురుకుల్ల యనగా మణిద్వీపమందుఁగల శ్రీపురమందు ఆహంకార చిత్తమయ ప్రాకారమధ్యమునందుఁ గల విమర్శమయవాసికి అధికారిణి యగు దేవత. తద్దేవతాస్వరూపముగా శ్రీదేవి ఉన్న దని భావము. (చతురక్షరము.)

౪౩౯. కులేశ్వర్యై నమః.

శా. పరాశక్తియైన త్రిపురికి ప్రభ్వి యని భావము. (చతురక్షరము.)

౪౪౦. కులకుండాలయాయై నమః.

శా. మూలాధారమువాసస్థానముగాఁ గల దని భావము.(షడక్షరము.)

౪౪౧. కౌళమార్గతత్పరసేవితాయై నమః.

శా. కౌళమార్గము దాన్నిగల జనులచే పూజింపఁబడుచున్న దని భావము.

కౌళాచార, సమయాచారభేదము చూపఁబడినది. కౌళ వామ మార్గములు తంత్రచోదితములును, వేదబాహ్యములును. ఇవి శైవశాక్తులను, శ్రీవైష్ణవ కాపాలి భైరవాదులను, వైరాగుల నుద్దేశించి చెప్పఁబడినవి. సమయ దక్షిణములు వేదసమ్మతములు. బ్రాహ్మణుల నుద్దేశించి నిర్దేశింప బడినవి.

శ్రేయస్కామండైన బ్రాహ్మణునకు వామకాళాచారములందు అధికారము లేదు. 'ఆచారహీనం న పునన్తి వేదాః' అని ప్రమాణము. బ్రాహ్మణుడు సత్త్వగుణవృద్ధికొఱకు ప్రయత్నింపవలెను. 'ఆచారశుద్ధా సాత్త్వికీ' కమః ప్రధానమైన సురామాంసాదులలో బ్రాహ్మణాద్యగ్రవర్ణములవారు శ్రీచక్రార్చన చేయుట మహాఘోరకృత్యము, అతిసాహసముగా నున్నది. ఇట్టి యాచరణము గురుసంప్రదాయ మనియుఁ, వంశపరంపరగా తము ఆచార మనియుఁ, అంధపరంపరగా కొందఱు విశ్వసించుచున్నారు. అందఱును వంశపరంపరగా ఆట్లానులని చెప్పవలయును. పుణ్యపురుషుడు, వివేకియే మోక్షమును పొందుచున్నాడు. కాన నింద్యమయిన యీ పనిని పరిత్యజించుట యావశ్యకము. ఉత్తమాధికారులగు బ్రాహ్మణులకు ఇట్టి నీచకృత్యము దభిలాష అధఃపతన హేతువుగా నున్నది. ఆట్టివారు తాము చెడి, లోఁగలనుకూడ భ్రష్టులనుగాఁ జేయుచున్నా రని శంకరాచార్యాది పూర్వాచార్యులు తము తమ గ్రంథములందు వెల్లడించిరి. పరదేవతకు అందఱును సమానులే గాన ఈ నామము సిద్ధించుచున్నది. (ద్వాత్రింశన్నామం.)

౪౪౨. కుమారగణనాథామ్బాయై నమః.

తా. కుమారస్వామినిని, గణపతినిని కన్న అయిన దని భావము. (అష్టత్రింశన్నామం.)

౪౪౩. తుష్ట్యై నమః.

తా. సకలజనులయందను సంతుష్టిస్వరూపముగా నున్న దని భావము. (ద్వ్యత్రింశన్నామం.)

౪౪౪. పుష్ట్యై నమః.

తా. సకలభూతములందును పోషణరూపముగా నున్న దని భావము. (ద్వ్యత్రింశన్నామం.)

౪౪౫. మత్యై నమః.

తా. సకలభక్తులయందును బుద్ధిస్వరూపముగా నున్న దని భావము. (ద్వ్యత్రింశన్నామం.)

౪౪౬. ధృత్యై నమః.

శా. సకలభూతములందును ధైర్యరూపముగా నున్న దని భావము. (ద్వ్యక్షరము.)

౪౪౭. శాన్త్యై నమః.

శా. సకలభూతములందును శాన్తిరూపముగా నున్న దని భావము. (ద్వ్యక్షరము.)

౪౪౮. స్వస్తిమత్యై నమః.

శా. శ్రు. "అస్తి బ్రహ్మేతి వ్యజానాత్" అని, మనోవాక్కులకు అగోచరమైనను, సత్తామాత్రముచేత అనిర్వాచ్యమైన బ్రహ్మము అను వస్తువు సర్వత్ర కలిగి ఉన్నందున అస్తిమతీ అను వ్యవహారము కల దని భావము. సకల శరీరములందును ప్రాణముగాని, జీవముగాని ఉన్నది, లేదు అనే వ్యవహారము కలదు. అప్రాణము అగోచరమైనను సత్తచేత గ్రహించి జనులు వాడుచున్నారు గాన, దేనిని 'ఉన్నది, లేదు' అని వ్యవహరించుచున్నారో, అట్టి వస్తుస్వరూపము శ్రీదేవి అని గ్రహించునది. (చతురక్షరము.)

౪౪౯. కాన్త్యై నమః.

శా. సకల ప్రపంచమునందును కాంతిస్వరూపముగా నున్నది. కాంతి యనగా తేజస్సు అని యర్థము. జీవకళ నిర్జీవకళ స్పష్టముగా తెలియవచ్చుచున్నవి గాన అందుగా శ్రీదేవి జీవకళాస్వరూపిణి యని భావము. (ద్వ్యక్షరము)

౪౫౦. నందిన్యై నమః.

శా నందతీతి నందినీ అని. ఏది ఆనందము వహుధవించుచున్నదో అది నంది. శ్రీదేవి అట్టి స్వరూప మని. శ్రు. "ప్రజ్ఞానం బ్రహ్మ" అను శ్రుతియందు గల ప్రజ్ఞానస్వరూపురా లని భావము. (త్ర్యక్షరము.)

౪౫౧. విఘ్ననాశిన్యై నమః.

తా. శ్రీవిద్యోపాసకులకు కలిగెడి విఘ్నములను పోగొట్టునది యని భావము. (పంచాశ్తరము.)

951. తేజోవత్యై నమః,

తా. ఏ తేజస్సు సూర్యచంద్రాదులకు ఆధారముగా నున్నదో అట్టి తేజస్సు కల దని భావము. శ్రు. "విశస్త్రిః ఖ ల్వహరే గార్గి సూర్యా చంద్రమసౌ విధృతౌ తిష్ఠత" ఇతి. (చతుర్వింశతిరము.)

952. త్రినయనాయై నమః.

తా. శ్రీదేవి మూడు నేత్రములు గలది. చంద్రాగ్నిసూర్యులు మూడురు నేత్రములుగా నున్నా రని - విరాడ్రూపవర్ణనమందుఁ గలదు. అట్టి దని భావము. (చతుర్వింశతిరము.)

953. లోలాక్షీకామరూపిణ్యై నమః.

తా. స్త్రీలకును మనోహరమైనరూపము కల దని గాని, శేష శ్రీదేవి స్త్రీలయందు కామస్వరూపముగా నున్న దని గాని భావము. (అష్టావింశతిరము.)

954. మాలిన్యై నమః.

తా. అకారాది హకారాంతమైన మాతృకావర్ణపఙ్క్తి మాలాకారముగా ఉన్నందునను, ళకారము మేరువుగా నున్నందుననను, మాతృక మాలాకారముగా నున్నందున మాలిని అను నామము సిద్ధించినది. (త్ర్యశీతిరము.)

955. హంసిన్యై నమః.

తా. హంసమంత్రస్వరూపము కలది. హంస లని యక్షరులలో ఒక భేదము కలదు. అట్టి హంసలకును, శ్రీదేవికిని భేదము లేదు గావ 'హంసిని' అని నామసిద్ధి కలిగినది. (త్ర్యశీతిరము.)

956. మాత్రే నమః.

తా. సకలప్రపంచమును పుట్టించునది - గనుక మాతా అని నామము కలిగినది. (చతురశీతిరము.)

ర౫౫. మలయాచలవాసిన్యై నమః.

శా. మలయపర్వతమందు నివసించునది యని యర్థము. దక్షిణదేశమందు మళయాళభగవతి అని శ్రీదేవీ ప్రసిద్ధి కలదు గాన ఈ నామము సిద్ధించినది. (అష్టాక్షరము.)

ర౫౬. సుముఖ్యై నమః.

శా. మంగళప్రదమైన ముఖము కల దనియు, జ్ఞానస్వరూపమైన కాంతిచేత ప్రకాశించుచున్న ముఖము కలదనియు భావము. (త్ర్యక్షరము.)

ర౫౭. నళిన్యై నమః.

శా. కర చరణ ముఖ నేత్రములు కమలములవంటివి గలవి గాన సృష్టి న్యాయముచేత నళినీ అనియు, 'నన్దినీ, నళినీ, గంగా' అను పుణ్యనదులు నామములు గంగానదికిఁ గలవు గాన భాగీరథీస్వరూపురా లనియు భావము.

(త్ర్యక్షరము.)

ర౫౮. సుభ్రువే నమః

శా. శుభప్రదమైన కనుబొమలు గల దని భావము. (ద్వ్యక్షరము.)

ర౫౯. శోభనాయై నమః

శా. సౌందర్యముచేత ప్రకాశించుచున్న దని భావము. (త్ర్యక్షరము.)

ర౬౩. సుగనాయికాయై నమః

శా. దేవకలకు శ్రీదేవి ప్రభ్వి యని భావము శ్రుతి. "మహాత్రిపురా మహిమా దేవతానాం" ఇతి. (పంచాక్షరము.)

ర౬౫. కాలకంఠ్యై నమః.

శా. పల్లని కంఠముకలవాడు ఈశ్వరుడు. తద్భార్య గాన కాలకంఠి అని నామము కలిగినది. (చతురక్షరము.)

ర౬౫. కాన్తిమత్యై నమః.

శా. సకలావయవములందును కాంతి, తేజస్సు కలది. (చతురక్షరము)

861. మోభిన్యై నమః.

తా. ఇ. శాంతస్వరూపుఁడైన పరమేశ్వరునియందు ప్రవేశించి, చాంచల్యమును కలుగఁజేసి సృష్టియం దభిముఖునిగా చేసినది గాన మోభిణీ అని నామము కలిగినది.

ఉ. సర్గకాలమందు పరాశక్తి మనస్సుయొక్క మోభవలన అనేకవేల శక్తిసముదాయమును పుట్టించిన దని భావము. (క్రమదీపము.)

862. సూక్ష్మరూపిణ్యై నమః.

తా. ఆదినిర్మలమైనమన స్థూలదృష్టిచేఁ దెలియఁబడని ఆకారము గలది గాన ఈ నామము కలిగెను. శ్రు. "సూక్ష్మా త్సూక్ష్మతరం నిత్యం; అణోరణీయా" నిది. (పంచాదీపము.)

863. వజ్రేశ్వర్యై నమః.

తా. శ్రీచక్రమందుఁగల అవ్యక్తస్వరూప త్రిభుజాచక్రమందుఁ గల కోణత్రయదివ్యధిదేవతలు కామేశ్వరి, వజ్రేశ్వరి, భగమాలిని అను దేవతలు గనుక శ్రీదేవియే వజ్రేశ్వరీ నామము కల దని భావము. (చతురర్థదీపము.)

864. వామదేవ్యై నమః

తా సకలదేవతలకు వందనీయుఁడు గాన పరమేశ్వరునకు వామదేవుఁ డని నామసిద్ధి కలిగినది. శ్రు. "తం దేవా అబ్రువన్నయం వై న స్పర్ధేపాం వామ ఇతి తస్మా ద్వామదేవః." ఇత్యాదికథలచే. ప్రకాశించుచున్న వామభాగముగల అర్ధనారీశ్వరుఁడు వామదేవుఁ డనియు, ఈశ్వరుని పంచముఖములలో ఉత్తరముఖమునకు వామదేవమంత్ర కలిగినది గాన వామదేవుఁడనుబడును. అట్టి వామదేవుఁ డనే ఈశ్వరుని భార్య గాన వామదేవీ అని నామము కలిగినది. సుందరమైన దేవత గాన వామదేవీ అనియు. వామశబ్దము కర్మపరమైనపుడు కర్మఫలము నిచ్చునది గాన వామదేవీ అనియు భావము. (చతురర్థదీపము.)

౪౭౦. వయోఽవస్థావివర్జితాయై నమః.

శా. బాల్య కౌమార కైశోర యౌవనాది వయోభేదములు లేనిది. సనాతనముగా నున్నందున నిత్యయౌవనముగల దని భావము. (అష్టాక్షరము.)

౪౭౧. సిద్ధేశ్వరాయై నమః.

శా. ౧. సిద్ధులు దేవతాగణములలో నొక లెక్కవారు. వారికి ప్రభ్వి యని భావము.

౨. శాస్త్రియందు సకలసిద్ధులను ఇచ్చు సిద్ధేశ్వరి యను దేవత కలదు. ఆ స్వరూపము కల దని భావము. (చతురక్షరము.)

౪౭౨. సిద్ధవిద్యాయై నమః.

శా. శ్రీవిద్య లను పంచ్ఛ గల బాలా, పంచదశాక్షరీ, షోడశాక్షరీ విద్యలు సిద్ధవిద్యలను పంచ్ఛ కలవి ఈ మంత్రము లుపాసన చేయుటకు సిద్ధాది చక్రశోధనము అవశ్యకము లే దనియు, అందఱికిను సిద్ధమంత్రము లనియు తత్స్వరూపిణి యనియు భావము. (చతురక్షరము.)

౪౭౩. సిద్ధమాత్రే నమః.

శా. సిద్ధులకు శ్రీదేవి తల్లి యని భావము. సకలజనులకును జనకమాత ఒకకాలమందు ఉన్న దనియు, ఒకప్పుడు లే దనియు వ్యవహారము కలదు. ఈ జగన్మాత అట్టిమాత గాక సర్వకాలములయందును అంకటను అందఱికిను తల్లిగా ఉన్న దనియు, స్మరణమాత్రమునసే సంసిద్ధ యయి కాపాడుచున్న దని భావము. (చతురక్షరము.)

౪౭౪. యశస్వినైన్యై నమః.

శా. శ్రీదేవి కీర్తి కల దనియు, మేధాస్వరూపముగా నున్న దనియు భావము. (చతురక్షరము.)

౪౭౫. విశుద్ధిచక్రనిలయాయై నమః.

శా. ఈ నామముతుండి అయిదవదిరెండు నామములచేత అంతర్మాతృకా

న్యాసక్రమముగా విశుద్ధాది పంచస్థానాంత షట్చక్రములందుఁ గల అధి
ష్ఠానదేవతలైన డ-ర-ల-క-ష-హ-య-ఈ బీజరూపములుగానున్న ఆ యా
యోగినీల స్వరూపముగా నున్న పరాశక్తిని పరిణించుచున్నారు. పరాశక్తి
శారీరపృష్ఠమును అశ్వత్థపృష్ఠమందు స్వవిచారణకుఁగాని, జగద్విచారణకుం
గాని ఈ అశ్వత్థపృష్ఠము సృష్టిక్రమమును తెలుపుచున్నది. ఇది బ్రహ్మాండ
పిండాండములను తెలుపుచున్నది. మధ్యను మూలాధారాది కమలసప్తకమును
చూపరుల కుడివైపున కలాతత్త్వభువనాత్మకమైన మూడు అధ్వలు గల
చతుర్వింశతి తత్త్వాత్మకమైన ఈ ప్రకాశాంశ యను రూపశాఖయందును.

చూపరుల వామభాగమందు పరాపశ్యంతీమధ్యమావైఖరీ లనే నాలు
గవర్ణములను, వర్ణ పద మంత్రము లను మూడు అధ్వలు గల నాదాత్మకశబ్ద
బ్రహ్మశాఖయుఁ గలవు. ఇందు పరోర్ధ్వబిందువు ఇరువదియయిదవది అత్మ
స్వరూపముగాను, ఆ బిందు విసదృశరూపమైన మూర్ధ్వకోణచక్రము అవ్యక్త
సంజ్ఞకలదిగాను, ఈ బిందుత్రికోణములు దిగువ నున్న రెండుశాఖలకును
మూలాధితరులుగాను ఉన్న పని గ్రహింపవలెను. రెండుశాఖలును సృష్టిక్రమ
ముగా విశుద్ధాది షట్చక్రములందు నిమిడి యున్నవి.

అందులో రూపశాఖకు ప్రమాణము. శ్రుతి—"ఇంద్రియేభ్యః పరా
హ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః, మనసశ్చ పరా బుద్ధిః బుద్ధేర్ యాత్మా మహా
న్పరః, మహతః పర మవ్యక్త మవ్యక్తా త్పురుషః పరః, పురుషా న్న పరం
కించిత్" ఇతి. స్మృతి: "పంచవిగ్రహ ఆత్మా భవతీతి." ఆరోహణక్రమ
మందు పృథివినుండి సర్వకారణబిందువు ఇరువదియయిదవది అగుచున్నది.
ఆదియే పంచస్వరము. పాఠీ ప్రత్యగాత్మగా నున్నది.

వామభాగమందున్న వాఙ్మయశాఖకు ప్రమాణము.

శ్రుతి. "చత్వారివాక్పరిమితాపదాని తాని విదుర్బ్రాహ్మణా యే మనీ
షిణః, గుహాత్రీణినిహితా నేంగయంతి తురీయం వాచో మనుష్యా వదన్తి."

శా. పరాపశ్యన్తీమధ్యమలు మూడవస్థలు అగోచరము అనియు, శాలుగవ దైన వైఖరీవిమాత్రము మనుష్యులు వాక్కుచేత ఉచ్చరించు చున్నా రనియు భావము.

వైని చెప్పిన రెండుశాఖలసృష్టి అవరోహణక్రమముగా కలిగినది. అందు బిందుశాదకళలు క్రమముగా కలిగినవి. పంచాశద్వర్ణవిభాగమైనది వైఖరి గాన విశుద్ధకమలము ప్రారంభించి, మూలాధారమును పొంది అక్షా కమలమందు వైఖరీసమాప్త మైనది గాన, విశుద్ధకమలమునుండి యోగినీరూప ములు ధరించి ఆ యా మాతృకాబీజము లున్న వని వర్ణించుచున్నారు.

పదునాఱు దళములు గల విశుద్ధకమలకర్ణికయం దున్న డాకినీ అనే యోగినీ ధ్యానము.—

శ్లో. "గ్రీవామూలే విశుద్ధా నృపదళకమలే శ్వేతరక్తాం త్రినేత్రాం
వామైకైః ఖట్వాంగఖడ్గౌ త్రిశిఖమపి మహాచర్మ సన్ధారయన్తీమ్,
వక్త్రైకేన యుక్తాం పరిజనధయదాం పాయసాన్నైకసక్తాం
కర్కన్ధ్వాం వన్దేఽమృతాద్యైః పరివృతపరమం డాకినీం పీరవన్ద్యామ్."

పరదేవతయొక్క శారీరవృత్తమందు కంఠస్థానమందున్న పదునాఱు దళములుగల విశుద్ధకమలకర్ణికయందు స్థానముగా గల దని భావము. (అష్టాక్షరము.)

౪౭౬. రక్తవర్ణాయై నమః.

శా. శ్రీదేవి యించుక యొట్టనికాంతి-అనఁగా పాటలవర్ణము గలది. (చతురక్షరము.)

౪౭౭. త్రిలోచనాయై నమః.

శా. శ్రీదేవి మూఁడు నేత్రములు గల దని భావము. (చతురక్షరము.)

౪౭౮. ఖట్వాంగాదిప్రహరణాయై నమః.

శా. శ్రీదేవి ఖట్వాంగము మొదలగు ఆయుధములు గల దని భావము. (అష్టాక్షరము.)

రశ్ఓ. వదనైకసమన్వితాయై నమః.

తా. శ్రీదేవి ఒక ముఖము గల దని భావము. (అష్టాక్షరము.)

రశం. పాయసాన్నప్రియాయై నమః.

తా. శ్రీదేవి పాయసాన్నమందు విశేషప్రీతి కల దని భావము. (నవదశాక్షరము.)

రశగ. త్వక్థాన్నాయై నమః.

తా. త్వక్ (చర్మము) అను ధాతువునందు చేతనరూపముగా నున్నదని భావము. (ద్వ్యక్షరము.)

రశత. పశులోకభయంకర్యై నమః.

తా. స్వరూపజ్ఞానహీనులు పామరులు పశువు లని భావము. అట్టి అజ్ఞానులకు భయంకరముగా నున్న దని భావము. శ్రుతి. "అన్యోఽసా వన్యో ఽహ మస్మీతి న స వేద యథా పశు రేవ" "ద్వితీయా ద్వై భయం భవతి" "య ఏతస్మి న్నుదర మన్తరం కురుతేఽథ తస్య భయం భవతీతి." (అష్టాక్షరము.)

రశ3. అమృతాదిమహాశక్తిసంవృతాయై నమః.

తా. పదునాఱుదళములందును క్రమముగా స్వరములు అనగా అకారాదులగు పదునాఱును అమృతాది పోడశ దేవీస్వరూపములు ధరించి, ఆ చక్రేశ్వరిని సేవించుచున్నారు. (వింశదక్షరము.)

రశర. డాకినీశ్వర్యై నమః.

తా. పెనుక చెప్పిన లొమ్మిది విశేషణములు గల 'డాకినీశ్వరీ స్వరూపురా లని భావము. (పంచాక్షరము.)

రశశి. అనాహతాబ్జనిలయాయై నమః.

తా. అనాహతకమల కర్ణికయందు స్థానముగా గల దని భావము. హృదయమందు ద్వాదశదళములు గల అనాహతకమలమందు రాకిని అను శేరు గల దేవీస్వరూపముగా నున్నది.

కాళీధ్యానము:—

శ్లో. "హృత్పద్మే భానుపత్రే ద్విపదసలసితాం దంష్ట్రిణీం శ్యామవర్ణాం
చక్రం శూలం కపాలం దమరుమపి భుజై ర్ధారయన్తీం త్రినేత్రామ్,
రక్తస్థాం కాళరాత్రిప్రభృతి పరివృతాం స్నిగ్ధధీభక్తసక్తాం
శ్రీమద్వీరేన్ద్రవన్ద్యాం మధిమతఫలదాం కాళికాం భావయామి."

(అష్టాక్షరము.)

ఓం శ్యామాభ్యాయై నమః.

తా. పదునాఱుసంవత్సరముల వయస్సుగల స్త్రీ పేరు శ్యామ. కాళ్ళ ఉట్టి వయస్సు గల దనియు, శ్యామలవర్ణకాంతి గల దనియు భావము. (త్ర్యక్షరము.)

ఓం వదనద్వయాయై నమః.

తా. శ్రీదేవి రెండు ముఖములుగల దని భావము. (పంచాక్షరము.)

ఓం దంష్ట్రోజ్జ్వలాయై నమః.

తా. వరావదంష్ట్రాసమాన దంతములచేత ప్రకాశించుచున్న దని భావము. (చతురక్షరము.)

ఓం అక్షమాలాదిధరాయై నమః.

తా. జపమాలాద్యాయుధములను నాలుగు హస్తములచేత ధరించిన దని భావము. (సప్తాక్షరము.)

ఓం రుధిరసంస్థితాయై నమః.

తా. రుధిర మనే ధాతువునందు ఉన్న దని భావము. (షడక్షరము.)

ఓం కాళరాత్ర్యాదిశక్త్యోఘవృతాయై నమః.

తా. కాది, ద్వాదశబీజము లనే కాళరాత్రి మొదలగు పండ్రెండు యోగినులతో కూడి ఉన్న దని భావము. (దశాక్షరము.)

౪౯౨. స్నిగ్ధౌదనప్రియాయై నమః.

తా. శుక్లముతోకూడిన అన్నమందు ప్రీతి కల దని భావము. (నవ తీరము.)

౪౯౩. మహావీరేంద్రవరదాయై నమః.

తా. ౧. మహావీరేంద్రులు బ్రహ్మ విష్ణు రుద్రులు. వీరికి వరము లిచ్చునది యని భావము.

౨. మహావీరులగు ప్రహ్లాదుడు, ఇంద్రుడు అను ఇరువురు పూర్వ మందు నూఱు దివ్యవర్షములపాటు అన్యోన్య జయకాంక్ష కలిగి యుద్ధము చేయుచుండగా, శ్రీదేవి ప్రత్యక్షమై ఇద్దరకును సంధిచేసి ఇద్దరకును వరము లిచ్చినది. కాన ఈ నామమే కలిగినది.

3. కాగ్ర కన్యక సుషుప్తులయందును, తురీయాసుధవము కలవారు వీరేంద్రులు. అట్టివారికి వరము లిచ్చునది యని భావము. (అష్టాక్షరము.)

౪౯౪. రాకిన్యంబాస్వరూపిణ్యై నమః.

తా. అనాహతచక్రాధిపతి అయిన రాకిన్యంబా స్వరూపముగల దని భావము. (అష్టాక్షరము.)

౪౯౫. మణిపూరాబ్జనిలయాయై నమః.

తా. మణిపూరకమలము నాభికి మీదుగా పదిదళములు గలది. ఆ కమలము నివాసముగా గలది అని భావము. తదుక్తం యోగినీహృదయే:—

శ్లో. "దిక్పత్రే సాభిపద్మే త్రివదనవిలసద్దంష్ట్రిణీం రక్తవర్ణాం
శక్తిం దంభోళిదండా వధయమపి భుజై ర్ధారయంతీం మహోగ్రామ్,
డామర్యాద్యైశ్చ పరీతాం భజుజవధయదాం మూంపధాత్వేకనిష్ఠాం

కాదాన్నాసక్తచిత్తాం సకలసుఖకరీం లాకినీం భావయామి."

(అష్టాక్షరము.)

౪౯౬. వదనత్రయసంయుతాయై నమః.

తా. ఆ యోగినీదేవి మూడు ముఖములు గల దని భావము. (అష్టాక్షరము.)

౪౯౭. వజ్రాదికాయుధోపేతాయై నమః.

తా. వజ్రము మొదలగు ఆయుధములు ధరించినది యని భావము. (అష్టాక్షరము.)

౪౯౮. డామర్యాదిభిరావృతాయై నమః.

తా. డామరి మొదలగు దని ఆవరణదేవతలలో కూడియున్న దని భావము. (అష్టాక్షరము.)

౪౯౯. రక్తవర్ణాయై నమః.

తా. ఎఱ్ఱని కాంతిగల దని భావము. (చతురక్షరము.)

౫౦౦. మాంసనిష్ఠాయై నమః.

తా. మాంసధాతువునందు శ్రీదేవి ఉన్న దని భావము. (చతురక్షరము.)

పంచమశతకము సమాప్తము.

శ్రీ ర స్తు

శ్రీలలితాసహస్ర నామావళి

ష ష్ఠ శ త క ము

౫౦౧. గుడాన్నప్రీతమానసాయై నమః.

తా. శ్రీదేవి గుడాన్నమందు ప్రియమైన మనస్సుకలది యని భావము. (అష్టాక్షరము.)

౫౦౨. సమస్తభక్తసుఖదాయై నమః.

తా. శ్రీదేవి తన భక్తజను లందఱకును సుఖము నిచ్చునది యని భావము. (అష్టాక్షరము.)

౫౦3. లాకిన్యంబాస్వరూపిణ్యై నమః.

తా. లాకిని అను చక్రేశ్వరి యొక్కస్వరూపము గలది యని భావము. (అష్టాక్షరము.)

౫౦౪. స్వాధిష్ఠానాంబుజగతాయై నమః.

తా. లింగస్థానమందు ఆఱుదళములు గల స్వాధిష్ఠాన మను కమలము గలదు. అది అగ్నిభూతస్వరూపము. కుత్రివర్ణాంశము అగ్నిస్వరూపము గావ కావచట ఉండునది అని భావము. చంద్రుడు, ప్రకాశాంశము, ఈశ్వర స్వరూపము.

ధ్యానము.—

"స్వాధిష్ఠానాఖ్యపద్మే దశదళలసితే వేదవక్త్రాం త్రినేత్రాం
శూలాద్యాం ధారయంతీం త్రిశిఖగుణకపాలాభయా న్యాత్తగర్వాం,

మేదోధాత్వధిష్ఠాత్రీ మణిపూరమునిలాం బన్ధినీమణ్వ్యయుక్తాం
పీతాం దధ్యోదనేష్టాం మణిమతఫలదాం శాకినీం భావయామి."

(అష్టాక్షరము.)

౫౦౫. చతుర్వక్త్రమనోహారాయై నమః.

తా. శ్రీదేవి నాలుగు ముఖములు కలిగి మనోహరముగా నున్న దని భావము. (అష్టాక్షరము.)

౫౦౬. శూలాద్యాయుధసంపన్నాయై నమః.

తా. శూలము మొదలగు ఆయుధములు ధరించిన దని భావము. (అష్టాక్షరము.)

౫౦౭. పీతవర్ణాయై నమః.

తా. శ్రీదేవి పచ్చనికాంతి గల దని భావము. (చతురక్షరము.)

౫౦౮. అతిగర్వితాయై నమః.

తా. సౌందర్యసంపన్నత్వాది పరమైశ్వర్యములచేత అధికమైన గర్వము గల దని భావము. (పంచాక్షరము.)

౫౦౯. మేదోనిష్ఠాయై నమః

తా. మెద డనువది శిరస్సునందుఁ గల ద్రవించుచున్న తెల్లని మృదు మాంసవిశేషము. ఆ ధాతువునందు బుద్ధి కారూపముగా నున్న దని భావము. (చతురక్షరము.)

౫౧౦. మధుప్రీతాయై నమః.

తా. మధువునందు ప్రీతి గల దని భావము. (చతురక్షరము.)

౫౧౧. బన్ధిన్యాదిసమన్వితాయై నమః.

తా. బంధిని మొదలగు అయిగురు యోగినులతో కూడియున్న దని భావము. (అష్టాక్షరము.)

౫౧౨. దధ్యన్నాసక్తహృదయాయై నమః.

తా. పెరుగన్నమందు విశేషాసక్తిగల మనస్సుగల దని భావము. (అష్టాక్షరము.)

౫౧౩. డాకినీరూపధారిణ్యై నమః.

తా. డాకిని అను చక్రేశ్వరీరూపమును ధరించియున్న దని భావము. (అష్టాక్షరము.)

౫౧౪. మూలాధారాంబుజారూఢాయై నమః.

తా. నాలుగు దళములు గల మూలాధారకమలకర్ణికయం దున్న దని భావము.

శ్లో. "మూలాధారస్థపద్మే శ్రుతిదళలలితే పంచవక్త్రాం త్రినేత్రాం
ధూమ్రాభా మష్టిహస్తాం నృణిమసి కమలం పుస్తకం జ్ఞానముద్రామ్,
బిభ్రాణాం బాహుదణ్డై స్సులలితవరదాపూర్వకక్ష్యద్వికాం తాం
ముద్గాన్నాసక్తచిత్తాం మధుమదమదికాం సాకినీం భావయామః"

(అష్టాక్షరము.)

౫౧౫. పంచవక్త్రాయై నమః.

తా. అయిదు ముఖములు గల దని భావము. (చతురక్షరము.)

౫౧౬. అస్థిసంస్థితాయై నమః.

తా. అస్థులనే ధాతువునందు సత్తారూపముగా నున్నది గనుకనే అస్థులకు వృద్ధిగుణము కలిగినది. (పంచాక్షరము.)

౫౧౭. అంకుశాదిప్రహరణాయై నమః.

తా. అంకుశము మొదలగు ఆయుధములను ధరించినది. (అష్టాక్షరము.)

౫౧౮. వరదాదినిషేవితాయై నమః.

తా. వరద మొదలగు నలుగురు యోగినుల చేత సేవింపబడుచున్నది. (అష్టాక్షరము.)

ఓం. ముద్గౌదనాసక్తచిత్తాయై నమః.

శా. ముద్గౌదనము అనగా పెసరపప్పు, బెల్లము నున్న గుపస్తుపులతో చేర్చి పండిన పులగము అను సిద్ధాన్నము. అందు అనక్తిగల మనస్సు కలది. (అష్టాక్షరము.)

ఓం. సాకిన్యంపాస్వరూపిణ్యై నమః.

శా. సాకిని అను చక్రేశ్వరీరూపమును ధరించియున్న దని భావము. (అష్టాక్షరము.)

ఓం. ఆజ్ఞాచక్రాబ్జనిలయాయై నమః.

శా. రెండుదళములు గల భ్రూమధ్యమందున్న ఆజ్ఞా కమలము స్థానముగాఁ గల దని భావము. ఆచటఁ గల వాణిని అను యోగినీధ్యానము.

శ్లో. భ్రూమధ్యే విందుబద్దే దళయుగకలితే శుక్లవర్ణా కరాబ్జై
ర్బిభ్రాణాం జ్ఞానముద్రాం దమరుక మమలా మక్షమాలాం కపాలమ్,
షట్చక్రాధారమధ్యాం త్రినయనలసితాం హంసవాక్యాదియుక్తాం
హారిద్రాస్నైకవక్త్రాం సకలశుభకరీం వాణిం భావయామః.

(అష్టాక్షరము.)

ఓం. శుక్లవర్ణాయై నమః.

శా. శ్రీదేవి తెల్లనికాంతి కల దని భావము. (చతురక్షరము.)

ఓం. షడాననాయై నమః.

శా. శ్రీదేవి ఆఱుముఖములు కల దని భావము. (చతురక్షరము.)

ఓం. మజ్జాసంస్థాయై నమః.

శా. మజ్జ అను ధాతువునం దున్న దని యర్థము. ధాతువు మెదడు వలన కలిగి, శుక్లరూపముకాని మధ్యావస్థగా నున్నది. సప్తధాతువులందును చిక్కని సత్తారూపముగా నున్న దని భావము. (చతురక్షరము.)

ఓం హంసవతీముఖ్యశక్తిసమన్వితాయై నమః.

తా. హంసవతి మొదలగు యోగినులతో కూడియున్న దని భావము. (ద్వాదశాక్షరము.)

ఓం హరిద్రాన్నైకరసికాయై నమః.

తా. హరిద్రామిశ్రితాన్నమందు ప్రీతి గల దని భావము. (అష్టాక్షరము.)

ఓం హరికేసరూపధారిణ్యై నమః.

తా. హరిని యను చక్రేశ్వరీరూపము ధరించియున్న దని భావము. (అష్టాక్షరము.)

ఓం సహస్రదళపద్మస్థాయై నమః.

తా. శిరోమధ్యభాగమునందున్న సహస్రారకమలము వేయి దళములు గల పద్మము. దానికర్ణికయందు యూకేసరూపముగా నున్న దని భావము.

యూకేసధ్యానము—

శ్లో. "మందవ్యోమస్థపద్మే దళశతదళకే కర్ణికాచన్ద్రసంస్థాం
శేతోవిష్టాం సమస్తాయుధలలితకరాం సర్వతోఽక్షస్రజాఢ్యామ్,
ఆదిక్షాన్తార్ణశక్తి ప్రకటపరివృతాం సర్వవర్ణాం భవానీం
సర్వాన్నాసక్తచిత్తాం పరిపరసికాం యూకేసీం భావయామః."

(అష్టాక్షరము.)

ఓం సర్వవర్ణోపశోభితాయై నమః.

తా. సకలవర్ణములచేతను ప్రకాశించుచున్న దని భావము. (అష్టాక్షరము.)

ఓం సర్వాయుధధరాయై నమః.

తా. సకలాయుధములను ధరించిన దని భావము. (షడక్షరము.)

ఓం శుక్లసంస్థితాయై నమః.

శా. శుక్లధాతువునందు జీవరూపముగా నున్నది గాన స్ఫటికగుణము గలది. (పంచాహ్నికరము)

ఓం సర్వతోముఖ్యై నమః.

శా. అంతటను ముఖములుకల దని భావము. (పంచాహ్నికరము.)

ఓం సరోజాదనప్రీతచిత్తాయై నమః.

శా. శ్రీదేవి పకలాన్నములందును ప్రీతికల దని భావము. (అష్టాహ్నికరము.)

ఓం యాకిన్యంబాస్వరూపిణ్యై నమః.

శా. యాకిని అను చక్రేశ్వరీస్వరూపముగా ఉన్నది. (అష్టాహ్నికరము.)

ఓం స్వాహాయై నమః.

శా. ఁ. స్వాహాశబ్దము దేవశాహవిర్దానవాచకము. కర్త్సరూపిణి యని భావము.

శ్లో. "సోమసంస్థాః వంవిస్సంస్థాః పాకసంస్థాశ్చ సప్తధా,
తా స్వదుచ్చారణా ద్దేవి క్రియంతే బ్రహ్మవాదిభిః."

(మార్కండేయపురాణే.)

ఁ. అగ్నిమూర్తి యగు శివునియొక్కపత్ని 'పార్వతీదేవి'. ఈమె పుత్రుడు షణ్ముఖుడు.

శ్లో. "స్వాహా వహ్నేర్భర్తృ పత్నీ స్రోక్తా పకుపతేః ప్రియా,
షణ్ముఖో భగవాన్ దేవ ఋద్ధైః పుత్ర ఉదాహృతః" (లింగపురాణే.)

3. మహేశ్వరీపీఠాధిష్ఠాత్రియగు దేవత "స్వాహా" నామము గలది కలదు. కర్త్సరూపిణి యని భావము. 'స్వాహా మహేశ్వరే పుత్రే' అని పద్మపురాణము. (ద్వ్యాహ్నికరము)

ఓం స్వధాయై నమః.

తా. ౧. స్వధాశబ్దము పితృగణములకు హవిర్దాన మిచ్చు మంత్రము. ఈ శబ్దమునకు అగ్రస్వరూపముగా శ్రీదేవి యుండు నని భావము.

౨. స్వాహాదేవి, స్వధాదేవి అగ్నిభార్యలుగా నున్నారు. కనుక తద్రూపముగల దని భావము. (ద్వ్యక్షరము.)

132. అమృతాయై నమః.

తా. అవిద్యాస్వరూపిణి అనియు, ఆదిసృష్టి అబుద్ధిపూర్వకము గనుక ప్రథమసృష్టిరూపమైన అవ్యక్తము మూలప్రకృతి స్వరూపము. (త్र్యక్షరము.)

(ప్రకారాన్తరం నాము) మృతాయై నమః.

తా. మృతిస్వరూపిణి యని భావము. (ద్వ్యక్షరము.)

133. మేధాయై నమః.

తా. ౧. శ్రీదేవి బుద్ధిస్వరూపురా లని భావము.

౨. "మేధా కాశ్మీరమండలే." యను పద్మపురాణానుసారము కాశ్మీరమండలాధిష్ఠాత్రియగు దేవత "మేధా" సంజ్ఞగలది గలదు. తద్రూపిణి యని భావము. (ద్వ్యక్షరము.)

134. శ్రుతాయై నమః.

తా. ఋగ్యజుస్సామాథర్వణవేదములు శ్రవణగోచరములు గావున శ్రుతు లనంబడును. ఇవియే బ్రహ్మస్వరూపము. అట్టి వేదస్వరూపముగా ఉన్న దని భావము. (ద్వ్యక్షరము.)

135. స్మృతాయై నమః.

తా. మన్వాది స్మృతిస్వరూపిణి యని భావము. (ద్వ్యక్షరము.)

136. అనుత్తమాయై నమః.

తా. దేవతలలో శ్రీదేవికంటె ఉత్తమదేవతలు లేనందున అనుత్తమా అని నామము కలిగినది. సర్వోత్తమురా లని భావము. (చతుర్థ్యక్షరము.)

౫౮౭. పుణ్యకీర్త్యై నమః.

తా. శ్రీదేవియొక్క చరిత్రమును, మహిమలును పవిత్రమైనవియుఁ భక్తులయొక్క పాపములను పోఁగొట్టునవియుఁ, జ్ఞానమును కలుగఁజేయుఁ బవియం దని భావము. (చతురశీరము.)

౫౮౩. పుణ్యలభ్యాయై నమః.

తా. అనేకజన్మలయందు కోరికలు లేక ప్రసన్నార్పణబుద్ధితో అనేక పుణ్యములు చేసినవారికే శ్రీవిద్యాప్రాప్తి కలుగు నని భావము. చరమ జన్మమందే శ్రీవిద్య లభించును. వీరు జీవితకాలమందే ముక్తులు. వీరికి పునర్జన్మము లేదు. (చతురశీరము.)

౫౮౪. పుణ్యశ్రవణకీర్తనాయై నమః.

తా. శ్రీదేవియొక్క నామశ్రవణకీర్తనాదులు పవిత్రములయిన వనియుఁ, భక్తులకు జ్ఞానప్రదము లైన వనియుఁ అని భావము. (అష్టాశీరము.)

౫౮౫. పులోమజార్చితాయై నమః.

తా. పులోమబుషికుమార్తె శచీదేవి. ఆమె నహుషుఁడు స్వర్గాధిపత్యము వహించిన కాలమందు తన భర్తయగు ఇంద్రుఁడు దేశాంతరగతుఁడు కాఁగా, తత్ప్రాప్తికొఱకు బృహస్పతిపలన త్రిపురసుందరీమంత్రమును ఉపదేశమును పొంది, శ్రీదేవి నారాధించి భర్తను పొందెను. కావున శ్రీదేవి 'పులోమార్చిత' యని చెప్పఁబడిన దని భావము. (షడశీరము.)

౫౮౬. బన్ధమోచన్యై నమః.

తా. భక్తులకు కారాగృహబంధనాద్యాపదలను తొలఁగించునది యని భావము. (పంచాశీరము.)

౫౮౭. బన్ధురాలకాయై నమః.

తా. దట్టమైన కేశకలాపము గల దని భావము. (పంచాశీరము)

౫౮౮. విమర్శరూపిణ్యై నమః.

తా. పరప్రహ్మమందుఁ గల స్ఫురణశక్తిస్వరూపురాలుగా నున్న దని భావము. (షడక్షరము.)

౫౮౯. విద్యాయై నమః.

తా. శ్రీదేవి మోక్షమును కలుగఁజేయు జ్ఞానస్వరూప యని భావము. (ద్వ్యక్షరము.)

౫౯౦. వియదాదిజగత్ప్రసవే నమః.

తా. ఆకాశాది పంచ భూతములను, చతుర్వింశతి తత్త్వములతో కూడిన జగత్తును పుట్టించునది యని భావము. (అష్టాక్షరము.)

౫౯౧. సర్వవ్యాధిప్రశమన్యై నమః.

తా. శ్రీదేవి జ్వరము మొదలగు సమస్తరోగములను పోఁగొట్టునది యని భావము. (అష్టాక్షరము.)

౫౯౨. సర్వమృత్యునివారిణ్యై నమః.

తా. కాలమృత్యువు, అకాలమృత్యువు మొదలగు సకలవిధ మృత్యువులను పోఁగొట్టునది యని భావము. (అష్టాక్షరము.)

౫౯౩. అగ్రగణ్యాయై నమః.

తా. సృష్టికి పూర్వమందు ఉన్నది గాన మొదట లెక్కింపఁదగిన దని భావము. (చతురక్షరము.)

౫౯౪. అచింత్యరూపాయై నమః.

తా. సత్త్వరజస్తమోగుణత్రయసంపర్కము లేనిది గాన ఇట్టిది అని ఊహింప శక్యము కాని దని భావము. (పంచాక్షరము.)

౫౯౫. కలికల్మషనాశిన్యై నమః.

తా. కలివలన కలిగిన దోషములను, పాపములను హరింపఁజేయునది

యని భావము. "కృత స్నానాఖిలపాపఘ్న ఽజ్ఞానతోఽజ్ఞానతోఽపి వా, ప్రాయశ్చిత్తం పరం ప్రోక్తం పరాశక్తేః పరస్మృతిః" (అష్టోత్తరము.)

ఓం॥ కాత్యాయన్యై నమః.

శా. ఏ. సకలదేవతల తేజస్సు కలిసి పుట్టిన పరాశక్తి 'కాత్యాయని' యను నామము కలదు.

ఆ. కతుఁడను ఋషియొక్క తుమార్తె కాత్యాయని; తక్ష్వరూపము గలది.

3. ఓడ్యాణపీఠాధిష్ఠాత్రి యనంచేఁ కాత్యాయని. తక్ష్వరూపిణి. (చతురశ్రము.)

ఓం॥ కాలహాన్యై నమః.

శా. మృత్యువును సంహరించున దని భావము. (చతురశ్రము.)

ఓం॥ కమలాక్షనిషేవితాయై నమః.

శా. విష్ణుమూర్తిచేత పూజింపఁబడిన దని భావము. (అష్టోత్తరము.)

ఓం॥ తాంబూలపూరితముఖ్యై నమః.

శా. తాంబూలముచేత పూరితమైన ముఖముకల దని భావము. (అష్టోత్తరము.)

ఓం॥ దాడిమీకుసుమప్రభాయై నమః.

శా. దాడిమపుష్పమువంటి ఎఱ్ఱని కాంతి గల దని భావము. (అష్టోత్తరము.)

ఓం॥ మృగాక్ష్యై నమః.

శా. లేడినేత్రములు వైశాల్యము, కాగరూకత, చాంచల్యము కలిగి గాన ఆట్టి నేత్రములు కల దని భావము. (త్ర్యశ్రము.)

ఓం॥ మోహిన్యై నమః.

శా. సకలజగత్తును మోహింపఁజేయుంగది గాన మోహిని అని నామము కలిగినది. (త్ర్యశ్రము.)

ఓఁ3. ముఖ్యాయై నమః.

తా. సృష్టి ఆదియం దున్నది గాన ముఖ్య అని నామము కలిగినది. (ద్వ్యక్షరము.)

ఓఁ4. మృడాన్యై నమః.

తా. సకల భక్తజనులకు సుఖము నిచ్చు పరశివుఁడు మృడుఁడు. అట్టి మృడునిభార్య కనుక మృడాని అని నామము కలిగినది. (త్ర్యక్షరము.)

ఓఁ5. మిత్రరూపిణ్యై నమః.

తా. సూర్యునితో సమానమైన రూపము గల దని భావము. (పంచాక్షరము.)

ఓఁ6. నిత్యతృప్తాయై నమః.

తా. సర్వదా ఆనందముచేత తృప్తిగల దని భావము. (చతురక్షరము.)

ఓఁ7. భక్తనిధయే నమః.

తా. భక్తులకు కోరికలను ఇచ్చుటకు నిధివంటి దనియు, సకలభక్తులం దును పాక్షికము లేక సమానప్రేమ కల దనియు భావము. (చతురక్షరము.)

ఓఁ8. నియత్యై నమః.

తా. జగత్తునకు నియామకురా లనియు, బ్రహ్మస్వరూపిణి అనియు, సర్వాధికారిణి యనియు భావము. (త్ర్యక్షరము.)

ఓఁ9. నిఖిలేశ్వర్యై నమః.

తా. సకలప్రపంచమునకు ప్రభ్వి యని భావము. (పంచాక్షరము.)

ఓఁ10. మైత్ర్యాదివాసనాలభ్యాయై నమః.

తా. మైత్రి, కరుణ, ముదిత, ఉపేక్ష అని వాసనలు నాలుగు విధములు. సౌఖ్యము నభిలషించువారియందు స్నేహభావముతో నుండుట మైత్రి. దుఃఖితులందు దయాభావముగలిగియుండుట కరుణ. పుణ్యాత్ములను వారిని చూచి సంతోషముగా నుండుట ముదిత. పాపాత్ములందు ఉపేక్షగా

నుండుట ఉపేక్ష. ఇది వాఙ్మనోచతుష్టయము. శ్రీదేవి ఈ గుణములం గల భక్తులపు సులభముగా ప్రసన్నురా లగు నని భావము. 'మైత్రీ ముదితా కరుణోపేక్షాణాం సుఖదుఃఖపుణ్యాపుణ్యవిషయాణాం భావనాత శ్చిత్త ప్రసాదనమ్.' అని యోగసూత్రము. (అష్టాక్షరము.)

౫౭౧. మహాప్రళయసాక్షిణ్యై నమః.

తా. కల్పాంతమందు అనఁగా ప్రళయకాలమందు భరితవ్యాపు కాలాగ్నిరుద్రుఁడై, కవ చేక్షాగ్నిచేత బ్రహ్మవిష్ణ్వాదులతోఁగూడిన సకల జగత్తును భస్మముచేసి, ఆ భస్మమును పూసికొని మహాతాండవముచేయు చుండఁగా, శ్రీదేవిమాత్రము ఆ తాండవమునకు సాక్షిగా ఉండును. సకల జనులు గాఢసుషుప్తియందు సకలమును మఱచియున్నప్పుడు చిత్కళ మాత్రము సాక్షిగా ఉండును. అటులనే జగత్ ప్రళయమందు బ్రహ్మ స్వరూపిణియైన పరాశక్తిమాత్రము సాక్షిగా నుండును: కనుక ఎన్నఁడును నాశము లేనిది. బ్రహ్మవేత్త అట్టి బ్రహ్మస్వరూపుఁ డగుచున్నాఁడు గనుక లదియే ముక్తి అని, మోక్ష మని వాడుక గలదు అని భావము.(అష్టాక్షరము.)

౫౭౨. పరాశక్త్యై నమః.

తా. ప్రతిశరీరమందును తొమ్మిది ధాతువు లుండును. ఈ తొమ్మిది ధాతువులకు పతివారూపమైనది పదియవ ధాతువు ఆ పదియవ ధాతువే పరాశక్తి అని వసిష్ఠసంహిత. శ్లో. "త్వగస్థృఙ్మాంసమేదోఽస్థి ధాతవ శ్శుక్ర మూలకాః, మజ్జా శుక్ల ప్రాణ జీవ ధాతవ శ్శివమూలకాః. నవధాతు రయం దేహో నవద్వారసమన్వితః, దశమోధాతు రేకైవ పరాశక్తి రితీరి" లేని. శ్రుతి. 'పరాఽస్య శక్తి ర్వివిధైవ శ్రూయత" ఇని. తా. బ్రహ్మ శక్తి సకలధాతువులందును ప్రవేశించి అనేక నామములం కలిగి ఉన్న దని శ్రుత్యర్థము. లైంగే—శ్లో. "యస్య యస్య పదార్థస్య యా యా శక్తి రుదాహృతా, సా సా విశ్వేశ్వరీ దేవీ శక్త స్సర్వో మహేశ్వరః. శక్తి మన్తః పదార్థా యే లే వై సర్వవిభూతయః, పదార్థే శక్తయో యా యా స్తా స్తా గౌరీం విదు ర్బుధాః" ఇని. (చతురక్షరము.)

ఓం 123. పరానిష్ఠాయై నమః.

తా. ఉత్కృష్టమైన నిష్ఠ—అనగా బ్రహ్మజ్ఞానము. జగత్తును ఆత్మయందు లయభావనచేసి ఆత్మమాత్రావిశేషముగానున్న తురీయావస్థాస్థితి పరానిష్ఠ అనియగు, అట్టి స్థితియే శ్రీదేవిస్వరూప మనియు భావము. తురీయ వివరణము—సూతసంహితాయాం—గీతాసు చ—శ్లో. "సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే" ఇతి. శాస్త్రాచార్యోపదేశేన తర్కా శ్శాస్త్రాను సారిభిః, సర్వసాక్షితయాఽఽత్మానం సమ్య గ్నిశ్చిత్య సుస్థిరః. స్వాత్మనో ఽన్యతయా భ్రాన్తం సమస్త మవిశేషతః, స్వాత్మమాత్రతయా దుద్ధ్వా పునః స్వాత్మాన మద్వయం. శుద్ధబ్రహ్మేతి నిశ్చిత్య స్వయం స్వానుభవేన చ. నిశ్చయం చ స్వచిత్తాత్రే విలా ప్యావిక్రియే ఽద్వయే, విలాపనం చ చిద్రూపం బుద్ధ్వా కేవలరూపకః. స్వయం తిష్ఠే దయం సాక్షా దృశ్యేతి కృపరో మునిః, ఈ దృశీయం పరా నిష్ఠా ప్రోక్తా స్వానుభవాత్మి" కేతి. (చతురశీతిమము.)

ఓం 124. ప్రజ్ఞానఘనరూపిణ్యై నమః.

తా. లేజోమయమైన స్వాత్మస్వరూపజ్ఞానముకంటె వేఱుపృథ లేనిబుద్ధికి ప్రజ్ఞానఘన మని నామము. అదియే తురీయావస్థ గాన తురీయ పాద మని, బ్రహ్మాకారస్థితి అని భావము. శ్రుతి. "స యథా సైంధవఘనో ఽనన్తరోఽబాహ్యః కృత్స్నో రసఘన ఏవైవం వా అరేఽయ మాత్మాఽ నన్తరోఽబాహ్యః కృత్స్నో బ్రహ్మఘన" ఇతి. (అష్టాశీతిమము.)

ఓం 125. మాధ్వీపానాలసాయై నమః.

తా. దేవయోగ్యమైన ద్రాక్షాసవ పుష్పాసవాది పానముచేత శరీర పారవశ్యము కల దని భావము. రహస్యార్థమందు బ్రహ్మానందరసానుభవము చేత ప్రపంచజ్ఞానరాహిత్యము కల దని, ద్వైతజ్ఞానశూన్యముగా ఉన్నదని భావము. లజ్జాలు ప్రాకృతమద్యము శ్రీలలితాంబికకు ప్రీతి అని భావింతురు. జ్ఞానమునకు కేవలవిరోధియు, తామసవృద్ధికరమును, జడభావమును వృద్ధిని

పొందించునదియు, మనుష్యులకు మిక్కిలి అపవిత్రపదార్థము సగు మద్య మును దేవపూజలో చేర్చుటకంటె పాపకృత్యము వేఱు లేదు. శ్రుతిస్మృతులు శ్రీదేవి ఆహ్వారూపములు గాన ఆట్టివారు దేవతాజ్ఞోల్లంఘనదోషులుగా నున్నా రని భావము. (షడక్షరము.)

ఓం మత్తాయై నమః.

తా. పూర్ణానందానుభవముచేత మత్తత గలదనియు, శ్రు. "సర్వం ఖల్విదం బ్రహ్మ" అనే పూర్ణాహంభావము గలదనియు భావము. (ద్వ్యక్షరము.)

ఓం మాతృకావర్ణరూపిణ్యై నమః.

తా. అకారాదిక్షకారాంతమైన ఏక పంచాశద్వర్ణములు మాతృకా శక్తిస్వరూపములు గాన శ్రీదేవి ఆ యా వర్ణరూపముగా నున్న దని యర్థము. ఈ మాతృకావర్ణములవలననే సకలమంత్రములు, వేదశాస్త్రములు, సకలదేశభాషలు పుట్టుచున్నందున మాతృకాశక్తి అని నామాంతరము కలిగి నది. (అష్టాక్షరము.)

ఓం మహాకైలాసనిలయాయై నమః.

తా. ఉత్కృష్టమైన కైలాసపర్వతము స్థానముగా గల దనియు, శ్రీచక్రమందు బిందుస్థానము మహాకైలాస మనియు, ఆచట నివసించుచు నదనియు, మాతృకోశ్వరికి అవ్యంశములందు బిందువు గల దనియు, ఆ బిందువు మహాకైలాస మనియు, ఆచట నివసించునది యనియు భావము. శరీరవిషయమందు పరాస్మారకర్ణిక బ్రహ్మరంధ్రోర్ధ్వభాగము మహాకైలాసము. ఆచట నివసించున దని భావము. (అష్టాక్షరము.)

ఓం మృణాళమృదుదోర్లతాయై నమః.

తా. శ్రీదేవి కామరూపములో సమానమైన లతలవంటి భుజములు కలది. (అష్టాక్షరము.)

ఓం మహనీయాయై నమః.

తా. సకలదేవతలకును పూజింపదగినది (చతురక్షరము.)

ఓం దయామూర్త్యై నమః.

తా. శ్రీదేవి భక్తులయందుఁ గల దయయే స్వరూపముగాఁ గల దని భావము. (చతురక్షరము.)

ఓం మహాసామ్రాజ్యశాలిన్యై నమః.

తా. మహాకైలాసాధిపత్యము మహాసామ్రాజ్య మనఁబడును. శ్రీదేవి అట్టి మహాసామ్రాజ్యపదవిచేతఁ బ్రకాశించుచున్నది. (అష్టాక్షరము.)

ఓం ఆత్మవిద్యాయై నమః.

తా. శ్రీదేవి బ్రహ్మవిద్యారూపిణి అనియుఁ, అహం మనునది ఆత్మ మంత్రము గనుక అట్టి ఆత్మమంత్రస్వరూపిణి అనియుం భావము. (చతురక్షరము.)

ఓం మహావిద్యాయై నమః.

తా. సప్తకోటిమహామంత్రములలోను ఉత్తమమైనది శ్రీవిద్యా షోడశాక్షరీమంత్రము గాన మహావిద్య అనియుం, పంచదుర్గామంత్రము మహావిద్యా స్తోత్రము స్వరూపముగాఁ గల దనియుం భావము. (చతురక్షరము.)

ఓం శ్రీవిద్యాయై నమః.

తా. బాలా - పంచదశాక్షరీ - షోడశాక్షరులపు శ్రీవిద్యాసంజ్ఞ కలిగి నందున ఆ యా మంత్రస్వరూపముగా నున్న దనియు, శ్రీబీజప్రధానమైన విద్య గనుక శ్రీవిద్య అనియుం ప్రసిద్ధి కలిగినది. కామకళ ఏకాక్షరీవిద్య అనియుం, సిద్ధలక్ష్మీమంత్రస్వరూపిణి అనియుం భావము. (త్ర్యక్షరము.)

ఓం కామసేవితాయై నమః.

తా. శ్రీదేవి మన్మథునిచేత సేవింపఁబడిన దని భావము. అనుశాసన విషయక్తుఁ:—"పుత్రో నిర్ఋుత్యా వైదేహః। అచేతా యశ్చ చేతసః। పతం మణి మవిన్దత్। సోఽనంగశరీరావయత్। సోఽగ్రేః ప్రత్యగుంచత్। సోఽబిభోత్ అసశ్చక। నైన మృషి మవిశత్ నగరం ప్రవిశేత్। యది ప్రవిశేత్। మిథో చరిశ్యా ప్రవిశేత్। త త్పురాధిపస్యవ్రతమితి."అని శ్రుతి.

లక్ష్మీపుత్రుఁడైన శరీరముఁలేని మన్మథుఁడు మనస్సు లేనివాఁడైనను ప్రసిద్ధమైన శ్రీవిద్యను గ్రహించినాఁడు. అతఁడు ఈ విద్యారత్నమును గ్రహించినాఁడు. ఆ మణిని కంఠమందు ధరించినాఁడు. ఉపాసించినాఁడు. నోరులేని అతఁడు విద్యారత్నమును జపించినాఁడు కనుక పంచదశీమంత్ర ములు పదిరెండు విధములు గలిగి యున్నవి. అందులో మన్మథవిద్య ఒకటిగా నున్నందున మన్మథుఁడు బుషిగా ఉన్నాఁడు. సకలమంత్రోపాసనలను బుష్యాదిషడంగన్యాసము లేక చేయఁగూడదు. నగరప్రవేశ మునఁగా శ్రీచక్రార్చన. అది అంతర్యాగక్రమముగా చేయవలె ననియుఁ, ఒకప్పుడు బహిర్యాగము చేయఁదలఁచినయెడల శ్రీచక్రమందు కేవలశక్తిసామరస్యమును సంపాదించి చేయవలె ననియు. ఈ ద్వంద్వసామరస్యమును సంపాదించుటయే మన్మథవ్రత మనియుఁ ఈ శ్రుత్యర్థము. మన్మథుఁడు శరీరముఁలేనివాఁడైనను, ఆశక్యములైన పను లొనరుచుండుటచేఁ పరదేవతాకటాక్ష మహిమగలవాఁ డని తెలియఁచున్నది. శ్రీదేవి ఆకుగ్రహించి తన పాశాంకుశములను, చెఱకు విల్లును, పుష్పబాణములఁ మన్మథునకు ఇచ్చెను. వీనిచేఁ మూఁడు లోకము లను అనాయాసముగా మన్మథుఁడు జయించెను; జయించుచున్నాఁడు. కనుక పరదేవతాకటాక్షమహిమకు భక్తులలో మన్మథుఁడు లోకమందు దృష్టాంత ముగా నున్నాఁ డని భావము (పంచాక్షరము.)

౫౮౭. శ్రీషోడశాక్షరీవిద్యాయై నమః.

శా. రాజరాజేశ్వరీవిద్య పదునాఱు బీజములు గలది. అందులో శ్రీబీజము షోడశికళ యను నిశ్యాకలాస్వరూపము. కళ్కిన పదునయిదు కళలు పదునయిదు బీజములు. వృద్ధిక్షయములు గల కళలు-పంచదశీపూర్వత్రయము మూఁడు బీజములుగాను ఇతరములు పదుమూఁడుబీజములుగాను కలిసి షోడ శాక్షరీమంత్ర మగుచున్నది. పంచదశీ వర్ణవిభాగమైనపుడు కాదిహాది సూత్రము:—ఆద్య విద్యా హ్యాద్యావిశంతివర్ణవిష్టా. ఇది. లలితా పంచదశీ మంత్రమందు లక్ష్మీబీజయుక్తమైన షోడశాక్షరీ యని వాయుశ్రీవిద్యయుఁ

ఉన్నందున సంశయనివృత్తిగొఱకు గౌడపాదాచార్యులవారు సూత్రమును నిరూపించినారు. కనుక షోడశాక్షరీమంత్రమునకును, శ్రీదేవికిని భేదము లేదని భావము. (అష్టాక్షరము.)

ఓం త్రికూటాయై నమః.

తా. శ్రీవిద్య, పంచదశీవిద్య కూటత్రయముగా ఉన్నందున కూట త్రయస్వరూపిణి అని భావము. (త్ర్యక్షరము.)

ఓం కామకోటికాయై నమః.

తా. పరమశివుఁడైన కామేశ్వరుఁడు కోటి అవధిగా గలవి. అర్ధ నారీశ్వరుఁడు గాన శివశక్తిసామరస్యము పూర్ణవస్తు వని భావము. (పంచా క్షరము.)

ఓం కటాక్షకింకరీభూత కమలాకోటిసేవితాయై నమః.

తా. శ్రీదేవి కటాక్షమాత్రముచేత కింకరులుగా నున్న కోటిసంఖ్యలు గల లక్ష్ములచేత సేవింపఁబడుచున్న దనియు, విధకుక్షియందు కటాక్షము కలు గునో అట్టి భక్తుల సంకల్పియం దనేకపరంపరలవఱకు అఖండలక్ష్మీప్రాప్తి కలుగు ననియు భావము. (షోడశాక్షరము.)

ఓం శిరస్థితాయై నమః.

తా. శిరస్సునందు గురుపాదుకారూపముగా నున్న దని భావము. (చతురక్షరము.)

ఓం చంద్రనిభాయై నమః.

తా. బ్రహ్మరంధ్రాకాశమందు సహస్రారకర్ణిక చంద్రమండలాకార ముగా నున్నందున చంద్రునివంటి కాంతి కల దని భావము. (చతుర్థక్షరము.)

ఓం ఫాలస్థాయై నమః.

తా. ఫాలప్రదేశమందు బిందుయుక్తమైన భువనేశ్వరీబీజరూపముగా ఉన్నది. (త్ర్యక్షరము.)

ఓం ఇంద్రధనుఃప్రభాయై నమః.

శా. ఇంద్రధనుస్సుపరి నానాలుగు రంగులు కలసిన శాంతికలది. (షడక్షరము.)

ఓం హృదయస్థాయై నమః.

శా. శ్రీదేవి హృదయమందు శాంభవీబీజస్వరూపముగా నున్నది. (చతురక్షరము.)

ఓం రవిప్రభాయై నమః.

శా. మణిపూరాదినాహతములు రవిమండలము గాన సూర్యరూపముగా నున్నది. (చతురక్షరము.)

ఓం త్రికోణాన్తరదీపికాయై నమః.

శా. స్వాధిష్ఠానమందు త్రికోణాకారముగాను, అగ్నిరూపముగాను నున్నదని భావము. మూలాధారస్వాధిష్ఠానము అగ్నిమండలము. మణిపూరానాహతములు సూర్యమండలము. విశుద్ధాజ్ఞలు చంద్రమండలము. సహస్రారము ఉత్తమచంద్రమండలము అని ప్రసిద్ధి. (అష్టాక్షరము.)

ఓం దాక్షాయణ్యై నమః.

శా. దక్షప్రజాపతి పుత్రికయగు సతీదేవి స్వరూపము కలది. (చతురక్షరము.)

ఓం దైత్యహంత్ర్యై నమః.

శా. భండాసురాది దుష్టరాక్షసులను సంహరించినది. చతురక్షరము.)

౬౦౦. దక్షయజ్ఞవినాశిన్యై నమః.

శా. దక్షయజ్ఞవినాశమునకు సతీదేవియే కారణ మని భావము. (అష్టాక్షరము.)

షష్ఠశతకము సమాప్తము.

శ్రీ ర స్తు

శ్రీలలితాసహస్రనామావళి

స ప్తమ శ త క ము

౬౧౧. దరాందోళితదీర్ఘాక్ష్యై నమః.

తా. ౧. కొంచెముగ సంచలించుచున్న ఆకర్ణాకవిశాలములయిన నేత్రములు.

౨. భయమును పొగొట్టెడి విశాలనేత్రములు కలది. కటాక్షపాత మాత్రముచేతనే భక్తులయొక్క సకలభయములను పోగొట్టునట్టిది. (ఆష్టారము.)

౬౧౨. దరహాసోజ్జ్వలన్ముఖ్యై నమః.

తా. చిఱునవ్వుచే ప్రకాశించుచున్న ముఖారవిందము కల దని భావము. (ఆష్టాక్షరము.)

౬౧౩. గురుమూర్త్యై నమః.

తా. శ్రీవిద్యాగురుస్వరూపముగా దేవత ఉన్నదనియు, గురు-దేవత లకు భేదము లే దనియు భావము. (చతురక్షరము.)

౬౧౪. గుణనిధయే నమః.

తా. సత్త్వాదిగుణములకు శ్రీదేవి నిధివంటిది. సృష్ట్యాదియందు బ్రహ్మ వస్తువుమాత్రము సర్వసంపూర్ణముగా నున్నది. సృష్ట్యవిర్భావకాలమందు భిత్తియందు చిత్తరువువలె గుణత్రయసంవలితమైన అవ్యక్తము ఉత్పన్న మైనది. తరువాత త్రిగుణములు విభాగమైనవి. కాన గుణత్రయమునకును శ్రీదేవియే స్థానభూత మని భావము. (చతురక్షరము.)

౬౦౫. గోమాత్రే నమః.

శా. కామధేనువుపకుఁగాని గో పదముదాయమునకుఁగాని జనని అని యర్థము. గోశబ్దము వాక్కుసందును వర్తించుచున్నందున శబ్దబ్రహ్మస్వరూపిణి యనియు భావము. (త్ర్యక్షరము.)

౬౦౬. గుహాజన్మభువే నమః.

శా. కుమారస్వామికి తల్లి యని భావము. (పంచాక్షరము.)

౬౦౭. దేవేశ్యై నమః.

శా. దేవకలందఱకును ప్రభ్వి యని భావము. (త్ర్యక్షరము.)

౬౦౮. దండనీతిస్థాయై నమః.

శా. నీతిశాస్త్రమందును, అర్థశాస్త్రమందును ఉన్న దనియం విధి, నిషేధములను దెలిపెడి శాస్త్రస్వరూపిణి యనియు భావము. (పంచాక్షరము.)

౬౦౯. దహరాకాశరూపిణ్యై నమః.

శా. దహరాకాశరూపముగా ప్రతిశరీరమందును ఉన్నది. హృదయ కమలమం దున్న స్వల్పమైన ఆకాశము దహరాకాశ మనియు, అదియే సకలదేవతలకు స్థాన మనియు భావము. శ్రు. "అథ య దస్మిన్ బ్రహ్మపురే దహరం పుండరీకం వేశ్మ దహరోఽస్మి న్నన్తరాకాశ స్తస్మి న్య దన్తస్త దన్వేష్టవ్య మితి." (అష్టాక్షరము.)

౬౧౦. ప్రతిపన్ముఖ్యరాకాన్తతిథిమణ్డలపూజితాయై నమః.

శా. ప్రతిపదమందును శుక్లప్రతిపత్తునుండి పూర్ణిమాపర్యంతము ఆ యా తిథులం దా యా విద్యారూపముగా కామేశ్వర్యాది చిద్రూప దేవతా రూపముగా పూజింపబడుచున్న దని భావము. (షోడశాక్షరము.)

౬౧౧. కలాత్మికాయై నమః.

శా. చంద్రకళలు ౧౬ - అగ్నికళలు ౧౦ - సూర్యకళలు - ౧౨ - ఇ సమస్తి ౩౮ - ౫౦ ఇట్టి కళాస్వరూపము అనియం. కళాశబ్దము అకారాది

హకారాంత వర్ణములందును వర్తించుచున్నది. జాగ్రదాద్యవస్థలయందును కళాభేదము లున్నవి.

శ్రు. "ఉత్పత్తి ర్జాగరో బోధో వ్యాప్తి ర్మనస స్సదా,
కళాచతుష్టయం జాగ్రదవస్థాయాం వ్యవస్థితమ్.
జాగ్ర త్సర్వగుణై: ప్రోక్తా కేవలం శక్తిరూపిణీ, (కథా)
మరణం విస్మృతి ర్మూర్ఛా నిద్రా చ తమసా వృతా.
సుషుప్తేస్తు కళా జ్ఞేయా స్తాః కళా శ్శివాత్మికాః, (కథా)
అభిలాషో భ్రమ శ్చింతా విషయేషు పున ర్మనోగతిః.
కళాచతుష్టయం దేవి స్వప్నావస్థా విధీయతే,
శివరూపా శ్శాంతిరూపా స్తాః కళా స్త్రిపురాత్మికాః. (కథా)
వైరాగ్యం చ ముముక్షుత్వం సమాధివిమలా మనః,
సదసద్వస్తునిర్ధార స్తుర్యావస్థాః కళా ఇమాః.

జాగ్రత్తు, సుషుప్తి, స్వప్నము, తురీయము అని నాలుగవస్థలు. ప్రతి అవస్థకును నాలుగు నాలుగు చొప్పున పదునాఱుకళలు గలవు. ఉత్పత్తి (జననము); జాగ్రత్తు, బోధ, సర్వదా మనోవ్యాపారము—ఈ నాలుగును జాగ్రదవస్థ. ఇది కేవలము శక్తిస్వరూపముగా నున్నది. మరణము, పరాభవము, మూర్ఛ, నిద్ర-ఈ నాలుగును సుషుప్తికళలు. ఇవి శివస్వరూపము అభిలాష, భ్రమ, చింత, విషయములందు కోరిక—ఈ నాలుగు స్వప్నావస్థా కళలు. వైరాగ్యము, మోక్షేచ్ఛ సమాధిచేత మనశ్శుద్ధి, సదసద్వస్తునిశ్చయము—ఈ నాలుగు తురీయావస్థాకళలు. ఇట్టి కళాస్వరూపిణి యని భావము.

శ్రు. అరుణోపనిషత్తు:—"మరీచయ స్స్వాయంభువా యే ఖరీరాణ్యకల్పయన్ । మా చ లేఖ్యాస్మరీవిషన్ । లోకస్య ద్వార మృగు కృణిర్భవ్ । జ్యోతిష్మద్భాజిమావం మహస్వన్; అమృతస్య ధారా బహుధా దోహమావం చరణం నో లోకే సుధితా దధాతు."

శ్రుతియందుగల 'అర్చిషే', జ్యోతిష్మే', భ్రాజమానం' అను శబ్దముల సంకేతములవలన అర్చిష్మతీ అగ్నికలలు ౧౦౮ అష్టోత్తరశతము జ్యోతిష్మతీ చంద్రకలలు షట్త్రింశదుత్తరశతం ౧౩౬. మహాస్వే' అను సూర్యకలలు షోడశోత్తరశతము ౧౧౬. సమష్టి 3౬౦ కలలు. శ్రీదేవి పాదారవింద మూలనుండి అసంఖ్యములయిన కల లుత్పన్నమగుచున్నవి. అందు ముఖ్యమైనవి వైరీణిని మండలత్రయముగాను సంవత్సరాత్మకముగాను కాలాత్మకముగానున్న వనియు, ఈ 3౬౦ కలలుకలిసి శ్రీదేవి స్వరూపమని శ్రుత్యర్థమువలన కలలే ఆత్మ అనఁగా శరీరముగాకలవనియు, పూర్వోక్తకలలకు ఆత్మగానున్నది. పరాశక్తియే సకల కలాస్వరూపముగా నున్నదని భావము. (చతురశ్రరము.)

౬౧౨. కళానాథాయై నమః

తా. సమస్తమైనకలలకును ప్రభ్వియని భావము. (చతురశ్రరము.)

౬౧3. కావ్యాలాపవినోదిన్యై నమః

తా. వాల్మీక్యాదిమహాకవికృతకావ్యభాషలచేత విశేషసంతోషము గలదియని భావము. (అష్టాశ్రరము.)

౬౧౪. సచామరరమావాణీసవ్యదక్షిణసేవితాయై నమః

తా. శ్రీదేవి కుడిభాగమందు లక్ష్మీదేవియు, ఎడమభాగమందుసరస్వతీదేవియు, వింజామరలుకలవారై సేవించుచున్నారని భావము. (షోడశాశ్రరము.)

౬౧౫. ఆదిశక్త్యై నమః

తా. సకలజగత్తుకంటె ముందున్నశక్తిస్వరూపమనియు, సర్వమునకు కారణస్వరూపమనియు భావము. (చతురశ్రరము.)

౬౧౬. అమేయాయై నమః

తా. ప్రపంచమందుఁగల సకలపదార్థములను ప్రమాణముగలవి. శ్రీదేవి సర్వత్ర సంపూర్ణముగా నున్నందున ప్రమాణములేనిదనియు,

పరాశక్తి మాత్ర మాన మేయమములనే త్రిపుటిలో మేయస్వరూపమనియం, ఈశ్వరుఁడు మాత్ర మనియం భావము. (త్ర్యశీరము.)

౬౧౭. ఆత్మనే నమః.

తా. ఇచట ఆత్మశబ్దము జీవపరము గాన జీవస్వరూపిణి అని భావము. (ద్వ్యశీరము.)

౬౧౮. పరమాయై నమః.

తా. బ్రహ్మము నాలుగు రూపములు గలవు. అందులో ఉత్కృష్ట మైన రూపము పరదేవతా స్వరూప మని భావము. శ్రు. "ప్రధానపురు షావ్యక్త కాలాస్తు ప్రవిభాగశః, రూపాణి స్థితివర్గాన్తవ్యక్తిసద్భావహేతవ" ఇతి. (త్ర్యశీరము.)

౬౧౯. పావనాకృత్యై నమః.

తా. పవిత్రమైన స్వరూపము, నామము, స్థానము కల దని భావము. (పంచాశీరము.)

౬౨౦. అనేకకోటిబ్రహ్మాండజనన్యై నమః.

తా. ఇట్టి బ్రహ్మాండములు అనేకకోట్లు గలవు. శ్రీదేవి ఇట్టి బ్రహ్మాండముల నన్నిటిని పుట్టించునది యనియం, ఒక్కొక్క శరీరముకూడ ఒక్కొక్కబ్రహ్మాండమే గాన అన్నిశరీరములకును తల్లి అనియం భావము. (ఏకాదశాశీరము.)

౬౨౧. దివ్యవిగ్రహాయై నమః.

తా. మనోహరమైన ఆకారము గలదనియం, లేక నిరాధారమైన అంత రాళమందు కూడ యుద్ధము చేయునది యనియం భావము. (పంచాశీరము.)

౬౨౨. క్లీంకార్యై నమః.

తా. కామరాజబీజస్వరూప మనియం, లక్ష్మీనారాయణద్వంద్వరూప మనియం భావము. (త్ర్యశీరము.)

ఓం కేవలాయై నమః.

శా. కకార లకార తురీయస్వరబిందువులు కామరాజబీజము. బిందుయుక్త తురీయస్వరమాత్రము కామకళాబీజము గనుక కకార లకారరహితమైన కామకళాబీజస్వరూప మని భావము. శ్రు. "యదీగ్ం కృణో త్యలకగ్ం కృణోతి న హి ప్రవేద సుకృతస్య పన్థాం."

కకార లకార రహితమైన ఈం అను కేవల కామకళాబీజమును ఎవరు విసుచుచున్నారో, ఎవరు ఉచ్చరించుచున్నారో, వారు స్వర్గాది పుణ్యలోకములను పొంద రనియం - మఱి వివరణగా - కేవల మోహమునే బొందుచున్నా రనియు శ్రుతిభావము. (త్ర్యక్షరము.)

ఓం గుహ్యాయై నమః.

శా. పంచకోశాంతర్వర్తియగు గుహయం దున్నది "గుహ్య" అని యనంబడును. అవిరహస్యార్థస్వరూపిణి అని భావము. (ద్వ్యక్షరము.)

ఓం కైవల్యఫలదాయిన్యై నమః.

శా. పుణ్యపురుషులకు ఉత్తమలోకప్రాప్తి కర్మాచరణము, ఉపాసనము, జ్ఞానము అని మూఁడు మార్గములు గలవు. పశ్చిమర్మలను విస్మరణతో చేయువారికి చంద్రలోకావాప్తి అనియు— ఇతర దేవతోపాసకులకు అర్చిరాదిమార్గముగా సూర్యలోకావాప్తి అనియు—సాలోక్యాది చతుర్విధము లనియు—దేవతాస్వాత్మల కభేదజ్ఞానము కామకళోపాసకులగువారికి బ్రహ్మత్వసిద్ధి అనియు, అటియే కైవల్యపద మనియు, అట్టి వారికి కైవల్య మను పదవిని ఇచ్చున దనియం భావము.

తైత్తిరీయే:—శ్రు. "య ఏవం విద్వాన్ముదగయనే ప్రమీయతే దేవానా మేవ మహిమానం గత్వాఽఽదిత్యస్య సాయుజ్యం గచ్ఛత్యథ యో దక్షిణే ప్రమీయతే పితౄణామేవ మహిమానం గత్వా చంద్రమస స్సాయుజ్యగ్ం

సలోకతా మాప్నో త్యేతౌ సూర్యాచంద్రమసౌ ర్షిహీనా బ్రాహ్మణో విద్వా నభిజయతి తస్తా ద్బ్రాహ్మణో మహిమాన మాప్నోతి." (అష్టాక్షరము.)

౬౭౬. త్రిపురాయై నమః.

తా. బ్రహ్మాది త్రిమూర్తులకంటె శ్రీదేవి పూర్వ మున్నది గాన త్రిపురా అని భావము. గౌడపాదసూత్రము:—"తత్త్వత్రయేణ భిదేతి" ఒక బ్రహ్మతత్త్వమే స్థూలశరీరాభిమాని యగు ఆత్మతత్త్వముగాను; సూక్ష్మ శరీరాభిమాని యగు విద్యాతత్త్వముగాను, కారణశరీరాభిమానియగు శివ తత్త్వముగాను - ఈ రీతిని మూడువిధములైనదని సూత్రాభిప్రాయము. 'సర్వం త్రయం త్రయం యస్తా త్తస్మాత్తు త్రిపురా మతేతి.' (త్ర్యక్షరము.)

౬౭౭. త్రిజగద్వన్ద్యాయై నమః.

తా. స్వర్గ మర్త్య పాతాళలోకవాసులచేత పూజనీయ యైనది. (పంచాక్షరము.)

౬౭౮. త్రిమూర్త్యై నమః.

తా. ౧. పరాశక్తి కవయంచున్న సత్త్వాదిగుణత్రయముచేత బ్రహ్మాది త్రిమూర్తులను పుట్టించినది గనుక త్రిమూర్తుల స్వరూపముగా నున్న దని భావము.

౨. త్రిపర్ణయను కన్యక 'త్రిమూర్తి' శబ్దవాచ్య కావున తత్స్వరూపిణి. (త్ర్యక్షరము.)

౬౭౯. త్రిదశేశ్వర్యై నమః.

తా. సకలదేవతలకు ప్రభ్వి యని భావము. (పంచాక్షరము.)

౬౮౦. త్ర్యక్షర్యై నమః.

తా. వాగ్భవ కామరాజ శక్తి బీజస్వరూప మని భావము. వామ కేశ్వర తంత్రే:—"వాగీశ్వరీ జ్ఞానశక్తి ర్వాగ్భవే మోహరూపిణీ, కామ

రాజ్ఞీ శ్రీయాళ్ళ శాసేశీ శాశ్వరూపిణీ. శక్తిబీజే పరాశక్తి రైశ్వర్య రూపిణీ, వివం దేవీ త్ర్యక్షరీ తు మహాత్రిపురసుందరీ." "త్ర్యక్షరీ క్రుద్ధ విద్యా తురీ చ" ఇతి గౌడపాదమాత్రే. (త్ర్యక్షరము.)

ఓం దివ్యగంధాఢ్యాయై నమః.

శా. శ్రీదేవి హరిచందనాది మనోహరమైన పరిమళయుక్త చంద నము గలది. (పంచాక్షరము.)

ఓం సిందూరతిలకాఢ్యాయై నమః.

శా. సీమంతమందు సిందూరమును, లలాటమందు కస్తూరీతిలక మును కలది. (అష్టాక్షరము.)

ఓం ఉమాయై నమః.

శా. శ్రీదేవి పార్వతిగా అవతరించినపుడు బాల్యమున ఈశ్వరుని భర్తగా పొందుటలోజనక పార్వతి తపస్సు చేయఁబోఁగా తల్లి పార్వతిని "తపస్సు కష్టసాధ్యము. నీకు బాల్యము; కావున ఉఁమీ చిన్నదానా! మా వలదు" (తపస్సు వద్దు) అని వారించినది. కనుక ఉమా అని పార్వతికి నామము కలిగినది. (ద్వ్యక్షరము.)

ఓం శైలేంద్రతనయాయై నమః.

శా. శ్రీదేవి పర్వతరాజైన హిమవంతుని కుమార్తె యని భావము. (షడక్షరము.)

ఓం గౌర్యై నమః.

శా. గౌరవర్ణము గల దేహము గలది గాన గౌరి అని నామప్రసిద్ధి కలిగి నది. దేవీపురాణే:—శ్లో. "యోగాగ్నినా తు యా దగ్ధా పునర్జాతా హిమాల యాత్, శంఖపద్మవర్ణా చేత్యతో గౌరీతి సా స్మృతా" (ద్వ్యక్షరము.)

ఓం గంధర్వసేవితాయై నమః.

తా. గంధర్వులచేత స్తోత్రింపఁబడినది, లేక దివ్యగానము చేత సేవింపఁబడునది యని భావము. (షడక్షరము.)

ఓం 32. విశ్వగర్భాయై నమః.

తా. సకలప్రపంచము తన గర్భమందుఁ గల దని భావము. (చతురక్షరము.)

ఓం 33. స్వర్ణగర్భాయై నమః.

తా. సువర్ణము గర్భమందుఁ గల దనియు, సువర్ణగర్భమందుఁ బుట్టిన దనియుఁ, మాతృకాబీజములు గర్భమం దున్న దనియుం భావము. (చతురక్షరము.)

ఓం 34. అవరదాయై నమః.

తా. అసార్యులయిన రాక్షసులను సంహరించునది, లేక కాంతి యుక్తములయిన దంతములు కల దని భావము. (చతురక్షరము.)

ఓం 35. వాగధీశ్వర్యై నమః.

తా. శ్రీదేవి వాక్కులకు అధిపత్యము గలది. ప్రభ్వి యని భావము. (పంచాక్షరము.)

ఓం 36. ధ్యానగమ్యాయై నమః.

తా. శ్రీదేవి ధ్యానయోగముచేత పొందఁదగిన దని భావము. శ్రు. "తే ధ్యానయోగానుగతా అపశ్యన్ దేవాత్మశక్తిం స్వగుణైర్నిగూఢా" మిది. (చతురక్షరము.)

ఓం 37. అపరిచ్ఛేద్యాయై నమః.

తా. దేశ కాల వస్తువులచేత విభాగింపఁ దగనిది. (పంచాక్షరము.)

ఓం 38. జ్ఞానదాయై నమః.

తా. బ్రహ్మాదిరూపజ్ఞానమును తమ భక్తులకు ఇచ్చునది యని భావము. (త్ర్యక్షరము.)

౬౪౪. జ్ఞానవిగ్రహాయై నమః.

శా. శ్రీదేవి జ్ఞానమే శరీరముగాఁ గల దని భావము. సకలజగత్తు జ్ఞానమే మూలముగా గలది గనుక జ్ఞానస్వరూపిణి యని నామము. (పంచాక్షరము.)

౬౪౫. సర్వవేదాన్తసంవేద్యాయై నమః.

శా. సకలోపనిషత్తులచేతను తెలియఁబడుచున్న దని భావము. (అష్టాక్షరము.)

౬౪౬. సత్యానందస్వరూపిణ్యై నమః.

శా. త్రికాలాబాధ్యత్వము సత్యము. పృథక్‌రాహిత్య స్వరూపస్థితి ఆనందము. ఈమొదలైన గుణములు గలది గనుక శ్రీదేవి సత్యము, ఆనందము స్వరూపముగాఁ గల దని భావము. (అష్టాక్షరము.)

౬౪౭. లోపాముద్రార్చితాయై నమః.

శా. అగస్త్యమహర్షి భార్య అయిన లోపాముద్రాదేవి స్వయముగా లలితాపంచదశాక్షరీమన్త్రమును ఉచ్చారముచేసి ఉపాసించి శ్రీదేవియొక్క సాక్షాత్కారమును బొంది శ్రీదేవిని అర్చించెను. అందువలన ఆ మన్త్రము షోడవిద్య అని ప్రసిద్ధిగా నున్నది. శ్రీదేవినిని, లోపాముద్రను అభేదముగా నున్నందున శ్రీదేవి లోపాముద్రార్చిత అను నామము కలిగె నని భావము. కాదివిద్య శివవిరచితము. దక్షిణామూర్తి ఋషి, కాదివిద్యామన్త్రముందు పంచదశివిద్య తృతీయకూటము. దానిని శక్తి ప్రణవత్రయయుక్తముగా చేర్చి దానిచేత షోడ్వోపచారములను చేయవలయునని రహస్యార్థము. (షడక్షరము.)

౬౪౮. లీలాకల్పితబ్రహ్మాణ్డమణ్డలాయై నమః.

శా. శ్రీదేవి విలాసార్థము రచింపఁబడిన బ్రహ్మాండసమూహము గలది. పరమాత్మయొక్క ఇచ్ఛాశక్తియే శ్రీదేవి. సంకల్పమాత్రముచేత అనాయాసముగా క్షణమాత్రములో అనేక కోటి బ్రహ్మాండములను సృజింపఁ గల దని శ్రీదేవికి విలాస శ్రీదయే ప్రయోజనముగాని ఎవరి నియామకము

గాని వేఱు ప్రయోజనముగాని లేదు. శక్తిసూత్రము—"స్వేచ్ఛయా స్వభిత్తౌ విశ్వ మున్మీలయ" లీలి. (దశాక్షరము.)

ఓం. అదృశ్యాయై నమః.

తా. సకలజనులకు కంటి కగపడుచున్న ప్రపంచమునకంటె శ్రీదేవి వేఱుగా నున్న దనియు, దృశ్యమంతయు శాశ్వము కల దనియు, ఈ దృశ్య మందు సత్తారూపముగా మేళనమై ఉన్న శక్తి నాశరహితమైన దనియు, అదృశ్యమైన దానినే జీవుఁ డని పామరజనులు వాడుచున్నా రనియుఁ తాత్పర్యము. శ్రు. "అస్తి భాతి ప్రియం రూపం నామ చేత్యంశపంచకమ్, ఆద్యత్రియం బ్రహ్మభాగం నామరూపాత్మకం జగత్." తా. అస్తి భాతి ప్రియం ఈ మూఁడును సత్ చిత్ ఆనందములు. బ్రహ్మభాగములు. నామము, రూపము, ప్రకృతి మాయాభాగములు. దృగ్గోచరములు జడములు, సత్తా లేనివి, మార్పుగలవి. ఈ రెండుభాగములు కలసి జగత్తు కాఁవున అందులో నామరూపములను ఉపేక్షించి అగపడని సత్తామాత్రము బ్రహ్మకళగా గ్రహించుట జ్ఞానము. నామరూపములు అనాత్మలు. సచ్చిదానందములను ఆత్మస్వరూపముగా గ్రహించుట ఆత్మానాత్మవివేకము అని శ్రుత్యర్థము. సకల ప్రపంచమును తాను చూచుచున్నాఁడు. కన్ను తానే చూడఁబడదు గాని మరియొకటి సనను చూచునది లేదు గనుక 'అదృశ్యా' అని శ్రీదేవికి నామము కలిగినది. ఇదియే బ్రహ్మశక్తి అని అభిప్రాయము. (త్ర్యక్షరము.)

ఓం. దృశ్యరహితాయై నమః.

తా. ద్రష్ట (చూచువాఁడు) ఉన్నపుడు దృశ్యము ఉన్నది. బ్రహ్మ వస్తువు అఖండాకారముగా ఉన్నందున రెండవ వస్తువే లేనందున దృశ్యము లేని దని భావము. అగపడుచున్న ప్రపంచము మాయామయము, ఇంద్ర జాలమువంటిది. (పంచాక్షరము.)

ఓం. విజ్ఞాత్ర్యై నమః.

శా. శ్రీదేవి ప్రజ్ఞారూపముగా నుండి సకలమును తెలిసికొను చున్నది. ఆ శ్రీదేవిని తెలిసికొనునది మఱియొకటి లేదు. కనుక సకల ప్రపంచమందును గల సక్తా శానే అయియున్న దనియు, నానురూపములు మిథ్య లనియు, సక్తారూపమైన బ్రహ్మవస్తువు అనిర్వాచ్య మనియు, అందు వలనే అగపదు జగత్తు సత్యాసత్యమేళన మనియు తెలియఁచున్నది. శ్రు. "విజ్ఞానార మసే కేన విజానీయా" దిని (త్ర్యహీరము.)

౬౫౨. వేద్యవర్జితాయై నమః.

శా. సకలప్రపంచమును శాను ప్రజ్ఞారూపముగా నుండి తెలిసి కొనుచున్న దనియు, తనను తెలిసికొనే మరియొకవస్తువు లేదనియు, సకల మును తెలిసిన దనియు, తెలిసికొనవలసిన అవశిష్టము లేదనియు, సర్వజ్ఞురా లనియు భావము. (పంచాహీరము.)

౬౫౩. యోగిన్యై నమః.

శా. మూలాధారాది సహస్రారాంతము గల షట్చక్రములమూలకును ప్రత్యేకాధిదేవతలు డాకిన్యాదియోగినీశక్తులు గలరు. వారి స్వరూపముగా శ్రీదేవి ఉన్నది. యోగ మనఁగా చిత్తవృత్తినిరోధ మని కొందఱును, మన్త్ర నాద లయ రాజయోగము లని కొందఱును, జీవేశ్వరుల సంయోగ మని కొందఱును, భోక్తృభోజ్య భోగములకు బ్రహ్మభావన - అనగా నేకత్వ భావన అని కొందఱు, జ్ఞాతృ జ్ఞాన జ్ఞేయములకు ఏకత్వభావన అని కొంద ఱును ఇటుల అనేక భేదములుగా నున్నది. సకల యోగస్వరూపిణి పరా శక్తియే అని భావము. శ్రు. "జ్ఞానేంద్రియాణి పరాణి నిగృహ్య మనసా సహ, ఏకత్ర భావనాయోగః క్షేత్రజ్ఞపరమాత్మనోః" (త్ర్యహీరము.)

౬౫౪. యోగదాయై నమః.

శా. పూర్వోక్తమైన జీవబ్రహ్మల ఐక్యరూపమైన ఆపరోక్షజ్ఞాన స్వరూపయోగమును భక్తులకు గలుగఁజేయునది యని భావము. (త్ర్యహీరము.)

౬౫౫. యోగ్యాయై నమః.

తా. సమస్తవిధకర్మలను పరదీపకకంటె యోగ్యమైన పదార్థము మఱి యొకటి లేదు గాన యోగ్య అనియు, యోగ్యమైన పదార్థమునకు ఆర్థ స్వరూపురా లనియు, శక్తికళ యెచట నుండునో అది యోగ్యపదార్థ మని పించుకొను సనియు భావము. (ద్వ్యక్షరము.)

౬౫౬. యోగానన్దాయై నమః.

తా. శివశక్తిసామరస్యము యోగ మనియు, అదియే జీవబ్రహ్మల ఐక్య మనియు, అందువలన ఖ కారమందు కలిగిన ఆకాశమే బ్రహ్మానంద మనియు, ఆయదే నిరానంద మనియు భావము. కనుక ఆట్టి ఆనందమే స్వరూపముగా గల దని భావము. ఇంద్రియములవలన కలిగిన లోకానంద ములు బ్రహ్మానందవాసనలుగాను; తత్ ప్రతిబింబములుగాను ఉన్నందున నిరా నందములు మాత్రము కావు. తైత్తిరీయే:— శ్రు. "ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్" అని. అట్టి నిరానందమే బ్రహ్మమునకు ఆకార మని శ్రుత్యర్థము. మనస్సు వృత్తిశూన్యమై బుద్ధి నిలిచి ఉన్నపుడు ఆనందము కలుగును. దీనినే తురీయావస్థ అందురు. జాగ్రన్నిద్రల మధ్యావస్థ తురీయ మనం బడును. నిద్రావస్థలో మనోబుద్ధులు లేమను లయమయినందున చైతన్య స్ఫూర్తి లేక ఆనందరూపముగా నుండును గాని ఆ సుఖమును తెలిసికొనే బుద్ధి తత్కాలమునందు లయమైనందున నిరానందము మాత్రము కాదు. నిద్రానందము బ్రహ్మానందసూచకముగా నున్న దని భావము. (చతురక్షరము.)

౬౫౭. యుగన్ధరాయై నమః.

తా. యుగశబ్దము రెండుయొక్క చీలయందును, ద్వంద్వమందును, కృతాదియుగమందును వర్తించుచున్నది. కాన ప్రపంచరూప రథ రథీ రూపమైన చీలగా నున్న దనియు, శివ శక్తి రూపద్వంద్వముగా నున్న దనియ, కృతాది యుగరూపముగా నున్న దనియు భావము.(చతురక్షరము.)

ఓఁ. ఇచ్ఛాశక్తిజ్ఞానశక్తిక్రియాశక్తిస్వరూపిణ్యై నమః.

శా. శ్రీదేవియే ప్రపంచోత్పత్తికి మూలమైన ఇచ్ఛాజ్ఞానక్రియలనే శక్తిత్రయరూపమును ధరించిన దని భావము. (షోడశాక్షరము.)

ఓఁ. సర్వాధారాయై నమః.

శా. సకలజగత్తులకును జన్యజనకరూపముగాను, ధారాపరంపరగాను ఉన్నదనియు, బ్రహ్మశక్తి అగోచరమైనందున సకలపదార్థములందు ఆధారముగా నున్న దనియు, పక్షాను అనుసరించి కల దనియు, సకలప్రపంచమందును సూత్రాత్మగా నున్న దనియు, సకలమునకును బ్రహ్మవస్తువే ఆధారముగా నున్న దనియు భావము. మార్కండేయపురాణే:—శ్లో. "యేఽర్థా విద్యా యే వినశ్యన్తి చాన్యే యేఽర్థా స్థూలా యే చ సూక్ష్మాశ్చసూక్ష్మాః, యచ్చాపూర్వం యచ్చ పూర్వం సవస్తు యద్య ద్భూతే ష్వేక మేకం చ కించిత్, యేఽర్థా భూమా యేఽన్తరిక్షేఽన్యతో వా తేషాం దేవి త్వత్త ఏవోపలబ్ధిః." ఇతి. (చతురక్షరము.)

ఓఁ. సుప్రతిష్ఠాయై నమః.

శా. శోభనమైన ప్రతిష్ఠ అనఁగా కీర్తి కల దనియు, సకల జగత్తునకును అధిష్ఠానరూపమైన దనియు భావము. (చతురక్షరము.)

ఓఁ. సదసద్రూపధారిణ్యై నమః.

శా. సత్ అనఁగా దృశ్యరూపమైన జగత్తు. అసత్ అనఁగా మాయ, శూన్యము. ఖగకారవిందము, వంధ్యాపుత్రుఁడు మొదలగునవి శబ్దమాత్రములు. విచారింపఁగా శూన్యము. ఈ రెండు రూపములను ధరించిన దనుట. అనఁగా భావాభావములకు అధిష్ఠాన మని శాత్పర్యము. తదుక్తం స్కాందే:— "యద్య ద స్తీతియా భాతి యద్య న్నా స్తీతియాఽపి చ, తత్త త్పర్వం మవాఽదేవ మాయయా పరికల్పిత" మిది. శ్రుతి. "సత్యం చానృతం చ సత్య మభవత్." సత్యానృత్యములు రెండును సత్యస్వరూపమైన బ్రహ్మమువలనఁ గలిగిన వని శ్రుత్యర్థము. (అష్టాక్షరము.)

ఓఁ. అష్టమూర్తయే నమః.

తా. లక్ష్యాది అష్టమూర్తులుగాని, పృథివ్యాది పంచభూతములు, చంద్రసూర్యులు, యజ్ఞదీక్షగల సోమయాజి - ఇవిగాని పరమేశ్వరుని అష్ట మూర్తు లని భావము. శక్తిరహస్యే:—"లక్ష్మీ ర్మేధా ధరా పుష్టి ర్గౌరీ తుష్టిః ప్రభా ధృతిః, ఏతాభిః పాహి తనుభి రష్టాభి ర్మాం సరస్వతీ"ని. యోగ శాస్త్రే:—"గుణభేదా దాత్మమూర్తి రష్టధా పరికీర్తితా, జీవాత్మా చాన్త రాత్మా చ పరమాత్మా చ నిర్మలః. శుద్ధాత్మా జ్ఞానరూపాత్మా మహాత్మా సప్తమ స్మృతః, అష్టమస్తేషు భూతాత్మే త్యష్టాత్మానః ప్రకీర్తితాః." విష్ణు పురాణే—"సూర్యో జ్ఞాం మహావహ్ని ర్వాయం నాకాశ మేవచ, దీక్షితో బ్రాహ్మణ స్సోమ ఇజ్యేష్టా మూర్తయో మతా" ఇతి. (చతురక్షరము.)

౬౬3 అజాజైత్ర్యై నమః.

తా. శ్రుతి. "అజా మేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీ ప్రజాం జనయన్తీగ్ం సరూపాం" మిని. ఈ శ్రుతిచేత ప్రతిపాదింపబడిన మూల ప్రకృతి అనే ఏ అజ్ఞానము కలదో దానిని జయించునది. అనంగా జ్ఞాన స్వరూపిణి అని భావము. (చతురక్షరము.)

౬౬౪. లోకయాత్రావిధాయిన్యై నమః.

తా. ఈ పదునాలుగులోకముల సృష్టి స్థితి లయ రూపమైన యాత్ర శ్రీదేవికి స్వభావధర్మ మని భావము. (అపాక్షరము.)

౬౬౫. ఏకాకిన్యై నమః.

తా. ఏకాకిని యనంగా ద్వితీయవస్తురహిత యని భావము. శ్రుతి బృహదారణ్యకే—"సోఽబిభే త్తస్మా దేకాకీ బిభేతి సహాయ మిచ్ఛంశ్మే యన్నడస్య స్యాన్మి కస్తాన్ను బిభే మితి తత ఏవాస్య భయం వీయా" యేని. (చతురక్షరము.)

౬౬౬. భూమరూపాయై నమః.

తా. సర్వాధారమైన బ్రహ్మవస్తువుకకు "భూమ" యని నామము.

ఇది తురీయావస్థగాను, బ్రహ్మము శాలుగు పాదములలోను తురీయపాదము గాను ఉన్న దని. శ్రు. 'ఛాన్దోగ్యః—యో వై భూమా తత్సుఖం. భూమా త్వేవ విజిజ్ఞాసితవ్యః భగవ॰ భూమైన బ్రూహీతి యత్ర నాన్యత్ పశ్యతి. నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమా. యత్రాన్యత్ పశ్యత్యన్యచ్ఛృణోత్యన్యద్విజానాత్యన్యద్ భల్పం.” ఏ తురీయావస్థలో రెండవది చూడఁబడదో, వినఁబడదో, తలఁబడదో, అట్టిది భూమావస్థ అని పేరు. వీది వినఁబడినను, కనఁబడినను, తలఁపఁబడినను అట్టి అవస్థ అల్పమని శ్రుతి తాత్పర్యము. కాన శ్రీదేవి అట్టి భూమస్వరూప మని భావము. (చతురశ్రము.)

౬౬౭. నిర్ద్వైతాయై నమః.

తా. త్యజింపఁబడిన ద్వైతరూపప్రపంచము గల దని భావము. (త్ర్యశ్రము.)

౬౬౮. ద్వైతవర్జితాయై నమః

తా. పూర్వభావము వలించిన ద్వైతము గల దని చెప్పఁబడినది. పునఃపునః ద్వైతభావన గలుగు నని, యిపుడు ద్వైతము లేవి దని చెప్పఁబడి నది. ద్వైతభావన అంతయూ భ్రాంతిమాత్ర మనియు, బ్రహ్మవస్తువు నిత్యము పరమార్థము పూర్ణము అనియు భావము. (పంచాశ్రము.)

౬౬౯. అన్నదాయై నమః.

తా. సకలజీవులకు అన్నమును ఇచ్చునది. (త్ర్యశ్రము.)

౬౭౦. వసుదాయై నమః.

తా. సకలజనులకు ధనమును, రత్నముల నిచ్చునది. (త్ర్యశ్రము.)

౬౭౧. వృద్ధాయై నమః.

తా. సకలజగత్తుకంటె ముందు ఉన్నది గనుక వృద్ధా అని నామము కలిగినది. (ద్వ్యశ్రము.)

౬౭౨. బ్రహ్మాత్మైక్యస్వరూపిణ్యై నమః.

కా. బ్రహ్మశబ్దముచేత సహస్రారాంతర్గత చిత్కళాస్వరూపమైన పరమేశ్వరుడు, ఇతడే ప్రత్యగాత్మ అని మనవది జీవాత్మవాచ్యము. వీరిరువురు మధ్య విశ్వాసాధిక్యము అహం బ్రహ్మాస్మి అనునది. ఈ యనుభవము తురీయ స్థితి. అట్టిస్థితియే పరాశక్తియొక్క విజృంభరూప మని భావము. (అష్టాక్షరము.)

౬౭౩. బృహత్యై నమః.

కా. బృహత్వమువలన సకలజగత్తుకంటె శ్రీదేవి గొప్ప దని భావము. బృహత్సామస్వరూప మనియు, జ్యేష్ఠసామస్వరూప మనియు బృహచ్ఛబ్దముచే సూచిత మగుచున్నది. (త్ర్యక్షరము.)

౬౭౪. బ్రాహ్మణ్యై నమః.

కా. బ్రహ్మణ స్త్రీస్వరూపిణి యని భావము. మార్కండేయపురాణములో నిట్లు గలదు:—బ్రహ్మణో భగవా న్యాస్మై బ్రహ్మణాశ్రా హి సైవకిమ్, విశేషా న్యాస్మణో రుద్ర మిత్యాహం శరణం వ్రజే" దిని. సాలమూర్తి బ్రహ్మణస్వరూపుం డగుటచే, తత్పత్నికి బ్రహ్మణి అని నామమిడి కలిగిన దని భావము. (త్ర్యక్షరము.)

౬౭౫. బ్రాహ్మ్యై నమః.

కా. బ్రహ్మసంబంధమై అవ్యక్తాదిస్వరూపురా లని భావము. శ్రు. "సత్యం చానృతం చ సత్య మభవ"దిని తైత్తిరీయే. (ద్వ్యక్షరము.)

౬౭౬. బ్రహ్మానన్దాయై నమః.

కా. ఆనందమే బ్రహ్మమయొక్క స్వరూపము గనుక, మాతపై వందాది బ్రహ్మానందపర్యంతము గల ఆనందభేదము లున్నందున పరోక్షోత్తమమైన బ్రహ్మానందమే శ్రీదేవియొక్క స్వరూప మని భావము. శ్రు. "ఆనన్దో బ్రహ్మేతి వ్యజానాత్. ఆనన్దా బ్రహ్మణో విద్వాన్న బిభేతి కదాచనే"ది. (చతురక్షరము.)

౬౭౭. బలిప్రియాయై నమః.

కా. పూజోపహారములందు శ్రీదేవి ప్రియమైన దని భావము. (చతురక్షరము.)

౬౭౮. భాషారూపాయై నమః.

శా. సంస్కృతాంధ్రాద్యనేక భాషాభేదము లున్నను సకల భాషల చేతను శ్రీదేవి తెలియఁబడుచున్నందున భాషాస్వరూపురా లని భావము. (చతురశ్రము.)

౬౭౯. బృహత్సేనాయై నమః.

శా. అపారమైన చతురంగసేనలు గల దని భావము. (చతురశ్రము.)

౬౮౦. భావాభావవివర్జితాయై నమః.

శా. భావమనఁగా సర్వజనచక్షుర్గోచరమైన జగత్తు. అభావ మనఁగా గగనారవిందము, శశవిషాణము, వంధ్యాపుత్రుఁడు మొదలగునవి గాని, శూన్యవాదులు చెప్పు శూన్యముగాని, ఈ యుభయముకాని దనీ భావము. మఱి ఎట్టి దనిన? జడస్వభావమైన నామరూపాత్మక జగత్తునకు చైతన్యమును కలుగఁజేయున దని భావము. 'సత్తామాత్రమగోచరః' అని శ్రుతిప్రమాణము కలుగుటచేత తెలియుచున్నది. (అష్టాశ్రము.)

౬౮౧. సుఖారాధ్యాయై నమః.

శా. ఉపవాసారాధనాదికాయక్లేశములు లేక అంతర్యాగము భావమాత్రమే గనుక తద్రీతిననుసరించి సుఖముగా ఆరాధింపఁదగిన దని భావము. (చతురశ్రము.)

౬౮౨. శుభకర్యై నమః.

శా. శుభమును తన భక్తులకు కలుగఁజేయున దనియు, మోహము అత్యంతశుభము గాన మోహమునిచ్చునది యనియు భావము.(చతురశ్రము.)

౬౮౩. శోభనాసులభాగత్యై నమః.

శా. మోహస్వరూపమైనట్టి సులభమైన గమ్యస్థానము గల దనియు, సులభసాధ్య యనియు భావము. (అష్టాశ్రము.)

ఓం రాజరాజేశ్వర్యై నమః

తా. రాజులు ఇంద్రాద్యష్టదిక్పాలకులు వారికిరాజులు బ్రహ్మ విష్ణు రుద్రులు వారికి శ్రీదేవి ప్రభ్వి గాన రాజరాజేశ్వరీనామము సిద్ధించినదని భావము. (షడక్షరము.)

ఓం రాజ్యదాయిన్యై నమః

తా. కైలాస, వైకుంఠాద్యాధిపత్యములను తనభక్తులకు ఇచ్చుస్వభావముగలదనియు, భూమండలాధిపత్యము నిచ్చునదని భావము. (పంచాక్షరము)

ఓం రాజ్యవల్లభాయై నమః

తా. ఇంద్ర, కైలాస, వైకుంఠాదిరాజ్యములు ప్రియముగాఁ గల ప్రభ్వి యని భావము. (పంచాక్షరము.)

ఓం రాజత్కృపాయై నమః

తా. తనభక్తులయందు పెలయించున్న అనుగ్రహము కలదని భావము. (చతురక్షరము.)

ఓం రాజపీఠనివేశితనిజాశ్రితాయై నమః

తా. ఇంద్రాధిపత్యమందుఁ గాని భూమండలాధిపత్యమందుఁ గాని స్థాపింపఁబడిన భక్తసమూహము కలదని భావము. (ద్వాదశాక్షరము.)

ఓం రాజ్యలక్ష్మ్యై నమః

తా. రాజ్యాభిమానలక్ష్మీస్వరూపురాలనియు, చతుర్థలక్ష్మీమంత్రములలో రాజ్యలక్ష్మీ మన్త్రాధిదేవతాస్వరూపమనియు భావము. (చతురక్షరము.)

ఓం కోశనాథాయై నమః

తా. కోశమనఁగా భాండాగారము దివ్యమయినట్టియు, సకలనిధిరూపమైనట్టియు, ధనసమూహమునకుగాని లేక, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయములనిండిన పంచకోశములకుగాని ప్రభ్వి యని భావము. (చతురక్షరము.)

౬౯౧. చతురంగబలేశ్వర్యై నమః.

శా. వాహ్యశ్వరథపదాతిబలములకుఁ బ్రభ్వి అనియం, చతురంగ బలములచేత నిర్మింపఁబడిన వ్యూహములకుఁ బ్రభ్వి యనియం భావము. (అష్టాక్షరము.)

౬౯౨. సామ్రాజ్యదాయిన్యై నమః.

శా. రాజసూయ మనే యజ్ఞమును చేసినవారు, భూమండలాధిపతులు, రాజాధిరాజులు. వీరు సామ్రాజ్యపదవి గలవారు. అట్టి సామ్రాజ్య పదవిని తన భక్తులకు ఇచ్చునది. పూర్ణాభిషేక మనే శ్రీవిద్యామంత్ర దీక్షను పొందిన దేవ్యుపాసకులు సామ్రాజ్యపదవి గలవారు. వీరు బ్రహ్మవేత్తలు గనుక బ్రహ్మస్వరూపులు. ఇట్టి దేవీభక్తుల పదవికి సామ్రాజ్యపదవి తక్కువది గాన అట్టి పూర్ణదీక్షను భక్తులకు కలుగఁజేయును దని భావము. (షడక్షరము.)

౬౯౩. సత్యసన్ధాయై నమః.

శా. అతిక్రమింపని ప్రతిజ్ఞ కలది అనియం, సత్యస్వరూపురా లనియం భావము. (చతురక్షరము.)

౬౯౪. సాగరమేఖలాయై నమః.

శా. సముద్రమే మొలనూలు (కట్యాభరణము) గాఁగల భూస్వరూపురా లనియం, చతుర్దశభువనములం కలసి విరాడ్రూప మైనపుడు (స్థూలరూపము) భూలోకము కటిప్రదేశము, సముద్రములు కట్యాభరణము లగుచున్నవి. అని గల దని భావము. (షడక్షరము.)

౬౯౫. దీక్షితాయై నమః.

శా. జ్ఞానమును పొందించునది గనుక దీక్ష అనియం, శిష్యులకు మన్త్ర ప్రదానముచేత పాపములను అజ్ఞానమును పోఁగొట్టునది గనుక దీక్ష అనియం అర్థము. అట్టి శ్రీవిద్యాపూర్ణదీక్షను పొందిన బ్రాహ్మణస్వరూపము గల దనియం, అట్టి దీక్షాస్వరూప మనియం భావము. పూర్ణదీక్షను పొందిన వారికిని, పరదేవతకును భేదము లే దని శాత్పర్యము. (త్ర్యక్షరము.)

౯౯౬. త్రైలోక్యశమన్యై నమః.

తా. భండాసురుఁడు మొదలగు రాక్షసులను వధింపఁజేసిన దని భావము. (పంచాక్షరము.)

౯౯౭. సర్వలోకవశంకర్యై నమః.

తా. చతుర్దశభువనములు శ్రీదేవికి స్వాధీనములో నున్న వనియు, శ్రీదేవి తన భక్తులకు సకలజగత్తును స్వాధీనముఁ జేయునది యనియు భావము. (అష్టాక్షరము.)

౯౯౮. సర్వార్థదాత్ర్యై నమః.

తా. తన భక్తులకు ధర్మార్థ కామ మోక్షము లను చతుర్విధపురుషార్థములనుగాని, శోక, మోహ సకల కార్యములనుగాని యిచ్చున దని భావము. (పంచాక్షరము.)

౯౯౯. సావిత్ర్యై నమః.

తా. సకలజగత్తులను పుట్టించువాఁడు గనుక సూర్యునకు "సవితా" యను నామము కలిగినది. ఈ నామము పరమశివునిని వర్తించుచున్నది. కనుక సూర్యమండలము దున్న శక్తి సావిత్రినామము గలది. పరమశివుని భార్యయం సావిత్రినామము గలది గనుక సావిత్రి అని ప్రసిద్ధి గలిగినది. (త్ర్యక్షరము.)

౧౦౦. సచ్చిదానందరూపిణ్యై నమః.

తా. సత్ అనఁగా త్రికాలాబాధ్యము. చిత్ అనఁగా జ్ఞాన స్వరూపము. ఆనంద మనఁగా తృప్తి, సంతోషము. ఇవి బ్రహ్మలక్షణములు. కనుక ఈ గుణములే శ్రీదేవికి స్వరూపముగా నున్న వని, పరబ్రహ్మస్వరూప మని, శ్రీదేవి సర్వకాలములయందు సచ్చిదానందస్వరూపము గల దని భావము. సకలప్రపంచమునందు ఫలస్వరూప మని భావము. శ్రుం. 'సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ' యని తైత్తిరీయశ్రుతి. (అష్టాక్షరము.)

సప్తమశతకము సమాప్తము.

శ్రీ ర స్తు

శ్రీలలితాసహస్రనామావళి

అష్టమశతకము.

201 దేశకాలాపరిచ్ఛిన్నాయై నమః

తా. దేశతః కాలతః వుచ్ఛేదరహితమని బ్రహ్మేంద్రాదులకంటె పూర్వముగుంచి శ్రీదేవియున్నదని సర్వదాకలదని సకలప్రపంచముకంటె పూర్వమున్నదని సకలమునందును ఉన్నదని వస్తుభేదపరిమాణములేనిదని దేశకాల భేదములు శ్రీదేవివలన కలిగినవని వీనికి పూర్వము కాలభేదము దేశభేదము లేదని అంతకు పూర్వమున్న బ్రహ్మవస్తువని భావము. దేశకాలభేదము సృష్ట్యనంతరమందుకలిగినదని శ్రీదేవిసృష్టికి పూర్వవస్తువనిభావము. (అష్టాక్షరము.)

202. సర్వగాయై నమః

తా. సమస్తవస్తువులయందును సత్తారూపముగా నున్నది. (త్ర్యక్షరము.)

203. సర్వమోహిన్యై నమః

తా. బ్రహ్మసంబంధమైన మాయాస్వరూపముగాయుండి సకలజనులకు భేదబుద్ధిని గలుగఁజేసి మోహింపఁజేయునదని భావము. (పంచాక్షరము.)

204. సరస్వత్యై నమః

తా. పూర్వపునామములలో భేదభావన ద్వైతవృత్తులు గలుగఁజేయుంటకు శ్రీదేవికారణమని నందున సర్వమోహిని మూలప్రకృతిరూపముగానున్నందున ఇచట ఆద్వైతజ్ఞానస్వరూపము వాస్తవమని ద్వైతభావన మోహమాత్రమని పూర్వపువానిని బోధించుటకు సరస్వతీస్వరూపమని వర్ణించుచున్నారు. సరస్వతి ఆత్మానాత్మవిచారణవలన గలిగిన బ్రహ్మసాక్షాత్కారస్వరూ

పిని పూర్వపుభేదజ్ఞాన రూపమోహము పోగొట్టి అఖండాకార బ్రహ్మజ్ఞాన మును ఇచ్చునదని అద్వైతస్వరూపమని భావము.

శ్రు. 'అజ్ఞానావృతం జ్ఞానం' అని ప్రమాణము వాస్తవము. జ్ఞానము అట్టినిజమైనజ్ఞానముచేత ఆవరింపబడినపుడు సర్వమోహినీనామము సిద్ధించు టయం దేవతాభక్తిగల పుణ్యపురుషులకు వివేకముకలన అజ్ఞానరూపమోహ రూపమునశించి శుద్ధజ్ఞానోదయమగును. అట్టిజ్ఞానమునకు సరస్వతి ముఖ్యమైన దవియం, శ్రీదేవియే సరస్వతీనామము కలదనియు భావము. (చతుర్థీరము.)

౨౦౫. శాస్త్రమయ్యై నమః

తా. వేదాదిసకలశాస్త్రములును బ్రహ్మజ్ఞానసాధనములుగా నున్నవి. శ్రు. "సర్వం ఖల్విదం బ్రహ్మ; ఆయమాత్మాబ్రహ్మ; నేహనానాఽస్తికించన" ఇత్యాదిశ్రుతులు; శాస్త్రయోనిత్వాత్, అని బ్రహ్మసూత్రము; స్మృ. "శాస్త్ర దృష్టంగరోర్వాక్యం తృతీయం శాశ్వతనిశ్చయః" అని స్మృతి. ఒకప్పుడు శాస్త్రము బహుముఖమైనను సకలోపనిషద్వాక్యములను బ్రహ్మైకత్వమునే ప్రతిపాదించుచున్నవి. గనుక శాస్త్రములకు శ్రీదేవి జన్మస్థానమని భావము. శ్రీవిద్యాపంచదశీకూటత్రయమని భావము. (చతుర్థీరము.)

౨౦౬. గుహాంబాయై నమః

తా. భేదజ్ఞానము కేవలలౌకికమేగాక శాస్త్రముచేత తెలుపబడు ఈ నామము 'గుహాయాం స్థితాఽమ్బా' అనిగుహయందున్న జనని అని ఛాయా రూపము అనియం శ్రు. "సత్యంజ్ఞానమనన్తం బ్రహ్మ, యోవేదనిహితంగుహా యాం పరమేవ్యోమన్" ఇతి. కుమారస్వామికి తల్లి అనియు భావము. (చతుర్థీరము.)

౨౦౭. గుహ్యరూపిణ్యై నమః

తా. రహస్యమైన స్వరూపముగలదనియం, సకలప్రపంచమందుఁ గల వస్తువులపైను కంటికి ఆగుపడునదికాదనియు, జ్ఞానదృష్టికి ప్రత్యక్షముగా

నుండినదనియు, జడస్వభావమైన నామరూపములు జగత్తునందు ప్రతిపదార్థ
ముందును విచారించి చూచినపుడు ఆయావస్తువులయందుగల పరాశక్తిస్వరూప
మాత్రయు పరాశక్తిస్వరూపమనియు, ఆపరాశక్తావేశైశ్వర్యము శరీరాదులు జడము
లనియు, ప్రాణమునందు ప్రత్యగ్వస్తువనియు, అని విచారణవలనగాని తెలియ
దనియు, రహస్యముగానున్నదనియు చెప్పిరి. సూతసంహిత:—"గురుమూర్తి
ధరా సువ్యాం సువ్యవిజ్ఞానరూపిణీం, సువ్యాధ్వజప్రీతాం సువ్యాపా
విహితాం నుమ:" సువ్యోద్భవనిష్కళస్వరూపమని భావము. (పంచాశ్చరము)

207. సర్వోపాధివినిర్ముక్తాయై నమ:

పరా శాస్త్రము భేదరూపమును అభేదరూపమును కూడ చెప్పుచున్నం
దున దానివలన అద్వైతసిద్ధికలుగనేరదని ఈనామమువలన తెలియుంచున్నది.
ఈద్వైతాద్వైతకములు ఉపాధినిబట్టి కలుగుచున్నవి. ఉపాధిరహితమైనపుడు
భేదాభేదములు రెండును లేవు గనుక సకలోపాధులపను శ్రీదేవి ముందున్న
దని భావము. ధర్మాధర్మసంబంధము లేనిదనియు, ఇట్టిభేదము వ్యవహారము
చేతనేకలిగినదనియు, శుక్తియందు రజతభ్రమకలిగినట్లు శుక్తియందు రజత
మాదాత్మ్యము ఎట్లులేదో అటులనే ఉపాధులందు బ్రహ్మతాదాత్మ్యము లేదు.
'స్ఫటికశాహిత్యవల్' వస్తుసాన్నిధ్యమునుబట్టి స్ఫటికము రక్తనీలాదికాంతులం
గలవగుచున్నది. అటులనే సర్వాధారబ్రహ్మమందు అవిద్యాసంస్కారముచేత
సకలభేదకల్పన కలిగెనని భావము. (అష్టాశ్చరము)

208. సదాశివపతివ్రతాయై నమ:

పరా. పైనిచెప్పిన నామమువలన బుద్ధిభేదముగల శక్తిరూపత్వము
శ్రీదేవికి సిద్ధించుచున్నదనే భ్రమను నిరసించుటొకటి ఈనామము కలిగినది.
పరాశక్తి ప్రకృతియుగమందును ప్రకృతిజన్మమందును శివుడే భర్త అను నియ
మము గలదిగాన 'సదాశివపతివ్రతా' అని నామము కలిగినది. ఇందువలన
సదాశివునికి సచ్చిదానందలక్షణములంగలవు. శ్రీదేవియం తనభర్తతో సమాన

ధర్మములుగలదనియుం, ఎట్లు బిలపురుషులు శివస్వరూపులో అటులనే బిల స్త్రీలు శక్తిస్వరూపిణులుం. • సగుణమందును నిర్గుణమందునుగూడ కనభర్తృ సమానధర్మములు గలదియని భావము.(ఆష్టాక్షరము.)

౭౧౦. సంప్రదాయేశ్వర్యై నమః

తా. శ్రీవిద్యాక్రమము సగుణము పరంబరాగతమై తెలిసికొనతగినది గాన అట్టి సంప్రదాయము గురురూపేణ తెలిసికొనవలెననియుం, నిర్గుణబ్రహ్మ మందు వియదాదులు ఎట్లు కల్పింపబడినవో అటులనే ధర్మియగు పురుషుని యందు వియదాదులు కల్పించినట్లు ధర్మమైన శక్తియందును అంతకల్పనయు కలదు గాన శివశక్తులకు ధర్మధర్మిభావము కలిగినను బ్రహ్మత్వము సమానమని సంప్రదాయక్రమముగా తెలుసుకొనతగినదిగాని గ్రంథబలనావలంబనశ్రవణాదులవలన బ్రహ్మజ్ఞానము కలుగనేరదనియుం, అట్టి గురుసమ్ప్రదాయము లభింపజేయునట్టి ప్రభ్వియని భావము. (షడక్షరము.)

౭౧౧. సాధ్వ్యై నమః

తా. అగ్నికి దాహకశక్తి ఎట్టిధర్మమో ఈశ్వరునకు పరాహంతాశక్తి అట్టి ధర్మముగా నున్నది. బ్రహ్మముకంటె తాను భిన్నుడినని జ్ఞానానుభవము గలదానికే నేనువేరుకాను. బ్రహ్మమే నేను అని నిశ్చయజ్ఞానము తెలిగిలగుట శక్తిధర్మము. సాధుశబ్దము పూర్ణవాచకము. అట్టిస్వరూపము కలదని భావము. (ద్వ్యక్షరము.)

౭౧౨. ప్రియై నమః

తా. ఈ అనునది స్వరములు ౧౬ వీనిలో నాలుగవస్వరము చతుర్థీ విభక్తి ఈబీజము బిందయుక్తమైనపుడు కామకలాస్వరూపము కేవలతురీయ శక్తిస్వరూపము. సంహితలందు ఈకామకల చాలవర్ణింపబడినది. శక్తిప్రణవ ములగు మాయాబీజ లక్ష్మీబీజకామరాజాదిబీజములందు ఈతురీయస్వరసంయో

గమువలననే ఆబీజములకు ప్రణవసంజ్ఞ కలిగినదని కామకలాస్వరూపమని భావము. (ఏకాక్షరము.)

203. గురుమండలరూపిణ్యై నమః

కా. పూర్వమువెప్పిన కామకలాస్వరూపనిరూపణము చేయుట ఇతరులకు అశక్యమైనందున అట్టిపరాశక్తియొక్క ముఖతఃగ్రహించియేయనుసంధానము చేయవలెను. గాన గురుస్వరూపముగా పరాశక్తి పుణ్యపురుషులకు అనుగ్రహించుచున్నందున శ్రీదేవి గురుమండలస్వరూపముగా నున్నదని చెప్పిరి. పరివారాది స్వస్వగురుపర్యంతము గురుమండలమనంబడును. అందు దివ్యౌఘసిద్ధౌఘమానవౌఘములు గలవు. బ్రహ్మ విష్ణు రుద్రులు దివ్యౌఘమనియు, సనకమహర్షాదులు సిద్ధౌఘమనియు, వ్యాసాది స్వస్వగురుపర్యంతము మానవౌఘమనియు గ్రహించునది. ఈ ఓఘత్రయము శ్రీదేవియొక్క స్వరూపమనియు, శ్రీవిద్యారహస్యము కర్ణోపదేశపరంపరగా అవిచ్ఛిన్నముగా వచ్చుచున్నదనియు, పుస్తకములుచూచి గ్రహింపరానిదనియు శాస్త్రసిద్ధాంతము. 'కర్ణాత్కర్ణోపదేశేన సంప్రాప్తమవనీతలే.' ఇతి (అష్టాక్షరము.)

204. కులోత్తీర్ణాయై నమః

కా. అట్టిరహస్యమైన బ్రహ్మస్వరూపమును కాలగుణామములచేత వర్ణించుచున్నారు.—కులమనగా ఇంద్రియసమూహము. దానిని అతిక్రమించినదనియు, ఇంద్రియములచేత గ్రహింప శక్యముకానిదనియు, మూలాధారాద్యాజ్ఞాంతము కూటత్రయము తదుపరి ద్వాదశాంతము తురీయకూటముగాన, అట్టి తురీయస్వరూపమనిభావము. (చతురక్షరము)

205. భగారాధ్యాయై నమః

కా. భగదనగా సూర్యుడు. ఆసూర్యునిచేత ఆరాధింపబడుచున్నదని, లేక సూర్యమండలమందు ఉపాసింపబడినదని భావము. (చతురక్షరము.)

206. మాయాయై నమః

తా. ప్రసిద్ధముగా ఎల్లర యనుభవములోనున్నను ఇట్టిదని నిర్ణయింప శక్యముగాని శక్తి మాయ అనిపించుకొనును గాన శ్రీదేవి సకల జగన్నిర్మాణ సామర్థ్యముగల శక్తిస్వరూపమని భావము. (ద్వ్యష్టిరూపము.)

౭౧౭. మధుమత్యై నమః

తా. శ్రీదేవి ప్రపంచమందు ప్రీతి గల దనియు, మధుమతీ అనే మంత్రదేవతా స్వరూప మనియు, భావశాలురలను పరమహంసలు మూడ పద్ధభూమికల నతిక్రమించుట అవశ్యకము గాన ఆజ్ఞాపద్ధభూమికలలో తుర్యాతీతావస్థ మధుమతి యనంబడు నదియు, అట్టి తుర్యాతీత మను 'మధుమతీ' స్వరూప మనియు భావము. (చతురష్టరము.)

౭౧౮. మహ్యై నమః.

తా. శ్రీదేవి అట్టి రహస్యస్వరూపమైనను ప్రసిద్ధముగా నున్న భూరూపముగా నున్న దని భావము. (ద్వ్యష్టిరూపము.)

౭౧౯. గణాంబాయై నమః.

తా. ప్రమథాదిగణములకుఁగాని, గణపతికిఁగాని తల్లి అని భావము (త్ర్యష్టిరూపము.)

౭౨౦. గుహ్యాకారాధ్యాయై నమః.

తా. గుహ్యకులు దేవతావిశేషములలో నొక భేదము. వారిచేత పూజింపఁబడుచున్న దని యర్థము. గుహ్య మనఁగా పంచకోశాంతర్వర్తి స్థానము. శిరోమధ్యమందు ద్వాదశాంతరిక్షస్థానమందు పరస్రాణాంతర్గత చంద్రమండలమందు ఆరాధింపఁబడిన దని భావము. (పంచాష్టరము.)

౭౨౧. కోమలాంగ్యై నమః.

తా. శ్రీదేవి అతిమృదువైన శరీరము గల దని భావము. (చతురష్టరము.)

౭౨౨. గురుప్రియాయై నమః.

తా. స్వస్వగురుపత్నీస్వరూపురా లనియు; ఏ పుణ్యపురుషులు అర్హా

లైన శిష్యులకు మంత్రోపదేశాదులు చేయుచు గురువు లనిపించుకొను చున్నారో వారియందు ప్రేమగల దనియు, సద్గురువు ఈశ్వరుడు గాన పదాశ్రిత భాగ్య దనియు భావము. (చతుర్థీరూపము.)

283. స్వతన్త్రాయై నమః.

తా. సృష్ట్యాదికృత్యములకు అన్యాపేక్ష లేకయే స్వతంత్రురా లనియు, బ్రహ్మాద్యాత్మకమైన శ్రీవిద్యామంత్రమునకు స్వతన్త్రతన్త్ర మనియు, శ్రీచక్రమునకు సిద్ధవజ్ర మనియు ప్రసిద్ధి గనియు, అట్టి సిద్ధవజ్రస్వతన్త్ర తన్త్ర స్వరూప మనియు భావము. (చతుర్థీరూపము.)

284. సర్వతన్త్రేశ్యై నమః.

తా. శ్రీవిద్యాతన్త్రములు అఱువదినాలుగు. తక్కిన కాలరాదితన్త్ర ములు ఆగోశములు గలవు. సకల తన్త్రములకును శక్తిస్వరూపముగా ప్రభ్వియై ఉన్న దని భావము. (పంచమీరూపము.)

285. దక్షిణామూర్తిరూపిణ్యై నమః.

తా. సనకసనందనాది మహర్షులు బ్రహ్మజ్ఞాననిశ్చయమును తెలిసికొన లేక సంశయాత్ములై బ్రహ్మస్వరూపమైన పరమేశ్వరుని ప్రార్థింపగా, ఈశ్వ రుడు బాండీర మను వటవృక్షమూలమందు దక్షిణాభిముఖముగా పద్మాసన వస్త్రములు ధరియించి తురీయానుభవయుక్తముగా గురుస్వరూపముగా శిష్యులైన ఋషులకు ప్రత్యక్షమైరి. వారు మౌనముగ చిన్ముద్రతో దర్శన మియ్యగానే శిష్యులసంశయములు పరిహరించి బ్రహ్మజ్ఞానోదయమైనది. వారు సర్వజ్ఞులగు గురువులు. వారి యవతారము బ్రహ్మస్వరూపము గనుక పరా శక్తియే ఆ స్వరూపముగా అవతరించిన దని భావము. (అష్టమీరూపము.)

286. సనకాదిసమారాధ్యాయై నమః.

తా. అట్లు గురుస్వరూపముగా దర్శన మియ్యగానే సనకాదిఋషులు

జ్ఞానయుక్తులై దక్షిణామూర్తిస్వరూపముగా తమ ఇష్టదేవత ప్రత్యక్షమైనదని భావించి పూజించిరి. (అష్టాక్షరము.)

229. శివజ్ఞానప్రదాయిన్యై నమః

తా. స్పందశక్తియను విమర్శనశక్తివలన శివజ్ఞానము, బ్రహ్మజ్ఞానము, స్వస్వరూపజ్ఞానము కలుగుచున్నందున ఆట్టిజ్ఞానము నిచ్చునది యని భావము. యోగవాసిష్ఠము:—'స్పందేన లభ్యతే వాయుం ర్వహ్నిం కాష్ఠేన లభ్యతే, చిన్మాత్ర మనులం కాంతం శివ ఇత్యుచితం రు యల్, క ల్పాంతమయ శక్త్యైవ లభ్యతే నాన్యథా కిల' అని. జ్ఞానప్రదాయిని యనియు వారాహి:—త్రిమూర్తిం ప్రక్రమ్య "ఏకాస్తిస్రోఽపి సిద్ధ్యంతి యో రుద్రం వేత్తి తత్త్వతః" ఇతి. (అష్టాక్షరము)

230. చిత్కళాయై నమః.

తా. సదాశివుడు కళారూపముగా అఖండాకారబ్రహ్మమయొక్క ఏకదేశమయిన అంశము ఏ శక్తి కలదో అది చిత్కళ అని భావము. 'చిత్తేషు చిత్కళా నామ శక్తి స్సర్వశరీరిణా' మితి. (త్ర్యక్షరము.)

231. ఆనందకలికాయై నమః.

తా. పూర్వనామమువలెనే పరబ్రహ్మయొక్క స్వల్పాంశము ఆనంద కలగా ఉన్న దని భావము. (షడక్షరము.)

232. ప్రేమరూపాయై నమః.

తా. ప్రేమ అనగా స్నేహము, భక్తి. ఈ రెండును పరాశక్తి స్వరూపము లని భావము. ఈ నామత్రయముచేత శ్రీదేవి సచ్చిదానంద స్వరూప మని భావము. (చతురక్షరము.)

233. ప్రియంకర్యై నమః.

తా. తన భక్తులకు ఇష్టమైన కోరికలను పూర్తిచేయునది యని భావము. (చతురక్షరము.)

232. నామపారాయణప్రీతాయై నమః.

తా. ఈ లలితాసహస్రనామపారాయణచేత సంతోషించుసది శ్రీదేవి. నామపారాయణ అనగా అఆఇఈ మొదలగు స్వరములు ఁఃలను కాది హాంతమైన వ్యంజనములు 34-గను. ఈ పంచాశద్వర్ణములును పరాశక్తినామములుగా నున్నవి. అందు అచ్చులు ఁఃలను వివర్శశక్తిస్వరూపములు. వ్యంజనములు 34-ను ప్రకాశాంశములు. ఈ ప్రకాశాంశ వివర్శల సంయోగముచేతను (1034ఓ) ఇరువదివేల యేడువందల ముప్పదియాఱు నామము లగును. మాతృకావివేకే :—

"అ ఈపల్లవితైః పరస్వరసుంతై ర్ద్విత్రిక్రమాద్యష్టకైః.
కాదిహాంతగతై స్స్వరాదిభి రథ హ్రౌన్తైశ్చ తై స్సస్వరైః,
నామాని త్రిపురే భవంతి ఖలు యా న్యత్యంతగోప్యాని తే
తేభ్యో తైరవపల్లి వింశతిసహస్రేభ్యః పరేభ్యో నమః.

దేవీభాగవతే తృతీయస్కంధే :—

"అకారాది హకారాన్తై స్స్వరై ర్వర్ణైస్తు యోజితైః,
అసంఖ్యేయాని నామాని భవంతి రఘునందనే"తి.

వీటన్నామపారాయణక్రమస్తు:—

'దినతో వారతః పక్ష న్తాసా క్షట్త్రింశతా దినై' రిత్యాదినా, తదిదం నామపారాయణాఖ్యం కర్మ ఉక్తం :—

"మా మర్చయతు వా మా వా విద్యాం జపతు వా న వా,
కీర్తయే న్నామసాహస్ర మిదం మత్ప్రీతయే సదా."

అని చెప్పఁబడి యుండుటచేత నామపారాయణము శ్రీదేవికి పరమప్రీతికర మని భావము. (అష్టాశీతరము.)

233. నందివిద్యాయై నమః.

తా. నందికేశ్వరునిచేత ఉపాసింపఁబడిన మంత్రస్వరూపురాలు. (చతురశీతరము.)

231. నటేశ్వర్యై నమః.

తా. ప్రతి ప్రదోషకాలమందును సాంబమూర్తి చిదానంద యుక్తుడై తాండవము చేయును. అట్టి శివతాండవమునకు శ్రీదేవి ప్రత్యక్షంగా నుండి చిద్విలాసముగా వినోదించుచుండును. దేవీసన్నిధానమందు శివతాండవము ప్రదోషకాలమందు అనుదినము జరుగుచుండు నని భావము. (చతుర్థీరము.)

232. మిథ్యాజగదధిష్ఠానాయై నమః.

తా. మిథ్యాభూతమైన జగత్తునకు అధిష్ఠానకారణముగా నున్నది. రజతభ్రమకు శుక్తి అధిష్ఠానకారణము. నీలలోహితాది వర్ణములకు స్ఫటికము, సర్పభ్రమకు రజ్జువు, చోరభ్రమకు స్థాణువు కారణము. అట్లే జగద్భ్రమకు బ్రహ్మమే కారణము. కావ అట్టి స్వరూపమే శ్రీదేవి యని భావము. (అష్టమీరము.)

233. ముక్తిదాయై నమః.

తా. తన భక్తులకు మోక్షలక్ష్మిని ఇచ్చున దని భావము. (కృష్ణమీరము.)

234. ముక్తిరూపిణ్యై నమః.

తా. బ్రహ్మసాక్షాత్కారము స్వాత్మజ్ఞానస్వరూపము. ముక్తిభేద వాచ్యము. అవిద్యానివృత్తి జ్ఞానముచేతనే కలుగుచున్నది. శ్రు. "అజ్ఞానే నావృతం జ్ఞాన" మిత్యాదినా. స్వస్వరూపజ్ఞానమే ముక్తి గనుక అట్టి జ్ఞానమే శ్రీదేవీస్వరూప మని భావము. (పంచమీరము.)

235. లాస్యప్రియాయై నమః.

తా. శ్రీదేవికి నృత్యమందు విశేషప్రీతి గల దని భావము. (చతుర్థీరము.)

236. లయకర్యై నమః.

తా. శ్రీదేవి జగత్ప్రళయకాలమందు జగత్తును లయముచేయున దనియు, 'దగ్ధ్యానపమో లయః' అను న్యాయమున జీవబ్రహ్మైక్య

శాలము చిత్తవృత్తివిశేషము, తురీయాతీత పంచమదశానుభవము లయ మని యర్థము. శ్రీదేవి అట్టి లయమును చేయున దని భావము. (చతురశ్రము.)

౭౪౬. లజ్జారూపాయై నమః.

శా. శ్రీదేవి లజ్జాస్వరూపురా లని 'యా దేవీ సర్వభూతేషు లజ్జా రూపేణ సంస్థితా' ఇతి వచనాల్. (చతురశ్రము.)

౭౪౭. రమ్భాదివన్దితాయై నమః.

శా. శ్రీదేవి రంభ ఊర్వశి మొదలగు అప్సరస్త్రీలచేత పూజింప బడుచున్న దని భావము. (షడశ్రము.)

౭౪౮. భవదావసుధావృష్ట్యై నమః.

శా. సంసార మను సగ్నిహోత్రము నుపశమింపఁజేయుటకు శ్రీదేవి అమృతవర్షమువంటి దని భావము. (అష్టాశ్రము.)

౭౪౯. పాపారణ్యదవానలాయై నమః.

శా. శ్రీదేవి పాపము లను అరణ్యమునకు దవదహ్నివలె నుండున దని భావము. (అష్టాశ్రము.)

౭౫౦. దౌర్భాగ్యతూలవాతూలాయై నమః.

శా. దారిద్ర్య మను తూలరాశి (దూదిసమూహమునకు) పెనుగాలి వంటిది. అనఁగా దారిద్ర్యమును దూరముగాఁ దొలగించున దని భావము. (అష్టాశ్రము.)

౭౫౧. జరాధ్వాన్తరవిప్రభాయై నమః.

శా. ముదిమి యను గాఢాన్ధకారమునకు సూర్యునివంటి దని భావము. (అష్టాశ్రము.)

౭౫౨. భాగ్యాబ్ధిచన్ద్రికాయై నమః.

శా. భాగ్య మను సముద్రమునకు చంద్రకాన్తివంటిది శ్రీదేవి. (షడశ్రము.)

౭౪౭. భక్తచిత్తకేకిఘనాఘనాయై నమః.

తా. భక్తుల చిత్తములను నెమిళ్ళకు వార్షకమేఘము వంటి దని భావము. (దశాక్షరము.)

౭౪౮. రోగపర్వతదంభోళయే నమః.

తా. శ్రీదేవి రోగము లను పర్వతములకు వజ్రాయుధమువంటి దని భావము. (అష్టాక్షరము.)

౭౪౯. మృత్యుదారుకుఠారికాయై నమః.

తా. మృత్యు వను వృక్షములకు గండ్రగొడ్డలివంటిది. (అష్టాక్షరము.)

౭౫౦. మహేశ్వర్యై నమః.

తా. శ్రీదేవి సకలబ్రహ్మాండములకును ప్రభ్వి యని భావము. (చతురక్షరము.)

౭౫౧. మహాకాళ్యై నమః.

తా. మృత్యువునుగూడ కలింపఁజేయుంగది గనుక మహాకాళి. అట్టి స్వరూపము గల దని భావము. ఉజ్జయినీ పీఠాధీశుడగు మహాకాలుని పట్ట మహిషి యగు మహాకాళియొక్క స్వరూపిణి యనియుం భావము. (చతురక్షరము.)

౭౫౨. మహాగ్రాసాయై నమః.

తా. 'యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవతి ఓదనౌ' యను శ్రుత్యనుసారము, బ్రహ్మ క్షత్రములు రెండును పరమేశ్వరునకు అన్నస్థానములుగా నున్నవి. కనుక కచ్ఛ్రిస్వరూపిణియగు లలితాంబికకుఁగూడ బ్రహ్మ క్షత్రములు రెండును అన్నములే యగును. కావున అట్టి గొప్ప కబళము గల దని భావము. (చతురక్షరము.)

౭౫౩. మహాశనాయై నమః.

తా. ప్రళయకాలమందు చరాచరగూఢప్రపంచమును కలిపఁజేయుచు దని భావము. (చతురక్షరము.)

౭౫౮. అపర్ణాయై నమః.

తా. శ్రీదేవి పార్వతీస్వరూపురా లని భావము. (త్ర్యక్షరము)

౭౫౯. చణ్డికాయై నమః.

తా. శ్రీదేవి తనయందు భక్తి లేనివారిమీద కోపించునది యని భావము. (త్ర్యక్షరము.)

౭౬౦. చణ్డముణ్డాసురనిషూదిన్యై నమః.

తా. శ్రీదేవి చండుఁడు ముండుఁడు అను రాక్షసులను దుర్గారూపమును పొంది సంహరించిన దని భావము. (దశాక్షరము.)

౭౬౧. ఓఁరాఁరాత్మికాయై నమః.

తా. ఓఁర మనఁగా సకలధ్వనులు; ఆఁర మనఁగా కూటస్థుఁడు. సాకారము కలది; సాకారము లేనిది - ఈ యంధ్యయమును పరదేవతాస్వరూపమే అని భావము. (షడక్షరము.)

౭౬౨. సర్వలోకేశ్యై నమః.

తా. చతుర్దశభువనములకును ప్రభ్వి యని భావము.(పంచాక్షరము.)

౭౬౩. విశ్వధారిణ్యై నమః.

తా. శ్రీదేవి సకలప్రపంచమును ధరించునది. దాని కాధారముగా నున్న దని భావము. (పంచాక్షరము.)

౭౬౦. త్రివర్గదాత్ర్యై నమః.

తా. శ్రీదేవి ధర్మార్థకామములను ఇచ్చునది యని భావము. (పంచాక్షరము.)

౭౬౫. సుభగాయై నమః.

తా. లోకత్రయమందుఁ గల చరములందును, అచరములందు ఉండిన సౌభాగ్యము శ్రీదేవీస్వరూప మని యర్థము. పద్మపురాణే ఆచరగళఁ తుఃఁ—

"ఇహవస్తురాశిశ్చ నిస్సారాధీరధాన్యకే, వికారవచ్చగోక్షీరం కుసుంభం పుంకుమంతథా. లవణంచేతి సౌభాగ్యాష్టకం స్థావరముచ్యత" ఇతి. చరాసు:— సువాసిన్యః ప్రసిద్ధాఏవ, కించ తత్రైవ:— "త్రివిష్టపసౌభాగ్యమయీంభుక్తి ముక్తిప్రదామమాం, ఆరాధ్యసుభగాం భక్త్యా నారీవా కిన్నవిదంతి" ఇతి. లేక, శ్రీకామమానవత్సల్యవీర్యయత్నకీర్త్యాదయో భగపదవాచ్యాః, ఈగుణములు భగ శబ్దార్థములు గలవి గాన 'సుభగా' అనేనామము సిద్ధించినది అని. "భగమైశ్వర్యమూవత్సల్యజ్ఞానవై రాగ్యయోనిషు, యశోవీర్యప్రయత్నేచ్ఛాశ్రీధర్మరవి ముక్తిషు." ఇతివిశ్వః; లేక సూర్యునియందుగల సకలధర్మములను శ్రీదేవి స్వరూపములని భావము. (త్ర్యహీరము.)

264. త్ర్యంబకాయై నమః

తా. శ్రీదేవి చంద్ర సూర్యాగ్ని మండలములనే మూడునేత్రములు గలదని భావము. (త్ర్యహీరము.)

265. త్రిగుణాత్మికాయై నమః

తా. శ్రీదేవి సత్వరజస్తమోగుణమేళనస్వరూపము గలది. (పంచాహీరము.)

266. స్వర్గాపవర్గదాయై నమః

తా. స్వర్గమనఁగా ఱియస్వభావసుఖముగలది, స్థిరమైన అపవర్గమనఁగా మోక్షసుఖము, ఈద్వివిధసుఖము నొసంగునది. (షడహీరము.)

267. శుద్ధాయై నమః

తా. శ్రీదేవి అవిద్యారహితమైనది గనుక నిర్మలమైనదని భావము. (ద్వ్యహీరము.)

268. జపాపుష్పనిభాకృత్యై నమః

తా. శ్రీదేవి మంకెనపుష్పముతో సమానమైన ఎఱ్ఱనికాంతిగలదని భావము. (అష్టాహీరము.)

216. ఓజోవత్యై నమః

తా. ఇంద్రియసామర్థ్యముగలది. "ఓజస్తేజసి ధాతూనా మవష్టంభ ప్రకాశయోః, ఓజో బలే చ దీప్తౌచేతి విశ్వః." (చతురక్షరము.)

217. ధృతిధరాయై నమః

తా. శ్రీదేవి విశేషమైనశాంతిని స్థైర్యమును ధరించినదని భావము. (చతురక్షరము.)

218. యజ్ఞరూపాయై నమః

తా. శ్రుతి. 'యజ్ఞోవై విష్ణుః' అను శ్రుతివలన విష్ణుస్వరూపమనియు, ప్రసిద్ధమైన యాగస్వరూపమనియు భా. రహస్యామ్నాయే:—'ఇంద్రియ ద్వారసంగ్రహ్యైః గంధాద్యైరాత్మదేవతాం, స్వయంభక్త్యా సమారాధ్య జ్ఞానస్నేయం మహామఖ. ఇతి' ఇంద్రియద్వారములచే గ్రహింపబడే గంధాదులనేత ఆత్మదేవతను భక్తితో ఆరాధించుటయే మహామఖమను నియమమున అట్టి ఆంతర్యాగస్వరూపమని భావము. (చతురక్షరము.)

220. ప్రియవ్రతాయై నమః

తా. సకలవ్రతములందును శ్రీదేవి ప్రీతిగలదని భావము. (చతురక్షరము.)

221. దురారాధ్యాయై నమః

తా. ఇంద్రియచాంచల్యము గలవారిచేత ఆరాధించుటకు శక్యముకానిదని భావము. (చతురక్షరము.)

222. దురాధర్షాయై నమః

తా. అస్వాధీనమైన ఇంద్రియములుగలవారికి స్వాధీనము కానేరదని భావము. (చతురక్షరము.)

223. పాటలీకుసుమప్రియాయై నమః

తా. శ్వేతరక్తవర్ణములు కలసినది పాటలీపుష్పము. అందు శ్రీదేవి మిక్కిలి ప్రీతి గల దని భావము. పాటలి అని పృథ్వీవిశేషము. 'శ్రీపృథ్వీ శంకరో దేవః పాటలాయాం తు పార్వతీ' ఇతి నియమాత్. (అష్టాక్షరము.)

228. మహాత్రై నమః.

తా. శ్రీదేవి పరిమాణరహితాకారము గలదని భావము. (త్ర్యక్షరము.)

229. మేరునిలయాయై నమః.

తా. భూమధ్యమందున్న ప్రసిద్ధమైన మేరుపర్వతము స్థానముగా గలది. శ్రీచక్రమధ్యబిందువు మేరుసంజ్ఞ కలది. ఆచ్ఛోటు స్థానముగా గల దనియం, పంచదశనిత్యాస్థానములు శ్రీదేవి చుట్టు నున్న వనియం, ఆదియే పరాశక్తిస్థాన మనియం, శరీరమందు ద్వాదశస్థాన మనియం, మధ్యబిందువు మేరు వనియం, ఆచట నివసించున దనియం భావము. 'ఖాన్నార్ణవేః—భూమి శ్చంద్ర శ్శివో మాయా శక్తిః కృష్ణాధ్వకూదనా, ఆర్ధచంద్రశ్చ బిందుశ్చ సవార్ణో మేరు రుచ్యతే' ఇతి. ఈ వచనమందున్న లొమ్మిదివర్ణములు కలిన బీజము మేరుమంత్ర మని సంకేతము. శ్రీదేవి ఆ మంత్రాధిదేవత. శ్రీచక్ర మందు బీజన్యాసమందుఁగల భేదముల ననుసరించి భూప్రస్తారము, కైలాస ప్రస్తారము, మేరుప్రస్తారము అని ప్రస్తారత్రయము గన కాదిసంహితలందు ప్రసిద్ధముగా నున్నది. అందు శ్రీచక్రమునకు గల షోడశదళకమలమందు షోడశస్వరములను షోడశనిత్యలుగా భావించుటయం, అష్టదళమందు అష్టవర్గ లను మస్వస్రాదికమందు సనకాదులు ఆరోహణక్రమముగా లిఖించినపుడు భూప్రస్తార మనియం, అష్టదళమందు రెండేసి స్వరములచొప్పున వేసి మస్వ స్రాదికమందు కాదులను ఆరోహణక్రమమున లిఖించినపుడు కైలాస ప్రస్తార మనియం, అష్టకోణములందు రెండేసిస్వరముల చొప్పున షోడశ స్వరములను వ్రాసి అంతర్దశారమునుండి కాదులను అవరోహణక్రమముగా లిఖించినపుడు మేరుప్రస్తార మనియం సనకాదిసంహితలందు ప్రస్తారత్రయ నిర్ణయము గలదు; గాన అందు మేరుప్రస్తారమందు శ్రీదేవి సాన్నిధ్య మని అభిప్రాయము. (పంచాక్షరము.)

౭౭౬. మన్దారకుసుమప్రియాయై నమః.

శా. మందార మనఁగా దేవతరువుగాని, ప్రసిద్ధమైన మందార పుష్పముగాని, శ్వేతార్క పుష్పముగాని యగును. వానియందు ప్రీతి గల దని భావము. (అష్టాక్షరము.)

౭౭౭. వీరారాధ్యాయై నమః.

శా. వీరు లనఁగా ఇంద్రాదులుగాని, బ్రహ్మ విష్ణు రుద్రులుగాని యగుదురు. వీరిచే ఆరాధింపఁబడునది యని భావము. శ్లో. "అహమి ప్రథయా పూర్వన్నిదమిద్రయోగినః, పరాక్రమం పరో భుంక్తే స్వాత్తాన మితివాదినా" మిది. మహావాక్యార్థానుభవముగలవారు వీరులు. ఆట్టివీరులచేత ఆరాధింపఁబడుట దని భావము. (చతురక్షరము.)

౭౭౮. విరాడ్రూపాయై నమః.

శా. ప్రకాశమానమైన విశ్వరూపము, విరాడ్రూపము గల దని భావము. (చతురక్షరము.)

౭౭౯. విరజసే నమః.

శా. రజోగుణ సంబర్కరహితమైన శుద్ధసత్త్వస్వరూపురా లని భావము (త్ర్యక్షరము.)

౭౮౦. విశ్వతోముఖ్యై నమః.

శా. విశ్వమంతటను ముఖములు గల దని భావము. శ్రు. "విశ్వత శ్చక్షు రుత విశ్వతోముఖ" ఇని. (పంచాక్షరము.)

౭౮౧. ప్రత్యగ్రూపాయై నమః.

శా. ప్రతిలోమమును పొందించుచు గాని ప్రత్యక్. ఇంద్రియములను విషయోన్ముఖమును పొందించుట బహిర్ముఖము. పరాన్ముఖము దానికి ప్రతి లోమము. అట్లు అంతరాత్మోన్ముఖత్వమును బొందించుట ప్రత్యక్. అట్టి

ప్రత్యక్ స్వరూప మని భావము. శ్రు. "పరాంచి ఖాని వ్యతృణ త్స్వయం భూ స్తస్మాత్పరాఙ్ పశ్యతి నాన్తరాత్మ" న్నిది. ప్రత్యగవలోక్యమాన స్వరూప మని భావము (చతురశ్రము.)

257. పరాకాశాశ్రయై నమః.

తా. ఉత్కృష్టమైన ఆకాశస్వరూప మని, 'బ్రహ్మజ్ఞానస్వరూప మని భావము. శ్రు. "ఆకాశ ఇతి హోవా చాఽకాశోహ్యే వైభ్యో జ్యాయా నాకాశః.' ఇతి ఛాన్దోగ్యే. ఆకాశపదముచేత శ్రీదేవి పరబ్రహ్మమే అని భావము. 'పరమే వ్యోమ న్పరిష్ఠితా' అను శ్రుతివలన సిద్ధమైన బ్రహ్మాండ పిండాండ భేదముచేతను, ద్వాదశాన్తస్థానము పరాకాశస్థానముగా నున్నందున బ్రహ్మస్థాన మనియు, బ్రహ్మస్వరూపమనియు-స్వచ్ఛన్దసంగ్రహే-తన్త్రే. 'ద్వాదశాన్తం లలాటోర్ధ్వం కపాలోర్ధ్వావసానకమ్, దివ్యబ్రహ్మోర్ధ్వం శిరోదేశా త్పరం వ్యోమ ప్రకీర్తిత'మితి. చతురశ్రము.)

258. ప్రాణదాయై నమః.

తా. శ్రీదేవి ప్రాణాదిపంచవాయువులను ఇచ్చున దనియు, బ్రహ్మ స్వరూప మనియు భావము. (త్ర్యశ్రము.)

259. ప్రాణరూపిణ్యై నమః.

తా. శ్రీలలితాదేవి ప్రతిభూతమందును ప్రాణస్వరూపముగా నున్నది. ప్రాణస్వరూపమైన శ్వాసలవలననే కాలనిర్ణయము మేషాదికాల నిర్ణయము సూర్యచన్ద్రాదిగతినిర్ణయము జరుగుచున్నందున, కాలము బ్రహ్మస్వరూప మని భావము. (పంచాశ్రము.)

260. మార్తాండభైరవారాధ్యాయై నమః.

తా. కాలభైరవ ఆనన్దభైరవాద్యష్టభైరవులలో మార్తాండ భైరవ స్వరూపముగా పరాశక్తి ఉన్న దని భావము. భైరవుఁడు ఒక సమయమందు రత్నమయవిగ్రహమందు శ్రీదేవిని ఆరాధింపఁగా సూర్యసమానకాంతి

నిచ్చినందున మార్తాండశాసము కలిగినది. ఆ శైవమునకును, శ్రీదేవికిని అభేద మని భావము. (అష్టాక్షరము.)

౭౮౬. మన్త్రిణీన్యస్తరాజ్యధురే నమః.

తా: శ్యామలాంబయం దుంచఁబడిన రాజ్యభారము గల దని భావము. అష్టాక్షరము.)

౭౮౭. త్రిపురేశ్యై నమః.

తా. సర్వానందమయ చక్రేశ్వరి త్రిపురేశ్వరి గనుక శ్రీదేవి యట్టి స్వరూపము గల దని భావము. (చతురక్షరము.)

౭౮౮. జయత్సేనాయై నమః.

తా. భండాసురాదిరాక్షసులను జయించిన సేనలం గల దని భావము. (చతురక్షరము.)

౭౮౯. నిస్త్రైగుణ్యాయై నమః.

తా. శ్రీదేవి గుణత్రయవాసనారహిత యనియు, గుణత్రయము కంటె పూర్వ మున్న దనియు భావము. (చతురక్షరము.)

౭౯౦. పరాపరాయై నమః.

తా. పరులు శత్రువులు, అపరులు మిత్రులు. కనుక శత్రుమిత్రత్వ భేదము లేని దని భావము. పర మని, అపర మని, శబలత్వ శుద్ధత్వభేదము చేత బ్రహ్మము రెండునిధములుగా నున్నది. పరము అపరము పరాపరము అని పూజ మూఁడు విధములు. పరము శ్రీచక్రాదులందు. అపరము చిద్గుణము. జ్ఞానస్వరూపమును బొంది తుర్యాతీతావస్థాస్థుధివము పరాపరము. ముక్తా వస్థాస్వరూప మని భావము. (చతురక్షరము.)

౭౯౧. సత్యజ్ఞానానన్దరూపాయై నమః.

తా. సత్య మనఁగా త్రికాలాబాధ్యము. జ్ఞాన మనఁగా ప్రకాశ

స్వరూపము. ఆనంద మనగా ప్రేమస్వరూపము. అట్టిది ఇచ్చియే పర్వి దానందస్వరూపిణి యని భావము. (అష్టాక్షరము.)

౭౯౨. సామరస్యపరాయణాయై నమః.

తా. న్యూనాధిక్యములు లేని శివశక్తులసామరస్యము స్థానమనియు, శ్రీదేవి సామరస్యం దాసక్తి కల దనియు, సామరస్యమే స్వరూపముగా గల దనియు, పరబ్రహ్మస్వరూప మనియు భావము. (అష్టాక్షరము.)

౭౯౩. కపర్దిన్యై నమః.

తా. కపర్దియను నామముగల ఈశ్వరునికి పత్ని గాన కపర్దిని యను నామము కలిగిన దని భావము. (చతురక్షరము.)

౭౯౪. కళామాలాయై నమః.

తా. కళ లనగా చతుష్షష్టి (౬౪) విద్యలు; ఈ విద్యలే పూస మాలవలె శ్రీదేవికి అలంకారముగా నున్న వని భావము. (చతురక్షరము.)

౭౯౫. కామదుఘాయై నమః.

తా. తమ భక్తులకు కోరికల నిచ్చుటకు శ్రీదేవి కామధేనువంటిది. కామధేనుస్వరూపముగా నున్న దని భావము. (చతురక్షరము.)

౭౯౬. కామరూపిణ్యై నమః.

తా. కామం దనగా పరశివుడు. ఆపరశివ స్వరూపము గలది శ్రీదేవి. శ్రు. 'సోఽకామయత బహు స్యాం ప్రజాయేయేతి' అను శ్రుతిచేత సిద్ధమైన జగత్సృజనేచ్ఛ గల ఈశ్వరస్వరూపిణి అనియు, యథేచ్ఛమైన భావములు గల దనియు భావము. (పంచాక్షరము.)

౭౯౭. కళానిధయే నమః.

తా. శ్రీదేవి షోడశకళలకు స్థాన మని, చంద్రస్వరూపిణి యని భావము. చతురక్షరము.)

౭౯౮. కావ్యకళాయై నమః.

తా. కవులయొక్క కర్మ కావ్యము. అట్టి కావ్యము నాటక కాటికా భాణ డిమ ప్రహసనాదిభేదములు కలిగి యున్నది. అట్టి కలాస్వరూపము పరాశక్తి అనియు, కావ్యోత్పాదక ప్రతిభయే కలాస్వరూపముగా నున్న దనియు, దాని విశేషముచేత కావ్యనిర్మాణసామర్థ్యము కలుగుచున్న దనియు, "యా సృష్టిః కావ్యకర్తా స్యాత్" అను న్యాయముచేతను అట్టి ప్రతిభాస్వరూపిణి యని భావము. శుక్రాచార్యునియందున్న మృతసంజీవినీ కళ నిజరూపముగా నున్నదనియు భావము. (చతురశీరమం.)

౭౯౯. రసజ్ఞాయై నమః.

తా. శృంగారాది నవరసములను గ్రహించుచున దనియు, రసమే ప్రియస్వరూపిణి అనియు, 'రసో వై సః.' అనే శ్రుతివలన బ్రహ్మానంద స్వరూపిణి అనియు, దానిని అనుభవించు ప్రజ్ఞాస్వరూపిణి అనియు భావము. (త్ర్యశీరము.)

౮౦౦. రసశేవధయే నమః.

తా. శ్రీదేవి బ్రహ్మానందరసమనకు నిధివంటి దని భావము. (పంచాశీరమం.)

అష్టమశతకము సమాప్తము.

శ్రీ ర స్తు

శ్రీలలితాసహస్రనామావళి

న వ మ శ త క ము

౮౦౧. పుష్టాయై నమః.

తా. షట్త్రింశ (౩౬) త్తత్త్వములతోఁగూడియున్నందున పుష్ట యను నామము కల్గినది. సర్వగుణములచేతఁగాని బ్రహ్మరసముచేతఁగాని పోషింపఁబడునది గాన పుష్ట అని ప్రసిద్ధి. శ్రు. 'బ్రహ్మాయమ్మ త్త ద్భ్రాస్మాత్ రాయమ్మల్' ఇతి శ్రుతేః. (ద్వ్యష్టరము.)

౮౦౨. పురాతనాయై నమః.

తా. శ్రీదేవి సకలమునకు ఆదియం దున్నందున పురాతన యని భావము. (చతురష్టరము.)

౮౦౩. పూజ్యాయై నమః.

తా. శ్రీదేవి ఆదికుండి ఉన్నందున సమస్తజనులకు పూజింపఁదగినది. (ద్వ్యష్టరము.)

౮౦౪. పుష్కరాయై నమః.

తా. పుష్కరమను తీర్థ స్వరూప మనిగాని, పుష్కరమను తీర్థ రాజకాల విశేషము గాన అట్టి కాలస్వరూపిణి యనిగాని భావము. (త్ర్యష్టరము.)

౮౦౫. పుష్కరేక్షణాయై నమః.

తా. పద్మదళములవంటి నేత్రములు గల దని భావము. (పంచాష్టరము.)

౪౦౬. పరంజ్యోతిషే నమః.

శా. ప్రకృతి ఉత్కృష్టమైన బ్రహ్మస్వరూపతేజస్సునియు, ఇదియే సూర్యాగ్ని చంద్రాదితేజస్సులకు తేజస్సును ఇచ్చున దనియు భావము. శ్రుతి. 'న తత్ర సూర్యో భాతి న చంద్రతారకం నేమా విద్యుతో భాంతి కుతోఽయ మగ్నిః.' మనోజ్యోతి ర్జుషతాం" 'వాత్రైవాయం జ్యోతి షాఽఽస్తే' ఇత్యాది ప్రయోగము లున్నను ఆత్మజ్యోతియే పరంజ్యోతి యని భావము. (చతురశ్రము.)

౪౦౭. పరస్మైధామ్నే నమః.

శా. ఉ. పరం ధాము అనఁగా ఉత్కృష్టమైన తేజస్సని భావము. శ్రుతిః—"న తద్భాసయతే సూర్యో న శశాంకో న పావకః, యద్గత్వా న నివర్తంతే తద్ధామ పరమం మమ" అని గీతావచనము.

ఉ. 'ధామశబ్దో అవస్థాపరః, తదతిక్రాంతం పరం ధామ' శ్రు. "త్రిషు ధామసు యద్భోజ్యం భోక్తా యశ్చ ప్రకీర్తితః, వేదైతదుభయం యస్తు స భుంజానో న లిప్యతే" ఇతి. జాగ్రత్స్వప్న సుషుప్త లనే అవస్థాత్రయ మందుఁ గల సుఖదుఃఖములను ఎవఁడు అనుభవించుచున్నాఁడో, ఆ జీవియే ఆ కొందును తెలిసికొన్న వాఁడు, సాక్షి. కనుక ఆ స్వరూపము గలవాఁడు తా వనియు, స్థూలసూక్ష్మ కారణశరీరములు కాను తా వనియు ఎవఁడు తెలిసికొను చున్నాఁడో వాఁడు ప్రపంచవ్యవహారమం దున్నను, సుఖదుఃఖానుభవము గల వాఁడైనను సాక్షిస్వరూపులు గాన జీవన్ముక్తు లని భావము. వీరే తురీయా వస్థను పొందినవారు. శ్రుత్యంతరే:— "జాగ్రత్స్వప్నసుషుప్తాఖ్యం వేద ధామత్రయం తు యః, స వివక్తా న తద్ధృశ్యా దృశ్యం తస్మి న్నిరీక్షితమ్." శా. జాగ్రత్స్వప్నసుషుప్తులను వి సాక్షి తెలిసికొను చున్నాఁడో, అదియే ఆత్మయని గ్రహించవలెను. అగి కంటి కగపడదు. అనఁబడు ప్రపంచ మంతయూ దానియందు కల్పిత మని భావము. ఆత్మ, సాక్షి, బ్రహ్మము, తురీయావస్థ-ఇవన్నియు ముక్తిస్థానమునకు నామములు.

ఒనరుచున్నది. కన్పించు ప్రపంచ మంతయు దానియందు కల్పితముగా నున్నదని తెలిసికోవలెను. అట్లు తెలిసికొనువాడు సాక్షి కాన, సాక్షిని చేసినవాడు జీవన్ముక్తుడు బ్రహ్మస్వరూపుడుగా నున్నాడని శ్రుతి భావము. (చతురక్షరము.)

౯౦౮. పరమాణవే నమః.

తా. శ్రీదేవి పరమాణుస్వరూపురా లని భావము. దృగ్గోచరము లగుచు వస్తువు లన్నియు అణువుకంటె పెద్దవి. అన్నిటికన్న చిన్నది అగు పడరిది అణువు. దానికంటె చిన్నది పరమాణువు. కనుక ఆత్మ పరమాణు స్వరూప మని భావము.

శ్రు. 'అణో రణీయా న్మహతో మహీయా' నిది. బ్రహ్మము పరమాణువుకంటె చిన్నదియు, పెద్దవస్తువులగు ఆకాశము వాయువు భూమి - వీని కంటె పెద్దదియును. అనఁగా పరమాణువులో నిమిడియుండుటందున అంతకంటె చిన్న దనియుఁ, ఆకాశాదులు ఆత్మలోపల పరమాణువులవలె అనేక బ్రహ్మాండము లున్నందున అన్నిటికంటె పెద్ద దనియుఁ భావము. (చతురక్షరము.)

౯౦౯. పరాత్పరాయై నమః.

తా. పర మనఁగా ఉత్కృష్టము. బ్రహ్మ విష్ణు రుద్రులను వారికంటె ఉత్కృష్ట మని యర్థము. బ్రహ్మవైవర్తే—"తస్య బ్రహ్మస్వరూపస్య దివా రాత్రి శ్చ నప దృశ్యతే, తత్పరం నామ తస్యార్థం పరార్ధ మభిధీయతే. స ఈశ్వరస్య దివస స్తావతీ రాత్రి రుచ్యతే. స్థూలాత్ స్థూలతమ సూక్ష్మా ద్యస్తు సూక్ష్మతమో మతః. న తస్యాస్తి దివా రాత్రివ్యవహారో న వత్సరః." సూక్ష్మభేదము లేని బ్రహ్మస్థానమందుఁ గాని, బ్రహ్మావస్థయందుఁగాని, తురీయావస్థయందుఁ గాని దివా రాత్రి భేదము. సంవత్సరభేదము లేదని సూర్య చంద్రకిరణసంపర్కము లేదని శ్రుతిభావము. (చతురక్షరము.)

౮౧౦. పాశహస్తాయై నమః.

శా. శ్రీదేవి వామోర్ధ్వకరమందు పాశమును ధరించిన దని భావము. (చతురశ్రరమం.)

౮౧౧. పాశహన్త్ర్యై నమః.

శా. శ్రీదేవి సకలపాశములను హరించుట దని భావము. (చతురశ్రరమం.)

౮౧౨. పరమంత్రవిభేదిన్యై నమః.

శా. తన భక్తులకు శత్రువుల చేత చేయబడు క్రూరాభిచారములను గాని, మారణాదిమంత్రములను గాని అన్యంతము భేదించునది యని భావము. పంచదశీమంత్రోపాసకులు ద్వాదశసంఖ్యాకులవారు. శ్లో. "మను శ్చంద్రః కుబేరశ్చ లోపాముద్రా చ మన్మథః, అగస్తిరగ్నిశ్చూర్వశీ సప్తీ శుక్ర బృహస్పతీ, త్వాష్టా శివస్తథా, క్రోధభట్టారకో దేవ్యాః ద్వాదశామీ ఉపాసకాః." ఈ పన్నిద్దఱు వారివారి పంచదశీమంత్రమును వేరువేరుగా ఉద్ధారములు చేసి తమ తమ మంత్రోపాసనచేత పరదేవతాసాయుజ్యమును పొందిరా దని భావము. అందులో శివవిద్య యను కామవిద్యాసుప్రదాయము ఈ వ్యాఖ్యానకారులది. సమయవిద్య దక్షిణాచారమున్నది. (ఆష్టాశ్రరమం.)

౮౧౩. మూర్తాయై నమః

శా. శ్రీలలితాంబిక "మూర్త" స్వరూపిణి యని భావము. (మూర్తమను నేమిదియో, అమూర్తమను నేమిదియో ఆ విషయము పై రామమునందు చక్కగా వివరింపబడుచున్నది.) (ద్వ్యశ్రరమం.)

౮౧౪. అమూర్తాయై నమః.

శా. ప్రపంచమందుగల సకలపదార్థములు మూర్తమని, అమూర్తమని రెండు విధములుగ నున్నవి. దృగ్గోచరములు మూర్తములు. కంటికగుపడని వాయ్వాకాశాదులు అమూర్తములు. స్థూలభూతములు మూర్తములు. శబ్దస్పర్శాదిసూక్ష్మభూతములు అమూర్తములు. పరాశక్తి మూర్తము

పై మూర్తామూర్తము లను రెండు రూపములుగా నున్నవని రెండు నామముల భావము. శ్రు. 'ద్వేవావ బ్రహ్మణో రూపే మూర్తం చామూర్తంచేతి' సగుణరూపములు మూర్తిమంతములు, పృథివ్యాదులు. ఆకాశవాయ్వాదులు తన్మాత్రాపంచకము శబ్దస్పర్శాదులు అమూర్తిమంతములు. ఈ రెండును బ్రహ్మమునకు స్వరూపముగా నున్న వని పై శ్రుతి భావము. (త్ర్యశ్రము.)

౮౧౫. అనిత్యతృప్తాయై నమః.

తా. షోడశోపచార చతుష్షష్ట్యుపచారములు అనిత్యములు. అప్రత్యక్షములైనను అపరిమితములు గాన అనిత్యమైన పంచోపచారమాత్రము చేతనే సంతోషించునది యని భావము. శ్లో. "పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి, తదహం భక్త్యుపహృత మశ్నామి ప్రయతాత్మనః" అను వచనముచేత భక్తిమాత్రముచేత కించిత్తైనను ఏది దేవతార్పణము చేయఁబడునో దానిచేతనే దేవతకు ప్రీతి యగు నని భావము. (పంచాశ్రము.)

౮౧౬. మునిమానసహంసికాయై నమః.

తా. మును లనఁగా స్వమంత్రోపాసకభక్తజనులు. వారి మన స్సనే మానససరస్సునందు స్త్రీజాతివంసవలె శ్రీదేవి నిత్యసాన్నిధ్యము గలిగి ఉండునని భావము (అష్టాశ్రము.)

౮౧౭. సత్యవ్రతాయై నమః.

తా. సత్య మనఁగా బ్రహ్మము. వ్రత మనఁగా భక్ష్యముగా ప్రియమైన దని. శ్రు. "తపో వ్రతం బ్రాహ్మణస్య" అను శ్రుతి వ్యాఖ్యాన మందు వ్రతశబ్దమునకు భక్ష్య మని అర్థము నిర్ణయింపఁబడినది. కనుక సత్యమే వ్రతముగాఁ గల దనియం, సత్యమైన కీర్తిఫలదాయకమైన వ్రతములు గల దనియం భావము. (చతురశ్రము.)

౮౧౮. సత్యరూపాయై నమః.

తా. శ్రీదేవి కాలత్రయాబాధ్యమైన స్వరూపము గల దనియం, సత్యమే రూపముగాఁ గల దనియం భావము. (చతురశ్రము.)

౮౧౯. సర్వాన్తర్యామిన్యై నమః.

శా. శ్రీదేవి సకలహృదయములం దుండి ఇంద్రియములను ప్రేరణ చేయుచుండి యని భావము. సర్వాంతర్యామిని అనుట. (షడక్షరము.)

౮౨౦. సత్యై నమః.

శా. శ్రీదేవి పతివ్రత అనియు, సత్యస్వరూపిణి అనియు, దక్ష కన్యాస్వరూపిణి యనియు భావము. (ద్వ్యక్షరము.)

౮౨౧. బ్రహ్మణ్యై నమః.

శా. 'బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా' అను శ్రుతివలన ఆనందకోశపుచ్ఛ మందు ప్రతిష్ఠింపబడిన బ్రహ్మమే స్వరూపముగాఁ గల చని భావము. శ్రుం "బ్రహ్మణ ఆణీస్థః" అనే శ్రుతివలన 'ఆణి' అవగా పుచ్ఛాగ్ర మని ప్రసిద్ధ ముగా వ్యాఖ్యాతలు గ్రహించిరారు. (త్ర్యక్షరము.)

౮౨౨. బ్రహ్మణే నమః.

శా. ఏ స్థానము ముట్టలు పొందఁదగినదో అది బ్రహ్మ మనియు, స్వాత్మాభిన్నత్వాన స్వరూప మనియు భావము. విష్ణుపురాణే. శ్లో. "ప్రత్యక్ష మిత్యభేదం య త్పశ్యత్యాత్మ మగోచరమ్, పరసా మాత్మసంవేద్యం త ద్ఞానం బ్రహ్మసంజ్ఞిత" మిది. (త్ర్యక్షరము.)

౮౨౩. జనన్యై నమః.

శా. శ్రీదేవి సకలప్రపంచమును పుట్టించునది గనుక ఆమెకు జనని యను నామసిద్ధి కలిగినది. (త్ర్యక్షరము.)

౮౨౪. బహురూపాయై నమః.

శా. స్థావరజంగమాత్మకమైన ఆనేకరూపములు గలది. జీవి పురాణే—"ఆరూపా బహ్వరూపా త్వమేవ రూపా క్రియాన్తి" యని. బహుబ్రహ్మధారణా రూపాయా అపి ధ్యానానురూపనామాది బహువిధ క్రియా కారిత్వాత్తత్తద్రూపత్వేన బహురూపత్వమపి." దక్షాప ప్రభృతులాంతరేఁ

"బహూని యస్యా రూపాణి స్థిరాణి చ చరాణి చ, దేవమానుషలిర్యఙ్మే బహురూపా తత శ్శివా" ఇతి. సూతసంహితాయాం:— "వికధా చ ద్విధాచైవ కథా పూరకధా స్థితా, ద్వాత్రింశద్భేదభిన్నా వా యా తాం వందే పరాత్పరా" మితి. (చతురశీరము.)

౮౫౫. బుధార్చితాయై నమః.

తా. శ్రీదేవి జ్ఞానులచేత పూజింపఁబడుచున్న దని భావము. కథాచ భగవద్గీతాయాం:— "చతుర్విధా భజంతే మాం జనా స్సుకృతినోఽర్జున, ఆర్తో జిజ్ఞాసు రర్థార్థీ జ్ఞానీ చ భరతర్ష" భేతి వచనాత్. (చతురశీరము.)

౮౫౬. ప్రసవిత్ర్యై నమః.

తా. ఆత్యంతము వియదాదిభూతములను గాని, సకలజంతువులను గాని పుట్టించునది యని యర్థము. విష్ణుధర్మోత్తరే:— 'ప్రజానాం చ ప్రసవనా త్ప్రసవేతి నిగద్యతే' ఇతి. దేవీపురాణే:— "బ్రహ్మాద్యా స్థావరాన్తాశ్చ యస్యా ఏవ సముద్గతాః, మహదాదివిశేషాన్తం జగదస్యా స్సముద్గతం, తామేవ సకలార్థానాం ప్రసవిత్రీం పరాం నుమః." ఇతి. (చతురశీరము.)

౮౫౭. ప్రచండాయై నమః.

తా. శ్రీదేవి అధికమైన కోపస్వభావము గల సేనలు గల దని గాని, శిష్టమైన ఆజ్ఞకలదనిగాని భావము. శ్రు. "భీషాస్మా ద్వాతః పవతే భీషోదేతి సూర్య" ఇతి. అధికమైన ప్రతాపము గల దని యైన భావము.(కశీరము.)

౮౫౮. ఆజ్ఞాయై నమః.

తా. వేదమందుఁగల ప్రవృత్తినివృత్తిరూపమైన ఆజ్ఞాస్వరూపిణి అని. "లైంగే:— "న హ్యేషా ప్రకృతి ర్జీవో వికృతిర్వా విచారణా, పురా మమాజ్ఞా మద్వక్త్రా త్సముత్పన్నా సశాశ్వనీ, పంచవక్త్రా మహాభాగా జగతా మధయప్ర"దేతి. రుద్రా జ్ఞైషా స్థితా దేవీ వ్యాపయా ముక్తి రంబ" యేతి. 'క్ష్మా' యని ఏకాక్షరముగ చెప్పెడి పక్షమునందు గుణభోక్తృ పురుష స్వరూప యని భావము." (ద్వ్యక్షీరము.)

ఓం ప్రతిష్ఠాయై నమః.

తా. శ్రీదేవి సకలజగత్తునకు అధిష్ఠానమైనందునను, సకలము పరదేవత యందు ప్రతిష్ఠింపఁబడినందునను ప్రతిష్ఠాసామము సిద్ధించినది.(త్ర్యక్షరము.)

ఓం ప్రకటాకృత్యై నమః.

తా. సర్వజనుల ఆనుధ్వమునలోను, 'అవా మవా' మ్తని తెలియఁబడు చున్న ఆకారము గల దని భావము. సూతసంహితాయాం:—"క మహాం ప్రత్యయవ్యాకా కృత్యే కానంతి జంతవః, తథాఽపి శివరూపేణ నవిదా వంతి మాయ" యేతి. (పంచాక్షరము.)

ఓం ప్రాణేశ్వర్యై నమః.

తా. ప్రాణము లనఁగా ఇంద్రియములు. వానికిఁ బ్రభ్వి యనిగాని, పంచప్రాణములకు అధిపతి అనిగాని భావము. శ్రు. "ప్రాణస్య ప్రాణః" ఇతి శ్రుతేః. "సర్వే వేదా యత్పద మామనంతి" ఇతి శ్రుతేశ్చ. (చతురక్షరము.)

ఓం ప్రాణదాత్ర్యై నమః.

తా. సకలజగత్తును జీవింపఁజేయుంచున్న దని భావము. శ్రు. "ప్రాణ మనూత్థాయ్యంతం సర్వే ప్రాణా అనూత్థాయం"తీతి శ్రుతేః. (చతురక్షరము.)

ఓం పఞ్చాశత్పీఠరూపిణ్యై నమః.

తా. ఆకారాది క్షకారాంతమైన మాతృకావర్ణములే పంచాశత్పీఠములు. ఆ బీజముల ఆకృతిగా ఉన్నది. శబ్దబ్రహ్మ స్వరూపిణి అని భావము. ఈ పదమునకే పీఠపంచాశత్తని కొందఱు వ్యాఖ్యాత లభిప్రాయపడిరి. కారదాతిలకే:—"నిత్యానందవపు ర్నిరంతరగళత్పంచాశదక్షైక్రమా" దిని. అష్ట మూలలో పంచాశద్వర్ణమాల అనే వ్యవహారము గలదు. అందు క్షకారము మేరువుగా గ్రహింపఁబడుచున్నది. కనుక పంచాశత్పీఠమే సిద్ధమైనది. (అష్టాక్షరము.)

ఓ3౪. విశృంఖలాయై నమః

తా. శృంఖలములనఁగా లోహమయములగు సంకెలలు. ఇచట జనుల కర్మలనే ప్రతిబంధరూపశృంఖలములు. అట్టి ప్రతిబంధరూపములేనిదని స్వేచ్ఛ గలదని భావము. 'కాంచనీ భవతు లోహమయీవా శృంఖలా యదిపదోర్న విశేషః.' (చతురశ్రము.)

ఓ3౫. వివిక్తస్థాయై నమః

తా. విజనస్థలమందుఁ గలదనియు, పవిత్రమైనస్థలమందుఁ గలదనియు, ఆత్మానాత్మవిచారపరులయందుఁ గలదనియు భావము. (చతురశ్రము.)

ఓ3౬. వీరమాత్రే నమః

తా. వీరులనఁగా ఉపాసకులలో ధురీణులు. రణమందు అభిముఖులు. వారికి తల్లిగానున్నదనియు, వీరుఁడనేనామముఁగల గణేశ్వరునికి తల్లి అనియుఁ భావము. (చతురశ్రము.)

ఓ3౭. వియత్ప్రసవే నమః

తా. సకలము ఆకాశమందున్నది. అట్టి ఆకాశము పరదేవతవలన పుట్టినదనిభావము. శ్రు. "ఆత్మన ఆకాశస్సంభూతః." (చతురశ్రము.)

ఓ3ఓ. ముకున్దాయై నమః

తా. శ్రీదేవి ముక్తినిచ్చునదనియు, గోపాలకృష్ణస్వరూపిణిఅనియు, గోపాలమంత్రభేదతంత్రరాజే:—"కదాచిదాద్యాలలితా పురూపా కృష్ణ విగ్రహా, స్వవంశవాదనారంభాదకరోద్విపశం జగత్. తతస్సగోపీసంఛన్నా రావృతోఽభూత్స్వశక్తిభిః, తదాలేన వినోదాయ స్వం పోఢా ఒకల్పయ ద్వపుః." (త్రయశ్రము.)

ఓ3౮. ముక్తినిలయాయై నమః

తా. సాలోక్య సామీప్య సారూప్య సాయుజ్య బ్రహ్మభేదములగల పంచవిధములగు ముక్తులకు స్థానమని భావము. (పంచాశ్రము.)

౮౪౦. మూలవిగ్రహరూపిణ్యై నమః.

శా. చాలా బగళాదిశక్తులకును, అణిమాద్యావరణశక్తులకును చాల కారణరూపమైన రాజరాజేశ్వరీస్వరూప యని భావము. గౌడపాదసూత్ర ములు:—ఒక శక్తియే కాంధవీ వ్యాప్తి త్రివిధభేదములను పొందిన దనియం, వారిలో ఒక్కొకరివలన అనేకశక్తులు ఉత్పన్నమైన దనియం ప్రతి పాదింపబడినది. అట్టి త్రిశక్తులకును ఆదియందు నున్నదియే రాజరాజేశ్వరీ స్వరూపిణి. (అష్టాక్షరము.)

౮౪౧. భావజ్ఞాయై నమః.

శా. శ్రీదేవి మానసికోద్దేశములను తెలిసికొనునది యనియం, మానసికజ్ఞానానుభవముచేత తెలియఁబడునది అనియం, 'అస్తి జాయతే వర్ధతే పరిణమతే పరిక్షీయతే మ్రియతే' అనే షడ్భావవికారములచేతను తెలియఁబడని దనియం 'ధాత్వర్థః కేవల శుద్ధో భావ ఇత్యభిధీయతే' అని స్వభావముచేతనే నిర్మలత్వ మని తెలియఁబడుటది యనియం భావము. భవ మనఁగా సంసారము. తద్రూపముగా నున్న దని తెలియఁదగిన దనియం భావము. (త్ర్యక్షరము.)

౮౪౨. భవరోగఘ్న్యై నమః.

శా. సంసార మనే రోగమును నశింపఁజేయునది యని భావము. "నాన్యం పశ్యామి భైషజ్య మస్తరేణ పృషధ్వజ" మని రామాయణవచ నాత్. 'వ్యాధిర్నా భేషజం యద్వత్ ప్రతిపక్షస్వభావతః, తద్వ త్సంసారరోగాణాం ప్రతిపక్ష శ్శివాధవః" ఇతి శైవాగమే. (పంచా క్షరము.)

౮౪౩. భవచక్రప్రవర్తిన్యై నమః.

శా. సంసారమండలమును ప్రవర్తింపఁజేయునది యనియం, సంసార మును చక్రమువలె ప్రవర్తింపఁజేయును దనియం భావము. మనుస్మృతౌ. "ఏషా సర్వాణి భూతాని పఞ్చభి ర్వ్యాప్య మూర్తిభిః, జన్మ వృద్ధి హ్రసై ర్నిత్యం సంసారయతి చక్రవత్" ఇతి. శ్రీచక్రాన్తర్గతమైన బిందువు అష్ట

దళము షోడశదళము చతుర్దశారము ఈ నాలుగును భువచక్రమంచు కలవి. తక్కిన త్రికోణ అష్టకోణ దశార యుగ్మ మన్వశ్రములు అయిదును శక్తి చక్రము లని, ఊర్ధ్వమేళనము నవయోన్యాత్మక మని నిబంధనలవలన శివ చక్రచతుష్టయమునకు పశ్చాను కలుగఁజేయుట దని భావము. 'భువస్య శివస్య చక్రం మన వివ. కల్ ప్రవర్తయతీతి వా. (అష్టాక్షరము.)

ఎరరి. ఛన్దస్సారాయై నమఃి.

కా. ఛందశ్శబ్దముచేత గాయత్ర్యాదిఛందస్సులకు సారభూత మనియు,పూర్ణగాయత్రీమంత్రమువలన శ్రీవిద్యాపంచదశాక్షరీవిద్యోద్ధారము అందుచందున గాయత్రీమంత్రసారముగా నున్న దనియు, ఛందఃశబ్దము వేద పర మైనందున వేదసారము ఉపనిషత్తులు, వానిసారము శ్రీవిద్య అనియు భావము. ఈ విషయము కామకలావిలాసవ్యాఖ్యానమందు మాచే ప్రకటింపఁబడినది. శ్లో. కర్ణ్డాకార్థమపాయా విద్యా లోకే చతుర్దశ ప్రోక్తాఃి. వేష్వపి చ సారభూతా వేదా స్తత్రాపి గాయత్రీ. తస్యా రూపద్వితయం తత్ప్రకృతయ లేస్పష్టం. వేదేషు చతుర్ష్వపి పర మత్యంతం గోపనీయతరమ్. అథర్వణే హి త్రిపురసూక్తే:—"షోడశీ బుక్ శ్రు. 'కామో యోనిఃి, కమలా వజ్రపాణి ర్గుహా హసా మాతరిశ్వాభ్ర మింద్రఃి, పునర్గుహా సకలా మాయయా చ పురూచ్యైషా విశ్వమాతా చ విద్యా.' ఇత్యస్యా మృచి కాదివిద్యాయా ఉద్ధారఃి." పంచదశీమంత్రోద్ధారము—వేదపురుషుఁడును పెల్లడింపక పంకేరూపముగా చూపించినాఁడు గాన శ్రీవిద్య గుప్త మని భావము. (చతురక్షరము.)

ఎరరిి. శాస్త్రసారాయై నమఃి.

కా. మీమాంసాది వివిధశాస్త్రములు వేదసమ్మితములు. 'శాస్త్రయోనిత్వా' దితి బ్రహ్మసూత్ర ప్రమాణాత్. విధిశాస్త్రములు పరదేవతాస్వరూపములు గనుక అట్టి విధిశాస్త్రసారభూత యని భావము. 'ఛందస్సారా శాస్త్రసారా మంత్రసారా' అని ఈ సామత్రయము కాశమతనిరసనమును

లెలుపుచున్నది. కనుక పంచద్రావిడసంకేతము గల బ్రాహ్మణులు ఋగ్-తంత్ర ములందును, ఆ తంత్రాంతర్గతవచనములందును ధ్వనిను పొందఁగూడ దనియుం, చతుష్షష్టితంత్రములు వేదమార్గదూరము, లనియుఁ, బ్రాహ్మణుల కొఱకు సమయాచార ముత్పన్నమైనది గనుక దురాచారములందు బ్రాహ్మణులు ప్రవేశింపరుగూడ దనియు భావము. శ్రుఁ. "రసో వై సః. రసగ్గ్ హ్యేవాయం లబ్ధ్వాఽఽనందీ భవతి." (చతురర్థదీపము.)

౮౪౬. మన్త్రసారాయై నమః.

శా. 'మనసా త్రాయత ఇతి మన్త్రః' విశ్వారమునపలన రక్షించునది గాన మన్త్రమని. బాలా త్రిపుర పంచదశీ షోడశాక్షరీ—ఈ మన్త్రముల యర్థము మన్త్రసార మనిపించుకొనును. అట్టి మన్త్రార్థస్వరూపిణి అని భావము. శ్లో. "సగురు ర్నక్షమో జ్ఞేయః మన్త్రవీర్యప్రకాశకః" అని ఈశ్వర వాక్యము. మన్త్రార్థస్వరూప యని భావము. (చతురర్థదీపము.)

౮౪౭. తలోదర్యై నమః.

శా. సూక్ష్మమైన ఉదరము అనఁగా మధ్యప్రదేశము గల దని. తల మనఁగా పాతాళలోకము. అట్టి పాతాళలోకము ఉదరముగాఁ గల దనియుం, విరాడ్రూపమంను చతుర్దశభువనములును త్రిదేవీ పాదాదిశీర్షాంతముగా నున్నందున పాతాళము ఉదర మైన దని భావము. (చతురర్థదీపము.)

౮౪౮. ఉదారకీర్తయే నమః.

శా. త్రిదేవి విస్తారమైన కీర్తి గల దనియుం, భక్తులకు విస్తారమైన కీర్తి గలుగఁజేయుఁదని యనియుం భావము. (పంచార్థదీపము.)

౮౪౯. ఉద్దామవైభవాయై నమః.

శా. దామ మనఁగా లంఘనరజ్జువు. పరిమితిరహితమైన వైభవము అనఁగా ఐశ్వర్యము గలదనియుం, ఆనవఘకళ్యాణరూపము మూర్తియే గాన తద్రూపిణి అనియుం భావము. (షడర్థదీపము.)

ఓంశీం. వర్ణరూపిణ్యై నమః.

తా. బ్రాహ్మణాది చతుర్వర్ణములు అధికారభేదము ననుసరించి సృష్ట్యాదియందు పరమేశ్వరునిచేత సృష్ట్యభివృద్ధికొఱకు వీర్పరపఁబడినవి. కాన ఈ నిబంధనక్రమముగా మోక్షసాధన మగుచున్నందున వర్ణరూపిణీ అని సామర్థ్యసిద్ధి కలిగినది. వర్ణసంకరము అందఱికిను నష్టకరము గాన వర్ణ నిబంధకయే శ్రీదేవిస్వరూప మని భావము. (పంచాక్షరము.)

ఓంశీం. జన్మమృత్యుజరాతప్తజనవిశ్రాన్తిదాయిన్యై నమః.

తా. జననము మరణము వార్ధక్యము పీనిచేత తపించుచున్న జనులకు విశ్రాంతిని ఇచ్చునది యనియం, స్వరూపజ్ఞానము ఆత్మవిశ్రాంతి గనుక అట్టి జ్ఞానమును ఇచ్చునది యనియం భావము. (షోడశాక్షరము.)

ఓంశీం. సర్వోపనిషదుద్ఘుష్టాయై నమః.

తా. సకలోపనిషత్తులందును ప్రతిపాదింపఁబడిన స్వరూపము గల దని యర్థము. సర్వోపనిషత్తులు సగుణ నిర్గుణ భేదమాత్రముగా బ్రహ్మమునే ప్రతిపాదించుచున్నవి. కాలోపనిషత్తు అనునది మధ్యకాలమునందు కల్పి తము. వేదవిరుద్ధార్థ విషయప్రతిపాదకగ్రంథమందు ఉపనిషత్పదము వర్తిం పదు. ఆది కాలమతస్థులచే కల్పితము. (అష్టాక్షరము.)

ఓంశీం. శాన్త్యతీతకలాత్మికాయై నమః.

తా. పరాకాశము దున్న కల కాంత్యతీతకల గాన ఆ కలాస్వరూప ముగా నున్న దని భావము. (అష్టాక్షరము.)

ఓంశీర. గమ్భీరాయై నమః.

తా. శ్రీదేవి అంతులేనిది గాన గంభీర యనియం, మహాహ్రద స్వరూప మనియు. భావము. తథా చ . శివసూత్రం:—"మహాహ్రదానుసంధానాన్మంత్రవీర్యానుభవః" అని. "మహాహ్రద ఇతి ప్రోక్తా శక్తి ర్మహా

వతీ పరా. అనుసంధాన మిత్యుక్తం కర్తృదాత్మ్యవిమర్శనమ్. మంత్రవీర్య మితి ప్రోక్తం పూర్ణాహన్తావిమర్శనమ్. కదీయోఽనుభవ ప్రత్య క్షురణం స్వాత్మనః స్ఫుటమ్" ఇతి. అన్యత్రాపి:—పరా భట్టారికా సంవి దిచ్ఛాశక్తి పురస్సరమ్, స్థూలప్రమేయపర్యంతం వహంతీ విశ్వమాతరమ్, ప్రమాతృస్థ రూపిరూపా వృషిణవిమర్శాత్మనామ్, ప్రవర్తకత్వ స్వచ్ఛత్వగమ్యా రకాద్యా ధర్తకః, మహాహ్రదో జగద్వ్యాపీ దేశకాలాద్యగోచరః" ఇతి. (త్ర్యక్షరము.)

ఓంగగనాసనస్థాన్యై నమః.

శా. దహరాకాశమందుఁగాని, భూతాకాశమందుఁగాని, పరాకాశ మందుఁగాని లోపల ఉండునది యని భావము. శ్రు. "పృథి వ్యప్తేజో వాయ్వాకాశాదిని విశ్వస్యేశః" ఇతి శ్రుతేః. (పంచాక్షరము.)

ఓంగర్వితాయై నమః.

శా. శ్రీదేవి విశ్వనిర్మాణాహంభావశాలిని యని భావము. (త్ర్యక్షరము.)

ఓంగానలోలుపాయై నమః.

శా. శ్రీదేవి గానమందు ఆసక్తి గల దని భావము. (పంచాక్షరము.)

ఓంకల్పనారహితాయై నమః.

శా. వికల్పరహితమైన స్వరూపము గల దని, సర్వకాలములందును వికారరహితముగా ఉన్న దని భావము. (షడక్షరము.)

ఓంకాష్ఠాయై నమః.

శా. కలా కాష్ఠా అని కాలనియమభేదము. కనుక మూర్తికాల స్వరూపయనియూ, వేదాంతవాక్యార్థనిర్ణయము కాష్ఠా అనియూ. శ్రు.సాకాష్ఠా సా పరా గతి" ఇతి. మూకపంచశతాయాం:—ప్రతీక మప్రతీకం వా య దదస్తు పర శ్శివః, ఇతి వేదాన్తవాక్యానాం నిష్ఠా కాష్ఠేతి కథ్యతే" ఇతి.

ఉ. భగశబ్దోదీర్ణ భీమ దను నామముగల పరమేశ్వరునియొక్క దత్ని దిక్స్వరూపిణి యగుటచేత కాష్ఠ యని చెప్పఁబడును. తత్స్వరూపిణి.

శ్లో. "చరాచరాణాం భూతానాం సర్వేషా మవకాశదః,
వ్యోమాత్మా భగవా న్దేవో భీమ ఇత్యుచ్యతే బుధైః,
మహామహిమ్నో దేవస్య భీమస్య తరమాత్మనః,
దశస్వరూపా దిక్పత్నీ సుత స్సర్వర్గశ్చ సూరిభిః." లైంగే.
(ద్వ్యష్టాక్షరము.)

౮౬౦. అకాన్తాయై నమః.

తా. అక మనఁగా పాపము లనియు, దుఃఖము లనియు నగును. కాన వానిని నశింపజేయునది యని భావము. (త్ర్యష్టాక్షరము.)

౮౬౧. కాంతార్ధవిగ్రహాయై నమః.

తా. పరమేశ్వరునియొక్క సగము శరీరము గల దని భావము. (షడక్షరము.)

౮౬౨. కార్యకారణనిర్ముక్తాయై నమః.

తా. కార్యములు మహత్తత్త్వాదులు. కారణము మూలప్రకృతి. కార్యకారణము లను ఈ రెండు సంజ్ఞలు లేనిది అనియు, కేవల చైతన్య స్వరూప యనియు భావము. చైతన్యమందు పరమార్థతః ఈ భేదము లేదు. శ్రుతి. "న తస్య కార్యం కరణం చ విద్యతే" అని శ్రుతి. పై రెండింటికి శ్రీదేవియే కారణము. శ్రీదేవికి కారణము లే దని భావము. (అష్టాక్షరము.)

౮౬౩. కామకేలితరంగితాయై నమః.

తా. కామేశ్వరునియొక్క క్రీడావిశేషము లనే పరంపరలు గల దని భావము. (అష్టాక్షరము.)

౮౬౪. కనత్కనకతాటంకాయై నమః

శా. ప్రకాశించుచున్న సువర్ణమయములయిన కర్ణాభరణములు గల దని భావము. (అష్టాక్షరము)

౮౬౫. లీలావిగ్రహధారిణ్యై నమః.

శా. శ్రీదేవి అనాయాసముగా శరీరములను ధరించుచ దనియం, విలా సార్థము శరీరమును ధరించిన దనియం భావము. (అష్టాక్షరము.)

౮౬౬. అజాయై నమః.

శా. జనవధర్మము లేని దని. శ్రు. "అజా మేకా" మిని. (ద్వ్యక్ష రము.)

౮౬౭. ఉభయవినిర్ముక్తాయై నమః.

శా. జననము లేనిచానికి నాశమును లేదు. కాన శ్రీదేవి నాశరహిత యైన దని భావము. (షడక్షరము.)

౮౬౮. ముగ్ధాయై నమః.

(శా. శ్రీదేవి సుందరమైన ఆకారము గల దని భావము. (ద్వ్యక్షరము.)

౮౬౯. శీఘ్రప్రసాదిన్యై నమః.

శా. శ్రీదేవి స్తుతించినవారికి స్వల్పదినములలోపలనే ప్రసన్నురా లగు నని భావము. (షడక్షరము.)

౮౭౦. అంతర్ముఖసమారాధ్యాయై నమః.

శా. ఆత్మాభిముఖమైన చిత్తవృత్తి గలవారిచేత ఆరాధింపబడిన దని భావము. (అష్టాక్షరము.)

౮౭౧. బహిర్ముఖసుదుర్లభాయై నమః.

దా. బహిర్ముఖమైన చిత్తవృత్తి గలవారికి భూర్తిగా దుర్లభమైన దని భావము. (అష్టాక్షరము.)

౮౭౨. త్రయ్యై నమః.

తా. శ్రీదేవి ఋగ్యజుస్సామము లనే వేదత్రయరూపముగా నున్న దని భావము. (ద్వ్యక్షరము.)

ఓ23. త్రివర్గనిలయాయై నమః.

తా. శ్రీదేవి ధర్మార్థకామములకు స్థానముగా నున్న దనియు, లోక మందుఁగల త్రిపుటికి అంతటను స్థాన మనియు, తురీయస్వరూప యనియు భావము. (షడక్షరము.)

ఓ24. త్రిస్థాయై నమః.

తా. శ్రీదేవి భూఁదులోకములయందును అభేదముగా ఉన్న దనియు, త్రివర్గమువలెనే, అగ్నిత్రయము, మండలత్రయము మొదలగు త్రిసంఖ్య గల వస్తువులం దున్న దనియు భావము. మార్కండేయపురాణే—"త్రయో లోకా స్త్రయో వేదా స్త్రైవిధ్యం పావకత్రయమ్, స్త్రీణి జ్యోతింషివర్గా శ్చ త్రయో ధర్మాదయ స్తథా. త్రయో గుణా స్త్రయ శ్శబ్దా స్త్రయో దోషా స్తథాఽఽశ్రమాః, త్రయఃకాలా స్తథాఽవస్థాః పితరోఽగ్న్యాదయః, మూర్తాత్రయం చ యే రూపం త్రిస్థే దేవి పరస్వతి" ఇతి. (ద్వ్యక్షరము.)

ఓ25. త్రిపురమాలిన్యై నమః.

తా. అంతర్దశారచక్రేశ్వరీస్వరూప యని భావము. స్థూలసూక్ష్మకారణ శరీరములు పురత్రయము. బ్రహ్మ విష్ణు రుద్రులు త్రిమూర్తులు. బాలాబీజ త్రయము, పంచదశీమంత్రత్రయము— ఈ మొదలగు త్రిపురపక్ష్యాయం దున్న దని, అట్టిపక్ష్యాస్వరూప యని భావము. (షడక్షరము.)

ఓ26. నిరామయాయై నమః.

తా. శ్రీదేవి రోగరహిత యైన దని భావము. (చతురక్షరము.)

ఓ27. నిరాలమ్బాయై నమః.

తా. శ్రీదేవి సకలమునకు ఆలంబనగా ఉన్నందున తనకు వేఱొకఆలంబ నము లేని దని భావము. (చతురక్షరము.)

౮౭౮. స్వాత్తారామాయై నమః.

శా. శ్రీదేవి స్వాత్తయందే క్రీడనము గల దని. 'స్వాత్తానం ద్వేధా విధజ్య స్త్రీపుంభేదేన క్రీడ తీ"తి. కథా చ బృహదారణ్యకే. శ్రు. "సవై నైవేమే తస్తా దేకాకీ న రమతేస ద్వితీయ మైచ్ఛత్, సహైతావా నాస యథా స్త్రీపుమాంసౌ సమ్పరిష్వక్తౌ స ఇమమే వాత్మానం ద్వేధా పాతయ త్తతః పతిశ్చ పత్నీ చాభవతామ్." జగన్నిర్మాణ సంహారకాలములందు స్వాత్మమాత్ర మున్న దని భావము. మార్కండేయే.—శ్లో. 'త్వ మక్షరం పరం దేవి యచ్చ సర్వం ప్రతిష్ఠితమ్, అక్షరం బ్రహ్మ పరమం జగన్మాత క్షరాత్మకమ్. దారు ణ్యవస్థితో వహ్ని ర్యాభూచ్చ పరమాణవః, తథా త్వయి స్థితం బ్రహ్మ జగచ్చేద మశేషత' ఇతి. (చతురశీతిమం.)

౮౭౯. సుధాసృష్ట్యై నమః.

శా. పరాస్రారాంతర్గత చంద్రమండలమునుండి సర్వదా అమృతధార ప్రవించుచుండు. చతుర్థ పరాప్రకాశీపరమదాయమును కృప్తిని పొందించు చుండును గనుక ఆట్టి అమృతధారాస్వరూప యని భావము. (చతురశీతిమం.)

౮౮౦. సంసారపఙ్కనిర్మగ్నసముద్ధరణపండితాయై నమః.

శా. సంసార మను పంకమందు అత్యంతము మునిగియున్న జను లను పూర్తిగా తరింపఁజేయుటయందు చాల సామర్థ్యము గల దని భావము కాశ్యైః—యే మాగతి శర్వాణీం స్మరన్తి శరణార్థినః, దుస్తరాపార సంసారసాగరే న పతన్తి తే." (షోడశాశీతిమం.)

౮౮౧. యజ్ఞప్రియాయై నమః.

శా. శ్రీదేవి యజ్ఞములు ఇష్టముగాఁ గల దని భావము. యజ్ఞ మనఁగా సోమయాగ మనియు, పూజాదిక మనియు గ్రహింపవలెను. (చతురశీతిమం.)

౮౮౨. యజ్ఞకర్త్ర్యై నమః.

శా. యజ్ఞకర్తయగు సోమయాజి పరమశివస్వరూపుఁడు గాన పరా

శక్తి "యజ్ఞకర్త్రి" యగును. భార్య లేనపుడు యజ్ఞాధికారము లేనందున యజ్ఞము చేయునది యని భావము. (చతురశీతిరము.)

౮౮౩. యజమానస్వరూపిణ్యై నమః.

తా. యజ్ఞదీక్షను పొందిన ఆత్మ గల యజమానునియొక్క స్వరూపము శ్రీదేవి యని భావము. సోమయాజి ఈశ్వరుని అష్టమూర్తులలో ఎవనిదవమూర్తి అనియు, దీక్షయే ఆకనికి పత్ని అనియు ఆసేశ్రుతి స్మృతులందుఁ గలదు. (అష్టాశీతిరము.)

౮౮౪. ధర్మాధారాయై నమః.

తా. ఆ యాదేశములందు శిష్టపరంపరగా వచ్చుచున్న వైదికాచారములపై అవిరోధముగా నున్న ఆచారములు ధర్మము లనిపించుకొనును. అట్టి ధర్మములను సంకరము కాకుండను, నాశము లేకుండను ఉంచుటపై పరాశక్తియే ఆధారముగా నున్న దని భావము. తథా చ వసిష్ఠసంహితాయాం:— "దేశే దేశే య ఆచారాః పారంపర్యక్రమాగతాః, అమ్నాయైః అవిరుద్ధాస్తు స ధర్మః పరికీర్తితః" ఇతి. "ధర్మే పర్వం ప్రతిష్ఠిత" మితి శ్రుతేః (చతురశీతిరము.)

౮౮౫. ధనాధ్యక్షాయై నమః.

తా. శ్రీదేవి ధనమునకు అధిపతి యనియు, ధనము లక్ష్మీస్వరూపమనియు, ధనము శ్రీదేవి స్వాధీన మనియు భావము. (చతురశీతిరము.)

౮౮౬. ధనధాన్యవివర్ధిన్యై నమః.

తా. శ్రీదేవి భక్తులకు ధనమును ధాన్యమును వృద్ధిని పొందించు నది యని భావము. (అష్టాశీతిరము.)

౮౮౭. విప్రప్రియాయై నమః.

తా. వేదశాస్త్రసంపన్నులైన బ్రాహ్మణులు విప్రులు. అట్టి విప్రులు

శ్రీదేవి ఇస్త్ర లని భావము. మనుజి-'జన్మనా బ్రాహ్మణో జ్ఞేయః సంస్కారై ర్ద్విజ ఉచ్యతే, విద్యయా యాతి విప్రత్వం త్రిభిః శ్రోత్రియ ఉచ్యతే." (చతురశీరము.)

౮౮౮. విప్రరూపాయై నమః.

శా. శ్రీదేవి బ్రాహ్మణులే స్వరూపముగఁ గల దని భావము. (చతురశీరము.)

౮౮౯. విశ్వభ్రమణకారిణ్యై నమః.

శా. బ్రహ్మాండములు సృష్టిస్థితిసంహారములకును, యాశాయాతములు కును కారణస్వరూప యని భావము. (అష్టశీరము.)

౮౯౦. విశ్వగ్రాసాయై నమః.

శా. సంహారకాలమందు చరాచరాత్మకమైన సకలప్రపంచము గ్రాస ముగాఁ గల దనియం, సంహరించునది యనియం భావము. (చతురశీరము.)

౮౯౧. విద్రుమాభాయై నమః.

శా. శ్రీదేవి పగడపుతీగవలె అత్యంతము ఎఱ్ఱని కాంతి గల దని భావము. (చతురశీరము.)

౮౯౨. వైష్ణవ్యై నమః.

శా. శ్రీదేవి విష్ణుశక్తి అనియం, లక్ష్మీస్వరూప యనియం భావము. (త్ర్యశీరము.)

౮౯౩. విష్ణురూపిణ్యై నమః.

శా. శ్రీదేవి విష్ణుస్వరూపము గల దనియం, వ్యాపనము గల దనియం, అవ్యక్తస్వరూప యనియం భావము. (పంచాశీరము.)

కూర్మపురాణే ఎలా చెప్పాడో:—

"మహైవ పూజనం మాయా గోపితాయా మహేశ్వరి" ఇతి చేపపురాణం

కూర్మపురాణే - పాదుపత్కల్పకదేవీ స్తుతిః:—

"మహాప్రణవోద్ధార మహామంత్ర శక్తిం మహాప్రాసాదం పూజనం పూజానామ్,
కరూపం మహద్ధ్యాన లయే కవైవ శారాయణాఖ్యప్రణవోచ్చిరూపమ్.

శివ రోక్తం వ్యవ్యక్తాదం విశ్వరూప కవైవ కూర్మపురాణే:—

"మహత సా పరమా మాయా ప్రకృతి స్త్రిగుణాత్మికా,
ప్రోచ్యతే మహిషి కృష్ణ రుగద్యోని ప్రధానపీ
ప వివ మాయయా విశ్వం వ్యామోహయతి విశ్వవిత్,
శారాయణ: పరోఽవ్యక్తో మాయారూప ఇతి శ్రుతిః."

ఓం హరి. ఆయోనయే నమః.

కా. శ్రీదేవి సకలమునకు కారణస్వరూప యనియం, తనకు కారణము లేని దనియూ భావము. (త్ర్యక్షరము.)

ఓం శ్రీ. యోనినిలయాయై నమః.

కా. శ్రీదేవి సకలమునకు లయస్థానము గనుక నిలయము. సర్వ కారణవస్తువే నిలయస్వరూప మనియం, శ్రీచక్రమందున్న యోనిచక్రము స్థానముగాఁ గల దనియం, 'త్రికోణరూపిణీ శక్తి ర్బిందురూప శివ ప్రపూజక' ఇతి. (పంచాక్షరము.)

ఓం కూ. కూటస్థాయై నమః.

కా. కూట మనఁగా అజ్ఞానము, ప్రమాత్మకముగా నుండి ప్రపంచ రూపు వడికిందురుచున్న దని భావము. (త్ర్యక్షరము.)

౯౭౭. కులకూపిన్యై నమః.

కా. 'కుః పృథ్వీకత్తృత్వం యత్ర లీయతే తత్కులం' కూటాధార మని గాని, కాశ్మీరి కేతరూపిణి అని గాని కొలువున్నదు. కొంచారి స్వరూపిణిగా మండి లోకమునకు శ్రుతుల గలుగజేయునని యని గాని భావము. (పంచాక్షరము.)

౯౭౮. వీరగోష్ఠీప్రియాయై నమః.

కా. వీరు లవఁగా ఉపాసకులలో శ్రేష్ఠులు. వారి శ్రద్ధగమందు ప్రీతి గల దనిగాని, వీరు లవఁగా బ్రహ్మవిష్ణురుద్రాస్త్రులు, వారిగోష్ఠియందు ప్రీతిగల దని గాని భావము. (షడక్షరము.)

౯౭౯. వీరాయై నమః.

కా. శ్రీదేవి స్వయంవరాకృతులలిని యని భావము. (ద్వ్యక్షరము.)

౯౮౦. నైష్కర్మ్యాయై నమః.

కా. శ్రీదేవి ఫలమును కాంక్షి చేయుచున్నట్లు తోఁచును గాని వీకర్మసంబంధమును లేని దని భావము. శ్రు. న పుణ్యాపాపై ర్యుజ్యతే. (త్ర్యక్షరము.)

నవమశతకము సమాప్తము.

శ్రీ ర స్తు

శ్రీలలితాసహస్రనామావళి

ద శ మ శ త క ము

౯౦౧. నాదరూపిణ్యై నమః.

తా. శ్రీదేవి నాదస్వరూపముగా నున్న దని భావము. జ్ఞానోప నిషది:—"అస్తి భాతి ప్రియం రూపం నామ చేత్యంశపంచకమ్, ఆద్య త్రయం బ్రహ్మభాగం నామరూపాత్మకం జగ" దిని. తా. నామరూపములు జగత్తనియు, అస్తి భాతి ప్రియములు బ్రహ్మభాగ మనియు చెప్పినందున నామము నాదస్వరూపము గాన నాదము శక్తిభాగమైన విమర్శాంశము. రూపము తత్త్వస్వరూపము. కాన ప్రకాశాంశముగా నున్నది గాన దో శబ్ద బ్రహ్మస్వరూపిణి అని భావము. (పంచాశీరము.)

౯౦౨. విజ్ఞానకలనాయై నమః.

తా. బ్రహ్మ సాక్షాత్కార మను స్వాత్మానందానుభవకళాస్వరూపిణి అని భావము. (షడశీరము.)

౯౦౩. కల్యాయై నమః.

తా. కల్య అనగా సకలవిద్యలందును పూర్ణస్వరూప యని గాని, నిరోగ యని గాని, మంగళప్రదురా లని గాని భావము. (ద్వ్యశీరము.)

౯౦౪. విదగ్ధాయై నమః.

తా. చాతుర్యయుక్తమైన స్వభావము గల దనియు, సకలమంత్రము లేర్పు గల దనియు భావము. (త్ర్యశీరము.)

౯౦౫. బైందవాసనాయై నమః.

శా. శాంత్యతీతా కళాత్మికా అను వచనమువల్లను "బిందుస్థానం సుధాసింధుః పంచదేవ్యాః సురద్రుమాః, తత్రైవ పీఠశక్తీ చ కదంబవన మేవ చ, తత్ర చింతామణిగృహం" మిత్యాది వామదేవసంహితోక్త వచనము వలన శ్రీచక్ర మధ్యగత బిందువు సహస్రారకర్ణికాకారచంద్రమండల మనియు, అట్టి బిందుమండలమందు శాంభవ్యాంతోపరిభాగమందు నివసించు పది యనియు భావము. (పంచాశ్చరము.)

౯౦౬. తత్త్వాధికాయై నమః.

శా. తత్త్వ మనఁగా ప్రళయాదిధర్మములు గల కలలక్ష్యస్వరూప ప్రపంచము. శ్రీదేవి దానికంటె ఉత్కృష్టమైన దనియు, షట్త్రింశత్తత్త్వము లను వశించినపుడును ఉండునది యనియు భావము. "తత్త్వనిర్ణయసారే తదుక్తం:—ఆప్రళయం య స్తిష్ఠతి సర్వేషాం భోగదాయి భూతానామ్, తత్తత్త్వ మితి ప్రోక్తం న శరీరభూతాది తత్త్వ మత" ఇతి. (చతురశ్చరము.)

౯౦౭. తత్త్వవత్యై నమః.

శా. శ్రీదేవి అట్టి తత్త్వస్వరూప యనియు, తత్త్వ మనఁగా శివ తత్త్వమ గాన వట్టి స్వరూపము గల దనియు, అంతకంటె అధికమైన దనియు భావము. అర్థాంతరము:—ప్రజ్ఞానసహితము, ప్రజ్ఞానరహిత మని సమాధి ద్వయస్వరూప మని. "తదుక్తం జ్ఞానార్ణవే:—స్వయంప్రజ్ఞాతసంజ్ఞస్తు శివాధిక్యేన జాయతే, అసంప్రజ్ఞాతనామా తు శివతత్త్వేన వై భవేత్." తల్లక్షణం తత్రైవ:—"స్వయం ప్రజ్ఞాతభేదస్తు తీవ్రతీవ్రతరో భవేత్, అసంప్రజ్ఞాతభేదస్తు మందమందతరస్తథా. వాస్య రోదన రోమాంచ కంప స్వేదావిలక్షణః, తీవ్రతీవ్రతరో జ్ఞేయ సమాధి రుపలక్షితః. నిమేషవర్జితే నేత్రే పృష్ఠస్థలక్షణా స్థితిక్, మందమందతరో జ్ఞేయ సమాధి రుపలక్షితః." ఇదం చ ద్వయం లేజోవిశేషే మనోధారణేన భవతి. ఆత్మతత్త్వము, విద్యా తత్త్వము, శివతత్త్వము అని తత్త్వత్రయము. శ్రీదేవి దాని నతిక్రమించిన

దని భావము. చతుర్విధతత్త్వము లని కొందఱు యభిప్రాయము. "మూయాంత మాత్మతత్త్వం విద్యాతత్త్వం సదాశివాంతం స్యాత్, శక్తిరేవ శివతత్త్వం తురీయతత్త్వం సమష్టి రేషేషా" మితి. (చతురశీరము.)

౯౦౮. తత్త్వమర్థస్వరూపిణ్యై నమః.

తా. తత్త్వమసి అనే మహావాక్యమందుఁ గల 'తత్, త్వం' అను పదములకు ప్రత్యగాత్మస్వరూపిణి యగు సాక్షియు నిగమాగమసిద్ధమైన 'బ్రహ్మము' అనియు అర్థము. శ్రీదేవి అట్టి సాక్షిబ్రహ్మస్వరూపము గల దని భావము. (అష్టాశీరము.)

౯౦౯. సామగానప్రియాయై నమః.

తా. శ్రీదేవి సామవేదగానమందు ప్రీతిగల దని భావము. (నవశీరము.)

౯౧౦. సోమ్యాయై నమః.

తా. శ్రీదేవి యూగార్హమైన సోమలతాసారస్వరూపముగాను, చంద్రమండలస్వరూపముగాను ఉన్న దని రూపము. (దశ్యశీరము.)

౯౧౧. సదాశివకుటుమ్బిన్యై నమః.

తా. పంచబ్రహ్మలలో అయిదవ మూర్తి సదాశివుఁడు. ఇతఁడే పరశివుఁ డనఁబడును. ఇతని భార్య రాజరాజేశ్వరి. శ్యామల శుద్ధవిద్య ఆశ్వారూఢ మున్నగు శక్తులకును, సదాశివుఁడే భర్తగాన అట్టి శక్తి సముదాయ రూపముగా శ్రీదేవి ఉన్నదని భావము. (అష్టాశీరము.)

౯౧౨. సవ్యాపసవ్యమార్గస్థాయై నమః.

తా. శ్రీవిద్యోపాసన శ్రీచక్రార్చనలలో సవ్యమార్గ మనియు, అప సవ్యమార్గ మనియు మార్గద్వయము గలదు. సవ్య మనఁగా దక్షిణమార్గము, వేదమార్గసమ్మతము. బ్రాహ్మణార్హము. వామ మనఁగా వేదవిరుద్ధాచారము గలది. కేవల శాంత్రికము, కేవలశాక్తము. ఇది క్షత్రియాది త్రైవర్ణికులకు

ఆర్హమైనది. ఈ రెండును తీశ్వరముఖోద్భూతములైనను ఆ యా వర్ణభేద ముగా నాచరింపవలె ననుఅభిప్రాయముతో ఉత్పన్నమైనవి. వామమార్గ మందు నిత్యనైమిత్తికాది సకలకర్మలును, ఆ యా మంత్రోక్తదేవతావరణ ములును త్రిపురభైరవీస్వరూపము లగును. సకలకర్మలందును భైరవీ చక్ర ప్రయోగమును విధిగా నున్నది. ఇందువలన బ్రాహ్మణులకు అట్టి ఆచరణ వలన ఋణత్రయశోధనాభావము సిద్ధించుచున్నది. ఇందు క్రమముక్తియే గాని మీప్రముక్తి లేదు. సవ్యమార్గమందు అట్టి నిర్బంధము లేదు. ఆ యా కర్మలు ఆ యా దేవతాప్రీతికొరకు ఉపచరించుచున్నందున ఋణత్రయ శోధనము, దేవతాప్రీతి రెండును కలిగినందున ఆ జన్మమునందే ముక్తు లగుచున్నవని ఋషీశ్వరుల మతము. ఐహికభోగవిరక్తులయిన శిష్టజనులు మోక్ష విలంబమునకు సహించక దక్షిణమార్గప్రవృత్తిగలవా రగుచున్నారని భావము. తదుక్తం కాళికాపురాణే:—"సర్వత్ర దేవీమత్రేషు వైదికేష్వపి భైరవీమ్, త్రిపురాం చింతయేన్నిత్యం వేదమంత్రేషు చక్రయోః. దేవతామనుసర్వేషు భైరవీతి పదం పరం, తుర్యా ద్విశేషణం నిత్యం శోచ్చార్యం నిర్విశేషణమ్. ఆదౌ పునంతు పృథివీ ముక్త్వా త్రిపురభైరవీమ్, తుర్యా దాచమనం విప్రో ద్రుపదాయాం తథా చరేత్..ఇనం విష్ణు ర్వికరవస్తు విచక్రమ ఇతీరితమ్, మృదాలంబనకృత్యేషు మంత్ర మేకం నియోజయేత్. గాయత్రీం త్రిపురా ద్యాం తు భైరవీ ముచ్చరం చ్ఛివామ్, మార్తాండభైరవా యేతి సూర్యా ర్ఘ్యార్ఘ్యం నివేదయేత్. తర్పణాదౌ ప్రయుంజీత తృప్యతాం బ్రహ్మ భైర వేతి. ఆవాహనే చ స్వాహేత్యా భైరవా నితి తర్పయేత్. తృప్యతాం భైరవీ మాతః పిత ర్భైరవ తృప్యతామ్, ఏవం తు వామ్యభావేన యజే త్త్రిపుర భైరవీమ్. ఏషా వామేన మార్గేణ పూజ్యా దక్షిణతాం వినా. దక్షిణ మార్గస్తు:—ఋషీన్ దేవాన్ పితౄంశ్చైవ మనుష్యాన్ భూతసంచయాన్, యో యజే త్పంచభి ర్యజ్ఞైః ఋణానాం పరిశోధనైః, విధివత్సాన్నసదానా ద్యాం సర్వం య ద్విధిపూజనమ్, క్రియతే సరవస్యం తు తద్దాత్మీన్య మివోచ్యతే. చిరేణ లభతే మోక్షం వామేన త్రిపురో నరః, ఋణశోధ

సకైః పాకై రాక్రాంతత్వేన భైరవః. ఇహలోకే సుఖైశ్వర్యయుక్తః సర్వత్ర వల్లభః, మదనోపమత్వాంతేన శరీరేణ విరాజతా, సరాష్ట్రకం చ రాజానం వశీకృత్య సమంతతః. ఇత్యాదయో బహూని విహితఫలాని సిద్ధ్యంతి...సర్వాశాపూరకో యస్తా ద్దక్షిణ స్తక ఉక్తిమః." ఇట్లు దక్షిణ వామ మార్గములనుగురించి ఆ యా గ్రంథములందు వానివాని ప్రాముఖ్యములు చెప్పఁబడి యున్నవి శ్రీదేవి ఆ యా వర్ణానుసారముగఁ జేయం బీ యంథ యాచారములందును ప్రీతి గల దని భావము. (అష్టాక్షరము.)

౯౧౩. సర్వాపద్వినివారిణ్యై నమః.

తా. శ్రీదేవి సకలవిధములైన ఆఁదలను పోఁగొట్టునది యని భావము. వారాహీ:—"శరణం త్వాం ప్రపద్యంతే యే దేవి పరమేశ్వరి, న తేషా మాపదః కాశ్చి జ్జాయంతే త్వాపి సంశ్రిత' ఇతి. (అష్టాక్షరము.)

౯౧౪. స్వస్థాయై నమః.

తా. శ్రీదేవి దుఃఖములవలన గలిగిన చిత్తచాంచల్యము లేనిది గాన స్వస్థా అని నామము గలిగినది. (ద్వ్యక్షరము.)

౯౧౫. స్వభావమధురాయై నమః.

తా. ౧. ఉపాధ్యంతరము లేని దనియు, స్వయముగా సకలజనులు ఆపేక్షించుచున్న దనియం భావము. శ్రీదేవి ఆర్ద్ర స్వరూప యని భావము.

౨. హాలాస్యపురమను పురాణప్రసిద్ధనామాంతరము గల దక్షిణమధురా నగరనివాసిని యగు శ్రీమీనాక్షీదేవీస్వరూపిణి యని భావము. (షడక్షరము.)

౯౧౬. ధీరాయై నమః.

తా. శ్రీదేవి ధైర్యము గల దనియు, సన్మార్గబుద్ధిని ఇచ్చునది యనియు భావము. "ఈశ్వరానుగ్రహాదేవ పుంసా మద్వైతవాస" నేది స్మృతిః. (ద్వ్యక్షరము.)

౯౧౭. ధీరసమర్చితాయై నమః.

శా. పండితులచేత నారాధింపబడుచున్నది యని భావము. శ్రు. "తం ధీరాసః కవయ ఉన్నయ" న్తీతి. (షడక్షరము.)

౯౧౪. చైతన్యార్ఘ్యసమారాధ్యాయై నమః.

శా. చిద్రూపమైన ఆత్మచైతన్యము. అట్టి ఆత్మయే పూజాద్యోగ్యమైన జలాదికము. వానిచే పూజింపదగినది యని భావము. బాహ్యపరికర పూజకన్న బ్రహ్మైక్యరూపపూజయం దాసక్తి గల దని భావము. "సోఽహంభావేన పూజయే" దితి శ్రుతిః. (అష్టాక్షరము.)

౯౧౫. చైతన్యకుసుమప్రియాయై నమః.

శా. చైతన్య మను పుష్పపూజయందు ఇష్టము గలది. ఆత్మార్పణము పుష్పపూజకంటె ఉత్కృష్టమైనది యని భావము. (అష్టాక్షరము.)

౯౧౦. సదోదితాయై నమః.

శా. శ్రీదేవి నిత్యోదయము గలదని భావము. స్వప్రకాశము నాశరహితము. ఆది భక్తులకు స్మరణమాత్రముచేత స్ఫురించుచున్నది. (చతురక్షరము.)

౯౧౧. సదాతుష్టాయై నమః.

శా. శ్రీదేవి సర్వదా సంతోషముగల దనియు, నిత్యానంద స్వరూప మనియం భావము. (చతురక్షరము.)

౯౧౨. తరుణాదిత్యపాటలాయై నమః.

శా. ఉదయకాలసూర్యునివంటి పాటలవర్ణము గల దని భావము. (అష్టాక్షరము.)

౯౧౩. దక్షిణాదక్షిణారాధ్యాయై నమః.

శా. శ్రీదేవి పండితులచేతను, పామరులచేతను మాత్ర మారాధింపబడుచున్న దనియం, దక్షిణాచారముచేతను, వామాచారముచేతను మాత్ర మారాధింపబడుచున్నది యనియం భావము. (అష్టాక్షరము.)

ఓం దరస్మేరముఖాంబుజాయై నమః.

తా. శ్రీదేవి చిరునవ్వుతోఁ గూడిన ముఖారవిందము కల దని భావము. (అష్టాక్షరము.)

ఓం కాలిసీకేవలాయై నమః.

తా. దేవి కాలధర్మస్వరూపము గల దనియు, సకలధర్మరహితమైన కేవలజ్ఞానస్వరూపిణి అనియు భావము. (షడక్షరము.)

ఓం అనర్ఘ్యకైవల్యపదదాయిన్యై నమః.

తా. అమూల్యమైన మోక్షస్థానము నిచ్చునది యని భావము. (ఏకాదశాక్షరము.)

ఓం స్తోత్రప్రియాయై నమః.

తా. నామపారాయణాదిస్తోత్రములచేత సంతోషించునది యని భావము. (చతురక్షరము.)

ఓం స్తుతిమత్యై నమః.

తా. స్తోత్కార్హమైనది-అనఁగా స్తోత్రము చేయఁదగిన సుగుణసంపత్తి గల దని భావము. (చతురక్షరము.)

ఓం శ్రుతిసంస్తుతవైభవాయై నమః.

తా. వేదములచేత స్తోత్రముచేయఁబడిన వైభవము కలది యని భావము. (అష్టాక్షరము.)

ఓం మనస్విన్యై నమః.

తా. స్వాధీనమైన మనస్సు గల దని భావము. (చతురక్షరము.)

ఓం మానవత్యై నమః.

తా. విస్తారమైన గౌరవము గల దని భావము. (చతురక్షరము.)

ఓ3౨. మహేశ్వర్యై నమః.

తా. మహేశ్వరుని పత్ని గాన మహేశి అని నామము కలిగినది. (త్ర్యశ్రము.)

ఓ33. మజ్గళాకృతయే నమః.

తా. మంగళప్రదమైన ఆకారము గలది. (పంచాశ్రము.)

ఓ3౪. విశ్వమాత్రే నమః.

తా. ప్రపంచమును పుట్టించునది యని భావము. (చతురశ్రము.)

ఓ3౫. జగద్ధాత్ర్యై నమః.

తా. చతుర్దశభువనములను ధరించున దనియు, తదాధారముగా నున్న దనియు భావము. (చతురశ్రము.)

ఓ3౬. విశాలాయై నమః.

తా. విశాలమైన నేత్రములు గల దని భావము. (చతురశ్రము.)

ఓ32. విరాగిణ్యై నమః.

తా. వైరాగ్యాది గుణసంపత్తి గలది యని భావము. (చతురశ్రము.)

ఓ3౮. ప్రగల్భాయై నమః.

తా. సృష్ట్యాది కృత్యములందు ప్రౌఢత్వము గల దని భావము. (త్ర్యశ్రము.)

ఓ3ఓ. పరమోదారాయై నమః.

తా. గొప్ప యౌదార్యము కల దని, స్మరణమాత్రముచేత భక్తులకు మోక్షసామ్రాజ్యము నిచ్చునది యని భావము. (పంచాశ్రము.)

ఓ౪0. పరామోదాయై నమః.

తా. విస్తారమైన సంతోషము కల దనియు, లక్ష్మీనందస్వరూప యనియు భావము. (చతురశ్రము.)

౯౪౧. మనోమయ్యై నమః.

తా. శుద్ధబ్రహ్మమునకు మనస్సు స్థానము గనుక మనస్సే ఆకారముగా గల దని, మనోరూపముగా సకలభూతములందును ఉన్న దని భావము.(చతురశ్రము.)

౯౪౨. వ్యోమకేశ్యై నమః.

తా. ఈశ్వరుని విరాడ్రూపమందు ఆకాశము కేశములుగా నున్నం దున ఈశ్వరుఁడు వ్యోమకేశు డనఁబడును. ఆ వ్యోమకేశుని భార్య గనుక వ్యోమకేశి యనుట. శ్రీదేవియు బ్రహ్మస్వరూపిణి గాన విరాడ్రూపమందు ఆకాశము కేశకలాపముగాఁ గల దని భావము. (చతురశ్రము.)

౯౪౩. విమానస్థాయై నమః.

తా. ఆంతరాళమందు సంచరించునది విమానము. అది కలవారు దేవ తలు గనుక సకలదేవతాస్వరూపముగా నున్న విమానమునీఁద సంచరించున దనియుఁ, ప్రమాణరహిత మైన దనియుఁ, మనస్సునం దున్న దనియుఁ భావము. (చతురశ్రము.)

౯౪౪. వజ్రిణ్యై నమః.

తా. ఇంద్రపత్ని అయిన శచీదేవిరూపము గల దనియుఁ, వజ్రాయు ధము కల దనియు, వజ్రరత్నమయభూషణములు కల దనియుఁ, మనస్సునం దున్న దనియుఁ భావము. (త్ర్యశ్రము.)

౯౪౫. వామకేశ్వర్యై నమః.

తా. వామకేశ్వరతంత్రరూపముగా నున్న దని యర్థము. పంచయజ్ఞ విలోపమే వామాచారము, దానియందు ఆచరణ గలవారికి ప్రభ్వి గాన వామకేశ్వరి యను పేరు వచ్చినది. ప్రపంచచక్రభ్రమణము దేవతల కిష్టము గాన వామమార్గరతులకు కామ్యము నిచ్చుచు జగద్భ్రమణమం దానక్తులనుగాఁ జేయునది యని భావము. (పంచాశ్రము.)

౯౮౬. పంచయజ్ఞప్రియాయై నమః.

శా. దక్షిణాచారమందు పంచయజ్ఞము లున్నందున అట్టివాని యందు ప్రేమ కల దని భావము. (షడక్షరము.)

౯౮౭. పంచప్రేతమంచాధిశాయిన్యై నమః.

శా. బ్రహ్మ విష్ణు రుద్ర ఈశ్వర సదాశివులు శక్తిరహితు లయినపుడు వారివారి కృత్యములు చేయ సమర్థులు కారు. కనుక అయిదుగురు ప్రేత లని భావము. వారు మంచమునా (పర్యంకముగా) నుశ్నారనియు, అందు శ్రీదేవి నివసించుచున్న దనియు భావము. మూలాధారస్వాధిష్ఠానములపై నున్న బ్రహ్మగ్రంథి బ్రహ్మస్థానము. మణిపూర - అనాహతోపరి విష్ణుస్థానము. ఆజ్ఞా కమలోపరి రుద్రస్థానము. లలాటోపరి ఈశ్వరస్థానము. సహస్రార కర్ణికాకారచంద్రమండలము సదాశివస్థానము. అందు కామేశ్వరుడు, ఆతని వామొరువునందు కామేశ్వరీదేవి ఉన్నందున శ్రీదేవికి పీఠ మయిదు గురు దిగువ నున్నందున ఆమెకు ఆసనప్రాయంబైశా రని భావము. ఆది ప్రత్యక్ష ప్రమాణముగా నున్నది. (దశాక్షరము.)

౯౮౮. పంచమ్యై నమః.

శా. బ్రాహ్మ్యాద్యష్టమాతృకలలో అయిదవది వారాహీమాతృకాస్వ రూప మని భావము. వ్యాఖ్యాత యగు భాస్కరభట్టు ఈ నామవ్యాఖ్యాన మందు కొల వామాచారపరమైన మద్యమాంసాది మకారపంచకాదులను, స్మరించుటకుగూడ అనర్హమైన సంగతులను వ్రాయుటయే గాక ఈ యంశ ములు దక్షిణామూర్తిసంహితలోని వనియు, కల్పసూత్ర మనియు వ్రాయుట సాహసము. కల్పసూత్రము సమయాచారులది. పరశురామసూత్రము వామ కౌళుల ఆచరణలోనిది. దక్షిణామూర్తిసంహిత వైదికమార్గనిబంధనగ్రంథము. ఆది సమయ దక్షిణాచారములను తెలుపుచున్నది. అట్టి సద్గ్రంథములందు నింద్యమైన మకారపంచకప్రసంగము లేజస్థిరత్వాయముగా నున్నందున ఇతని సాహసపు వ్రాతలవలన లోకమునకు భ్రమ కలుగుటయు, శాము

వామాచారపరు లని పెల్లడిగా తెలియుచున్నది. ఇదివఱకే బ్రాహ్మణు లనే వారు సమయాచారార్హులైనను కొన్ని వామమార్గాచారములను ఆచరించుచు శ్రీవిద్యలో నిదియే శిష్టాచార మని లోకమునకు భ్రమను కలుగఁజేయుచున్నారు. శిష్ట జనులు సమయాచారము నెఱుఁగనందున నీ భ్రష్టాచారమందు నింద్యకృత్యములున్నందున సహింపఁజాలక శ్రీవిద్యకు ఇదియే ఆచారమని దానికి దూరులగుచున్నారు. అందువలన బ్రహ్మవిద్య ప్రకృతమందు ఈ భ్రమలమూలముగా లోపించుటకు కారణ మైనది. ఈ దుర్దశ కొన్ని పల్లెలలో విశేషవ్యాపకము కలిగి ఉన్నది. మిగత ఉత్తరదేశము శుద్ధవామాచారభూయిష్టము. దక్షిణపశ్చిమదేశములందు బ్రాహ్మణులలో వామకాళము లందు ప్రవృత్తి గలవారికి బహిష్కారము. పెల్లడిగా నున్నది. సమయ దక్షిణాచారము బ్రాహ్మణార్హముగా ఆచరణలో నున్నది. ఈ విషయము ఉపోద్ఘాతమందు విరళముగా నున్నది. ముక్తికాములు తప్పక ఈ భేదమును తెలిసికోవలె నని భావము. (త్ర్యక్షరము.)

౯౮౯. పంచభూతేశ్యై నమః.

తా. పృథివ్యాది పంచభూతములందును సత్తారూపముగా శ్రీదేవి ఉన్నందున వానికి అధికారిణి యని భావము. ఈ విషయము శ్రీ విద్యారణ్యులవారు వేదాంతపంచదశిలో పంచభూతవివేకమునందు వ్రాసియున్నారు. (పంచాక్షరము.)

౯౯౦. పంచసంఖ్యోపచారిణ్యై నమః.

తా. చక్రార్చనలో చతుష్షష్ట్యుపచారములు శ్రీదేవికిమాత్ర మున్నవి. మిగత దేవతలకు షోడశోపచారములే గలవు. వానికి ఆశక్తు లైనపుడు శ్రీదేవికి పంచోపచారములచేతనైన సంతుష్టి గలదని భావము. (ఆపాక్షరము.)

౯౯౧. శాశ్వత్యై నమః.

తా. శ్రీదేవి నిత్య యనియు, ధ్రువ యనియు భావము.(త్ర్యక్షరము.)

ఓం శా. శాశ్వతైశ్వర్యాయై నమః.

శా. శాశ్వతమైన ఐశ్వర్యము గల దనియు, మోహస్వరూపిణి అనియు, చిదానందస్వరూపిణి అనియు భావము. (పంచాశ్వరము.)

ఓం శర్మదాయై నమః.

శా. సుఖమును ఇచ్చున దనియు, శ్రీదేవి ఉపాసపరులన నిత్యసుఖ స్వరూపమైన బ్రహ్మానందప్రాప్తి కలుగు ననియు భావము. (త్ర్యశ్వరము.)

ఓం శంభుమోహిన్యై నమః.

శా. ఈశ్వరుడు జితేంద్రియుండు. అట్టి ఈశ్వరుని మోహించు చేసిన దని భావము. (పంచాశ్వరము.)

ఓం ధరాయై నమః.

శా. చతుర్విధస్వరూపిణి అనియును, జగత్తును ధరించున దనియు, జగత్తు మునకు ఆధారభూత యనియును భావము. (దశ్వశ్వరము.)

ఓం ధరసుతాయై నమః.

శా. శ్రీదేవి పృథుపుత్రికయనుట యని భావము. (రగ్వరశ్వరము.)

ఓం ధన్యాయై నమః.

శా. సంపూర్ణమైన భక్తిశ్రద్ధలుగలవారును, గల దనియు, గంధర్వగ్రహిత మైన మహాపాపములు గల దనియు, ఓంకారపదస్వరూపిణి అనియు భావము. (దశ్వశ్వరము.)

ఓం ధర్మపత్న్యై నమః.

శా. ధర్మస్వరూపము గల దనియు, అనంతపుణ్యము లిచ్చి పుచ్చుకొనిన ధర్మములు గల దనియు భావము. (త్ర్యశ్వరము.)

ఓం ధర్మప్రదాయై నమః.

శా. ధర్మ మనుటకు ఈశ్వరస్వరూపిణి, సాయుజ్యము నొసంగు దనియు భావము. (పంచాశ్వరము.)

౯౬౦. లోకాతీతాయై నమః.

తా. సర్వలోకములను అతిక్రమించి శివలోక మున్న దనియు, ఆ పైని జీవలోక మనియు, అచట మణిద్వీపము సుధాసింధువు చింతామణి గృహ ములు గల వనియు, పిండాండమందును భ్రూమధ్యమునకు బ్రహ్మవిష్ణు రుద్ర లోకము లనియు, లలాటోర్ధ్వభాగము ఈశ్వరలోక మనియు, సహస్రారాం తర్గతచంద్రమండలము సదాశివలోక మనియు, ఆపైని శ్రీదేవిలోకమనియు, దేవి సదాశివునితొడపైని కూర్చున్న దనియు భావము. (చతురశీరము.)

౯౬౧. గుణాతీతాయై నమః.

తా. సత్యాదిగుణముల నతిక్రమించిన దనియు, 'ఆత్మన ఆకాశ స్సంభూతః' అను శ్రుతివలననే త్రిగుణాత్మకమైన మూలప్రకృతి కలిగి నట్లును శ్రుతులవలన సృష్టిక్రమము తెలియుచున్నది. గుణముకంటె పూర్వ మున్నది గాన గుణాతీత అని భావము. (చతురశీరము.)

౯౬౨. సర్వాతీతాయై నమః.

తా. సర్వ మనగా నామరూపాత్మకమైన పరిదృశ్యమానజగత్తు. దీనిని అతిక్రమించి ఉన్న దని భావము. ఆత్మవలననే నామరూపమైన జగ దుత్పత్తి గనుక జగత్తుకంటె వేఱై అందు సత్తారూపముగా అదృశ్యమై ఉన్నదనియు, జ్ఞానదృష్టికలవారికి ప్రత్యక్షముగా నుండు దనియు తాత్ప ర్యము. (చతురశీరము.)

౯౬౩. శమాత్మికాయై నమః.

తా. శాంతగుణమే ఇత్థస్వరూపముగా గల దనియు, శాంతగుణము ఉన్నవారియందు శ్రీదేవి గల దనియు భావము. (చతురశీరము.)

౯౬౪. బన్ధూకకుసుమప్రఖ్యాయై నమః

తా. మంకెనపుష్పముతో సమానమయిన కాంతి గల దనియు, అత్యంతమైన ఎరుపుకాంతి గల దనియు భావము. (అష్టాశీరము.)

౯౬౫. బాలాయై నమః.

శా. బాలాత్రిపురసుందరీ స్వరూపము గల దనియు, అనేక శక్తి మంత్రము లున్నను శబ్దబ్రహ్మము సృష్ట్యాదికాలమందు అవ్యక్తచక్ర మందున్న కోణత్రయ బిందురూపమైన బాలాబీజత్రయమును ముందు ఉత్పన్నమైనందున శ్రీదేవి బ్రహ్మశక్తి సృష్టి ప్రథమావతారముగా నున్న దనియు భావము. అందువలన నవవర్షాత్మిక యగు బాలలీలలు గల కుమారీ స్వరూపమని, శ్రు. "త్వం కుమార ఉతవా కుమారీ" అని త్రిపురోపనిషత్తు. బాల లీలావినోదిన్యై బాలేతి కథితా ప్రియా" అనియుఁ గలదు. (ద్వ్యక్షరము.)

౯౬౬. లీలావినోదిన్యై నమః.

శా. ప్రపంచరూపక్రీడయే వినోదము, సంతోషముగాఁ గల దని భావము. (షడక్షరము.)

౯౬౭. సుమఙ్గల్యై నమః.

శా. పూర్ణమైన మంగళ స్వరూప యనియుఁ, సువాసినీ స్త్రీస్వరూప యనియు, విష్ణుపురాణే:— "అశుభాని నిరాచష్టే తనోతి శుభసన్తతిమ్, స్మృతిమాత్రేణ యత్పుంసాం బ్రహ్మ తన్మఙ్గళం విదుః" అని వచనాత్. బ్రహ్మస్వరూప మనియుఁ స్మృతౌ చ:— "ప్రశస్తాచరణం నిత్య మప్రశస్త విపర్జనమ్, ఏతద్ధి మఙ్గళం ప్రోక్త మృషిభి ర్బ్రహ్మవాదిభి" అని. (చతురక్షరము.)

౯౬౮. సుఖకర్యై నమః.

శా. శాశ్వతసుఖము బ్రహ్మాకారవృత్తియే గాన అట్టి బ్రహ్మత్వమును కలుగఁజేయుఁన దని భావము. (చతురక్షరము.)

౯౬౯. సువేషాఢ్యాయై నమః.

శా. శుభప్రదమైన వస్త్రాలంకార మాల్యాదిభూషణములు గల దని భావము. (చతురక్షరము.)

120. సువాసిన్యై నమః.

తా. నిత్యసువాసిని - ఆవఁగా పర్వకాలమందును జీవించియుండెడి (మృత్యుంజయుఁడగు) భర్త గల దని భావము. (చతురక్షరము.)

121. సువాసిన్యర్చనప్రీతాయై నమః.

తా. శ్రీచక్రార్చనాంతమందు సమాధిమం దున్న సువాసినులను దేవతా బుద్ధితో భావించి గంధపుష్పఫలతాంబూలాదులచేత పూజింపవలె నదియు, అందువలన పరదేవతకు ప్రీతి గలుగు నదియు భావము. (అష్టాక్షరము.)

122. శోభనాయై నమః.

తా. అత్యంత మంగళప్రదమైన దనియు, అనంతమైన మంగళము మూర్తిస్వరూపము గాన అట్టిమూర్తి గలుగఁజేయు స్వరూప మనియు భావము. (చతురక్షరము.)

123. శుద్ధమానసాయై నమః.

తా. నిర్మలమైన మనస్సు గల దని భావము. పరమాత్మ శుద్ధస్వరూపము గనుక అట్టి శుద్ధస్వరూపమే శ్రీదేవినిజరూపముగా నున్న దనియు, నిర్మలమైన మనస్సు గల భక్తజనులు శ్రీదేవీస్వరూపు లనియు భావము. (పంచాక్షరము.)

124. బిందుతర్పణసంతుష్టాయై నమః.

తా. శ్రీచక్రమధ్యబిందువు పర్యాసంవమయచక్రము. తర్పణశబ్దము పూజయందు వర్తించుచున్నందున ఆ బిందువు ప్రకాశవిమర్శలను శివశక్తి సామరస్య స్వరూపమైన బిందువందు పూజవలన సంతుష్టి పొందఁగల దని, ఇందువలన ఆవరణపూజ మొదలగు విశేషపూజలు చేయలేకపోయినను, సమష్టిబిందువందు పూజించినంతమాత్రమునేతనే శ్రీదేవత సంతుష్టి గలిగి యను నదియు భావము. 'బిందుస్థానం సుధాసింధుః' అనే పరత్కూటవచనమువలన బిందాదమును పరస్పారకర్ణికారూప చంద్ర మండలము ద్వాదశాంతము బిందుస్థానమన్ను, అచట పూజవలన సంతుష్టి గల

వని. అచటి పూజ సంవిన్మయము మనోలయభావన యని తెలియవలెను. పూజాఖండే:-"సంవిన్మయే పరే దేవి పరామృతరసప్రియే, అనుక్షణం స్థితిర్మే దేహి పరివారార్చనాయ మే" ఇతి. సూతసంహితయందు పరా యనియం, అపరా అనియం, పరాపరా అనియం త్రివిధపూజలు చెప్పబడినవి. వీనిలో సంవిద్రూపమైన మనోలయము సర్వోత్తమము. 'సంవిదేవ మనోలయః' అని. ఈ నామమునకు విచారణారహితులు అధోముఖులుగను కొలాదులు సురా బిందుపూజేత నని అపార్థమును భావింతురు గాని అది సమంజసము కాదు; శ్రుతుత్తమని గ్రహింపవలెను. (అష్టాక్షరము.)

821. పూర్వజాయై నమః.

శా. సృష్ట్యాదికాలమందు పరమేశ్వరుని ఇచ్ఛాశక్తియే వారి పురోభాగమందు గుణత్రయ సామరస్యస్వరూపమైన అవ్యక్తస్వరూపిణియగు మూలప్రకృతిగా ఆవిర్భవించినందున సామరూపాత్మక ప్రపంచమునకు ప్రథమమందు జనించిన దని భావము. "సోఽకామయత బహుస్యాం ప్రజాయాయేతి। స ఈక్షత। ఆవామస్తి ప్రథమజా యుగకర్యే" మున్నగు శ్రుతులచేత సిద్ధమైన దని భావము. (త్ర్యక్షరము.)

822. త్రిపురాంబికాయై నమః.

శా. శ్రీచక్రము దారోహణక్రమము దప్తమహదహంకారాదిమయగు చేతనాత్మరూప మయము, స్థూల సూక్ష్మకారణము లను జీవత్రయమే పుర మనగా గలవాడు జీవుడు. ఆతడి జడమని అనిశము, శ్రీచక్రమందున్న నవయోనులను ఆధిష్ఠానశక్తులం లోమిడి; ఇచ్ఛా జ్ఞాన క్రియా రూపా శక్తులు ప్రకాశాంశస్వరూపులు కాబట్టి; వారిలో శ్రేష్ఠ రాజ్ఞి అంబికా పశ్చాత్తి అను పంచశక్తులు వివర్తాంశస్వరూపులు. వీరు తీర్థయాత్రలు చేసి త్రిపురాపూజ్యగలవాడు వీరికి జడమని అనిశము భావము. శ్రుతి "పురత్రయాయ శ్రీదత్తి డాక్ష జీవ" ఇతి శ్రుతిలో, కృష్ణయజుఃశ్రుతి "ద్వేధాఽశ్నే గ్యాత్మ లిఙ్గా భ్యాచ్చపరం"తీత్యాది శ్రుతులకు సిద్ధము. (పంచాక్షరము.)

ఓం 822. 'దశముద్రాసమారాధ్యాయై నమః.

టీ. 'శ్రీవిద్యా షోడశాక్షరీ' ఉపాసకోక్తములగు సర్వసంక్షోభిణ్యాదిత్రిఖండాంతమైన దశముద్రలచేతను ఆరాధింపబడినది దసి, చక్రార్చన లలో సవావరణములకు ఆయా ఆవరణభూతాంతరమందు ఒక్కొక్క ముద్రను ఆరోహణక్రమముగా దేవతకు ఆయాముద్రను కట్టి ఆయా బీజములలో పరితముగా చూపింపవలెను. సర్వసమష్టి త్రిఖండముద్రగా గ్రహించవలెను. ఇది సాధారణము. ఈ దశముద్రలను కట్టి చూపించుటయే కరదేవతకు పూజ అనియు, ఆయా పరికరములలో చేసిన బాహ్యపూజాంటె వాసనామయమైన ముద్రారూప ఆంతర్యపూజయం దధికప్రీతి శ్రీదేవిఁ గల దనియు భావము. ముద్రాలక్షణము స్పష్ట గురుపులవలన ప్రత్యక్షముగా గ్రహింపబడినది గాని గ్రంథశైలివలన గ్రహింప శక్యము కాదు. ముద్రలయందు చాల రహస్యార్థము గలదు. ముద్రారచనసాధకులు ఊర్ధ్వహస్తాంగుళముల పరావసామరస్యము ప్రతిముద్రయందును కలుగును. ప్రతిహస్తాంగుళములును, పంచభూతస్వరూపములు, దక్షిణహస్తము, ఆ పార్శ్వమును ప్రకాశాంశము, శివస్వరూపము. వామపార్శ్వము, వామహస్తము విమర్శాంశము, శక్తిస్వరూపము అయియుండుట ఆ యా ముద్రారచన ప్రదర్శనమువలన పరాశక్తి చరణుల పొందదగ్గ వారిపురిపలన బడయగలున్న సృష్ట్యాదికృత్యములకు సూచన అగుచున్నది దన ఆశ్చర్యకరము దేవతాప్రీతి గలుగుచున్న దని భావము. లోక సంభాషణలో ముఖ నేత్రహస్తాద్యవినయమువలన ఆ యా కార్యముల భావదోషత్వము ఎట్లు జరుగుచున్నదో అటులనే ముద్రారచనవలన దేవతలకు ఆ యా భావదోషత్వ కలిగి భక్తులయందు పూర్ణానుగ్రహము కలుగును. ముద్ర దేవప్రశ్నల విశ్వాసమును సూచించుచున్నది. కావున ప్రశ్నస్వరూప మని రహస్యము. సాధకులకు ముద్రావిశేషములు తెలియనపుడు దొని ముద్ర నేతనే పరాపచారములను జరుపవలెను. ఈ ముద్రాలక్షణమును ఉపాసకులు తప్పక గ్రహింపవలెను. దొనిముద్ర శ్రీదేవియొక్క స్వరూపము;

నమస్కారముద్రగా మహర్షులచేత వాడఁబడుచున్న దని భావము. (అష్టాక్షరము.)

౯౭౮. త్రిపురాశ్రీవశంకర్యై నమః.

శా. పంచముచక్రాధిదేవత త్రిపురాశ్రీ అనేశాత్మము గలది. ఆ దేవతలను వశముచేయుచ దనియు, ఆ దేవత తను స్వాధీనమున గల దనియు భావము. (అష్టాక్షరము.)

౯౭౯. జ్ఞానసముద్రాయై నమః.

శా. దక్షిణహస్తాంగుష్ఠ తర్జన్యగ్రముల మేళనము జ్ఞానముద్రా స్వరూపము. శ్రీదేవి జ్ఞానముద్రాస్వరూప యని భావము. ఈ ముద్ర యందును జీవబ్రహ్మల ఐక్యము సూచింపఁబడుచున్నది. ఈ ముద్రారచన వలన మధ్యము పృక్తాకారము బిందురూపము సిద్ధమగును. ఆ పృక్తమువలన "ఏకమే వాద్వితీయం బ్రహ్మ, అఖండాకారపరిపూర్ణం బ్రహ్మ" అనే శ్రుతుల అర్థము ద్యోతన మగుచున్నది. 'ముదం ద్రావయతీతి ముద్రా' అనగా సంతోషమును పుట్టించునది గాన ముద్ర అని భావము. ఇదియే చిన్ముద్రయని వాడుక గలదు. 'కరతలకచిన్ముద్రం' అని దక్షిణామూర్తిస్తవ మందు ప్రయోగము. (చతురక్షరము.)

౯౮౦. జ్ఞానగమ్యాయై నమః.

శా. జ్ఞానముచేత పొందఁదగిన దని. స్కాందే:—"యత్తు మే నిష్కలారూపం చిన్మాత్రం కేవలం శివమ్, పరోక్షాపరోక్షవినిర్ముక్త మనన్త మమృతం ధ్రువమ్, జ్ఞానే నైకేన తల్లభ్యం శ్లోకేన వరమం వదమ్, జ్ఞానమేవ ప్రధ్యానంతో మామేవ ప్రవిశన్తి తే." ఇని. (చతురక్షరము.)

౯౮౧. జ్ఞానజ్ఞేయస్వరూపిణ్యై నమః.

శా. జ్ఞానము జ్ఞేయము దృశ్యములుగా మున్నది; ఈ రెండును మాయాకల్పితములే గాన శ్రీదేవియే రెండురూపములుగా నున్న దని భావము. (అష్టాక్షరము.)

౯౮౫. యోనిముద్రాయై నమః.

తా. దేవి యోనిముద్రాస్వరూపము. ఇదియే నవయోన్యాకారముద్ర అని. ఇది నవవిధముద్రలలో చేరినది. ఈ ముద్ర శ్రీచక్రమధ్యబిందు విలసనమును పశ్యన్తీ స్వరూపమూలప్రకృతిని సూచించుచున్నది. ఇదియే ప్రళయసృష్టి స్వరూపము. (చతురశ్రము.)

౯౮౬. త్రిఖండేశ్యై నమః.

తా. త్రిఖండాముద్రాస్వరూప యనియు, ఆ ముద్రాధిదేవత అనియు, శ్రీవిద్యాపంచదశీమన్త్రము మూఁడుఖండములకు అధిదేవత అనియు భావము. (చతురశ్రము.)

౯౮౭. త్రిగుణాయై నమః.

తా. సత్త్వాది గుణత్రయస్వరూప యని భావము. (త్ర్యశ్రము.)

౯౮౮. అమ్బాయై నమః.

తా. పైని చెప్పిన గుణత్రయమునకు కారణభూత మని భావము. (ద్వ్యశ్రము.)

౯౮౯. త్రికోణగాయై నమః.

తా. యోనిచక్రమును పొందియున్న దనియు, మూలప్రకృతి స్వరూప మనియు భావము. (చతురశ్రము.)

౯౯౦. అనఘాయై నమః.

తా. దుఃఖములుగాని పాపములుగాని లేని దనియు, చిదానంద స్వరూపమనియు, స్వయంజ్యోతిస్స్వరూప మనియు భావము.(త్ర్యశ్రము.)

౯౯౧. అద్భుతచారిత్రాయై నమః.

తా. ఆశ్చర్యమైన చరిత్రకల దని, భండాసురహననాదికము, స్వల్ప కాలములో ముక్తిని గలుగఁజేయుఁట మొదలయిన స్వభావము గల దని భావము. (షడశ్రము.)

౯౮౯. వాంఛితార్థప్రదాయిన్యై నమః

తా. భక్తులు కోరినకోరికలను ఇచ్చునట్టి స్వభావముగలదని భావము. (అష్టాక్షరము.)

౯౯౦. అభ్యాసాతిశయజ్ఞాతాయై నమః

తా. అభ్యాసాతిశయమువలన (చిరకాలోపాసనవలన) తెలియఁబడునది భావము. (అష్టాక్షరము.)

౯౯౧. షడధ్వాతీతరూపిణ్యై నమః

తా. వర్ణ పద మన్త్రములు మన్త్రార్థములు మూఁడు శబ్ద బ్రహ్మస్వరూపములు, విమర్శాంశములు గలవి శక్తిభాగము. కలాతత్త్వభువనములు, మూఁడు తత్త్వార్థములు ప్రకాశాంశము శివభాగము వైరెండుకలసి షడధ్వలు. ఈరెండు కాళలు ఆత్మవలనఁ గలుగుచున్నందున వీనికి పైఁగా నుండిన కారణభూతము గానున్న శ్రీచక్రమధ్యబిందువు అని భావము. (అష్టాక్షరము.)

౯౯౨. అవ్యాజకరుణామూర్త్యై నమః

తా. నిష్హేతుకమైన కరుణాస్వరూపమని భావము. (అష్టాక్షరము.)

౯౯౩. అజ్ఞానధ్వాంతదీపికాయై నమః

తా. అజ్ఞానము అంధకారమునకు గుహగతపంటిదని భావము. (అష్టాక్షరము.)

౯౯౪. ఆబాలగోపవిదితాయై నమః

తా ఆక్షరములలో బాలాక్షరములనుగు గోపాలకులనుగు కేవల పామరులనుగు కూడ తెలియఁబడుచున్నదని భావము. సార్ధ్రే —"బవయకాం ప్రప్రథమద్వితీయాత్ సశ్చ తురీయాత్ జ్ఞాతవ్య" ఇని. బేసి చాని ఆనే అక్షరం కార స్వరూపము భావము (అష్టాక్షరము)

౯౯౫. సర్వాపద్వినివారిణ్యై నమః

తా. బ్రహ్మరుద్రాదులచేతగూడ దాటశక్యము గాని ఆజ్ఞకల దని భావము. (అష్టాక్షరము.)

౯౯౬. శ్రీచక్రరాజనిలయాయై నమః.

తా. సకలచక్రములకు రాజైన శ్రీచక్రము స్థానముగాఁ గల దని భావము. (అష్టాక్షరము.)

౯౯౭. శ్రీమత్త్రిపురసుందర్యై నమః.

తా. బ్రహ్మ విష్ణు రుద్రులు త్రిపురములు. వానియం దున్నవాఁడు పదాశివుఁడు. ఆతని భార్య త్రిపురసుందరి అని. శోభాయుక్త త్రిపురసుందరీ స్వరూప మని భావము. (అష్టాక్షరము.)

౯౯౮. శ్రీశివాయై నమః.

తా. శైవషడక్షరికిఁ గల అర్థమంతయం ఈ నామమునకును వర్తించుచున్న దని భావము. "సర్వ మస్మిన్ శేత ఇతి శివః. సర్వస్మిన్ శేత ఇతి వా శివః" అని శివానామము గలిగినది. శివ, భక్తులకు అభేదము అని భావము. (త్ర్యక్షరము.)

౯౯౯. శివశక్త్యైక్యరూపిణ్యై నమః.

తా. శివశక్తుల మేళనస్వరూపము గల దని జీవేశ్వరైక్యరూప మని భావము. ఇదియే బ్రహ్మస్వరూపము. (అష్టాక్షరము.)

౧౦౦౦. లలితాంబికాయై నమః.

తా. సుందరమైన అంబిక కావున నీ నామము కలిగినది. అంబైవ అంబికా. సర్వలోకలీత యనియం భావము. పాద్మే:—లోకా నలీత్య లలితే లలితా తేన సోచ్యతే" ఇతి. (పంచాక్షరము.)

దశమశతకము సమాప్తము.

శ్రీ ర స్తు

శ్రీలలితాసహస్రనామస్తోత్రరత్నము

ఉ త్త ర భా గ ము

తృ తీ యా ధ్యా య ము

ఆవ. శ్రీవిష్ణుస్వరూపులైన గురువులగు హయగ్రీవులవారు తమ శిష్యుడైన అగస్త్యునిచేత ప్రార్థింపబడి లలితాసహస్రనామముల మహిమ తెలిపి వాని పారాయణఫలశ్రుతిని ఉపదేశించుచున్నారు —

ఇత్యేతన్నామసాహస్రం కథితం తే ఘటోద్భవ!,
రహస్యానాం రహస్యం చ లలితాప్రీతిదాయకమ్. ౧

తా. ఓ అగస్త్యమహర్షీ! పరదేవతాస్తోత్రములు రహస్యములుగా నున్నవి. వానిలో అతి రహస్యమై లలితాప్రీతికరమైన భూరిప్రభావమైన ఈ లలితాసహస్రనామములు నీకొఱకు చెప్పబడినవి.

సర్వాపమృత్యుశమనం కాలమృత్యునివారణమ్,
సర్వజ్వరాదిశమనం దీర్ఘాయుష్యప్రదాయకమ్. ౨

తా. ఇవి సకలాపమృత్యువులను పోగొట్టగలవియు, కాలమృత్యువును కూడ నివారణచేయగలవియు, సకలజ్వరములను మరియొక రోగములను, గ్రహపీడలను నివారించుచు దీర్ఘాయుష్యమును కలిగించునవియు అని భావము.

అనేకపాపశమనం స్తోత్రం న భూతం న భవిష్యతి,
సర్వరోగప్రశమనం సర్వసంపత్ప్రవర్ధనమ్. ౩

తా. ఈ లలితాసహస్రనామస్తోత్రముతో సమానమయినస్తోత్ర మిం పఱకుఁ జేయఁబడిన స్తోత్రములలో లేదు. ఇఁకమీఁదట జేయ బడుస్తోత్రము లలోకూడ నుండఁజాలదు. సర్వరోగములను పోగొట్టుననియు, సా లైశ్వర్యము లను వృద్ధిచేయుననియు భావము.

పుత్రప్రదమపుత్రాణాం పురుషార్థప్రదాయకం,
ఇదం విశేషాచ్ఛ్రీదేవ్యాస్తోత్రం ప్రీతివిధాయకమ్. ౪

తా. పుత్రులులేనివాఁకి పుత్రుల నిచ్చునదియు, ధర్మార్థకామమోక్ష ములనిచ్చునదియు, ఈశ్రీదేవిస్తోత్రము ఆమ్మవాఁకి సంతోషమును వృద్ధి చేయున దనియు భావము.

జపేన్నిత్యం ప్రయత్నేన లలితోపాస్తి తత్పరః,
ప్రాత స్స్నాత్వా విధానేన సంధ్యాకర్మ సమాప్య చ. ౫

తా. లలితోపాసనయు దానక్తిగలవారు శ్రద్ధాపూర్వకముగా ఈ స్తోత్రము పారము చేయవలెను. ప్రాతఃకాలమందు విధిపూర్వకముగా వైదిక తాంత్రికస్నానములనుచేసి వైదికతాంత్రికసంధ్యావందనములనుచేసి.

పూజాగృహం తతో గత్వా చక్రరాజం సమర్చయేత్,
విద్యాం జపే త్సహస్రం వా త్రిశతం శతమేవ చ. ౬

తా. తరువాత పూజాగృహమందు ప్రవేశించి నవావరణార్చన పూర్వకముగా శ్రీచక్రార్చన సమయాచారోక్త కల్పసూత్రప్రకారము చేవమార్గ సమ్మతముగా నాచరించి, శ్రీవిద్యా పంచదశాక్షినిగాని, షోడ శాక్షినిగాని సహస్రముగాని మూఁడువందలుగాని అష్టోత్తరశతముగాని జపము చేయవలయును.

సహస్యనామసాహస్రమిదం పఠ్యాత్పఠేన్నరః,
జన్మమధ్యే సకృచ్ఛ్రావి యవేతత్పఠతే సుధీః. ౭

తా. పూజాజపాంతమందు సహస్రనామస్తోత్రమును పఠనచేయవలెను. విద్వాంసులు జన్మశుద్ధమందు ఒకపర్యాయము అయినను ఈవిధముగా పఠించవలెను.

తస్య పుణ్యఫలం వక్ష్యే శృణు త్వం కుంభసంభవ,
గంగాది సర్వతీర్థేషు యస్స్నాయాత్కోటిజన్మసు. ౮

తా. అట్టివారి పుణ్యఫలమును చెప్పుచున్నాను వినుము. గంగాది పుణ్యనదులయందు కోటిజన్మములయందు స్నానముచేసినఫలము వారికి లభించును.

కోటిలింగప్రతిష్ఠాం చ యః కుర్యా దవిముక్తకే,
కురుక్షేత్రే తు యో దద్యాత్కోటివారం రవిగ్రహే. ౯

తా. కాశీక్షేత్రమందు కోటి శివలింగప్రతిష్ఠలు చేసినఫలము లభించువానియు, కురుక్షేత్రమందు సూర్యగ్రహణకాలమందు కోటిపర్యాయములు గోదానములు చేసిన ఫలము లభించునని భావము.

కోటి స్సువర్ణభారాణాం శ్రోత్రియేషు ద్విజన్మసు,
యః కోటిం హయమేధానామాహరే ద్గాంగరోధసి. ౧౦

తా. సద్బ్రాహ్మణులకు కోటిసంఖ్యగల సువర్ణదానము చేసినఫలమును, గంగాతీర్థమందు కోటి అశ్వమేధయాగములు ఎవరు చేయుదురో, వారితో సమానమైనఫలమును పొందుదురని భావము.

ఆచరే త్కోటికోట్యో నిర్జలే మరుభూతలే,
దుర్భిక్షే యః ప్రతిదినం కోటి బ్రాహ్మణభోజనమ్. ౧౧

తా. జలరహితమైన ఊషరప్రదేశమందు కోటినూతులు తీయించిన ఫలమును, దుర్భిక్షమందు కోటిబ్రాహ్మణులకు అన్నదానంపెట్టినఫలమును పొందునని భావము.

శ్రద్ధయా పరయా కుర్యా త్సహస్రం పరివత్సరాన్,
తత్పుణ్యం కోటిగుణితం భవే త్పుణ్య మనుత్తమమ్. ౧౩

తా. ఆట్టి అన్నదానమును శ్రద్ధతో వేయిసంవత్సరములు ఎవరు చేయుదురో, వారిపుణ్యమును కోటిచేత గుణింపఁగా వచ్చినసంఖ్యగల ఫలమును పొందుదురని భావము.

రహస్యనామసాహస్రే నామ్నో ఽప్యేకస్య కీర్తనాత్,

తా. ఈ రహస్యనామములలో ఒకనామమైనను పఠించినయెడల వెనుకచెప్పిన పుణ్యఫలమును పొందుదురని భావము.

రహస్యనామసాహస్రే నామైకమపి యః పఠేత్. ౧౩
తస్య పాపాని నశ్యంతి మహాంత్యపి న సంశయః,
నిత్యకర్తానుష్ఠానాన్నిషిద్ధకరణా దపి. ౧౪
యత్పాపం జాయతే పుంసాం తత్సర్వం నశ్యతి ధ్రువం.

తా. రహస్యనామములలో ఒకనామమును స్మరించినను మహాపాతకోపపాతకములు నశించుచున్నవనియు, నిత్యము విధిగా చేయవలసినకర్మలను చేయనందుననును చేయకూడనిపనుల చేసినందుననును వచ్చిన పాపములన్నియు నశించునని భావము.

బహునాఽత్ర కిముక్తేన శృణు త్వం కలశీసుత. ౧౫
తత్రైవ నామ్నో యా శక్తిః పాతకానాం నివర్తనే.
తన్నివర్త్య మఘం కర్తుం నాలం లోకాశ్చతుర్దశ. ౧౬

తా. ఓయీ అగస్త్యఋషీ! విస్తరించి చెప్పనేల. సముదాయము మీఁద చెప్పుచున్నాను వినుము. పాపములను పోఁగొట్టుటకు ఈ సహస్ర

నామములలో ఒక నామమునకు ఉన్నశక్తి పదునాలుగులోకములందున్న జనసమూహమంతయుఁ గలసి రాత్రింబగళ్లు మహాపాపము లెన్నిచేసినను ఒక్క లలితానామపారాయణముచేత పోఁగొట్టఁబడునని పాపమునొనర్ప శక్తులు కాఁజాలవు.

యస్త్యక్త్వా నామసాహస్రం పాపహానిమభీప్సతి,
స హి శీతనివృత్త్యర్థం హిమశైలం నిషేవతే. ౧౬

తా. ఈ సహస్రనామములు విడిచిపెట్టి పాపములు పోఁజేయువాఁడు పీతబాధ పోఁగోరువాఁడు హిమవత్పర్వతసేవ చేసినవానివంటి వాఁడని భావము.

భక్తో యః కీర్తయే న్నిత్యమిదం నామసహస్రకం,
తస్మై శ్రీలలితాదేవీ ప్రీతాఽభీష్టం ప్రయచ్ఛతి. ౧౭

తా. ఏభక్తుఁడు నిత్యము ఈనామపారాయణ చేయుచో వానికి శ్రీలలితాదేవి సంతోషించి సకలకోరికలను ఇచ్చునని భావము.

అకీర్తయి న్నిదం స్తోత్రం కథం భక్తో భవిష్యతి!
నిత్యం సంకీర్తనాశక్తః కీర్తయే త్పుణ్యవాసరే. ౧౮

తా. నామపారాయణ చేయనివారలు భక్తులు కాఁజాలరు. నిత్యము పారాయణచేయ సమర్థతలేనపుడు పుణ్యదివసములం దయినను పారాయణచేయవలెనని భావము.

సంక్రాంతౌ విషువే చైవ స్వజన్మర్క్షతిథేఽయనే,
నవమ్యాం వా చతుర్దశ్యాం సితాయాం శుక్లపక్షతః

యొక్కయూ, భార్యయొక్కయూ, పుత్రులయొక్కయొ, జన్మనక్షత్ర మందును, నవమి చతుర్దశి శుక్లపక్ష శుక్రవారములయందును ఆవశ్యము చేయదగినది.

కీర్తయే న్నామసాహస్రం పౌర్ణమాస్యాం విశేషతః,
పౌర్ణమాస్యాం చంద్రబింబే ధ్యాత్వా శ్రీలలితాంబికామ్.

తా. పూర్ణిమయందును చంద్రమండలమందును లలితాదేవిని ధ్యానించి సహస్రనామస్తోత్రమును ముఖ్యముగా జేయవలెను.

పంచోపచారై స్సంపూజ్య పఠేన్నామసహస్రకం-
సర్వే రోగాః ప్రణశ్యంతి దీర్ఘాయుష్యం చ విందతి. 23

తా. ఇక కామ్యప్రయోగవిధిని చెప్పుచున్నాడు:-పూర్వోక్త దేవిని గంధాదిమానసోపచారములచేత పూజించి ఈస్తోత్రము చేసినపుడు సకలరోగములు నశించి దీర్ఘాయుష్మంతుడగుచున్నాడని భావము.

అయమాయుష్కరో నామ ప్రయోగః కల్పచోదితః,
జ్వరార్తం శిరసి స్పృష్ట్వాపఠేన్నామసహస్రకమ్. 23
తత్క్షణా త్ప్రశమం యాతి శివస్తోదో జ్వరోఽపిచ,

తా. జ్వరముకలవారి శిరస్సును స్పృశించుచు ఈ నామపారాయణము చేసినయెడల జ్వరము హరించును. ఈ ప్రయోగము ఆయుష్కరమని కల్పములందు చెప్పబడినది. ఇందువలన శిరోబాధాజ్వరము తక్షణమే శాంతించుచున్నది.

సర్వవ్యాధి నివృత్త్యర్థం స్పృష్ట్వా భస్మ జపేదిదమ్. 25
తద్భస్మధారణాదేవ నశ్యంతి వ్యాధయః క్షణాత్,

తా. సకలవ్యాధులపై భస్మమును అభిమంత్రించి యిచ్చిన శాంతించుచున్నది. ఆభస్మమును ధరించినమాత్రముచేతను సకలవ్యాధులు నశించును.

జలం సమ్మంత్ర్య కుంభస్థం నామసాహస్రతో మునే. 27
అభిషించే ద్గృహ గ్రస్తా గ్రహా నశ్యంతి తత్క్షణాత్,

తా. జలముతో నిండియున్న కలశమును ఈనామసాహస్రముచేత ఆభి మంత్రించి ఆజలమును స్నానమును చేయించినయెడల సకలగ్రహబాధలు శాంతించును.

సుధాసాగరమధ్యస్థాం ధ్యాత్వా శ్రీలలితాంబికామ్. 28
యః పఠే న్నామసాహస్రం విషం తస్య వినశ్యతి,

తా. సుధాసముద్రమధ్యమున్న శ్రీలలితాదేవిని ధ్యానించుచు ఈ మహాప్రనామపారాయణ చేసినయెడల సకల విషబాధలుపశమించునని భావము

వంధ్యానాం పుత్రలాభాయ నామసాహస్రమంత్రితమ్. 29
నవనీతం ప్రదద్యాత్తు పుత్రలాభం భవే ద్ధ్రువం,

తా. వంధ్యాస్త్రీలకు సుపుత్రప్రాప్తిగాఅను ఈ సహస్రనామపారాయణచేయుచు నవనీతమును అభిమంత్రించియిచ్చిన పుత్రప్రాప్తి యగును.

దేవ్యాః పాశేన సంబంధా మాకృష్టా మంకుశేనచ. 30
ధ్యాత్వా ఽభీష్టాం స్త్రియం రాత్రౌ జపే న్నామసహస్రకం,
ఆయాతి స్వసమీపం సా యద్యప్యంతఃపురం గతా. 31

